ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం 4 జనవరి 2018 పేజీలు 16

లెక్కలేనితనం!

కరవు పరిస్థితుల్లో రైతుల అవసరాలు తీర్చటానికి జల ఫిరంగులను(రెయిన్ గన్స్) అందుబాటులో ఉంచాం. వాటిని ఉపయోగించి రక్షక తడులు ఇచ్చి ఒక్క ఎకరా కూడా ఎండకుండా పంటను కాపాడతాం. గత ఏడాది కరవు పరిస్థితుల నేపథ్యంలో సాక్షాత్తు సీఎం చంద్రబాబునాయుడు చెప్పిన మాటలు ఇవి. అందుకు అనుగుణంగా కరవు సీమ అనంతపురం, చిత్తూరు, కడప జిల్లాలకు జల ఫిరంగులను యుద్ధప్రాతిపదికన తరలించారు. జిల్లా నుంచి కూడా వందల సంఖ్యలో జల ఫిరంగులు, తుంపర సేద్యం పరికరాలు, గొట్టాలను లారీల్లో తరలించారు. ఇలా తరలించిన రక్షక తడి పరికరాలు ఏమయ్యాయి?

- ఏడాదిన్నర కిందట చిత్తూరుకు తరలింపు
- వెనక్కు తీసుకొచ్చేలా చర్యలు ఏవి
- జలఫిరంగుల కథ ఇదీ



వ్యవసాయశాఖ లెక్కల ప్రకారం దుత్తలూరు మండలంలో అధికారుల రికార్డుల ప్రకారం పది జల ఫిరంగులు ఉండాలి. ఒక్కటీ లేదు. అదే మంటే రైతులకు ఇచ్చినట్లు రికార్డుల్లో చూపుతున్నారు. ఇంతకీ రైతుల దగ్గర ఉన్నాయా? అనేది కూడా సందేహమే. ఇది ఒక్క మండలంలో పరిస్థితి కాదు. జిల్లా వ్యాప్తంగా జల ఫిరంగులు, తుంపర సేద్యం పరికరాలు ఎక్కడ ఉన్నాయనే వివరాలు కాగితాల్లో మాత్రమే ఉన్నాయి. వాస్తవానికి అవి క్షేత్రస్థాయిలో ఉన్నాయా? లేదా? అనే విషయం మాత్రం అధికారులు పట్టించుకోకపోవటం గమనార్హం. రూ.కోట్ల విలువైన పరికరాలు ఏమయ్యానే లెక్కలే గల్లంతయ్యాయి.

ఈనాడు-నెల్లూరు

జిల్లాలో రైతుల అవసరాల కోసం మొత్తం 326 జల ఫిరంగులు, 326 తుంపర సేద్యం పరికరాలు, 8,150 హెచ్‌డీపీఈ గొట్టాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచింది. ఈ పరికరాలను వ్యవసాయశాఖకు అందించారు. మండలంలో అవసరాలకు అనుగుణంగా కరవు ప్రాంతంలో ఉన్న మండలాలకు ఎక్కువ సంఖ్యలో కేటాయించారు. డెల్టా ప్రాంతంలో ఉన్న రైతులకు సాగు నీటి ఇబ్బందులు పెద్దగా లేవు. దీంతో మెట్ట ప్రాంతం మండలాలు ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు, కలిగిరి, వింజమూరు, రాపూరు, పొదలకూరు, ఆత్మకూరు, కలువాయి, చేజర్ల, జలదంకి, సూళ్లూరుపేట, పెళ్లకూరు, కొండాపురం, డక్కిలి.. ఇలా .జిల్లాలో 16 మండలాల్లోని రైతులకు ... మిగతా 7లో



6

నెల్లూరు: రాపత్తు ఉత్సవంలో దేవేరులతో రంగనాథ స్వామి



నెల్లూరు: వ్యర్థాల నిర్వహణ, జల సంరక్షణ నమూనా.. రాష్ట్రస్థాయి బాలల వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శన వేదికపై పాలనాధికారి ముత్యాలరాజు, జడ్పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి, ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, విఠపుబాలసుబ్రహ్మణ్యం తదితరులు

ఇద్దరి దారుణహత్య

గూడూరులో ఒకరు , కోట మండలంలో మరొకరు

గూడూరు గ్రామీణం, కోట - న్యూస్‌టుడే



మృతుడు రత్నం


గూడూరు : ఆసుపత్రి వద్ద విలపిస్తున్న కుటుంబసభ్యులు..

2లో



కోట : రోదిస్తున్న తల్లి నాగమ్మ (అంతరచిత్రం) మృతుడు శ్రీనివాసులు

వక్ఫ్ ఆస్తులు. ఇనాం భూములు.ప్రభుత్వ భూములు. మిషనరీస్ స్థలాలు. ఆస్తులు ఏవైనా కావొచ్చు.సంస్థ ఏదైనా. వాటి భూములైనా, పొలాలైనా, స్థలాలైనా బడాబాబుల కన్నుపడితే కబ్జాకు గురికావాల్సిందే. వాటి వెనుక ప్రభుత్వాలున్నా.. చట్టాలున్నా.. బోర్డులున్నా.. విదేశాల్లోని మిషనరీలున్నా.. జాన్తానై. వెనుక రాజకీయ బలం ఉంది. అధికారంలో ఎవరున్నా ఆక్రమణదారులకు కొమ్మకాయాల్సిందే.ఫలితంగా జిల్లాలో రూ. వేల కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతమై పోయాయి. శతాబ్దాలు, దశాబ్దాలుగా ఇదే పరిస్థితి.



నగరంలోని వక్ఫ్‌బోర్డు స్థలాలు

భూమి ఎవరిదైనా రాజును నేనే!

- కబ్జా చెరలో రూ.వేల కోట్ల వక్ఫ్ స్థలాలు!
- బడాబాబులే కబ్జాదారులు
- నగరంలోనే అత్యధికం
- పట్టించుకోని పరిరక్షణ కమిటీలు, జీవోలు


నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే

కబ్జా చేసిన అక్రమార్కులు తరతరాలుగా ఆయా భూములను అనుభవిస్తూ ప్రస్తుతం వారి వారసుల చెరలోకి వెళ్లాయి. ఇంకొన్ని స్థలాల్లో పెద్ద పెద్ద భవంతులు, ఇళ్లు, కట్టడాలు నిర్మించారు. కొన్ని చోట్ల ఆయా భూముల రికార్డులను కక్కుర్తి అధికారులు మార్చేశారు. ఇంకొన్ని చోట్ల దొంగ డాక్యుమెంట్లు పుట్టించి చేతులు మార్చేశారు. ఇకనైనా వీటిని పరిరక్షించాల్సిన అధికారులు, ప్రభుత్వం జారీ చేసిన కఠిన చట్టాలు, కమిటీలైనా చర్యలు తీసుకుంటాయో లేదో మరి. భూముల కబ్జాపై **'ఈనాడు- ఈటీవీ' పరిశోధనాత్మక కథనం.** 7లో..

- నెల్లూరు నగరం, కావలి, వింజమూరు, ఆత్మకూరు, గూడూరు తదితర ప్రాంతాల్లోనూ మిషనరీస్‌కు సంబంధించి వెయ్యి ఎకరాల కుపైగా ఆస్తులున్నాయి. వాటిల్లో కొన్ని స్థలాలు ఆక్రమణకు గురై ఉన్నాయి.
- జిల్లాలో వక్ఫ్ స్థలాలు ఎక్కువగా రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, బడా బాబుల కబంధ హస్తాల్లో కొన్ని దశాబ్దాలుగా ఉన్నాయి.
- కొన్ని భూములు ఎక్కడు న్నాయో కూడా అధికారులకే తెలియదంటే అతిశయోక్తికాదు.
- నగరంలో గతంలో ఓ వెలుగు వెలిగిన సీపీఎం, ఏబీఎం పాఠశాలల స్థలాలు కూడా కొంత భాగం ఆక్రమణలకు గురై ఉన్నాయి. ఈ మిషనరీస్ ఆస్తుల విలువ రూ. వేల కోట్లల్లోనే ఉంటుంది.

జిల్లాలో వక్ఫ్, ఇనాం భూములు 4,000 ఎకరాలు

అధికారులు గుర్తించినవి : 1279.50 ఎ.



ఇద్దరి దారుణహత్య

గూడూరు గ్రామీణం, కోట- న్యూస్‌టుడే



రక్తపు మడుగులో రత్నం మృతదేహం

జిల్లాలో బుధవారం వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు దారుణ హత్యకు గురయ్యారు. గూడూరు పట్టణంలో పాతకక్షలతో ఒకరు , కోట మండలం రామాపురంలో అనుమానాస్పద స్థితిలో మరొకరు హత్యకు గురయ్యారు. ప్రశాంతంగా ఉండే గూడూరు పట్టణంలో ప్యాక్షన్ తరహాలో మద్యం సీసాలతో పొడిచి, కత్తులతో దారుణంగా నరికి చంపిన ఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. అప్పటి వరకు ఇంట్లో ఉండి సమీపంలోని దుకాణానికి వెళ్లి వస్తానన్న చిట్టమూరు రత్నం(30) మృతి చెంది ఉండటాన్ని చూసి కుటుంబ సభ్యులు, బంధువులు హతాశుల య్యారు. పట్టణంలోని సాధుపేట ప్రాంతంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. గూడూరు పట్టణం అరుంధతీయ వాడకు చెందిన చిట్టమూరు వెంకటేశ్వర్లు, బుజ్జమ్మల కుమారుడు రత్నం. గూడూరు పరిసర ప్రాంతాల్లో పశువుల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి గూడూరులోని అదే ప్రాంతానికి చెందిన శివ, మల్లి మధ్య పాత కక్షలు ఉన్నాయి. సాధుపేట ప్రాంతంలో ఉన్న మద్యం దుకాణానికి రత్నం, మరో ఇద్దరు వెళ్లారు. అక్కడే కాపుకాచిన ప్రత్యర్థులు మద్యం సీసాలతో తొలుత దాడికి పాల్పడ్డారు. రత్నం నిందితుల కాళ్లు పట్టుకుని చంపవద్దని ప్రాధేయపడ్డారు. అయినా నిందితులు ఊరుకోక అక్కడే ఉన్న పదునైన మారణాయుధాలతో రత్నంపై దాడికి పాల్పడి అతిదారుణంగా గొంతు కోసి, మృతిచెందాడా లేదా అని చూసి మరీ మరీ కత్తులతో పొట్టపై పొడిచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న రత్నం కుటుంబీకులు ఘటనా స్థలానికి వెళ్లి వెంటనే చికిత్స నిమిత్తం పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. అప్పటికే రత్నం మృతి చెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని చూసి కుటుంబీకులు, బంధువులు స్నేహితులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

☛ గూడూరు పట్టణం అరుధతీయవాడకు చెందిన రత్నం మనుబోలు మండలం వీరంపల్లి గ్రామానికి చెందిన చిట్టెమ్మను వివాహం చేసుకున్నాడు. ఈక్రమంలో వీరికి ఇద్దరు పిల్లలు . నెల రోజుల క్రితం చిట్టెమ్మ పండంటి మగశిశువుకు జన్మనిచ్చి స్వగ్రామమైన వీరంపల్లిలో తల్లిదండ్రుల వద్ద ఉంటుంది. సాధుపేటలో, ఆసుపత్రి వద్ద పట్టణ, గ్రామీణ సీఐలు సుబ్బారావు, అక్కేశ్వరావులు మృతుని కుటుంబీకుల వద్ద హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రత్నంను నిందితులు పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయినట్లు తెలిసింది.

రామాపురంలో యువకుడు ...



దారుణహత్యకు గురైన శ్రీనివాసులు

కోట,న్యూస్‌టుడే: కోట మండలం చిట్టేడు పంచాయతీ పరిధిలోని రామాపురంలో బుధవారం రాత్రి శ్రీనివాసులు(25) అనే యువకుడు దారుణహత్యకు గురయ్యాడు. వాకాడు సీఐ సత్యనారాయణ, ఎస్సై నారాయణరెడ్డి, సిబ్బంది సంఘటనా స్థలంలో పలువురిని విచారిస్తున్నారు. స్థానికుల కథనం మేరకు.. రామాపురానికి చెందిన సుబ్బయ్య, నాగమ్మ దంపతులకు ఒకే కుమారుడు శ్రీనివాసులు. తల్లిదండ్రులకు వ్యవసాయ పనుల్లో అసరాగా ఉంటున్నాడు. ఈ క్రమంలోనే బుధవారం రాత్రి శ్రీనివాసులు మరో వ్యక్తితో కలిసి చిట్టేడులోని మద్యం దుకాణం సమీపంలో ఆటోలో కూర్చుని మద్యం సేవించారు. సమీపంలోని సిద్దమ్మకండ్రిగకు చెందిన యువకుడు తనను ఆటోలో తీసుకు వెళ్లాలని డ్రైవరును అడిగాడు. అయితే కొంత సమయం పడుతుందని డ్రైవరు చెప్పినట్లుగా విశ్వసనీయ సమాచారం. అనంతరం హతుడు శ్రీనివాసులు, ఆటో డ్రైవరు చిట్టేడులోనే చాల సమయం గడిపారు. రాత్రి 8 గంటల సమయంలో రామాపురం వద్ద శ్రీనివాసులు అరుపులు వినిపించడంతో ఒక వృద్ధురాలు వచ్చి చూసింది. అటు తరువాత శ్రీనివాసులు రామపురంలోని నడిరోడ్డులో రక్తపు మడుగులోపడి విగతజీవిగా మారాడు. మారణాయుధాలతో దాడి చేసి దారుణంగా హత్య చేసినట్లుగా కనిపిస్తోంది. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు సుబ్బయ్య,నాగమ్మలు కుమారుడి మృత దేహాన్ని చూసి తల్లడిల్లి పోయారు. సిద్దమ్మకండ్రిగకు చెందిన ఒక వ్యక్తిని పోలీసులు విచారించి కొన్ని వివరాలను సేకరించారు. ఈ హత్యకు సంబంధించి చెంగయ్య అనే వ్యక్తి (మృతునికి చిన్నాన్న కొడుకు) తానే శ్రీనివాసులును గొడ్డలితో నరికి హత్యచేసినట్లు పోలీసుల ఎదుట లొంగిపోయాడు. గొడ్డలిని పోలీసులకు అప్పగించాడు. సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ కేసు నమోదు చేసి సమగ్రంగా విచారించి నిందితులను త్వరలోనే పట్టుకుంటామన్నారు. పలు ఆధారాలు సేకరించామన్నారు.

బార్‌లపై ఎక్సైజు పోలీసుల దాడులు

ఎక్సైజు నెల్లూరు(ఎక్సైజు)న్యూస్‌టుడే: జిల్లాలో మద్యం అమ్మకాలలో బార్లు పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై ఎక్సైజ్ రాష్ట్ర డైరెక్టర్ ఆదేశాలతో బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఏక కాలంలో జిల్లాలో 44 బార్లపై తనిఖీలు చేపట్టారు. నెల్లూరు అసిస్టెంట్ కమిషనర్ ఎన్‌ఫోర్సుమెంట్ ఇన్‌ఛార్జి చెన్నకేశవ రావు నేతృత్వంలో ప్రత్యేక బృందాలు నెల్లూరు, కావలి, గూడూరు, నాయుడుపేట ప్రాంతాలలో తనిఖీలు చేశారు. బార్‌లో మద్యం అమ్మకాలు, నిబంధనలు ఉల్లంఘన, మైనర్‌లకు మద్యం అమ్మకాలు, నౌకర్‌నాముల పనితీరు, ఇతర అంశాలను ప్రతి బార్లలో పరిశీలించారు. జిల్లాలో ఒక స్టేషన్ పోలీసులు మరో స్టేషన్ పరిధిలో తనిఖీలు చేయగా వీరితో పాటు ఎక్సైజు ఎన్‌ఫోర్సుమెంట్ పోలీసులు పాల్గొన్నారు. అనేక బార్లలో నిబంధనలు ఉల్లంఘించడం గుర్తించిన ఎక్సైజు అధికారులు కేసులు నమోదు చేశారు.

సమాచార స్రవంతి

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	89
రిటైల్	104
లేయర్	54
బ్రాయిలర్స్	146
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	172
లేయర్ మాంసం	92

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్	96
లేయర్	60
బ్రాయిలర్స్	156
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	182
లేయర్ మాంసం	102

బంగారం ధరలు

గ్రాము ధర: రూ. 2819
సవర ధర: రూ. 22,552
వెండి కిలో: రూ. 42,000
వెండి గ్రాము: రూ. 42. 00

నిమ్మమార్కెట్ ధరలు

గూడూరు

సన్నవి	రూ॥	500
పెద్దవి	రూ॥	1,000

పొదలకూరు

సన్నవి	రూ॥	700
పెద్దవి	రూ॥	1000

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ

జనవరి 2, 2018 విజేతలు

1. సి.హెచ్ జ్యోతి నిఖిల, జగ్గయ్యపేట; 2. వి. రమ్య, మధిర; 3. కె.పద్మ భారతి, యలమంచిలి; 4. ఎస్. శైలజ, జగ్గయ్యపేట; 5. కె. పూజిత, చిలకలూరిపేట; 6. డి. నాగయశస్వి, వైజాగ్; 7. దుర్గా స్రవంతి, కనుమోలు, కృష్ణా; 8. కె.వి. లావణ్య, బుచ్చిరెడ్డి పాలెం; 9. సి. హెచ్. సంధ్యారాణి, చీరాల; 10. శైలజ, రామదుర్గం, బళ్ళారి. విజేతల వివరాలు ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.





వైజ్ఞానిక ప్రదర్శన గదులను ప్రారంభిస్తున్న కలెక్టరు ముత్యాలరాజు, చిత్రంలో ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, విఠపు బాలసుబ్రమణ్యం, డీఈవో శామ్యూల్.. పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

చిట్టి శాస్త్రవేత్తలు.. ఎన్నెన్నో అద్భుతాలు!

రాష్ట్ర స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభం

ఆకట్టుకున్న నమూనాలు

విద్యా వ్యవస్థలో మార్పులు అవసరం: జడ్పీ ఛైర్మన్



బాలికల స్వాగత నృత్యం

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: బాలల వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శనలతో పండగ వాతావరణం చోటు చేసుకుంది. నెల్లూరు సుబేదారుపేటలోని సెయింట్ జాన్స్ ఆంగ్లమాధ్యమ పాఠశాలలో బుధవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ రాష్ట్ర స్థాయి బాలల వైజ్ఞానిక, గణిత, పర్యావరణ ప్రదర్శనను అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి ముందుగా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా విధానాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని సూచించారు. భావి భారత పౌరులుగా ఎదిగే విద్యార్థులకు ఇక్కడ నిర్వహిస్తున్న సైన్స్ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని, కానీ ఇటువంటి మంచి కార్యక్రమాలకు ప్రభుత్వం సహకారం అంతంత మాత్రంగా ఉందని తెలిపారు. జిల్లాలో ప్రధానమైన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు రాకపోవడం బాధాకరమన్నారు. జిల్లాకు చెందిన సతీష్ రెడ్డి లాంటి శాస్త్రవేత్తలు దేశంలో ఎందరో ఉన్నారని వీరిని ప్రోత్సహించి, విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా సైన్స్‌లో విద్యాబోధనలు అందించాలన్నారు. విద్యార్థుల్లో శాస్త్ర పరిజ్ఞానం పెంచేందుకు ఉపాధ్యాయులే కాకుండా చిన్నారుల తల్లిదండ్రులు చొరవ చూపాలన్నారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ నేడు ప్రపంచం మన దేశం వైపు చూస్తోందని మనకు ఉన్న వనరులను వినియోగించుకొని దేశం గర్వపడేలా, దేశానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని తెలిపారు. విద్యార్థులు చిన్ననాటి నుంచి పరిశోధనల్లో ముందుండాలన్నారు. ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సైన్స్ వైపు గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించాలని అప్పుడే దేశానికి వనరులను సృష్టించుకొనే మార్గం ఏర్పడుతుందన్నారు. జిల్లా పాలనాధికారి రేవు ముత్యాల రాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం పెరగాలని తెలిపారు. చిన్న నాటి నుంచి విద్యార్థుల్లో ఉన్నతమైన లక్షణాలు ఉన్నట్లయితే అటువంటి వారికి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ ఉంటుందని సూచించారు. నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర మేయర్ అజీజ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, శాస్త్ర వేత్త జగదీష్, ప్రాథమిక విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, ఎస్వీఆర్‌టీ సభ్యురాలు లక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్, సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి విశ్వనాధ్, జిల్లా సైన్స్ అధికారిణి రాధారాణి, సెయింట్ జాన్స్ ఇంగ్లిషు మీడియం పాఠశాల కరస్పాండెంట్ జార్జి విలియం పాల్గొన్నారు.



పాల్గొన్న విద్యార్థులు..

కొలువుదీరిన 198 నమూనా ప్రయోగాలు

- శాస్త్ర వేత్తలను తలపించేలా చిన్నారులు రూపొందించిన పలు సైన్స్, గణిత నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనకు 11 జిల్లాల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆరు అంశాల్లో 198 నమూనాలను తీసుకువచ్చారు.. పరిశీలన, పరిశోధనాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ నమూనాలు అటు విద్యార్థులనే కాకుండా, ఉపాధ్యాయులు, అతిథులను అబ్బుర పరిచాయి.
- ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు శుక్రవారం మధ్యాహ్నంతో ముగియనున్నాయి. మొత్తం 13 గదులలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనలతో పాఠశాలలో ఎటు చూసినా విజ్ఞానదాయక అంశాలు, బోర్డులు, ఫ్లెక్సీలతో చూపరులకు ఆహ్లాదాన్ని పంచాయి. తొలి రోజు ఈ ప్రదర్శనలను తిలకించేందుకు అధిక సంఖ్యలో విద్యార్థులు తరలి వచ్చారు. ఇందులో ఉత్తమ నమూనాలుగా ఎంపికైన వాటిని ఈ నెల 7న హైదరాబాదులో జరిగే దక్షిణ భారత దేశ స్థాయి ప్రదర్శనకు పంపనున్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు : వైజ్ఞానిక ప్రదర్శనల్లో భాగంగా బుధవారం రాత్రి చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు పలు నృత్యాలు, నాటికలు ప్రదర్శించారు. ముందుగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందించారు.



ప్రదర్శనలను తిలకిస్తున్న జడ్పీ చైర్మన్, కలెక్టరు తదితరులు







తెలుగు ఉపాధ్యాయుడు గంధవళ్ల ఉమాశంకర్ కళాకృతులను తిలకిస్తున్న కలెక్టరు, ఎమ్మెల్సీలు బీద, విఠపు.. డిజిటల్, శాంకేతికకు సంబంధించి ప్రదర్శనతో కర్నూలు జిల్లా మాంటేశ్వరి ఇండస్ పాఠశాల విద్యార్థులు.. రవాణా, సమాచార రంగంపై అనంతపురం జిల్లా పాలవెంకటాపురం జడ్పీహెచ్ఎస్ విద్యార్థి తయారు చేసిన నమూనా..

6,7 తేదీల్లో 'ఈనాడు' ఆటోషో

వివిధ కంపెనీల వాహనాలతో ప్రదర్శన

వేదిక : వి.ఆర్.సి. గ్రౌండ్, నెల్లూరు

ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల వరకు

నెల్లూరు, న్యూస్‌టుడే : 'ఈనాడు' ఆధ్వర్యంలో నెల్లూరులోని వి.ఆర్.సి. మైదానంలో ఈనెల 6, 7 తేదీల్లో (శని, ఆదివారాల్లో) వివిధ కంపెనీల వాహనాలతో ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నారు. అత్యాధునిక సౌకర్యాలున్న కార్లు, లక్షలు విలువ చేసే ద్విచక్ర వాహనాలు కళ్లు చెదిరే ఫీచర్లు.. ఇవన్నీ ఒకే చోట చేరుస్తోంది 'ఈనాడు ఆటోషో'. కొత్తగా కార్లు, ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేద్దామనుకునే వారికి కావల్సిన ప్రాథమిక సమాచారంతో పాటు ఏ వాహనంలో ఏయే సౌకర్యాలున్నాయి, తదితర విషయాలన్నీ తెలుసుకోవాలంటే ఎక్కడెక్కడికో వెళ్లాల్సిన పనిలేదు. వివిధ కంపెనీలకు చెందిన కార్లు, ద్విచక్ర వాహనాలు 'ఈనాడు ఆటోషో'లో ప్రదర్శిస్తున్నారు. మీకు కావల్సిన వాహనాలను అత్యంత సులభంగా.. పెద్దగా శ్రమ లేకుండా కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది. నెల్లూరులోని వి.ఆర్.సి. గ్రౌండ్ నందు ఈ ఆటోషోను ఏర్పాటు చేస్తున్నారు. వాహనాలు కొనుగోలు చేసేవారికి రుణాలను అందించేందుకు వివిధ బ్యాంకులు పాల్గొంటాయి. మరిన్ని వివరాలకు చరవాణి **నెం : 80085 38017**ను సంప్రదించాలి.

నువ్వెంతంటే నువ్వెంత

డీటీసీ, విశ్రాంత కానిస్టేబుల్ మధ్య వాగ్వాదం

నెల్లూరు (రవాణా), న్యూస్‌టుడే: 'నువ్వెంత అంటే నువ్వెంత.. ఇక్కడ నుంచి ముందు నువ్వు బయటకు పో.. నన్ను పొమ్మనడానికి నువ్వెవరు.. ఇది నీ బాబు గాడి ఇల్లు కాదు కదా.. ఇది ప్రజలకు సంబంధించిన ప్రభుత్వ కార్యాలయం.. నన్ను పొమ్మనడానికి నువ్వెవరు..' అంటూ జిల్లా రవాణా కార్యాలయంలో బుధవారం ఉప రవాణా కమిషనర్ (డీటీసీ) ఎన్.శివరామ్ ప్రసాద్, విశ్రాంత కానిస్టేబుల్ పి.మురళి మధ్య జరిగిన మాటల యుద్ధం. వివరాల్లోకి వెళితే.. సీజ్ చేసిన ఓ పాఠశాల బస్సుకు సంబంధించి రిలీజింగ్ ధ్రువపత్రాన్ని ఇవ్వాలని అధికారులను విశ్రాంత కానిస్టేబుల్ మురళి కోరారు. ఇదే సమయంలో కార్యాలయాన్ని పరిశీలిస్తున్న డీటీసీ అక్కడకు చేరుకున్నారు. మురళిని చూసి 'ఇక్కడ నీకేమి పని.. ఏదైనా ఉంటే పాఠశాలకు సంబంధించిన ప్రతినిధులు, కార్యాలయ అధికారులు, సిబ్బంది చూసుకుంటారు. నువ్వు ముందు బయటకు నడువు' అని అన్నారు. 'నన్ను కార్యాలయం నుంచి పొమ్మనడానికి నువ్వెవరు... ఇది ప్రజల కార్యాలయం.. ఎవరైనా రావచ్చు... పోవచ్చు' అంటూ మురళి వాగ్వాదానికి దిగారు. దాంతో డీటీసీ అక్కడ పనిచేసే కానిస్టేబుళ్లను పిలిపించి ఆయన్ను బయటకు పంపాలని సూచించారు. దాంతో మరింత ఆగ్రహానికి గురైన మురళి.. 'నీ బాగోతం బయట పెడతా.. నీ అవినీతి, అక్రమాల గుట్టు విప్పుతా.' అంటూ ఆవేశంగా వెళ్లిపోయాడు. ఈ తతంగాన్ని చూసిన ప్రజలు విస్తుపోయారు.

పక్షుల పండుగ విజయవంతానికి ర్యాలీ



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న నగర మేయరు అజీజ్. చిత్రంలో జేసీ, జేసీ-2 తదితరులు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఈనెల 7, 8, 9 తేదీల్లో జిల్లాలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న పక్షుల పండుగను అందరూ కలిసి విజయవంతం చేయాలని జిల్లా సంయుక్త పాలనాధికారి ఏఎండీ ఇంతియాజ్ కోరారు. బుధవారం ఉదయం స్థానిక వీఆర్సీ క్రీడా మైదానం నుంచి వీఆర్సీ సెంటర్, గాంధీబొమ్మ మీదుగా ఏసీ సెంటర్, నర్తకీ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని నగర మేయరు అబ్దుల్ అజీజ్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, అధికారులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్షులను చూసేందుకు సూళ్లూరుపేట, నేలపట్టు, బీవీ పాళేనికి సందర్శకులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారని, వీరిని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కవి సమ్మేళనాలు, క్రీడలు, వివిధ రకాల పోటీలు, రెండు కిలోమీటర్ల పరుగు పందేలు నిర్వహిస్తామన్నారు. బీవీ పాళెంలో బోటు షికారు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని, అలాగే సినీతారలు, కళాకారులతో పలు ప్రదర్శనలు, ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఎస్.ఎస్.తమన్ సంగీత కార్యక్రమాలను సూళ్లూరుపేట జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తామన్నారు. నగర మేయరు మాట్లాడుతూ పక్షుల ప్రేమికులు, సౌందర్యోపాసకులు, నరగ ప్రజలు విరివిగా ఈ పండుగ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు జయప్రకాష్, జిల్లా పర్యాటక శాఖాధికారి నాగభూషణం, విబ్రి సంస్థ ప్రతినిధులు, విక్రమసింహపురి పాలకమండలి సభ్యులు సునీల్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

కావలి

నేడు ప్రసన్నుడి గుడిలో వేలం పాటలు

కొండబిట్రగుంట(బిట్రగుంట), న్యూస్‌టుడే: బిలకూటక్షేత్రం కొండబిట్రగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వచ్చే నెలలో ప్రారంభం కానున్న నేపథ్యంలో వ్యాపారాలకు బహిరంగ వేలంపాటలు గురువారం ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాదికారి డి.వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ ఛైర్మన్ పి.రవీంద్రబాబులు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల్లోనూ, ఏడాది పాటు వ్యాపారాలు నిర్వహించుకొనుటకు దేవాదాయశాఖ సూచించిన వ్యాపారాలకు మాత్రమే వేలంపాటలు జరుగుతాయని వెల్లడించారు.

కరాటే శిక్షణ.. భవితకు రక్షణ

వారు పదోతరగతి వరకు చదువుకున్నారు. నిరుపేద కుటుంబానికి చెందినవారు. పలువురికి సాయపడాలని తలిచారు. ప్రతి మనిషి తనను తాను రక్షించుకునేందుకు కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరమని గుర్తించారు. జీవనం కష్టమైనా.. పట్టుదలతో కరాటే నేర్చుకున్నారు. నైపుణ్యాన్ని ప్రదర్శించి బ్లాక్ బెల్టు సాధించారు. తాము నేర్చుకున్న విద్యను ఇతరులకు నేర్పాలనే ఉద్దేశంతో శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వందల మందికి కరాటేలో శిక్షణ ఇస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు కావలి పట్టణానికి చెందిన హుస్సేన్, రఫీ.


కరాటేలో శిక్షణ ఇస్తున్న రఫీ

విద్యార్థినులను తీర్చిదిద్దుతున్న హుసేన్, రఫీ

ప్రముఖుల నుంచి పతకాలు, ప్రశంసలు అందుకున్న మాస్టార్లు

కావలి గ్రామీణం, న్యూస్‌టుడే

కావలి పట్టణంలోని జెండా వీధికి చెందిన ముస్తఫా, మెహరున్నీసా కుమారుడు షేక్ హుస్సేన్. పదోతరగతి వరకు చదువుకున్నారు. ఆర్థిక స్థోమత లేక పైచదువులు చదవలేకపోయారు. బంగారు ఆభరణాలు తయారుచేసే వృత్తిని ఎంచుకున్నారు. ఒకవైపు పని చేస్తూనే మరోవైపు కరాటే నేర్చుకున్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో రవి అనే గురువు వద్ద నాలుగేళ్లపాటు కరాటేలో శిక్షణ పొందారు. వైట్ బెల్టు, ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, పర్‌పుల్, బ్రౌన్ 4, 3, 2, 1, లాంటి శిక్షణలు నేర్చుకొని బ్లాక్ బెల్టు సాధించారు. కావలి, నెల్లూరు, గుంటూరు, ఒంగోలు, విజయవాడ తదితర ప్రదేశాల్లో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. ప్రముఖుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, సన్మానాలు పొందారు. 2005 నుంచి విద్యార్థులకు, యువకులకు దాదాపు 100 మందికి పైగా కరాటేలో శిక్షణ ఇచ్చారు. రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్సు వారి సహకారంతో మాధ్యమిక శిక్షణ అభియాన్(ఆర్ఎంఎస్ఏ) ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని పాతవూరు, జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, మండలంలోని గౌరవరం, తుమ్మలపెంట, ఒట్టూరు పాఠశాలల్లో 8.9 తరగతుల విద్యార్థినులకు కరాటేలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు.


విద్యార్థులకు మెలకువలు నేర్పుతున్న హుసేన్

సంతృప్తి పొందుతున్నా.. : షేక్ హుస్సేన్

మనం జీవిస్తూ మన వద్ద ఉన్నంతలో ఎదుటి వారికి సాయం చేయడం మానవ ధర్మం. ఆభరణాలు తయారుచేసే పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నా. నాకు వచ్చిన విద్యను పది మందికి నేర్పుతున్నా. ఎంతో సంతృప్తి పొందుతున్నా.

కావలి పట్ణంలోని వైకుంఠపురానికి చెందిన మస్తాన్, లాల్‌బీ కుమారుడు షేక్ రఫీ. పదోతరగతి వరకు చదువుకున్నారు. ఆర్థిక స్థోమత లేకపోవడంతో చదువుకు స్వస్తి చెప్పారు. బంగారు ఆభరణాలు తయారు చేసే పనిలో చేరారు. వృత్తితోపాటు కరాటే నేర్చుకోవాలనుకున్నారు. కావలికి చెందిన హుసేన్ వద్ద మూడేళ్లపాటు శిక్షణ తీసుకున్నారు. వైట్‌బెల్టు, ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, పర్‌పుల్, బ్రౌన్ 4, 3, 2, 1, వంటి వాటిల్లో శిక్షణ పొంది బ్లాక్ బెల్టు సాధించారు. కావలి, నెల్లూరు. హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన కరాటే పోటీల్లో పాల్గొని ప్రశంసా ప్రతాలు, సన్మానాలు అందుకున్నారు. రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్సు వారి సహకారంతో మాధ్యమిక శిక్షణ అభియాన్(ఆర్ఎంఎస్ఏ) ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని 8వార్డు పురపాలక ఉన్నత పాఠశాల, వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టిశ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాల, మండలంలోని రుద్రకోట, సర్వాయపాలెం, ముసునూరు గ్రామాల్లోని విద్యార్థినులకు కరాటేలో శిక్షణ ఇస్తున్నారు.

కరాటేతో ఆత్మరక్షణ : రఫీ, మాస్టర్

కరాటే నేర్చుకోవడం వల్ల శారీరక దృఢత్వం కలుగుతుంది. ఆరోగ్యంగా ఉంటారు. ఆత్మరక్షణ ఉంటుంది. నేను నేర్చుకున్న విద్యను యువతీ, యువకులకు నేర్పడం సంతోషంగా ఉంది. ఇంకా మరింత మందికి కరాటేలో శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దుతా.

క్రీడల్లో సత్తాచాటిన విద్యార్థులకు అభినందన

సర్వాయపాలెం(కావలి), న్యూస్‌టుడే: కావలి మండలం సర్వాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో వాలీబాల్ పోటీల్లో రన్నర్స్‌గా తిరిగొచ్చిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు.


విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్‌లో జిల్లా వాలీబాల్ జట్టు పోటీలకు వెళ్లిందన్నారు. ఈజట్టులో సర్వాయపాలెం పాఠశాల విద్యార్థులు అధికంగా ఉన్నారన్నారు. వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహమూర్తిని ప్రత్యేకంగా అభినందించారు.

ఆటల్లో బాలికల ప్రతిభ..


విజేతలైన బాలికలతో ఉపాధ్యాయులు

విశ్వనాథరావుపేట(బిట్రగుంట), న్యూస్‌టుడే: దగదర్తిలో జరిగిన గ్రిగ్ మెమోరియల్ టోర్నీమెంట్‌లో తమ పాఠశాల విద్యార్థినులు వివిధ క్రీడల్లో రాణించారని బోగోలు మండలం విశ్వనాథరావుపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయని చెంచులక్ష్మమ్మ పేర్కొన్నారు. బుధవారం పాఠశాల ప్రాంగణంలో విజేతలుగా నిలిచిన బాలికలను అభినందించారు. ఈ సందర్భంగా చెంచులక్ష్మమ్మ, పిఈటీ గౌషియాలు మాట్లాడుతూ సీనియర్ బాలికల విభాగంలో లాంగ్‌జంప్, డిస్కస్‌త్రోలో తృతీయస్థానం, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్, హాకీలో రన్నర్స్‌గా నిలబెట్టుకున్నారన్నారు. జూనియర్ బాలికల విభాగంలో టెన్నికాయిట్‌లో ద్వితీయ స్థానం దక్కిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైకాపాలో చేరిన యువత


పార్టీలో చేరిన యువకులతో శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కప్పరాళ్లతిప్ప(బిట్రగుంట), న్యూస్‌టుడే: బోగోలు మండలం కప్పరాళ్లతిప్పలో బుధవారం రాత్రి మండల వైకాపా ఆధ్వర్యంలో ఏర్పాటైన రచ్చబండ-పల్లెనిద్ర కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50మంది యువకులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ తమ పార్టీలో చేరారని వెల్లడించారు. 2019 ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి రావడం కాయమని ధీమా వ్యక్తపరిచారు. తెలుగు దేశంపార్టీ అజెండాలో పొందుపరిచిన అంశాలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. అనంతరం గ్రామప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పర్రి సులోచనమ్మ, జడ్పీటీసీ బాపట్ల కామేశ్వరి, జిల్లా, మండల వైకాపా నేతలు టి.పెంచలయ్య, ఎం.వీరరఘు, మేకల శ్రీనివాసులు, కె.సురేంద్రారెడ్డి, మేకల సాల్మాన్, ఏ.నాగేశ్వరరావు, ఏ.దావీదు, ఏ.చక్రపాణి, జి.రాజయ్య ,గుంజుబాబు తదితరులు పాల్గొన్నారు.



కావలి
వెంకటేశ్వర : హలో
లత : ఎంసీఏ
స్రవంతి : 2కంట్రీస్

జన్మభూమిలో సమస్యలకు పరిష్కారం

చెన్నూరు, తురిమెర్ల(దగదర్తి),న్యూస్‌టుడే: జన్మభూమి- మా ఊరు కార్యక్రమం ద్వారా సమస్యల పరిష్కారం జరుగుతుందని తహశీల్దార్ జయప్రకాష్ అన్నారు. ఆయన బుధవారం చెన్నూరులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజలు తమ సమస్యలను గ్రామ సభ దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. తురిమెర్లలో జరిగిన జన్మభూమి-మా ఊరు గ్రామసభలో ఎంపీడీఓ పరంధామయ్య పాల్గొని లబ్ధిదారులకు ఫించన్లు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. తురిమెర్ల, చెన్నూరులలో జరిగిన జన్మభూమి కార్యక్రమాలలో ప్రజల నుంచి 106 అర్జీలు వచ్చాయని తహశీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు 63 పించన్లు, 26 రేషన్‌కార్డులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర నీటిపారుదల అబివృద్ధి సంస్థ డైరెక్టరు మాలేపాటి రవీంద్రనాయుడు, చెన్నూరు ఉపసర్పంచి రమణమ్మ, తురిమెర్ల సర్పంచి బుజ్జమ్మ, మండల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పాఠశాల ఖ్యాతిని పెంచారు


విజేతలతో జడ్పీబాలుర ఉన్నత పాఠశాల అధ్యాపకులు

విశ్వనాథరావుపేట(బిట్రగుంట), న్యూస్‌టుడే: గ్రిగ్ పోటీల్లో విజేతలుగా నిలిచి తమ పాఠశాల ఖ్యాతిని పెంచారని బోగోలు మండలం విశ్వనాథరావుపేటలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయని బాలనాగమ్మ పేర్కొన్నారు. బుధవారం పాఠశాలలో అధ్యాపకులు, ప్రధానోపాధ్యాయని బాలనాగమ్మ, పీడీ రమాదేవిలు విజేతలైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో బాలనాగమ్మ మాట్లాడుతూ సీనియర్ విభాగంలో ఫుట్‌బాల్, సాఫ్ట్‌బాల్ క్రీడల్లో ప్రథమస్థానం, హ్యాండ్‌బాల్, హాకీ, కుస్తీ పోటీల్లో ద్వితీయస్థానం సాధించి పెట్టడం సంతోషంగా ఉందన్నారు. అథ్లెటిక్స్ సీనియర్ విభాగంలో వందమీటర్లు, 200మీటర్లు,రిలే, లాంగ్‌జంప్‌లలో ప్రథమస్థానం, 500మీటర్ల పరుగుపందెంలో తృతీయస్థానం పొంది పాఠశాల పేరును నిలబెట్టారని అభినందించారు.

ఎమ్మార్పీఎస్ రాస్తారోకో

కావలి, న్యూస్‌టుడే: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు పార్లమెంటులో చట్టబద్ధతకు అఖిల పక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను డిమాండ్ చేస్తూ కావలి ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం ట్రంకురోడ్డులో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఏసు మాట్లాడుతూ వర్గీకరణ కోసం పోరాటంచేస్తున్న మందకృష్ణ మాదిగను అక్రమంగా అరెస్టుచేయడం, భారతీఅనే ఎమ్మార్పీఎస్ మహిళా కార్యకర్త మృతికి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా ఇద్దరు ముఖ్యమంత్రులు వర్గీకరణకు ముందుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చేవూరి కిరణ్, జి.వెంకటేశ్వర్లు, చేవూరి మాల్యాద్రి, పి.శ్రీనివాసులు, వై.జయరాజ్, సుశీల, మహేష్, వంశీ, ప్రవీణ్, జీవా తదితరులు పాల్గొన్నారు.

రామాయపట్నంలో పోర్టును వెంటనే నిర్మించాలి

కావలి, న్యూస్‌టుడే: రామాయపట్నంలో పోర్టు, షిప్‌యార్డును నిర్మించేందుకు వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుచర్యలు చేపట్టాలని పోర్టు సాధన సమితి డిమాండ్ చేశారు. కావలి పట్టణంలో బుధవారం పోర్టుసాధన సమితివారు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి డి.సత్యం పర్యవేక్షణలో తన్నీరు మాల్యాద్రి, దామా అంకయ్య, సీపీఎం నాయకులు పెంచలయ్య, సీపీఐఎంఎల్ నాయకలు భాస్కర్, ఓపీడీఆర్ మాల్యాద్రి, సీఐటీయూ నాయకులు మల్లికార్జున, ఏఐటీయూసీ నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు చాకలకొండ శారద, కుందుర్తి శ్రీనివాసులు, మనోహర్‌రెడ్డి, మదు, బలిజేపల్లి వెంకటేశ్వర్లు, భాస్కర్‌రెడ్డిలు సమీక్షించారు. రామాయపట్నంలో పోర్టును నిర్మించడం వల్ల కావలి ప్రాంతానికి జరిగే లాభాలను విస్తృత ప్రయోజనాలపై చర్చించారు. ఈమేరకు అందరు ప్రజాప్రతినిధులకు సాధన సమితి వినతిపత్రాలు అందించాలని నిర్ణయించారు.

కావలి

తప్పిన ప్రమాదం

కావలి పట్టణం, న్యూస్‌టుడే: కావలి పట్టణం దక్షిణజనతాపేట మొదటివీధి మలుపులో కారు అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. దీంతో ఇంటి ముందు ప్రహరీ పూర్తిగా ధ్వంసమై కారులోపలికి చొచ్చుకెళ్లింది. ఈసమయంలో ఎవరూ అక్కడలేకపోవడంతో పెద్దప్రమాదం తప్పిందని స్థానికలు చెప్పారు. కారు నడుపుతున్న వ్యక్తి నేరుగా రెండోపట్టణ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి తెలియచేశారు. ఇంటి యజమానులకు గోడకట్టిస్తానని కారు నడుపుతున్న వ్యక్తి చెప్పి రాజీకుదుర్చుకున్నారు.

సమస్యలు పరిష్కరించాలని నిరసన

కావలి పట్టణం, న్యూస్‌టుడే: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కావలి డివిజన్‌లోని ఒప్పంద విద్యుత్తు కార్మికులు బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకుడు శ్రీకాంత్ మాట్లాడుతూ దశలవారీగా ఒప్పంద కార్మికులను క్రమబద్ధీకరించాలని, ప్రమాదంలో మరణించిన వారికి రూ.20 లక్షలు పరిహారం అందించాలని, విద్యుత్తు రంగంలో ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను జనవరి 26లోగా పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. గురువారం నెల్లూరుటౌన్ హాలులో జరిగే ఆత్మీయ సమావేశానికి కార్మికులంతా హాజరు కావాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్తు డీఈకి అందించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు రమణారెడ్డి, సురేష్, జమీర్, మాధవరావు, అయ్యప్ప, ఆర్.మాధవరావు, మనోహర్, బాబురావు, వేణు, డి.వెంకటేశ్వర్లు, యు.శేషయ్య పాల్గొన్నారు.

జన్మభూమి పథకం పేదలకు వరం

పాతబిట్రగుంట, కోవూరుపల్లి(బిట్రగుంట), న్యూస్‌టుడే: జన్మభూమి పథకం పేదప్రజలకు వరమని కావలి ఏఎంసీ మాజీ ఛైర్మన్ దేవరాల సుబ్రమణ్యం పేర్కొన్నారు. బుధవారం బోగోలు మండలం పాతబిట్రగుంట పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మండల ప్రత్యేక అధికారి సుమలత, సర్పంచి మాల్యాద్రి, ఎంపీడీవో వీవీ.శేషయ్య వివిధ పథకాల కింద మంజూరైన ధ్రువీకరణ పత్రాలు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. అనంతరం దూరదర్శన్‌లో ముఖ్యమంత్రి సందేశాన్ని అధికారులు, సభికులు వినేలా టీవీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, బిట్రగుంట మాజీ ఎంపీటీసీ పద్మారెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, అశోక్, కోవూరుపల్లి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ పులికం శ్రీహరిరెడ్డి పాల్గొన్నారు.

కోవూరుపల్లిలో కోలాహలం : కోవూరుపల్లిలో తహసీల్దార్ హరిబాబు ఆధ్వర్యంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. సాంప్రదాయబద్ధంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. గ్రామసర్పంచి పద్మ, అల్లిమడుగు ఎంపీటీసీ రమణమ్మ, రాష్ట్ర ఎన్‌ఆర్‌ఈజీఎస్ పర్యవేక్షక కమిటీ సభ్యురాలు కె.భవాని, మండల ప్రత్యేకాధికారి సుమలత, ఏఎంసీ మాజీ ఛైర్మన్ దేవరాల సుబ్రమణ్యం, తెదేపా మండల అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కావలి : వార్డుల్లో నెలకున్న అపరిష్కృత సమస్యలను ప్రజల వద్దకే అధికారులు, ప్రజాప్రతినిధులు వచ్చి తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి మాఊరు ప్రవేశపెట్టారని పుర అధ్యక్షురాలు అలేఖ్య పేర్కొన్నారు. కావలి పట్టణంలోని 5, 6, 7, 9 వార్డుల్లో బుధవారం ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా పుర అధ్యక్షురాలు, తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షులు అమరా వేదగిరిగుప్తా మాట్లాడారు. ఐదో వార్డులో స్థానిక కౌన్సిలర్ నారాయణమ్మ ఆమె కుమారుడు మహేంద్ర తమ వార్డులో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలంటూ పుర అధికారులను నిలదీశారు. దీంతో కమిషనర్ మాట్లాడుతూ ఈఅంశాలు తరువాత చర్చిద్దామనడంతో వారు అలిగివెళ్లిపోయారు. ఈ సమయంలో కొంతమేర వాగ్వివాదం చోటుచేసుకుంది. నాలుగో వార్డుల్లో గర్భిణులకు సీమంతాలు జరిపారు. రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్లు శివకుమార్, రజని, ఎర్రవెంకయ్య, నాయకులు జ్యోతిబాబూరావు, ఆత్మకూరి బ్రహ్మయ్య, దేవకుమార్, శేషారెడ్డి, డి.శివకుమార్, కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు, పుర, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆముదాలదిన్నె, అన్నగారిపాలెం(కావలి గ్రామీణం) : రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా బలపడాలని ఎంపీపీ పర్రి మహేశ్వరి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఆముదాలదిన్నె, అన్నగారిపాలెం గ్రామాల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమం గ్రామ సర్పంచులు రాములు, బత్తాని నరసింహం అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సూపర్‌వైజర్ ధన్యాసి పద్మజ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో జన్మభూమి-మాఊరు ప్రత్యేక అధికారి రామ్మోహన్‌రావు, తహసీల్దారు కృష్ణారావు, నుడా డైరెక్టర్ పాలడుగు రంగరావు, డ్వామా పీడీ శ్రీనివాసరావు, ఏడీపీ వెంకట్రావు, ఎంపీటీసీ సభ్యులు ప్రసన్న, కోటమ్మ, ఎంపీడీఓ జ్యోతి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వాయిల శ్రీనుబాబు, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి పి.భాస్కర్, నాయుడు రాంప్రసాద్, ఖలీల్, ఉప్పాల శ్రీనివాసులు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పుర అధ్యక్షురాలు అలేఖ్య.. పక్కనే అమరా వేదగిరిగుప్తా తదితరులు





రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు.. బోగోలు మండల అధికారులతో మాట్లాడుతున్న జిల్లా అటవీశాఖ అధికారి

భావితరాలకు మేలు చేద్దాం

బిట్రగుంట : భగ్గుమంటున్న భూమిని పచ్చదనంతో చల్లబరిచి భావితరాల భవితకు మేలు చేద్దామని జిల్లా అటవీశాఖ అధికారి రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం బోగోలు మండలం పాతబిట్రగుంటలో జరుగుతున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న క్రీడలను పర్యవేక్షించారు. వారి వెంట బోగోలు మండల ప్రత్యేకాధికారి సుమలత, కావలి అటవీశాఖ రేంజ్ అధికారి వెంకటసుబ్బయ్య, కావలి అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ ఖాజా రసూల్, ఎఫ్‌బీవో ఏ వెంకట్రావ్, గృహనిర్మాణ, డిస్కం ఏఈలు సురేష్, వసంతరావు, బిట్రగుంట సర్పంచ్ మాల్యాద్రి ఉన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

అనంతవరం(దగదర్తి), న్యూస్‌టుడే: దగదర్తి మండలంలోని అనంతవరం సమీప పొలాల్లో గుర్తు తెలియని వ్యక్తి(35) మృతదేహాన్ని స్థానికులు బుధవారం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఇతడు మృతిచెంది నాలుగు రోజులకుపైగా అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు నీలం రంగు లుంగీ ధరించాడు. చొక్కాపై కావలిలోని ప్రియా టైలర్ స్టిక్కర్ ఉంది. హత్య చేసి పడేశారా.. లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడా అనే విషయాన్ని శవపరీక్ష తర్వాత నిర్ధారిస్తామని ఏఎస్సై మరియదాస్ తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యశాల తనిఖీ

తుమ్మలపెంట (కావలి గ్రామీణం), న్యూస్‌టుడే, మండల పరిధిలోని తుమ్మలపెంట ప్రాథమిక ఆరోగ్య వైద్యకేంద్రంలో బుధవారం ప్రకాశం జిల్లాకు చెందిన నాణ్యత తనిఖీ కంపెనీ అధికారులు పరిశీలన చేశారు. వైద్యశాల ప్రాంగణం, వైద్యశాలలోని సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్‌బాబు వైద్యశాల పరిస్థితులపై గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక వైద్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపెంట వైద్యశాల వైద్యులు వెంకటేశ్వర్లు, స్టాఫ్‌నర్సు మంజుల, ప్రతినిధులు సాయిచరణ్, కృష్ణప్రసాద్, భరత్, భూషణ్ తదితరలు పాల్గొన్నారు.



వైద్యశాలను తనిఖీ చేస్తున్న అధికారులు

ఉచిత మెగా వైద్యశిబిరం

కావలి పట్టణం, న్యూస్‌టుడే: కావలి పట్టణంలో జీడీడీ దివాకర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గుండెమడుగుల దేవదానం మెమోరియల్ ఆసుపత్రి వైద్యులు ప్రభాకర్‌నాయుడు, నెల్లూరు నారాయణ ఆసుపత్రి వారు సంయుక్తంగా బుధవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. నారాయణ ఆసుపత్రికి చెందిన వైద్యులు రోగులకు పరీక్షలు చేశారు. మందులు పంపిణీ చేశారు. అనంతరం ఐఎంఎ జాతీయ అవార్డును అందుకున్న ప్రభాకర్‌నాయుడును వైద్యులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఆసుపత్రి వైద్యులు ఎన్.మల్లికార్జునరెడ్డి, జి.విద్యాసాగర్, లక్ష్మిశ్రీనివాసకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

పామూరు శ్రీధర్ s/o. విశ్వనాథం కావలి క్రిస్టియన్ పేట 1వ లైను కాపురస్తుడు అను నేను కావలి జనతాపేటలో జెరాక్స్ సెంటర్‌లో జెరాక్స్ కొరకు వచ్చినాను. అక్కడ మా పెద్దనాన్నకు సంబంధించిన **పామూరు సుబ్బయ్య** డాక్యుమెంట్ నెం C.NO : 880-89 తేది 18/9/1989 నెల్లూరు రిజిస్ట్రారు నందు రిజిష్టరు కాబడిన అనుమసముద్ర, చందులూరుపాడు గ్రామాలలో గల **సర్వే నెం 24, 28, 29, 199 మరియు 200** సర్వే నెంబర్ల డాక్యుమెంట్లును కావలి జెరాక్స్ సెంటర్ నందు పోయినవి. ఎవ్వరికైనా దొరికినా క్రింద అడ్రస్‌కు తెలిపిన తగిన పారితోషికం ఇవ్వబడును.

అడ్రస్: డా॥ పామూరు శ్రీధర్
S/o. విశ్వనాథం, క్రిస్టియన్ పేట,
1వ లైను కావలి

భావితరాలకు ఆదర్శం సావిత్రిబాయిపూలే





నివాళులర్పిస్తున్న ఎం.రాజేశ్వరి.. డాక్టర్ రాంసెంటర్ ఆధ్వర్యంలో నివాళులు అర్పిస్తున్న మనోహర్‌రెడ్డి, తాతిరెడ్డి తదితరులు

బోగోలు(బిట్రగుంట), న్యూస్‌టుడే: సావిత్రిబాయిపూలే తరతరాలకు ఆదర్శవంతురాలు అని రాష్ట్ర యువకాపునాడు మహిళా అధ్యక్షురాలు ఎం.రాజేశ్వరి పేర్కొన్నారు. బుధవారం బోగోలులో సావిత్రిబాయిపూలే జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రాజేశ్వరి మహిళా టీచర్లకు పసుపు, కుంకుమ, జాకెట్లు, మిఠాయిలు పంచారు. తొలిమహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయిపూలే బోధనల్లో సామాజిక సేవల్లో ఆమెకు ఆమె సాటని ఆమె అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం నేటి తరానికి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయినులు, మహిళలు పాల్గొన్నారు.


కావలి గ్రామీణం : మన్నంగిదిన్నె గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతి నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏవీ రత్నం సావిత్రిబాయి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైద్యులు ఎస్.లక్ష్మి, ఉపాధ్యాయురాలు సునీత, ఏఎన్‌ఎం ఉష, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కావలి : కావలి పట్టణంలో పలుసంస్థలు సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం జరుకొకున్నారు. రామూర్తిపేటలోని ఆర్వీడీఎస్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఆర్వీడీఎస్ రాష్ట్ర కన్వీనర్ ,దాసరి బాలకృష్ణ, మాజీ జట్పీటీసీ కె.శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ గంధం ప్రసన్నాంజనేయులు, మహిళాసంఘ నాయకులు ఎల్.లావణ్య, డి.సాయి. మాజీ సర్పంచి రాఘవ, వెంకటస్వామి, విజయరత్నం, శాంసన్ పాల్గొన్నారు.

● సామాజిక న్యాయం కోసం పోరాడిన మానవతామూర్తి సావిత్రిబాయిపూలే అని డాక్టర్ రాంసెంటర్ డైరెక్టర్ తాతిరెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణం జయ ఉష ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల వ్యవస్థాపకులు జి.సూర్యప్రకాష్‌రావు, కరస్పాండెంట్ వెంకట్రావు పాల్గొన్నారు.

వేడుకగా అమ్మవార్ల ఊరేగింపు

అల్లూరు,న్యూస్‌టుడే: *అల్లూరులో గంగమ్మ,కళుగోళమ్మ,పోలేరమ్మ అమ్మవార్ల గ్రామోత్సవం బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వేడుకగా సాగింది. అమ్మవారి ఉత్సవం తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. అమ్మవారికి ప్రత్యేకంగా పూలతో అలంకారం చేసి దేవాలయం చుట్టూ తిప్పారు. అనంతరం దివిటీలు పట్టుకొని గ్రామంలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి అధ్వర్యంలో ఉత్సవం నిర్వహించారు. గ్రామీణ నృత్యాలతో పాటు కోలాటం భక్తులను అలరించాయి. అల్లూరులోని పాత బస్టాండు సమీపంలో పాటకచ్చేరి ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా సంగీత దర్శకులు కోటి వచ్చారు.*



గంగమ్మ,కళుగోళమ్మ,పోలేరమ్మ అమ్మవార్ల ఊరేగింపు

రంగనాథునికి రాపత్తు ఉత్సవం

సాంస్కృతికం, న్యూస్‌టుడే: రంగనాథస్వామి దేవస్థానంలో జరగుతున్న రాపత్తు ఉత్సవాలలో బుధవారం రాత్రి స్వామివారు వైకుంఠ ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విశేషంగా రంగనాథునికి ఊంజల్ సేవ నిర్వహించిన తదుపరి స్వామివారు రాపత్తు మండపంలో ప్రదక్షిణ ఉత్సవంలో ఊరేగారు. గుండ్లపల్లి ప్రభాకర్ రాజగోపాల్ ఉభయకర్తగా వ్యవహరించారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ మంచికంటి సుధాకర్‌రావు ఈవో జనార్ధనరెడ్డి పర్యవేక్షణలో ప్రధానార్చకులు కిడాంబి జగన్నాథాచారులు ఉత్సవాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు రంగాచారి వెంకటేష్, బక్కముంతల వెంకయ్యయాదవ్ పాల్గొన్నారు.

ధనుర్మాస వేడుకల్లో గోదాదేవి ఊంజల్‌సేవ

మూలాపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో గోదాదేవికి విశేషంగా ఊంజల్‌సేవ నిర్వహించారు. మహిళలు గోదాదేవి సన్నిధిలో దీపాలను వెలిగించారు. దేవస్థానం ప్రధానార్చకులు శ్రీనివాస అయ్యంగార్ తిరుప్పావై పాశుర ప్రవచనం అందించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయి వేడుకలను తిలకించారు. ధర్మకర్తలు మేనేజర్ కృష్ణ పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది.



వేణుగోపాలస్వామి దేవస్థానంలో గోదాదేవికి ఊంజల్‌సేవ

నెల్లూరులో జనవరి 21న

బలిజ వధూవరుల వివాహ పరిచయ వేదిక

బలిజ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ నెల్లూరులో జనవరి 21న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : డి.ఎస్.ఆర్. కళ్యాణ మండపం, డోర్ నెం. 23-1219, శోధన్‌నగర్, ఆర్.టి.సి.బస్టాండ్ దగ్గర, నెల్లూరు.

ప్రత్యేకతలివీ..

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 11-01-2018.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, 24-384ఎ, 2వ అంతస్తు, పి.ఎస్.ఆర్.ఎన్‌క్లేవ్, సరస్వతి నగర్, నెల్లూరు. ఫోన్స్ : 8897511778, 9704671294, అనంతపురం : 8008551134, కర్నూలు : 8008551140, తిరుపతి : 9121178837, కడప : 8008551141, ఒంగోలు : 9121178837.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ID Proof (Aadhar / Passport / Driving Licence / Voter ID) & Photo వెంట తీసుకురాగలరు లేదా మా WhatsApp Number : 8008550212 కు పంపగలరు.

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupelli-pandiri.net

CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING,FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOMEO, PAINTS, BABY CARE CENTERS, CEMENT, EYE CARE, COOKING,FLOORINGS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, YOGA, HOME DELIVERY, HOME APPLIANCES, THANKS GIVING, LOSS & FOUND,GIFTS, COURIERS, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES

EENADU THE EC WAY CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

FOR SALE

విజేత కలెక్షన్స్‌లో ఫెస్టివల్ & భారీ డిస్కౌంట్ సేల్స్. నిర్ణయించిన శారీస్‌పై డిస్కౌంట్ సేల్స్. SRK స్కూల్ ప్రక్కన, కార్పొరేషన్ బ్యాంకు బిల్డింగ్, మాగుంట లేఅవుట్, నెల్లూరు. ✆ 90303 99977

పొదలకూరు నుండి 1 KM దూరంలో మనుబోలు రూటు 86 ఎకరములు క్లియర్ డాక్యుమెంట్స్, చుట్టూ ఫెన్సింగ్, నీటి వసతి కలిగిన తోట అమ్మబడును. ✆ 99512 48427, 99512 44827.

EDUCATION

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్స్. కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్స్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

REAL ESTATE

PLOT FOR SALE

నెల్లూరు రైల్వేస్టేషన్‌కి 7 km దూరంలో DTCP అప్రూవ్‌డ్ ప్లాట్స్ అమ్మబడును. అం॥ 35 వేలు మాత్రమే. లోన్ సౌకర్యం కలదు. 91214 52347

JOBS

బొటిక్‌లో పనిచేయుటకు Female స్టాఫ్ కావలెను. కంప్యూటర్ ఆపరేటర్ (F)-1, సేల్స్‌గర్ల్స్ (F)-2, టైలర్స్ (F)-2, ఫ్యాషన్ డిజైనర్ (F)-1. ✆ 90303 99977, 90520 59777

నెల్లూరులోని ప్రముఖ ఆక్వాఫీడ్ ఫ్యాక్టరీ తరపున ఆక్వాఫీడ్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మోటార్ బైక్ ఉండాలి ✆ 70133 32153, 97015 15664.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

ప్రముఖ టెలిమార్కెటింగ్ కొరకు డీలర్స్ డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. Franchise కొరకు సంప్రదించండి. 8142657223, 040 38163916.

BUSINESS OFFER

హోల్‌సేల్ వస్త్రవ్యాపారులకు మావద్ద ఆల్ శారీస్, డ్రస్‌మెటీరియల్స్, షూటింగ్ షర్టింగ్స్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు లభించును. Hyd: 7095930991/ 9121017798/ E/G ద్వారపూడి: 7337530469

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో ఛార్జెస్). సైకై ఇంజినీరింగ్, విజయవాడ - 88972 67259.

EDUCATION

DISTANCE EDUCATION

విశ్వశాంతి కాలేజి ఇంటర్, 10th, Degree, P.G, B.Ed, T.T.C అడ్మిషన్లకు సంప్రదించండి. B.బుజ్జిబాబు M.S.c, B.Ed. Cell: 81216 06889, 94915 37945.

B.A, B.Com, B.S.c, BLIS, BBA, M.A, M.Com, MBA, MCA, MLIS, Dip, B.Tech, M.Tech, Ph.D, Yearwise. ✆ 90300 30125/126.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 79953 92747, 96030 55647.

MARRIAGE SERVICES

యాదవ వివాహ పరిచయ వేదిక: తేది 5-01-2018, వేదిక : టౌన్‌హాలు, నెల్లూరు. సమయం : 9AM-1PM. ఫోటో, బైయోడెటాతో రావలెను. ఫీజు : 1000/- సుందరయ్య యాదవ్. సెల్ : 99497 12838.

PEOPLE CARE

OLD AGE HOME

విజయ్ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

REAL ESTATE

FLAT FOR SALE

పడారుపల్లె వేమూరి రామమూర్తి ఫ్లాట్‌లలో బ్లాక్ నెం. 5, ఫ్లాట్‌నెం. 12 గల 50 అంకణముల ఫ్లాట్ అమ్మబడును. సంప్ర: పుట్టా సత్యనారాయణ. ✆ 9121478891, 8341968704.

PLOT FOR SALE

సంక్రాంతి బంపర్ ఆఫర్, నగరవనం, స్పోర్ట్‌విలేజ్, ఇండస్ట్రియల్ పార్క్ దగ్గర్లో 16 1/2 అం॥ ప్లాట్ 1లక్ష 69వేలు స్పాట్ రిజిస్ట్రేషన్ పై 1/4KG వెండి కొద్దిరోజులు మాత్రమే. ✆ 94915 02699

TO-LET

కోవూరు, గాంధీపార్క్ సెంటర్ మెయిన్ రోడ్, తూర్పుఫేస్. 30 అంక॥ కట్టబడిన కమర్షియల్ భవనం. బ్యాంకులకు, ఆఫీసులకు బాడుగకు ఇవ్వబడును. ✆ 97001 05090, 81792 53874.

COMMERCIAL

1700 S.ft. 1st floor, Kay Kay Square (upstairs Kajaria Tiles Shop) Mini Bypass Road, Near Damro. Cell: 93471 00701, 83747 31616

JOBS

Wanted Doctors MBBS, DCH & Skin specialist. Ramachandra Hospital, Rajampet. ✆ 9666100254, 9866862008.

Golden Opportunity We are Offering Business Opportunity in Nellore for Part / Full Time 30K/ Month. Rtd Employees, Housewife. ✆ 76800 74620

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpinfratech@yahoo.in.

Wanted Fresh Graduates Male Below 25 Fluent in English for Post Of Medical rep. Salary + Allowances 18,000. ✆ 92464 21550, 98490 91550.

Female (Personal Secretary) Good Looking, English, Hindi, Telugu Speak & Write Fluency, Computer, Social Media Knowledge Must. Sales Exectutives M/F. good Salary & Incentives. Contact with C.V. & Photograph. FUNPARK ✆ 88977 94307

కొత్తగా ప్రారంభించిన మా కంపెనీ (2వ బ్రాంచ్) నందు జాబ్ చేయుటకు 28 మంది స్త్రీ / పులు అర్జెంట్‌గా కావలెను. జీ॥ 9,600+ DA 4,200+ ఫ్రీ రూమ్, 30 సం॥లోపు వారు వెంటనే సంప్ర॥. సింధు ప్రమోషన్స్, పత్తి వారి స్కూల్ ప్రక్కన, నవాబుపేట, నెల్లూరు. ✆ 97016 15063

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

బెంగుళూరు & మీ జిల్లాలో పనిచేయుటకు ప్యాకింగ్ బాయ్స్, రూరల్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, డ్రైవర్స్, లేడీ టెలికాలర్స్, హెల్పర్స్, ITI & డిప్లొమా ఆల్ ట్రేడ్స్ M/F కావలెను. రూమ్ + మీల్స్ ఫ్రీ. జీతం: 12-18,000. ✆ 91647 79321, 91646 58147.

ఫెయిత్ డా॥రమణి 10th క్లాస్ చదివిన అమ్మాయిలు, అబ్బాయిలు ఫిజియో అసిస్టెంట్స్‌గా, ఆయా కావలెను. మధుర స్వీట్స్ ఎదురువీధి, బృందావనం, నెల్లూరు.-1. ✆ 92464 65433

ఖMAX LIFE కంపెనీలో పనిచేయుటకు యువకులు, గృహిణులు, రిటైర్డ్ పర్సన్స్ కావలెను. Age: 25 to 65 లోపు, Qly: 10th to Degree. జీతం: 20,000/- 93470 33063, 99854 16172

శ్రీ లక్ష్మీశ్రీనివాస డిజిటల్ ప్లాజాలో పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను. ట్రంకురోడ్, నెల్లూరు. 0861-2321766. ఇంటర్వ్యూ తేది : 5-1-2018న షాపులో సంప్రదించండి.

మహేశ్వరి మోటార్స్ (స్వరాజ్ ట్రాక్టర్) నెల్లూరు, కావలి బ్రాంచీల నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ (F) కావలెను. ✆ 0861-2341798, 76809 02249, 94407 65047.

మాగుంట లేఅవుట్‌లోని బట్టలషాపు నందు పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 83176 77668.

ప్రముఖ బ్యాంకు సంబంధిత సంస్థ (నెల్లూరు)లో పనిచేయుటకు ★ అనుభవంగల కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 2 వీలర్ తప్పనిసరి. ✆ 90321 34222/90307 44999.

Indusind Bank Nellore నందు పనిచేయుటకు కలెక్షన్ ఏజెంట్లు కావలెను. విద్యార్హత : 10వ తరగతి ఇంటర్వ్యూ తేది : 4,5,6 జనవరి 2018. ✆ 90001 38576.

మా షోరూమ్‌లో పనిచేయుటకు 25 సం॥ల లోపు వయస్సు గల సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. సంప్ర॥ పసుమర్తి శిల్క్స్, పణతులవారివీధి, నెల్లూరు. ✆ 0861-2328556

నెల్లూరు సిటీలో మోక్ష యాడ్స్ నందు లుక్‌వాకర్ బోర్డ్సుకు పనిచేయుటకు పార్ట్‌టైమ్ వర్కర్లు కావలెను. సమయం: సా॥5 గం॥ నుండి 10 గం॥ వరకు మాత్రమే. జీతం: 200/- రోజుకి. Contact: 91004 29457, 99599 38008

TOURS & TRAVELS

గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

ఉజ్జయిని, సోమనాథ్ వగైరా: 18-3-2018 10 రోజులు ★ జైపూర్, మౌంట్‌అబూ వగైరా 10-4-2018 10 రోజులు నామా బాలసుబ్రహ్మణ్యం ✆ 99856 66123

సైకిల్ సవారీతో

ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ

ఏపీఎస్‌పీఎఫ్ బలగాల రిలే సైకిల్ యాత్ర

దగదర్తి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ శాఖలలో సైకిల్ వినియోగంలో మొట్టమొదటి శాఖగా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం(ఏపీఎస్‌పీఎఫ్) గుర్తింపు పొందింది. దీంతో వారు ప్రతిష్టాత్మకంగా సుదూర సైకిల్ యాత్రను ప్రారంభించారు. ఇందులో భాగంగా బుధవారం దగదర్తి మండలం అల్లూరు రోడ్డు నుంచి సైకిళ్లపై బయల్దేరారు. ఈ యాత్రను ఏపీ జెన్‌కో చీఫ్ ఇంజినీర్ చంద్రశేఖర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఏపీ ప్రత్యేక రక్షణ దళం శ్రీకాకుళం నుంచి ఇచ్ఛాపురం వరకూ 1500 మందితో గత డిసెంబరు 27న యాత్రను ప్రారంభించారు. రాష్ట్రంలోని 13 జిల్లాల మీదుగా 1168 కి.మీ.లు విడతల వారీగా చేపట్టిన యాత్ర ఈ నెల 7న ముగుస్తుంది. దగదర్తి నుంచి నెల్లూరు, వెంకటాచలం, గూడూరు, ఓజిలి మీదుగా 100 కి.మీ. యాత్ర కొనసాగి సాయంత్రం నాయుడుపేటకు చేరుకుంటుంది. యాత్ర రాయలసీమ జోన్ కమాండెంట్ బి.వి.రామిరెడ్డి ఆధ్వర్యంలో డీఐజీ ఏసురత్నం సహకారంతో ఎస్‌పీఎఫ్ డీఎస్పీ రెడ్డినాయక్ పర్యవేక్షణలో కొనసాగింది. వీరితోపాటు 150 మంది సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, ఆరోగ్య పరిరక్షణ అనే నినాదాలతో యాత్ర చేస్తున్నట్లు చెప్పారు. ప్రజల్లో అవగాహన పెంచి ప్రతి ఒక్కరూ సైకిల్ వినియోగించేలా చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎస్‌పీఎఫ్ డైరెక్టరు జనరల్ మదిరెడ్డి ప్రతాప్ ప్రేరణతో మూడేళ్ల క్రితం ప్రారంభమైన సైకిల్ వినియోగం నేడు పూర్తిస్థాయిలో సిబ్బంది వినియోగిస్తూ విధులకు సైతం సైకిల్‌పై వెళుతున్నారని అన్నారు. తద్వారా సిబ్బంది శారీరక దారుఢ్యం కలిగి మానసికోల్లాసంతో విధులు నిర్వహించగలుగుతున్నారని వివరించారు. ఏపీ ప్రభుత్వంతో పాటు పలు సామాజిక సంస్థలు, సైకిల్ క్లబ్బుల నుంచి తమ దళానికి ప్రశంశలు అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. నూతన సంవత్సరంలో ప్రతి పనికి మోటార్ వాహనం వినియోగించకుండా చిన్న పనులకు సైకిల్ వినియోగించి ఆరోగ్యం, మానసిక ఉల్లాసం పొందాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ జెన్‌కో ఎస్ఈ దేవప్రసాద్, సీనియర్ అకౌంట్స్ అధికారి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



సైకిల్ యాత్రను ప్రారంభిస్తున్న ఏపీ జెన్‌కో సీఈ

మెగా రాయితీ రుణాల మంజూరు మేళా

నెల్లూరు (సంక్షేమం), న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్‌కు సంబంధించి రాయితీ రుణాలు మంజూరై బ్యాంకుల నుంచి విడుదల కాని రుణాల కోసం ఈనెల 11న జన్మభూమి సందర్భంగా ఆయా మండలాల్లో, మున్సిపాల్టీలలో మేళా నిర్వహిస్తున్నట్లు బీసీ కార్పొరేషన్ ఇ.డి. వెంకటస్వామి పేర్కొన్నారు. 2016-2018 వరకు యూనిట్ల స్థాపనకు రాయితీ నిధులు విడుదలైన లబ్ధిదారులు వారి కేటాయించిన బ్యాంకులకు వెళ్లి 11వ తేదీ లోపల డాక్యుమెంటేషన్లు పూర్తి చేసుకోవాలన్నారు. దీనిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించామని రుణాల గ్రౌండింగ్‌కు సంబంధించి ఇబ్బందులను పరిష్కరించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూంను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనికి బ్యాంకర్లు, అధికారులు సహకరించాలని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

11న ఎం.బి.సి. కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపికలు

అత్యంత వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న సంచార వర్గీయులకు ఈనెల 11న ఆయా మండలాల్లో, మున్సిపాల్టీలలో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఎం.పి.డి.ఒ. కార్యాలయాలకు హాజరు కావాల్సిందిగా బీసీ కార్పొరేషన్ ఇ.డి. సూచించారు.

లెక్కలేనితనం!

(మొదటిపేజీ తరువాయి) వాటిని అందుబాటులో ఉంచారు. జలఫిరంగులు, తుంపర సేద్యం పరికరాల కోసం సుమారు రూ.3 కోట్ల మొత్తం వెచ్చించారు. ఇంత పెద్ద మొత్తం పెట్టి కొనుగోలు చేసిన పరికరాలు ప్రస్తుతం ఎక్కడ ఉన్నాయనే లెక్కలే అధికారుల దగ్గర లేకుండా పోయాయి.

అధికారుల నిర్లక్ష్యం

● 2016లో రాయలసీమ జిల్లాల్లో తీవ్ర కరవు



పరిస్థితులు ఉన్నాయి. పంటలు ఎండిపోకుండా కాపాడాలన్న ఉద్దేశ్యంతో జిల్లాలో జలఫిరంగులు, తుంపర సేద్యం పరికరాలు, హెచ్‌డీపీఈ గొట్టాలను పొరుగునే ఉన్న చిత్తూరు జిల్లాకు పంపాలని వ్యవసాయశాఖ ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయి. ఈ మేరకు అధికారులు అప్పటికప్పుడు లారీల్లో తరలించారు. జిల్లా నుంచి 288 జల ఫిరంగులు, 292 తుంపర సేద్యం పరికరాలు, 6,740 గొట్టాలను పంపారు. ఇలా పంపి ఏడాదిన్నర కాలం గడచింది. పని పూర్తయిన తర్వాత వాటిని వెనక్కు తెప్పించుకోవాల్సిన బాధ్యత వ్యవసాయశాఖపై ఉంది. ఇవేమీ పట్టించుకోలేదు.

కొసరే వెనక్కు వచ్చింది

వ్యవసాయశాఖ లెక్కల ప్రకారం చిత్తూరు జిల్లాకు మొత్తం 288 జల ఫిరంగులు పంపితే.. అక్కడి నుంచి ఇప్పటి వరకు కేవలం 92 మాత్రమే వెనక్కు తిరిగి వచ్చాయి. తుంపర సేద్యం పరికరాలు 292 పంపితే కేవలం 16 మాత్రమే వెనక్కు పంపారు. హెచ్‌డీపీఈ పైపులు 6,740 ఇక్కడి నుంచి తీసుకెళ్లి.. కేవలం 100 పైపులు మాత్రమే తీసుకువచ్చారు. ఇలా వచ్చిన వాటిని కూడా వ్యవసాయశాఖ అధికారులు రికార్డుల్లో నమోదు చేసుకుని.. రైతులకు ఇచ్చినట్లు చూపుతున్నారు. కార్యాలయాల్లో మాత్రం ఒక్కటీ లేదు.

● కొన్ని నెలలుగా జిల్లాలోని మెట్ట ప్రాంతాల్లో కరవు పరిస్థితులు నెలకొన్నాయి. పంటలను కాపాడుకోటానికి రైతు తంటాలు పడుతున్నాడు. ప్రత్యామ్నాయంగా అందుబాటులో ఉన్న యంత్రాలను వినియోగించే అవకాశం ఉన్నా.. వ్యవసాయశాఖ అధికారులు ఇంతటి స్థాయిలో కసరత్తు చేయలేదు.

● వ్యవసాయశాఖ లెక్కల ప్రకారం జిల్లాలో ప్రస్తుతం 130 జల ఫిరంగులు, 50 తుంపర సేద్యం పరికరాలు, 1,510 హెచ్‌డీపీఈ గొట్టాలు ఉండాలి. అందులో ఒక్కటి కూడా వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో లేవు.

ఉన్న వాటిని అప్పగించాం

రమణారావు, ఏపీఎంఐపీ పీడీ

ఉన్నతాధికారుల సూచన మేరకు జిల్లాలో ఉన్న జల ఫిరంగులు, తుంపర సేద్యం పరికరాలను పొరుగునే ఉన్న చిత్తూరు జిల్లాకు పంపినట్లు ఎపీఎంఐపీ పీడీ రమణారావు తెలిపారు. ఆయన 'ఈనాడు'తో మాట్లాడుతూ.. అక్కడి అవసరాలు తీరిన తర్వాత వాటిని వెనక్కు పంపాలని అక్కడి వ్యవసాయశాఖ అధికారులను కోరామని.. వారి నుంచి ఎలాంటి సమాచారం రావటం లేదన్నారు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన వాటిని వ్యవసాయశాఖ అధికారులకు అప్పగించామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత వ్యవసాయశాఖపై ఉందన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ దిలీప్‌కుమార్

జాతీయస్థాయి లగోరి పోటీలకు పెనుబల్లి విద్యార్థులు

పెనుబల్లి(బుచ్చిరెడ్డిపాళెం), న్యూస్‌టుడే: బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబల్లి ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్‌కె.షిరీన్, ఆలీ జాతీయస్థాయి లగోరి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని బుధవారం ఎంఈఓ దిలీప్‌కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది డిసెంబరు 16, 17 తేదీల్లో చిలకలూరిపేటలో జరిగిన రాష్ట్రస్థాయి అంతర్‌జిల్లాల ఛాంపియన్‌షిప్ పోటీల్లో నెల్లూరు జిల్లా జట్టు బాలికల విభాగంలో మొదటి స్థానం, బాలుర విభాగంలో తృతీయ స్థానం సాధించడంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించడం మంచి పరిణామం అన్నారు. వీరిద్దరు రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు వెల్లడించారు. ఈనెల 6, 7 తేదీల్లో కర్ణాటక రాష్ట్రం మంగళూరు పట్టణంలోని కడలూరు సౌత్‌గ్రౌడ్ పట్టణంలో జరిగే 7వ జాతీయ లగోరి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారన్నారు. జాతీయస్థాయి పోటీల్లో కూడా ప్రతిభ చూపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.పణీష్, వ్యాయామ ఉపాధ్యాయుడు సిరాజ్ అహ్మద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

కలిగిరి, న్యూస్‌టుడే : నూతన రోడ్డు నిర్మాణానికి సంబంధించిన నిర్ణీత కొలతలు, నిబంధనల మేరకు ధృవీకరణ పత్రాలు మంజూరు చేస్తామని ర.భ శాఖ రాష్ట్ర క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజినీర్ నయీముల్లా తెలిపారు. కలిగిరి-సంగం రోడ్డుపై కలిగిరి నుంచి పాతనాపురం వరకు రూ.10 కోట్ల నిధులతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. పలుచోట్ల నమూనాలు తీయించారు. రోడ్డు కొలతలను తీయించారు. పొడవు, వెడల్పు, ఎత్తుల వివరాలు తెలుసుకున్నారు. క్వాలిటీ కంట్రోల్ ఎస్‌ఈ వివేకానందరెడ్డి, ఈఈ చంద్రశేఖరరెడ్డి, డీఈ సుబ్బయ్య, జేఈ అనిల్, సుబ్బారెడ్డి తదితరులతో పాటు స్థానిక ర.భ ఏఈ నాగరాజు, గుత్తేదారు పైడాల బలరామిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయినులకు పురస్కారాలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే, తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా విద్యారంగంలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయినులకు ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ మందిరంలో బుధవారం మంత్రి గంటా శ్రీనివాసరావు పురస్కారాలను సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాధవ్, ఎస్‌ఎస్‌ఏ రాష్ట్ర ఈడీ శ్రీనివాస్, ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు, రెక్టార్ ఆచార్య గాయత్రిదేవి పాల్గొన్నారు. కస్తూరిబా బాలికా విద్యాలయం ప్రత్యేకాధికారుల విభాగంలో వి.శ్రీలక్ష్మమ్మ (కలిగిరి, నెల్లూరు), స్కూల్ అసిస్టెంట్ల విభాగంలో టి.శశి(ఏపీఎస్‌డబ్ల్యుఆర్‌ఎస్, సూళ్లూరుపేట, నెల్లూరు), సెకండ్ గ్రేడ్ టీచర్స్ (ఎస్‌జిటి) విభాగంలో పి.స్వతంత్రకుమారి(చిట్టమూరు, నెల్లూరు), ఐఈఆర్‌టీ విభాగంలో పి.రాజ్యలక్ష్మి(వెంకటగిరి, నెల్లూరు) పురస్కారాలు అందుకున్నవారిలో ఉన్నారు.

భూమి ఎవరిదైనా రాజును నేనే!



నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే

జిల్లాలో అన్యాక్రాంతమై వక్ఫ్, ఇనాం ఆస్తులను పరిరక్షించాల్సిన ప్రభుత్వంగాని, జిల్లా వక్ఫ్‌బోర్డు అధికారులుగాని ఎవరూ తగిన చర్యలు చేపట్టడంలేదు. ఆయా విలువైన భూములను కాపాడాలని ప్రభుత్వం 2014లోనే జీవో నంబరు 18ని విడుదల చేసింది. ఈ జీవో ప్రకారం వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ ద్వారా ఆస్తులను పరిరక్షించాల్సి ఉంది. ఈ కమిటీ ఛైర్మన్‌గా కలెక్టరు వ్యవహరిస్తారు. కమిటీ ద్వారా అన్యాక్రాంతమైన ఆస్తులను స్వాధీనం చేసుకునేలా సన్నాహాలు చేపట్టాల్సి ఉంది. ఈ ఉత్తర్వులు వచ్చి మూడేళ్లైనా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విశేషం. జిల్లాలోని 32 మండలాల్లో ఉన్న వక్ఫ్, ఇనాం భూములు ఇంకా కబ్జా కోరల్లోనే ఉన్నాయి.

కొన్ని ఉదాహరణలు పరిశీలిద్దాం

● జలదంకిలోని సర్వే నంబరు 903లోని అఫుర్‌ఖానాకు చెందిన 2.63 ఎకరాలు.

● ఉదయగిరిలోని ఖాజా సర్వీస్‌కు చెందిన సర్వే నంబరు 247లో 12.47 ఎకరాలు, చిష్టిపురంలోని మసీదుకు చెందిన 5 ఎకరాల స్థలం కబ్జా కోరల్లో ఉంది.

● కొండాపురంలోని గుడవలూరులో పీర్లచావిడికి చెందిన సర్వే నంబరు సర్వే నం.538లో 4.48 ఎకరాల ఆక్రమణ.

● పొదలకూరు మండలంలోని 14.91 ఎకరాలు, రాపూరు మండలంలో 40.87 ఎకరాలు, గూడూరులోని వరికొండలో 3.13 ఎకరాలు కబ్జాకు గురయ్యాయి.

● ఏఎస్ పేట, చిరమన, గుంపర్లపాడు, దూబగుంట గ్రామాల్లో 57.90 ఎకరాల వక్ఫ్ స్థలాలు అన్యాక్రాంతమయ్యాయి.

● చిల్లకూరు మండలంలో 20.06 ఎకరాలు, కోటలో 3.70 ఎకరాలు, నాయుడుపేటలోని సర్వే నం. 99, 67లో 4.83 ఎకరాలు ఆక్రమణ

● నెల్లూరు నగరంలోని మౌజన్ సర్వీసు కింద సర్వే నం. 598, 842, 849, 351/3, 358, 351/1, 351/5, 356/4, 356/6, 419/1, 419/3, కొండాయపాళెంలోని సర్వే నం. 143/1, నగరంలోని అఫూర్ ఖానాకు చెందిన విలువైన స్థలం, వివిధ సర్వే నంబరుల్లోని స్థలాలు మొత్తం 98.64 ఎకరాలవరకు ఆక్రమణల్లోనే ఉన్నాయి.

● నెల్లూరు కలెక్టరేట్ సమీపంలోని వక్ఫ్ బోర్డుకు చెందిన అంజుమన్ భవనం వర్గపోరులో చిక్కుకుంది. ఓ వ్యాపారి భవనాన్ని తమ వ్యాపార గోదాముగా మార్చేశారు. వీరికి నాయకుల అండదండలుండడంతో అధికారులు ఏమీ చేయలేక చేష్టలుడిగి చూస్తున్నారు.

నోటీసులు జారీ చేశాం

– మహ్మద్ హుస్సేన్, జిల్లా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్

జిల్లాలో వక్ఫ్ ఆస్తులను పరిరక్షించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా వ్యాప్తంగా వందలాది ఎకరాల భూములు, స్థలాలు ఆక్రమణకు గురై ఉన్నాయి. ఇందులో భాగంగా ఇటీవల వక్ఫ్, రెవెన్యూ రికార్డులను పరిశీలించాం. ఈ రెండు రికార్డుల్లో ఉన్న వివరాలను బట్టి ప్రథమంగా ఆక్రమణకు గురైన 773 ఎకరాల్లో 400 ఎకరాలకు(వాటి స్వాధీనంలో ఉన్న వారికి) నోటీసులు జారీ చేయడం జరిగింది. జీవో నంబరు 18 ప్రకారం ప్రభుత్వం ఇటీవలే ఆస్తుల పరిరక్షణకు టాస్క్‌ఫోర్సు కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఆధ్వర్యంలో త్వరలోనే చర్యలు ప్రారంభిస్తాం.



నాయుడుపేట నగర పంచాయతీ లోతువానిగుంట ఉన్నత పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల ఆటలు

భళా..! బడి పంతుళ్లు

పాఠశాలల బాగుకు కృషి ● సొంత నిధులతో మౌలిక వసతులు

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నారు ఈ గురుదేవులు. పిల్లలకు అవసరమైన సదుపాయాలు సమకూర్చుతున్నారు. పిల్లల చదువుకు పాటు పడుతున్నారు. పాఠశాలల్లో పిల్లలు పడే బాధలు చూసి తమ బిడ్డల్లా భావించి స్పందిస్తున్నారు. విధి నిర్వహణతోపాటుగా సేవాభావంతో మెలుగుతున్నారు. బోధనలో మేటి ప్రతిభ చూపుతూ తమ సంపాదనలో కొంత పిల్లల కోసం కేటాయిస్తున్నారు. ఉపాధ్యాయులు తలచుకుంటే దేనినైనా సాధించగలరనే సత్యాన్ని అక్షరాల నిజం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల బాగుకు సొంత నిధులు కేటాయించి పనులు చేస్తూ ఉపాధ్యాయ లోకానికే ఆదర్శంగా నిలుస్తున్నారు.



పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు

న్యూస్‌టుడే, నాయుడుపేటపట్టణం

నాయుడుపేట లోతువానిగుంట ఉన్నత పాఠశాల్లో దాదాపుగా ఏడు వందలమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. తరగతి ఎదురుగా ఉన్న ప్రాంగణం చాలా తక్కువ. పైగా వర్షం కురిస్తే మోకాటిలోతు నీరు చేరుతుంది. అడుగుతీసి అడుగు పెట్టలేని పరిస్థితి. విద్యార్థులు నడిచేందుకు పడుతున్న బాధలు చూశారు కొన్ని రోజుల కిందట హెచ్ఎం ఉపాధ్యాయులు. అంతే.. అనుకున్నదే తడవుగా అందరూ కూర్చుని సమావేశమయ్యారు. ప్రాంగణం వెంటనే చదును చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులపై ఆధారపడకుండా అందరూ చందాలు వేసుకున్నారు. హెచ్ఎం శోభనాకుమారి, జె.వెంకట్రావు, పి.ప్రసాద్, ఉపాధ్యాయులు వి.శేషాచలం, ఎం.వి.నగేష్, కె.శ్రీనివాసులు, ఒ.రమేష్, వి.సుబ్రమణ్యం, టి.కృష్ణప్రసాద్, డి.గురవయ్య, పి.సరళ, షేక్.ముంతాజ్ బేగం, కె.అన్నమ్మ, ఎ.సుధీర్, ఆర్.సావిత్రి, ఎన్.స్నేహలత, కె.ఎం.వరకుమారి, పి.శోభారాణి, .జె.హెచ్.మమత, ఎం.సుమతి, ఎన్.కిరణ్, పి.హెచ్.కుమార్, పి.నాగభూషణమ్మ, కె.శ్రీనివాసులు, సీహెచ్.కుమార్ కలిసి కొంత చొప్పున నగదు పోగుచేసుకున్నారు.

విద్యార్థులకు మైదానం ఏర్పాటు : ప్రాంగణంలోకి 80 ట్రక్కులపైగానే మట్టిని తరలించి యంత్రాలతో చదును చేయించారు. ప్రాంగణంలో వర్షపునీరు నిలవకుండా అద్దంలా చేశారు. పిల్లలు ప్రస్తుతం ఆటలాడేందుకు తిరిగేందుకు అనువుగా చేశారు. పాఠశాల ఉపాధ్యాయుడు జాతీయ అవార్డు గ్రహీత నెల్లూరుపల్లి నాగరాజు పాఠశాల్లోని తాగునీటి ట్యాంకు, పైపులైన్లు, స్నానపు గదులు, మరుగుదొడ్లు, కొళాయిలు మరమ్మతులు చేయించారు.



ప్రాంగణం శుభ్రం చేస్తున్న యంత్రాలు

ఉపాధ్యాయులకు స్ఫూర్తి

ప్రాంగణానికి ఉపాధ్యాయులు నిధులు వేసుకుని బాగు చేయడంతో ఇటీవల పరిశీలించిన బృంద సభ్యులు అభినందించారు. గురువులు పాఠశాల ప్రాంగణం బాగు చేయడంతో మండలంలోని పండ్లూరు వద్దనున్న స్టీలు కర్మాగారంలో పని చేసే సెంథిల్ అనే వ్యక్తి సైన్సు పరమైన చిత్రాలు వేయించేందుకు రూ.10 వేలు అందించారు. ఈ పాఠశాలను చూసి మరెన్నో పాఠశాలల ఉపాధ్యాయులు బాగు చేసేందుకు శ్రీకారం చుడుతున్నారు.

ఎన్నోఏళ్లుగా సేవలు

నాయుడుపేట మండలం విన్నమాల గ్రామానికి చెందిన హెచ్ఎం కె.ఎల్.ఎన్.రాజు, ఉపాధ్యాయులు శేషమ్మ, నాగరాజు పాఠశాల్లో మౌలిక వసతుల కల్పనకు సొంత నిధులను కేటాయించి పనులు చేయిస్తున్నారు. ఇప్పటికే కొన్నేళ్ల నుంచి లక్షలాది రూపాయలతో అభివృద్ధి చేసిన ఇక్కడి ఉపాధ్యాయ బృందం కొన్ని నెలలు కిందట బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళ్లారు. తాజాగా ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయిని శేషమ్మ మూడో తరగతి పిల్లలకు రూ.3500 నగదుతో ప్రత్యేక సమ దుస్తులు సమకూర్చారు. పిల్లలకు అవసరమైన వస్తు సామగ్రి అందిస్తున్నారు. ఈమె కొన్నేళ్లుగా పని చేస్తూ పాఠశాల అభివృద్ధికి హెచ్ఎంతో కలిసి పాటుపడుతున్నారు.

సేవలకే ప్రాధాన్యం

నాయుడుపేట బ్రాహ్మణవీధిలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం కేపీ ప్రేమలత, ఉపాధ్యాయినులు విజయకుమారి, ప్రియకుమారి, రాజ్యలక్ష్మి, వసంతమ్మ, మిగిలిన ఉపాధ్యాయినులు పిల్లల శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తున్నారు. ఇక్కడ 600 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఆడపిల్లలు కావడంతో ఉపాధ్యాయినిలు వీరిపై ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. వీరికి అవసరమైన వసతుల కల్పనకు సొంత సొమ్ము ఖర్చు చేస్తున్నారు.

మేమున్నామని మీకేం కాదని..

పేదలకు రాజనేని ట్రస్టు చేయూత

పాఠశాలల్లో వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

న్యూస్‌టుడే, చిల్లకూరు

పేదలకు అండగా నిలవాలన్న తలంపుతో సేవే పరమావధిగా.. మేమున్నామంటూ రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు భరోసా ఇస్తోంది. పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ట్రస్టును ప్రారంభించిన ఏడాదిలోనే దాదాపు రూ.25 లక్షలను వివిధ సేవా కార్యక్రమాలకు వెచ్చించింది. పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, నిరాదరణకు గురైన వృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వం నుంచి పింఛను అందకుండా ఉన్న వారికి చేయూత, మహిళల ఆర్థిక స్వావలంబనకు వృత్తి విద్యల్లో శిక్షణనిస్తూ వెన్నుతట్టి ప్రోత్సహిస్తోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిగా మొక్కల పెంపకాన్ని చేపట్టేందుకు సహకారం అందిస్తోంది. చిల్లకూరు మండలంలోని చేడిమాల గ్రామంలో స్థాపించిన రాజనేని రామానాయుడు ఛారిటబుల్ ట్రస్టు.





నెలబల్లిరెట్టపల్లి ప్రాథమిక పాఠశాలలో తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న వైనం.. కుట్టుశిక్షణ పొందిన మహిళలు



సేవలోనే సంతృప్తి : రాజనేని శ్రీనివాసులు, ట్రస్టు ఫౌండర్

పేదలకు సేవ చేయడంలోనే ఎంతో సంతృప్తి ఉంటుంది. పేద కుటుంబంలో జన్మించి ప్రభుత్వ వసతిగృహాల్లో ఆశ్రయం పొంది ఉన్నతస్థాయికి ఎదిగా. ప్రస్తుతం చార్టెడ్ అకౌంటెంట్‌గా హైదరాబాద్‌లో స్థిరపడ్డా. పేదలు అనుభవించే కష్టాలు తెలుసు. ఎంతోకొంత సమాజసేవ చేయాలన్న భావనతోనే ట్రస్టును ప్రారంభించాం. విద్య ద్వారానే ప్రయోజకులు అయ్యే అవకాశం ఉంది. పేద పిల్లలు చదువుకునే పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పిస్తే ఎలాంటి అసౌకర్యం లేకుండా శ్రద్ధగా చదువుకొంటారు. తద్వారా వారు మంచిస్థాయికి ఎదుగుతారు.



నక్కలకాలువకండ్రిగలో ప్రత్యామ్నాయ పాఠశాలను ప్రారంభిస్తున్న జేసీ ఇంతియాజ్

సేవకు తార్కాణాలివే..


- తిక్కవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం దాదాపు రూ.3.50 లక్షలను వెచ్చించి మరుగుదొడ్లను నిర్మించారు. ఇదే పాఠశాలలో రూ.3 లక్షలతో అత్యాధునిక డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేశారు.
- పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తూ, మొక్కల పెంపకానికి అవసరమైన వెయ్యి ట్రీగార్డులను రూ.4లక్షలు ఖర్చుచేసి వివిధ ప్రాంతాలకు పంపిణీ చేశారు. * నెలబల్లిరెట్టపల్లి దళితవాడలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తాగునీటిని అందించేందుకు రూ.60వేలు ఖర్చుచేశారు. ట్యాంకు, కొళాయిలను నిర్మించి తాగునీటి కొరతను తీర్చారు.
- నక్కలకాలువకండ్రిగ ప్రాంతంలో ఉన్న గిరిజన విద్యార్థులు దాదాపు 3 కి.మీ దూరంలో ఉన్న నెలబల్లిరెట్టపల్లి పాఠశాలకు జాతీయ రహదారిని దాటుకొని వెళ్లి చదువుకోవాల్సి పరిస్థితి. ఈ కారణంగా కొందరు విద్యార్థులు చదువుకు స్వస్తి పలికారు. దీన్ని గుర్తించిన ట్రస్టు స్థానికంగా రూ.2.50 లక్షలతో ప్రత్యామ్నాయ పాఠశాల భవనాన్ని నిర్మించడమే కాకుండా పిల్లలకు విద్యనందించేందుకు ఉపాధ్యాయుడ్ని నియమించేలా చొరవ చూపారు. ఇక్కడి పాఠశాల భవనాన్ని జేసీ ఇంతియాజ్ చేతులమీదుగా ప్రారంభించారు.
- వర్షాభావ పరిస్థితుల కారణంగా వేసవిలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. దాన్ని అధిగమించేందుకు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు ట్రస్టు ముందుకొచ్చింది. రూ.9లక్షలు వెచ్చించి ట్యాంకర్ల ద్వారా సమీప గ్రామాల్లో తాగునీటిని సరఫరా చేశారు.
- వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు రూ.3 లక్షలతో సమదుస్తులను అందజేశారు.
- మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు వారికి వృత్తి విద్యల్లో శిక్షణనిచ్చేందుకు చొరవ చూపుతున్నారు. ఈ క్రమంలోనే చిల్లకూరులో కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి 20 మంది మహిళలకు కుట్టు, అల్లికలను నేర్పించారు.
- నెల్లూరులోని బీఈడీ కళాశాలలో విద్యార్థుల తాగునీటి అవసరాలను తీర్చడంతోపాటు శుద్ధిజలాన్ని అందించే దిశగా రూ.2.50 లక్షలతో ఆర్వో ప్లాంటును నిర్మించి ఇచ్చారు.
- పాలిచర్లవారిపాలెం పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు సరఫరా చేసేందుకు రూ.లక్ష ఖర్చుచేసి విద్యుత్తు మోటారు,పైపులను ఏర్పాటు చేసి ట్యాంకు తదితరాలను నిర్మించారు.
- నిరాదరణకు గురైన వృద్ధులు, వికలాంగులకు తామున్నామంటూ భరోసా ఇస్తున్నారు. వివిధ కారణాల వల్ల ప్రభుత్వం నుంచి పింఛను మంజూరు కాకుండా ఉన్న వారిని గుర్తించి దాదాపు 20 మందికి ప్రతినెలా పింఛను అందించేలా చొరవ చూపుతున్నారు. అలాగే కిడ్నీ సంబంధిత, ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారికి మందులకు అవసరమయ్యే ఖర్చును ట్రస్టు భరిస్తోంది. ట్రస్టు సేవలను విస్తృతం చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకొంటోంది.

సంకల్పం సిద్ధించాలి

● శతశాతం సాధనకు కృషి ● సరికొత్త విధానాలకు శ్రీకారం

● 35 రోజులపాటు నిరంతర కార్యక్రమం

న్యూస్‌టుడే, రాపూరు



పరీక్ష రాస్తున్న రాపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

కొత్త సంవత్సరం ఆరంభం కాగానే జిల్లా కలెక్టర్‌తో పాటు విద్యా శాఖాధికారుల దృష్టి మొత్తం జిల్లాలోని పది విద్యార్థుల ఫలితాల సాధనపై పడింది. జిల్లాలోని 46 మండలాల్లో మొత్తం అన్ని విభాగాల్లో కలిపి 400దాకా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ విద్యా సంవత్సరం మార్చిలో జరగనున్న 'పది' పబ్లిక్ పరీక్షలకు 33 వేల నుంచి 34 వేలమంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఏటా జిల్లా వ్యాప్తంగా ఇంచుమించు పది విద్యార్థులకు 130 దాకా పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈసారి పరీక్ష కేంద్రాలెన్ని అన్న విషయం ఇంకా నిర్ధారించలేదు. అయితే ఈసారి పది విద్యార్థుల్లో మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించే దిశగా అధికారులు నూతన విధానాలను అవలంబిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈసారి రాష్ట్రంలోనే నెల్లూరు జిల్లాని పది పరీక్ష ఫలితాల్లో ప్రథమ స్థానం సాధించాలన్న లక్ష్యంతో అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా నాణ్యమైన విద్యతోపాటు పదికి పది పాయింట్లతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నూరు శాతం ఉత్తీర్ణత శాతాన్ని సాధించే అంశాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. గత ఏడాది జిల్లాలో దాదాపు నేటి నుంచే జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 'సంకల్పం' పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

రోజుకో పాఠ్యాంశంపై పరీక్ష

నాణ్యమైన విద్యాబోధన, పదికి పది పాయింట్లతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే ఈకార్యక్రమ ముఖ్యోద్దేశం. ఈనెల 3 నుంచి 35 రోజులపాటు (సెలవు దినాల్ని మినహాయించి) నిర్విఘ్నంగా సాగిస్తారు. అయితే ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల దాకా స్టడీ ఉంటుంది. మళ్లీ మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 4.30 గంటల దాకా స్టడీ ఉంటుంది. తర్వాత సాయంత్రం 4.30 నుంచి 5.30 గంటల దాకా గంట సేపు పరీక్ష నిర్వహిస్తారు. అదికూడా రోజుకో పాఠ్యాంశంపై పరీక్ష ఉండేలా చర్యలు తీసుకొంటున్నారు. ఆయా పరీక్ష రోజున సంబంధిత పాఠ్యాంశం బోధించే ఉపాధ్యాయుడు పరీక్ష డ్యూటీకి దూరంగా ఉంటారు. కానీ పబ్లిక్ పరీక్షల తరహాలోనే ఈ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. కానీ ప్రశ్న పత్రం కూడా పరీక్ష సమయానికే వాట్సప్‌లో వస్తుంది. జిల్లా కేంద్రం నుంచి వాట్సప్‌లో వచ్చిన పరీక్ష పత్రం ఆధారంగానే పరీక్ష నిర్వహిస్తారు. ఇదంతా విద్యార్థిలో ఏమేరకు పాఠ్యాంశాలపై పట్టు ఉందో పసిగట్టడడానికే. ఏ పాఠ్యాంశంలో విద్యార్థి వెనుకబడి ఉన్నాడో ఈ పరీక్ష ద్వారా అర్థం చేసుకొనేందుకు ఈ పరీక్షలు ఎంతగానో దోహదం కానున్నాయి. వెనుకబడిన పాఠ్యాంశంపై విద్యార్థికి మళ్లీ చక్కగా అర్థమయ్యే రీతిలో బోధన చేసి పదికి పది పాయింట్లు సాధించేలా చేయడమే అధికారులు, ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యంగా మారింది. ఇది జిల్లాలోని విద్యార్థులకు ఓ చక్కటి వరమేనని విద్యార్థుల తల్లితండ్రులు అంటున్నారు.



ప్రశ్న పత్రాన్ని పది విద్యార్థుల చేత రాయిస్తున్న ఉపాధ్యాయుడు

చాలా మంచి నిర్ణయం

విశ్వనాథ్, జిల్లా ఎస్ఎస్ఏ ప్రాజెక్టు అధికారి, నెల్లూరు

పది విద్యార్థులకు సంబంధించి కొత్తగా జిల్లా కలెక్టర్, డీఈవో కలిసి ప్రవేశపెట్టిన 'సంకల్పం' అనే కొత్త పథకం చాలా మంచి కార్యక్రమం. దీని ద్వారా 'పది' పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణతా శాతం గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. ఇది 35 రోజుల పాటు జరుగుతుంది. అధికారులు నిర్దేశించిన మేరకు ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో అమలు చేయకల్గితే ఆశించిన ఫలితాలు తప్పక వస్తాయి. విద్యార్థులు మంచి ప్రయోజకులు కాగలరు.



రక్తదానం చేస్తున్న సాయిసేవా సమితి (పాతచిత్రం)

సేవలతో ప్రాణదాతలయ్యారు!

న్యూస్‌టుడే, మల్లాం(చిట్టమూరు)

తీరప్రాంత గ్రామాల్లో ఒకటైన మల్లాం గ్రామం నుంచి చిన్న చిన్న సవాళ్లతో మొదలైన సాయి సేవా సమితి సేవలు ప్రాణదాతలుగా మిగిలేలా సేవలు విస్తరించాయి. పదేళ్ల కిందట పేద విద్యార్థులకు సేవలు అందించాలన్న లక్ష్యంతో సమితి ఏర్పాటైంది. పలువురు దాతల నుంచి విరాళాలు స్వీకరించడం పేద పిల్లలు చదువుకోలేనివారికి ఆర్థిక చేయూతనివ్వడంతో సేవలు ప్రారంభమయ్యాయి. అదే గ్రామంలో ఒక నిరుపేద రోడ్డు ప్రమాదంలో గాయపడి రక్తం సకాలంలో దొరకక పడిన నరక యాతనను గుర్తించిన సేవా సమితి సభ్యులు మెగాస్టార్ చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకుని తీసుకుని రక్తదానం చేయించేలా దాతలను ప్రోత్సహించాలని వచ్చారు.

ప్రజల్లో చైతన్య కార్యక్రమాలు : ప్రాణాపాయస్థితిలో ఉన్న రోగులను కాపాడాలనే సత్సంకల్పంతో ముందుకు వచ్చిన యువకులు ప్రస్తుతం వెయ్యి మందికిపైగా రక్త యూనిట్లను సేకరించారు. వెయ్యి మంది నుంచి రక్తం స్వీకరించారు. ఇందుకు అనుగుణంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. ఊటబావిలా శరీరం నుంచి రక్తం ఉత్పత్తి అవుతూనే ఉంటుందని వివరించారు. కొత్త రక్తంతో మరింత ఉత్సాహంగా ఉండవచ్చని రక్త దానం చేయడం ప్రాణదానంతో సమానమని ప్రజలకు వివరించారు. ఇలా అనేక మంది ప్రాణాలను కాపాడారు.

ఏటా రెండు శిబిరాలు : పదేళ్ల నుంచి ఇప్పటికి 19 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి నెల్లూరు రక్తనిధి కేంద్రానికి రక్తం అందించారు. ప్రతి సంవత్సరానికి రెండు సార్లు రక్తదానం శిబిరాలు ఏర్పాటు చేయించడం వారికి అవసరమైన ఏర్పాట్లను సాయిసేవా సమితి ఏర్పాటు చేయడం జరుగుతుంది. సాయి బాబా భక్తులను, విద్యార్థులను, ఉపాధ్యాయులను రక్తదానం చేసేలా ప్రోత్సాహన్ని అందించడం ప్రధానంగా సేవా సమితి సభ్యులు చేసే పని అని చెప్పొచ్చు. అంతేకాదు ఉగాది, సంక్రాంతి వంటి పండగలు, పర్వదినాలు సందర్భంగా హిందు సంప్రదాయాలు, ఆచారాలను ప్రజలకు తెలియజేసేలా చైతన్యం చేస్తుంటారు.

విపత్తుల సమయంలో ఆపన్నహస్తం : విపత్తులు, సంభవించినప్పుడు బాధితులను ఆదుకునేందుకు పలువురు దాతల నుంచి విరాళాలు స్వీకరించడం, జిల్లా అధికారుల ద్వారా బాధితులకు చేరవేయడంవంటి సేవా కార్యక్రమాల్లో తీరగ్రామాల్లో సేవలు అందించేందుకు మేమున్నాం అంటూ ముందుకు వస్తుంటారు. సాయి సేవా సమితి అధ్యక్షుడు డీవీ రమణయ్య 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ తాము సంపాదించిన దాంట్లో కొంత పేదలకు సేవ చేయాలన్న సంకల్పం నుంచి సాయిసేవా సమితి ఏర్పాటైందన్నారు. మా వంతుగా సమాజ సేవ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు.

నేడు సమాజంలో అనేకమంది మహిళా ఆణిముత్యాలు ఉన్నారు. ఇలాంటి వారిలో కొందరు క్రీడల్లోనూ.. మరికొందరు రాజకీయాలలోను.. ఇంకొందరు ఇలా అనేక సేవా రంగాల్లో రాణిస్తుంటారు. వీరిలో మరికొందరు ప్రత్యేకంగా మానవత్వాన్ని చాటుకుంటూ ఎలాంటి ఆపద వచ్చినా.. ఎవరు ఏ కష్టాల్లో ఉన్నారని తెలిసినా మేమున్నామన్న ధైర్యాన్ని ఇచ్చి ఆదుకునే మహిళలు మరికొందరు ఉన్నారు. వారిలో విజయ లాంటి వారు చాలా అరుదుగా ఉంటారు. ఎంతదూరమైనా సైకిల్‌పైన.. కాలినడకతోనూ వెళ్లిపోతూ మహిళగా కాకుండా నేటి సమాజంలో ప్రత్యేక మహిళగా రాణిస్తున్న ఆమె సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఆమె సేవాభావాన్ని తెలుసుకుందాం



పేదలకు భోజన ప్యాకెట్లు అందిస్తున్న దృశ్యం

కష్టాలపై విజయం

ఎవరు ఆపదలో ఉన్నా అభయహస్తం

న్యూస్‌టుడే, నెల్లూరు (జిల్లా పరిషత్తు)

మగవారికి దీటుగా మనోధైర్యం.. వాక్చాతుర్యం.. ఎంతటి వారినైనా సూటిగా ప్రశ్నించేతత్వం.. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకున్న విజయ ప్రశంసనీయురాలు. నెల్లూరు నగరంలోని మూలాపేట కోనేటిమిట్ట ప్రాంతంలో ఆమె నివాసం ఉంటారు. కుటుంబపరంగా ఎన్నో కష్టాలున్నా వీటికి జడవక తన సేవా కార్యక్రమాలను చాటుతున్నారు. అర్ధరాత్రి అయినా ఇంటికొచ్చి ఎవరు ఆపదలో ఉన్నామని పిలిచినా చాలు ధైర్యంగా వెంటనే ఆ పరిస్థితులను ఎదుర్కొని బాధితులకు అండగా ఉంటారు. ముఖ్యంగా 2015 నవంబరులో వచ్చిన భారీ తుపాను సమయంలో ఆమె బాధితులకు అందించిన బాసటతో ప్రశంసనీయురాలయ్యారు. రాత్రింబవళ్లు కష్టించి బాధితులను కంటికి పాపలా కాపాడారు. మూలాపేటలోనే కోనేటిమిట్ట, కొండదిబ్బ, మల్లికార్జునవీధి తదితర ప్రాంతాలలో ఇళ్లు నీళ్లల్లో మునిగిపోయిన సమయంలో వారిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు చేర్చారు. తమ ఇంట్లో కూడా కొంత మందికి ఆశ్రయమిచ్చి.. అన్నాహారాలు కూడా స్వయంగా ఇంట్లో వడ్డించి ఆకలి తీర్చారు. వర్షాల్లో దాదాపు ఎనిమిది రోజులపాటు వేగవంతంగా చర్యలు తీసుకునేందుకు ఆమె పోషించిన పాత్ర ఎనలేనిది.

మహిళలకు అండ : ప్రధానంగా భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నుంచి గతంలో ముఖ్యపాత్ర పోషించిన ఆమె మహిళలు కష్టంలో ఉన్నపుడు.. అనేక రకాల వేధింపులకు గురైన సమయంలో అనేకమందికి అండగా నిలిచారు. కొంతమంది మహిళలను వెంటబెట్టుకుని వెళ్లి కష్టాల్లో చిక్కుకున్న మహిళలను అక్కున చేర్చుకుని నేనున్నానంటూ భరోసా ఇచ్చారు.



పేద కార్మికులకు కౌన్సిలింగ్ ఇస్తూ..

ఆకతాయిలకు హడల్ : మహిళలను వేధించే అల్లరి మూకలకు ఆమె స్వయంగా రంగంలో దిగి అనేకసార్లు బుద్ధి చెప్పారు. వారిని పోలీసులకు అప్పచెప్పి పెద్దలను పిలిపించి వారి చేత దండించి కొంతమంది ప్రవర్తనలో మార్పును తీసుకొచ్చారు.

దొంగలను పోలీసులకు అప్పగింత : తాము నివసిస్తున్న ప్రాంతంలో రాత్రి వేళల్లో అప్రమత్తంగా ఉండి దొంగలను సైతం వెంటాడి స్వయంగా పట్టుకుంటున్నారు. సాహసంతో కూడిన చర్యలను ఆమె స్వయంగా నిర్వహించడం నగర ప్రజలు ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నారు. అరుదుగా ఉండే ఇలాంటి మహిళల్లో విజయ సమాజం పట్ల ఆమె చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రజలు ఆనందిస్తున్నారు.

హాయ్! బుజ్జీ!!



రంగు రంగుల పేపర్ వెయిట్‌లు...
వాటి లోపల్లోపల చిత్రమైన ఆకారాలు...
మధ్య మధ్యలో గాలి బుడగలు...
అక్కడక్కడా అలంకారాలు...
అన్నీ కలిసి గుండ్రటి ఆ గాజులో...
ఎలా దూరాయి చెప్మా?

పేపర్ వెయిట్.. తయార్!

మనం స్కూళ్లలో, కార్యాలయాల్లో గాజు పేపర్ వెయిట్‌లను చూస్తూనే ఉంటాం కదూ. పరీక్షించి వాటిని ఎప్పుడైనా చూశారా? లోపల బోలెడు రంగులుంటాయ్. ఆకులు, పువ్వుల్లాంటి డిజైన్‌లుంటాయ్. మధ్య మధ్య నీటి బిందువుల్లా కనిపించే గాలి బుడగలుంటాయ్. అవన్నీ లోపలికి ఎలా వెళ్లి ఉంటాయ్? ఎప్పుడైనా ఆలోచించారా? లోపలికి వెళ్లినట్టు ఎక్కడా దారి కనిపించదు. ఎక్కడా అతికినట్టూ అనిపించదు. మరి అంత అందంగా, గుండ్రంగా అవి ఎలా తయారవుతాయబ్బా?

తయారీ ఎలా?



1

◆ గాజు పేపర్ వెయిట్‌లను తయారు చేయడానికి మూల పదార్థంగా కరిగి ఉన్న గాజు ద్రవాన్ని వాడతారు. గాజు ముక్కల్ని 2000డిగ్రీల ఫారన్‌హీట్ దగ్గర మండించి ద్రవరూపంలోకి మారుస్తారు. అది ఒక కొలిమి దగ్గర ద్రవరూపంలో పై నుంచి కారుతుంటుంది. అక్కడ దూరం నుంచి గాలి ఊదడానికి వీలుగా ఉండేలా స్ట్రాలాంటి ఇనుప గొట్టాన్ని వాడతారు. దాని చివరను గాజు ద్రవం పడే దగ్గర పెట్టి గుండ్రంగా తిప్పుతూ ఉష్ణోగ్రతని తగ్గిస్తారు.



2

◆ అది కొంచెం కొంచెం గట్టి బడే సమయంలో చమ్కీల్లాంటివాటిని, రంగుల్నీ అద్దుతారు. పొడవు గొట్టాన్ని అటూ ఇటూ తిప్పుతూ మెత్తగా ఉన్న గాజును మెలికలు తిప్పి రకరకాల ఆకారాలు సృష్టిస్తారు.



3

◆ లోపలి డిజైన్ పూర్తయిన తర్వాత పైన మరోసారి గాజు ద్రవం పోసి గొట్టాన్ని గుండ్రంగా తిప్పుతారు. దాన్ని ఓ గుంట గరిటలాంటి దాంట్లో పెట్టి గుండ్రంగా తిప్పుతూ బంతి ఆకారం తెస్తారు.



4

◆ గొట్టానికి చివరిగా ఉన్న గాజు బంతిని చాకుతో కత్తిరించి అడుగుభాగాన్ని చదును చేస్తారు. అంతే. వేడి పూర్తిగా చల్లారే వరకూ పక్కన పెట్టి తర్వాత దాన్ని ప్యాక్ చేసేస్తారు. వాటినే మనం బజార్‌లో కొనుక్కుంటాం.

◆ ఇది సాధారణంగా గాజు పేపర్ వెయిట్ తయారీలో పాటించే విధానం. ప్రాంతాల్ని బట్టి ఈ విధానంలో కొన్ని మార్పులు ఉంటుంటాయి. కొన్నింటిని ఒక్కొక్కటిగా మనుషులే తయారు చేస్తే మరి కొన్ని ఫ్యాక్టరీల్లో పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. గాజు పేపర్ వెయిట్‌లతోపాటు ఇప్పుడు ప్లాస్టిక్, రెజీన్‌లతో చేసిన పేపర్ వెయిట్‌లనూ ఎక్కువగా వాడుతున్నారు.

పుట్టింది ఎప్పుడంట?


- 1845 నుంచి 1860ల మధ్యలో తొలిసారిగా యాంటిక్ పేపర్ వెయిట్‌లను తయారుచేశారు.
- జస్టిన్ స్కూబర్ట్ అనే ఆయన మొదటగా వీటిని తయారు చేశారని చెబుతారు. ఎక్కడంటే ఫ్రాన్స్‌లో.
- ఇప్పుడు మనం చూస్తున్న గాజు వెయిట్‌లు మాత్రం 1940ల తర్వాత పుట్టినవే.

లోపల పువ్వులెలా?

- ద్రవపు గాజు మెత్తబడే సమయంలో ప్రత్యేకమైన పరికరాల్ని ఉపయోగించి చిన్న పువ్వులు, ఆకుల్లాంటి డిజైన్‌లను ముందే చేసి పెట్టుకుంటారు. వాటిని వెయిట్ తయారు చేసేప్పుడు లోపలే ముందు అందంగా పేరుస్తారు. రంగులు అద్దడం అయినా అంతే. నీటి బిందువుల్లా కనిపించాలనుకున్న చోట స్ట్రాలాంటి గొట్టంలో నుంచి గాలిని ఊదుతారు. దీంతో లోపల సన్నని గాజు బుడగలొస్తాయి.



దారి కనుక్కోండి!




సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్

ఇక్కడున్న బొమ్మలు, వాక్యాల ఆధారంగా ఖాళీల్లో వచ్చే పదాలేంటో కనుక్కోగలరా?

1. We [ ] with our
2. We [ ] with our
3. We [ ] with our
4. We [ ] with our
5. We [ ] with our

జవాబులు: స్కూల్ సవాల్: 1.1857 2.పోర్చుగల్ 3.రాయ్‌పూర్
కవలలేవి: 2,4 సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్: 1.Smell 2.See
3.Listen 4.Taste 5.Touch

బిలింబా & బబ్లూ - అండమాన్‌లో సాహసాలు 1



ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?

స్కూల్ సవాల్

1. మన దేశంలో సిపాయిల తిరుగుబాటు ఎప్పుడు జరిగింది?
2. వాస్కోడీగామా ఏ దేశస్థుడు?
3. ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?



- షణ్ముఖరావు, తొమ్మిదో తరగతి
బి. నేతాజీ, ఏడో తరగతి,
జడ్పీహెచ్ స్కూల్, చల్లవానిపేట, శ్రీకాకుళం జిల్లా

ఆణిముత్యం

మంచిపనిని మించిన పూజలేదు, మానవత్వాన్ని మించిన సంపద లేదు

- మదర్ థెరిసా

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Thumb - థమ్
Subtle - సటల్

కవలలేవి?

ఒకేలా ఉన్న జతను పట్టుకోండి



మనసున్న దాతృత్వం

రూ.లక్షల్లో వ్యయం
సమకూరుతున్న సౌకర్యాలు
ప్రభుత్వ పాఠశాలల్లో పెరుగుతున్న విద్యార్థులు



కొడవలూరు మండలంలోని రెడ్డిపాళెం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో రెండేళ్ల క్రితం కేవలం 26 మంది విద్యార్థులు ఒకటో తరగతి నుంచి 8 వ తరగతి వరకు చదువుకొనేవారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో ఆ పాఠశాలను మూసివేయాలని జిల్లా ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఆ సమయంలో పాఠశాలకు కేవి శేషయ్య ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన గ్రామంలో ఇంటింటికి వెళ్లి పిల్లలకు పాఠశాలలో చేర్పిస్తే ప్రైవేటు బడుల్లో మాదిరిగానే ఆంగ్లమాధ్యమంలో బోధన చేస్తామన్నారు. సొంత నిధులు వెచ్చించి విద్యార్థులందరికీ ప్రైవేటు పాఠశాలల్లో మాదిరిగా నాలుగు జతల సమదుస్తులు, దూరం వచ్చే విద్యార్థులకు సైకిళ్లు, స్కూల్ బ్యాగులు, నోటుపుస్తకాలు, పెన్నులు, తదితర విద్యాసామగ్రిని అందించారు. రూ.8 లక్షలతో భవనాలను నిర్మించారు. క్రీడా సమగ్రిని కూడా సమకూర్చారు. నేడు 196 మంది విద్యార్థులతో జడ్పీఉన్నత పాఠశాలగా పురోగమిస్తుంది.


ఈ చిత్రం చూడండి. కావలి పట్టణంలోని 27వ వార్డులోని పురపాలక సంఘం పాఠశాల ఇది. ఒకప్పుడు పాడుబడి, గచ్చుపగిలి.. అరుబయట అంతా మట్టితో అధ్వానంగా ఉండేది. దీంతో స్థానిక వార్డు కౌన్సిలర్ గుంటుపల్లి శ్రీదేవ చౌదరి పాఠశాల పరిస్థితిని చూసి చలించారు. పేద విద్యార్థులు చదువుకునే ఈ పాఠశాల, ఇక్కడే ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆధునికీకరించాలని తలంచారు. సొంతనిధులతో పాఠశాలకు మరమ్మతులు చేయించి రంగు వేయించారు. చిత్రంలో చూసినట్లు నూతన పాఠశాల భవనంగా తీర్చిదిద్దారు.



కొడవలూరు, న్యూస్‌టుడే

ఒక వైపు ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాగాని ఇంకా పేదల పిల్లలు బడిబాట పట్టడడంలేదు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అడ్డగోలు ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులను పీడించుకొని తింటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుండడంతో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి. తల్లిదండ్రుల అవగాహనలోపం, ఉపాధ్యాయుల నిర్లక్ష్యధోరణులే దీనికి కారణమని తెలుస్తోంది. జిల్లాలోని కొందరు ఉపాధ్యాయులు తాము పని చేస్తున్న పాఠశాలలను అభివృద్ధి చేయాలని పూనుకోవడంతో వారికి దాతలు కూడా అండదండలు ఇస్తున్నారు. పాడుబడ్డ భవనాల స్థానాల్లో కొత్త భవంతులు నెలకొన్నాయి. పగిలిన బల్లలను తొలగించి కొత్త బల్లలు ఏర్పాటు చేస్తున్నారు. నల్లబల్లల స్థానంలో డిజిటల్ తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థులను ఆకట్టుకొనేవిధంగా ఆటపాటల ద్వారా విద్యాబోధన చేయడమే కాకుండా బడి అంటే గుడితో సమానమని దాతలు సహాయ సహకారాలు అందిస్తున్నారు. నేడు జిల్లాలో కొన్ని పురాతన ప్రభుత్వ పాఠశాలలు కొత్తభవనాలతో రంగుల మయంగా మారాయి.

ఏ చరిత్ర వెనక ఏమున్నాగాని సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి మాత్రం ఒక్క చదువుకే ఉంది. అలాంటి చదువు నేడు అంగట్లో సరకులా మారిపోవడంతో ఎందరో నిరుపేదలు ఇంకా అక్షరాలకు ఆమడ దూరంలో ఉన్నారు. అది అభివృద్ధిలో దేశం వెనకడుగు వేయడానికి కారణమైందని మేధావుల భావన. పట్టణాల కన్నా పల్లెల్లోనే ఎక్కువగా నిరక్షరాస్యులు ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. దాతల చేయూతతో ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు సమకూరడంతోపాటు విద్యార్థుల సంఖ్యకూడా క్రమంగా పెరుగుతున్న వైనంపై 'ఈనాడు-ఈటీవీ' పరిశీలనాత్మక కథనం.



పూర్వ విద్యార్థులచే దత్తత

పాఠశాలలో ఎక్కువగా నిరుపేద గిరిజన బాలబాలికలే అధికంగ ఉన్నారు. వారి చదువు పూర్తిగా కొనసాగాలంటే పూర్వవిద్యార్థులు, విద్యావంతులైన వారు సహకారం ఇవ్వాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరారు. తొలుత తమ కుమార్తె శశిప్రియ నలుగురు పేద విద్యార్థులను దత్తత తీసుకోవడం జరిగింది. ఎంతో మంది విద్యార్థులు మందుకు వచ్చారు. ఒక్క ఏడాదిలోనే 50 మంది విద్యార్థులను 23 మంది విద్యార్థులు దత్తత తీసుకున్నారు. దత్తత తీసుకున్నవారు ఏడాదికి రూ.2,500 చొప్పున చెల్లించడమేగాక చదువు పూర్తయ్యే వరకు వారే ఖర్చులన్నీ భరిస్తారు. ఏటా రూ.1.25 లక్షలు చెల్లిస్తారు. ఆ విద్యార్థుల ప్రగతి నివేదికను హెచ్‌ఎం దాతలకు అందిస్తున్నారు.

చెంతకే మౌలిక సదుపాయాలు

కావలి : కావలి పట్టణంలోని 27వ వార్డులో కోఆపరేటివ్‌కాలనీ, క్రిస్టియన్‌పేటలు ఉన్నాయి. ఇక్కడ అధికంగా పేద పిల్లలు ఉన్నారు. చుట్టూ కార్పొరేట్ పాఠశాలలు ఉన్నా డబ్బు పెట్టి చదివేస్థోమతలేని పేదపిల్లలు ఇక్కడకే వచ్చేవారు. పాఠశాలలో మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం ఉండేదికాదు. భవనం కాలంచెల్లి అధ్వానంగా ఉండేది. పైభాగంలోనే అంగనవాడీకేంద్రం నిర్వహించేవారు. స్వచ్ఛభారత్ పథకంలో పురపాలక సంఘం మరుగుదొడ్ల నిర్మాణానికి కొంతనిధులు మంజూరు చేయించి, వీటికి స్థానిక కౌన్సిలర్ సొంతనిధులు కొంత జోడించి ఆధునిక మరుగుదొడ్లు నిర్మించారు. పాఠశాల లోపలిభాగంలో, పగిలి, గచ్చును, తలుపులు, కిటికీలు అన్నీ మరమ్మతులు చేయించారు. మొత్తం మీద రూ.3 లక్షల దాతృత్వంతో పాఠశాల, అంగన్‌వాడీకేంద్రాలను ఆధునికీకరించి స్ఫూర్తిగా నిలిచారు.



విద్యార్థులకు బ్యాగులు, ఇతర సామగ్రి అందిస్తున్న సంస్థ ప్రతినిధులు



కొడవలూరు : రెడ్డిపాలెం ఉన్నత పాఠశాలలో మొక్కలకు నీరు పోస్తున్న విద్యార్థులు

నాలుగేళ్లుగా చేయూత

పెళ్లకూరు: పెళ్లకూరు మండలం శిరసనంబేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధిలో ఇదే పంచాయతీలో ఉన్న అమ్మన్ ట్రై పరిశ్రమ చేయూనిస్తోంది. ఏటా ఇక్కడ విద్యార్థులకు బ్యాగులు, నోటుపుస్తకాలు, ఇతర సామగ్రి అందిస్తోంది. దాదాపు 190 మంది విద్యార్థులు ఇక్కడ చదువుతుండగా వారికి రోజూ శుద్ధి నీటిని అందిస్తున్నారు. నాలుగేళ్లుగా చేయూతనందిస్తున్నారు. బడిలో ఉపాధ్యాయులకు అవసరమైన బల్లలు ఇతర సామగ్రి ఇస్తున్నారు.

అదృష్టంగా భావిస్తున్నా..

– కేవీ శేషయ్య, ప్రధానోపాధ్యాయుడు, రెడ్డిపాళెం జడ్పీ ఉన్నత పాఠశాల



పేదపిల్లలకు చదువు చెప్పే అవకాశం దక్కడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నా. దాతల ఔదార్యం, పూర్వవిద్యార్థులు చూపిన మమకారం, గ్రామస్థుల సహకారంతోనే పాఠశాలను అభివృద్ధి చేశాం. ఉపాధ్యాయుడు కేవలం జీతాగాడు మాత్రమే కాదు తాను బోధిస్తున్న పాఠశాల అభివృదిద్ధకి నేను సైతం అంటూ కదలాలి. సొంత లాభాన్ని కొంత మానుకో గలిగితే ప్రభుత్వ పాఠశాలలు పూర్వ వైభవాన్ని సంతరించుకోవడం పెద్ద కష్టం కాదు.



ఈ చిత్రంలో కనిపిస్తున్నది కార్పొరేట్ పాఠశాల భవనం అనుకుంటే పొరపడ్డట్లే. వెంకటాచలం మండలంలోని నిడిగుంటపాళెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం. ఈ భవనం ప్రభుత్వ నిధులతో నిర్మించింది కాదు. నిడిగుంటపాళెం గ్రామంలో పుట్టి ఈ పాఠశాలలో ప్రాథమిక విద్య చదివి అమెరికాలో మంచి పేరున్న వైద్యుడిగా ఎదిగిన దాత ననమాల ప్రేమసాగర్‌రెడ్డి రూ.50 లక్షలతో ఈ భవనాన్ని నిర్మించారు. ఈ భవనం నిర్మించిన స్థలం కూడా ఆయన సొంత నిధులతో కొనుగోలు చేసిందే.

'జన్మభూమి-మాఊరు'కు ముఖ్యమంత్రి

- 6న మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు కోడూరుపాడు గ్రామసభకు హాజరు
- 7న మంత్రి లోకేష్ రాక
- ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా పాలనాధికారి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అయిదో విడత 'జన్మభూమి- మాఊరు' కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ నెల 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా పర్యటనకు రానున్నారని జిల్లా పాలనాధికారి రేవు ముత్యాలరాజు తెలిపారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై బుధవారం సాయంత్రం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 6వ తేదీ మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నెల్లూరు గ్రామీణం మండలంలోని కోడూరుపాడులో ఏర్పాటు చేసిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో పాల్గొంటారన్నారు. ఈ నెల 5వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్, 7వ తేదీన మంత్రి లోకేష్‌బాబు, 8వ తేదీన ప్రిన్సిపల్ సెక్రటరీ జవహర్‌రెడ్డి జిల్లాకు రానున్నారని, అలాగే 11 నుంచి 16వ తేదీ వరకు ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు జిల్లాలోనే ఉంటారని, మార్చి 16వ తేదీన మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నెల్లూరు పర్యటనకు రానున్నారని వివరించారు. ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని, అందుకు తగిన కార్యాచరణను రూపొందించాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ మాట్లాడుతూ సభాస్థలి వద్ద బారికేడ్లు పటిష్ఠంగా ఏర్పాటు చేయాలని, హెలీప్యాడ్ నుంచి సభాస్థలి వరకు దుమ్ము, పిచ్చి మొక్కలు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో జేసీ ఏఎండీ ఇంతియాజ్, నెల్లూరు ఆర్డీవోలు, నగరపాలక సంస్థ కమిషనర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి పర్యటనపై జిల్లా అధికారులతో సమీక్షిస్తున్న జిల్లా కలెక్టరు ముత్యాలరాజు

సభకు స్థల పరిశీలన

ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు





హెలీప్యాడ్ ఏర్పాటుకు జేసీబీతో చదును పనులు.. సభాస్థలికి గ్రావెల్ రోడ్డు నిర్మాణం

కోడూరుపాడు(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈనెల 6న జిల్లాలో జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఇందుకు నెల్లూరు గ్రామీణ మండలం కోడూరుపాడు గ్రామాన్ని అధికారులు ఎంపిక చేశారు. బుధవారం కోడూరుపాడులోని ఇసుక దిబ్బలు ప్రాంతం, సర్కారు పేపర్ మిల్లు తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం సీఎం సభ నిర్వహణకు అనువైన స్థలంగా గుర్తించి నిర్ణయం తీసుకున్నారు. కలెక్టర్ ముత్యాలరాజు, గ్రామీణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మేయర్ అజీజ్, ఎంపీడీవో వసుమతి, తహసీల్దారు నరసింహులు తదితర అధికారులు ఏర్పాట్లపై సమాలోచన చేశారు. అనంతరం సర్కారు పేపర్‌మిల్లు స్థలంలో హెలీప్యాడ్‌ను ఏర్పాటుకు, ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఇళ్ల స్థలాల లేఅవుట్‌లో సీఎం సభను నిర్వహించేలా స్థలాన్ని గుర్తించారు. సీఎం పాల్గొనున్న జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి దాదాపు 25 వేల మంది జనాభా రావచ్చని అంచనా వేశారు. అందుకు తగ్గట్టు ఏర్పాట్లను చేపడుతున్నారు. బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు ఉన్నతాధికారులు పరిశీలన చేశారు. స్థానిక నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి సీఎం సభాస్థలి పనుల బాధ్యతను అప్పగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లేబూరు పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

గిరిజన అభ్యర్థులకు నైపుణ్య శిక్షణతోపాటు ఉపాధి

నెల్లూరు (సంక్షేమం), న్యూస్‌టుడే: నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం, కడప జిల్లాల్లోని గిరిజన నిరుద్యోగ యువతకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా వివిధ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు ఐ.టి.డి.ఎ. పి.ఒ. కమలకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో ఎలక్ట్రీషియన్, ఫ్రంట్ ఆఫీసర్ ఎగ్జిక్యూటివ్, రిటైల్ ట్రైనింగ్ అసోసియేట్ కోర్సులలో శిక్షణ ఇస్తామన్నారు. ఇందుకు పదో తరగతి ఆపై తరగతులు చదివి ఉండాలని, 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులన్నారు. ఆసక్తి గల వారు ఈనెల 8వ తేదీన వెంకటాచలం ఎర్రగుంట గ్రామంలోని వైటీసీ కేంద్రానికి హాజరు కావాలన్నారు.

మత్స్య రంగం సుస్థిర అభివృద్ధికి ప్రణాళిక

ముత్తుకూరు, న్యూస్‌టుడే: మత్స్యరంగం సుస్థిర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు మత్స్యశాఖ కమిషనర్ రామ్‌శంకర్‌నాయక్ పేర్కొన్నారు. బుధవారం ముత్తుకూరు మత్స్య కళాశాలలో శ్రీవెంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయ డీన్ డాక్టర్ టీవీ రమణ, ఆప్కాబ్ ఛైర్మన్ పాలుశెట్టిలతో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విస్తారంగా ఉన్న తీర ప్రాంతంలో విజ్ఞానం, సాంకేతికత జోడించి రెండంకెల వృద్ధి సాధించేందుకు అవకాశాలను పరిశీలించినట్లు తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో 2050 నాటికి మత్స్యరంగంలో ప్రపంచంలోనే ప్రథమ స్థానానికి చేరుకునేందుకు ఆర్గానిక్, విలువ ఆధారిత ఉత్పత్తులను పెంచాలన్నారు. ఆ దిశగా కళాశాల సహకారంతీసుకుంటామన్నారు. ప్రపంచంలో 0.4 శాతం ఎగుమతులు మాత్రమే ఉన్న రంగు చేపల అభివృద్ధిపై దృష్టి సారించినట్లు చెప్పారు. ఈనెల 11న సీఎం పలు పథకాల యూనిట్లను మత్స్యకారులకు పంపిణీ చేయనున్నట్లు రామ్‌శంకర్‌నాయక్ తెలిపారు.

కార్పొరేషన్ ప్రజారోగ్యాధికారిగా అమరేంద్రనాథ్‌రెడ్డి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ ప్రజారోగ్యాధికారిగా డాక్టర్ అమరేంద్రనాథ్‌రెడ్డి నియమిస్తూ బుధవారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అమరేంద్రనాథ్‌రెడ్డి తోటపల్లిగూడూరు మండలం వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా, కృష్ణపట్నంపోర్టులో వైద్యునిగా పనిచేస్తున్నారు. గత ఏడాది కాలంగా కార్పొరేషన్‌లో ప్రజారోగ్యాధికారి ఇన్‌ఛార్జిలతోనే నెట్టుకొస్తున్నారు. గతంలో పనిచేసిన ప్రజాఆరోగ్యాధికారిగా పనిచేసిన డాక్టర్ వెంకటరమణను నియమిస్తూ ఆరు నెలల క్రితం ఉత్తర్వులు రాగా అప్పటి కమిషనర్ ఢిల్లీరావు ఆ ఉత్తర్వులను వెనక్కు పించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: సొంతింటి కల నెరవేరాలంటే చేయాల్సిన దానాలు?, వాస్తురీత్యా విద్యుత్ ఉపకరణాలు ఏ దిశలో ఉండాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడదే ఆధారం (సీత, విసు).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'వంకాయ ఉలవకారం', మీ చేతివంట 'పన్నీర్ చెనా కర్రీ', 'ఆలూ పాలక్‌రైస్', జస్ట్ ఎ మినిట్ 'కాజూ గోబీపకోడి' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జీన్స్-2 (రిపీట్), 06-00: ఒకరి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ - సూపర్‌హిట్ కామెడీ షో, 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం

11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 డీజే రిపీట్

01:15 స్టే..పూలిష్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామా రిపీట్

03:30 నా షో నా ఇష్టం రిపీట్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామా

08:00 పోవే..పోరా

09:00 పటాస్

09:30 టాప్స్

10:00 క్రిరాక్ కిడ్స్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస - బ్రహ్మకుమారి (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: డైరీ డిలైట్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా? (మ. 2:00, రా. 7:00)
- ★ సుఖజీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవి: క్యాన్సర్ కేర్ (ఉ. 11:00)
- ★ డా. ఈటీవి: దంత సంరక్షణ (ఉ. 11:15)
- ★ డా. ఈటీవి: అజీర్తి సమస్యలు (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి: జనరల్ హెల్త్ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: ఇద్దరు కొడుకులు (శోభన్‌బాబు, రాధ) 10-00: మార్నింగ్ షో: నిత్యాకల్యాణం పచ్చతోరణం (చలం) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: దొంగమొగుడు (చిరంజీవి, రాధిక) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఒక సినిమాకథ (రాజేంద్రబాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: వాడె వీడు (ఎన్టీఆర్, మంజుల) 10-00: ప్రముఖ దర్శకుడు పి.సి.రెడ్డితో గుర్తుకొస్తున్నాయి... (రెండవ భాగం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కీన్వ కాబూలినా టిక్కీ & జుకిని మిల్లెట్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగై, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - సగ్గుబియ్యం టిక్కీస్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - జొన్న రొట్టె & పండుమిరపకాయ పచ్చడి, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - చెనా ఘూర్ గరం, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ (మొగలై స్టైల్) - బెండకాయ మటన్ కర్రీ, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - మేతి బార్లీ సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ బిర్యానీ & పాలక్ ఈడ, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) వంకాయ బజ్జీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - మటన్ ఖీమ బఠానీ రైస్ & గోంగూర మటన్, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - టమాటో అటుకులు, మ.2.45, రా.10.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి - చికెన్ ఫ్రైడ్ రైస్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^{0}, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, అలంపురం, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^{0}, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, గంగారం, వికారాబాద్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 04-01-2018

SVBC: **ఉదయం:** 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకువేళాయె - దత్తాత్రేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు నేను.. నా.. స్వామి, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - రామేశ్వరలక్ష్మణేశ్వర దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 6-00 శ్రీసాయి హారతి, 6-30 సద్గురుస్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 సాయిగీతామృతం, 6-00 సద్గురుస్తోత్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగవద్గీత 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు: **ఉదయం:** 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్, 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: నాగవల్లి 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్ 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 కల్యాణ వైభోగం (రిపీట్), **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటి చాలెంజ్ ఇంటర్‌నేషనల్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్), 11-00 బిగ్ సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ (రిపీట్).

maa: **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: చంద్రలేఖ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: యమదొంగ, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్రబంధం, 10-00 నీలికలువలు, 10-30 దసరా వచ్చిందయ్య (రిపీట్).

GEMINI: **ఉదయం:** 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: దేవుళ్లు, 11-30 నాగిని -2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆ నలుగురు, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: ఆర్య.

HBO: ఉదయం: 06-00 స్టార్ ట్రెక్ 2: ది రాత్ ఆఫ్ ఖాన్, 07-56 ది కరాటే కిడ్ పార్ట్ 2, 09-59 బ్యాక్ టు ది ఫ్యూచర్ పార్ట్ 3, మధ్యాహ్నం:12-03 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-27 పుష్ ఇన్ బూట్స్, సాయంత్రం: 04-03 వే ఆఫ్ ది డ్రాగన్, 5-53 ది డిక్టేటర్ రాత్రి: 07-08 ది లాస్ట్ ఎయిర్‌బెండర్, 09-00 కుంగ్ ఫూ పాండా 2, 10-40 పాల్.

ఫెర్టిగేషన్‌తో ప్రయోజనాలు

ఈ మధ్య కాలంలో చాలామంది రైతులు డ్రిప్ పద్ధతిలో పంటలను సాగు చేస్తున్నారు. డ్రిప్‌ద్వారానే ఆయా పంటలకు అవసరమైన ఎరువులు కూడా అందించే అవకాశం ఉంది. ఈ విషయం తెలియక చాలా మంది రైతులు మొక్కల మొదళ్ల వద్ద ఎరువులు వేస్తూ శ్రమ పడుతున్నారు. మొదళ్ల వద్ద వేసిన ఎరువులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావడం లేదు. ఈ నేపథ్యంలో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీటిలో కరిగే రసాయనిక ఎరువులను ఫెర్టిగేషన్ ద్వారా అందించవచ్చు.

ఫెర్టిగేషన్ అంటే..

నీటిలో కరిగే రసాయనిక ఎరువులను నీటితో సహా సరైన మోతాదులో మొక్కకు నేరుగా అందజేయడాన్ని ఫెర్టిగేషన్ అంటారు. ఈ పద్ధతిలో మొక్కలకు సాగునీరు, పోషకాలు ఏకకాలంలో అందుదాయి. పర్యావరణంపై కూడా ఎలాంటి చెడు ప్రభావం ఉండదు.

లాభాలు: మొక్కలకు నీరు, పోషక పదార్థాలు ఎప్పుడూ అందుబాటులో ఉండటం వల్ల మొక్కల పెరుగుదల బాగుండి, నాణ్యమైన పంటలు పండుతాయి. ఫెర్టిగేషన్ అన్ని వాతావరణ పరిస్థితుల్లో చేయవచ్చు. తగిన సమయంలో, తగిన మోతాదులో ప్రతి సారి మొక్కల వేర్ల దగ్గరకు పోషకాలను అందించడం వల్ల ఎరువుల వినియోగ సామర్థ్యం పెరుగుతుంది. వేసిన ఎరువులు భూమిలో ఇంకిపోకుండా ఉంటాయి. మొక్కల వేర్లకు ఎలాంటి హాని ఉండదు. సమయం కూడా కలిసి వస్తుంది. కూలీల ఖర్చు తగ్గుతుంది. నేల గట్టిపడదు.



ఫెర్టిగేషన్ పరికరాలు

ఏ రకమైన ఎరువులు వాడాలి?

ఈ విధానంలో వాడే ఎరువులు నీటిలో పూర్తిగా, త్వరగా కరగాలి. నీటిలో కరిగిన తర్వాత అవశేషాలు మిగిలిపోయి డ్రిప్పర్లు మూసుకుపోకుండా ఉండాలి. నీటిలో రసాయన ప్రక్రియ జరుగకుండా ఉండాలి. పోషకాల శాతం వీలైనంత ఎక్కువగా ఉండాలి. ఇలా నీటిలో కరిగే ఎరువులను ఫెర్టిగేషన్ ట్యాంక్ ద్వారా అందించవచ్చు. ఎరువులు కారిపోయి వృథా (లీకేజీ) కాకుండా చూసుకోవాలి. డ్రిప్‌లో లీకేజీలు ఉంటే రసాయనాలు వృథా కావడమే కాకుండా అన్ని మొక్కలకు నీరు, రసాయనాలు సమానంగా అందే అవకాశం ఉండదు. ఫెర్టిగేషన్ చేసే రోజుల్లో మొక్కలకు అవసరాన్ని మించి ఎక్కువ నీరు పెట్టొద్దు. ఫెర్టిగేషన్‌లో ఒకటి కంటే ఎక్కువ ఎరువులను ఒకేసారి డ్రిప్‌లోకి పంపించాలనుకుంటే.. ఆ ఎరువుల మధ్య రసాయనిక చర్యలు జరగకకుండా ఉండేలా చూసుకోవాలి.

ఇందుకోసం ఫెర్టిగేషన్‌కు వాడే ఎరువులను ముందుగా గాజు గ్లాస్‌లో నీటిలో పోసి రెండు గంటల సమయం వరకు కదలకుండా ఉంచాలి. గ్లాస్‌లో మడ్డి లవణాలు పేరుకుపోకుండా ఉంటే డ్రిప్‌ద్వారా ఉపయోగిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

ఫెర్టిగేషన్ పరికరాల ఇంజక్షన్ రేటు సరిచూసుకొని అనుకున్న విధంగా రసాయనాలు సిస్టంలోకి వెళుతున్నాయా లేదా తెలుసుకోవాలి. నీరు పెట్టే మొత్తం సమయంలో చివరి 40-50 నిమిషాల ముందు ఫెర్టిగేషన్ పూర్తయ్యేలా చూసుకోవాలి. ఇలా కాకుండా ఫెర్టిగేషన్ తర్వాత ఎక్కువసేపు నీరు పెడితే రసాయనాలు భూమి లోపలి పొరల్లోకి చేరి, వేర్లకు అందకుండా పోయే ప్రమాదం ఉంది. ఫెర్టిగేషన్ తర్వాత డ్రిప్ వ్యవస్థను వెంటనే ఆపేస్తే రసాయన ద్రవం సిస్టంలో ఉండిపోతుంది. డ్రిప్ భాగాలు పాడవుతాయి.

– డాక్టర్ ఎన్.కృష్ణప్రియ,
డాక్టర్ ఎస్.ఎం.మునీంద్రనాయుడు
కె.వి.కె., నెల్లూరు

పాడి పరిశ్రమలో పాకల ప్రాధాన్యం

పాకలను ఒక వరుసలో కానీ, రెండు వరుసల్లో కానీ కట్టేసేలా నిర్మించుకోవచ్చు. ఈ పాకల నిర్మాణానికి ప్రభుత్వం- ఉపాధి హామి పథకం ద్వారా తోడ్పాటునిస్తోంది. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా పాకలను గడ్డితో గానీ, షెడ్ రేకులతో గానీ కప్పి, నిర్మించుకోవచ్చు. పాకల్లో దాణా, పశుగ్రాసం తినేందుకు 'మేంజర్' ఏర్పాటుచేయాలి. పాకల్లో నేల జరుడుగా కాక, కాస్త గరుకుగా ఉండాలి. పాడి పశువులు కూర్చున్నప్పుడు, శరీర బరువులో సగానికిపైగా వాటి మోకాళ్ళపై పడుతుంది కాబట్టి రబ్బర్‌మ్యాట్లను పరచాలి.. తక్కువ ధరలో పాకల నిర్మాణం చేపట్టాలి. పశువుల మల మూత్రాలు నీటితో జారిపోయేలా వాలు ఉండేలా పాకలు నిర్మించాలి. షెడ్‌కు దగ్గరలోనే నీటి సౌకర్యం ఉండాలి. షెడ్‌నుండి వచ్చే పశువుల మూత్రం, పేడ, దగ్గరలోని పశుగ్రాస క్షేత్రాలకు మళ్ళించాలి. పాకల వల్ల చలి, ఎండబారి నుండి పశువులకు రక్షణ లభిస్తుంది. పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉండి, పాల దిగుబడి పెరుగుతుంది.

కార్డుల లావాదేవీలకు ప్రోత్సాహం

2 వేల వరకు ఎండీఆర్ మినహాయింపు ● భీమ్ యాప్ లావాదేవీలకు ఇదే తీరు

● పెళ్లకూరు మండలం చెంబేడుకు చెందిన రైతు రామచంద్రయ్య ఓ దుకాణంలో మూడు బస్తాల యూరియా కొనుగోలు చేశారు. వీటి ధర మొత్తం రూ. 870 కాగా రైతు నుంచి అదనంగా మరో రూ. 10 మేర దుకాణదారుడు వసూలు చేశారు. ఇలా వసూలు చేసే సొమ్ము బ్యాంకులకు చెల్లించాల్సి వస్తోందని దుకాణదారుడు రైతుకు వివరించారు.

● నెల్లూరు నగరానికి చెందిన రమణ ఇక్కడ ఓ షాపింగ్ మాల్‌లో రూ. 1900లకు తమ ఇద్దరు పిల్లలకు దుస్తులు తీసుకున్నారు. దీనికి అదనంగా చెల్లించాలని అక్కడ సిబ్బంది అతడికి తెలియజేయడంతో కాదనకుండా మరో రూ.10 చెల్లించాల్సి వచ్చింది. ఇలా ఇతడిపై ఓ లావాదేవీకి అదనంగా చెల్లించాల్సి వచ్చింది.

● నాయుడుపేట పట్టణానికి చెందిన వరుణ్ సమీపంలోని పెట్రోల్ బంకులో రూ. 200లకు కార్డు ద్వారా పెట్రోల్ కొట్టించాలని కోరారు. కార్డుల లావాదేవీలకు అదనంగా చెల్లించాలని చెప్పడంతో అతడు మిన్నకుండిపోయారు. ఇలా పెట్రోల్ బంకుల్లో ఎండీఆర్ పేరిట అదనంగా వసూలు చేసే పరిస్థితికి చెల్లుపడింది.

న్యూస్‌టుడే, పెళ్లకూరు

డిజిటల్ చెల్లింపులు ప్రోత్సహించేందుకు డెబిట్ కార్డు లావాదేవీలపై విధించే మర్చంట్ డిస్కౌంట్ రేటును (ఎండీఆర్) మినహాయింపునిస్తూ రిజర్వు బ్యాంకు నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే సర్వీస్ ఛార్జీలు రద్దు చేసిన బ్యాంకులు తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. ఇది సామాన్యులకు మేలు చేసే అంశంగా ఉంది. అలాగే భీమ్ మొబైల్ యాప్‌ల ద్వారా చేసే లావాదేవీలు రూ.2 వేలు వరకు ఎలాంటి ఎండీఆర్ వసూలు చేయరాదని బ్యాంకులకు స్పష్టం చేసింది. ఈ నిర్ణయం ఈ ఏడాది 1 నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ముఖ్యంగా యువత కార్డుల బాట పట్టారు. ప్రతి లావాదేవీకి కార్డులు వినియోగిస్తున్న పరిస్థితి ఉంది.

32 లక్షల ఖాతాలు

జిల్లాలో 422 బ్యాంకులు 299 బ్యాంకు మిత్రలున్నారు. వీరి ద్వారా 32 లక్షల బ్యాంకు ఖాతాలున్నాయి. వీటిల్లో 95 శాతం మందికి బ్యాంకు కార్డులున్నాయి. ఎక్కువగా ఉన్నవి డెబిట్ కార్డులే కాగా లావాదేవీలు గత ఏడాదిగా కార్డు ద్వారా చేస్తున్న వారి సంఖ్య పెరిగింది. మధ్యలో ఎండీఆర్, సర్వీసు ఛార్జీల పేరిట దుకాణాల్లో అదనంగా చెల్లించాల్సి పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం నగదు రహితం వైపు గ్రామీణ బ్యాంకులతోపాటు సహకార బ్యాంకులు కార్డుల బాట పట్టాయి. ఇలా ఖాతాదారులను నగదు రహితం వైపు అడుగులేయిస్తోంది. ఇలా పట్టణం నుంచి పల్లె వరకు కార్డు లావాదేవీలను పెంచుతోంది. ప్రభుత్వ పథకాల్లో నగదు చెల్లింపులకు కార్డుల ద్వారా చెల్లించాల్సి వస్తోంది. ఉదాహరణకు ఆర్టీఏ ద్వారా చేసే సేవలు అన్ని ఆన్‌లైన్‌లో అనుసంధానం చేశారు. ఇక్కడ నగదు రహితంగా మార్చేశారు.

యువత లక్ష్యంగా సేవలు ముందుకు



● బ్యాంకు లావాదేవీల్లో కార్డుల ద్వారా సేవలు విస్తృతంగా పెరిగాయి. నోట్ల రద్దు తర్వాత కార్డుల లావాదేవీలు సంఖ్య భారీగా పెరిగింది. మర్చంట్ డిస్కౌంట్ రేటును ప్రతి కార్డు లావాదేవీలపై రూ. 0.25 శాతం నుంచి 1 శాతం వరకు ఉండేది. ఎండీఆర్ డెబిట్, క్రెడిట్ కార్డు సేవలకు దుకాణదారుల నుంచి బ్యాంకులు వసూలు చేసే ఛార్జీలు. ప్రస్తుతం ఇది 2 వేలు వరకు 0.75 శాతంగా ఆపైన ఒక్క శాతంగా వసూలు చేస్తున్నారు. ఇక నుంచి రూ. 2 వేలు వరకు లావాదేవీల వరకు ఎలాంటి ఎండీఆర్ వసూలు చేయరాదని బ్యాంకులను ఆదేశించింది. అంటే దుకాణదారులు వాడే పాయింట్ ఆఫ్‌సేల్ (పీవోఎస్) సేవలకు ఎలాంటి రుసుములు చెల్లించాల్సిన పనిలేదు.

● బ్యాంకు ఖాతాదారుడు ప్రస్తుతం పెట్రోల్, రైల్వే టికెట్లు, బీమా చెల్లింపులు చేస్తున్నారు. ఇవే కాకుండా మీసేవల్లో కార్డు లావాదేవీలు పెరిగాయి. ఆస్తి పన్నులు ఆన్‌లైన్ ద్వారా కార్డులతో చెల్లింపులు చేసే అవకాశముంది. ఇలా ప్రతి లావాదేవీలు కార్డులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. చిల్లర దుకాణాల్లో ఎక్కువగా వీటిని వాడుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో కార్డుదారుల నుంచి ఎంతో కొంత అదనంగా వసూలు చేసే వారు ఇక ఇలాంటి ఫీజులు చెల్లించాల్సిన పనిలేదు.





కార్డు లావాదేవీలు పెరిగే అవకాశం.. ఇలా భీమ్ యాప్ ద్వారా సేవలు సులభం

మినహాయింపును కేంద్రం భరిస్తోంది

రద్దు చేసిన మర్చంట్ డిస్కౌంట్ రేటును కేంద్ర ప్రభుత్వం భరించనుంది. ఇందుకు బ్యాంకులకు ఆ నగదు సర్దుబాటు చేస్తోంది. లావాదేవీలు ఆధారం ఎంత చెల్లించాలో చెల్లిస్తోంది. ఇలా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో రిజర్వు బ్యాంకు ఎండీఆర్ ఉపసంహరిస్తూ నిర్ణయం తీసుకుంది. దుకాణాల్లో వాడే పీవోఎస్, మైక్రో ఏటీఎంలకు దుకాణ యాజమానులు ఇక నుంచి నెలవారీ ఫీజులు ఎక్కువ మొత్తంలో చెల్లించే అవసరంలేదు. దుకాణాల్లో ఎక్కువగా పీవోఎస్ యంత్రాలున్నాయి. వీటిని వాడుతున్న వారి సంఖ్య పెరుగుతుంది. ఓ దుకాణంలో రూ. 500 వరకు సరకులు తీసుకుంటే అదనంగా మరో 5 రూపాయలు ఎండీఆర్ పేరిట వసూలు చేసే వారు.

సంగం ఆనకట్ట వద్ద ట్రెయినీ కలెక్టరు పరిశీలన



సంగం ఆనకట్ట వద్ద పరిశీలిస్తున్న మహేశ్ కుమార్

సంగం, న్యూస్‌టుడే : సంగం ఆనకట్ట వద్ద బుధవారం ట్రెయినీ కలెక్టరు మహేశ్‌కుమార్ పరిశీలించారు. తొలుత ఆయన జలవనరుల శాఖ కార్యాలయంలో సంగం ఆనకట్ట వద్ద, అక్కడి నుంచి పలు కాలువలకు సాగునీటి తరలింపు తీరును చిత్రపటాల ద్వారా పరిశీలించారు. అనంతరం ఆనకట్ట వద్ద ఏర్పాటు చేసిన ఇసుక బస్తాలు, నీటిమట్టం పెంపు గురించి పరిశీలించారు. జలవనరుల శాఖ ఈఈ కృష్ణమోహన్ ఆయనకు సంగం ఆనకట్ట నుంచి సాగునీటి పారుదల వ్యవస్థ వివరాలు తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా పాలనాధికారి ముత్యాలరాజు సూచన మేరకు సంగం ఆనకట్ట నుంచి కనుపూరు కాలువకు సాగునీటి తరలింపు, ఎదురవుతున్న సమస్యలు, ఆయకట్టు స్థితిగతులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన సంగం ఆనకట్ట దక్షిణ ప్రాంతంలో కనుపూరు కాలువ ప్రధాన రెగ్యులేటరును పరిశీలించారు. ఆ కాలువ గట్టు వెంబడి కాలువ స్థితిగతులు పరిశీలించేందుకు వెళ్లారు.

కండలేరు నీటిమట్టం

కండలేరు డ్యాం(రాపూరు), న్యూస్‌టుడే : రాపూరు మండలం కండలేరు జలాశయంలో రోజు రోజుకీ నీటిమట్టం తగ్గుముఖం పడుతోంది. బుధవారానికి 69.620 మీటర్లకు పడిపోయింది. దీంతో జలాశయంలో 16.770 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు కండలేరు ఇంజినీర్లు తెలిపారు. కండలేరు నుంచి సాయిగంగ కాలువకు రెండు వేల క్యూసెక్కులు ప్రవహిస్తున్నాయి. మొదటి బ్రాంచి కాలువకు 50 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎడమ కాలువ ఎత్తిపోతల పథకం ద్వారా 120 క్యూసెక్కులు, లోలెవెల్ స్లూయిస్ ద్వారా మరో 170 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. అలాగే కండలేరు పికప్ ఏరు ద్వారా(పిన్నేరువాగు)150 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. కండలేరు జలాశయం నుంచి మొత్తం 2,490 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. ఈ నీళ్లు చెన్నై, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట, సత్యవేడు, శ్రీకాళహస్తి, పొదలకూరు, చేజర్ల, మనుబోలు, వెంకటాచలం, నెల్లూరు గ్రామీణం మండలాలకు సాగునీటి అవసరాల నిమిత్తం విడుదలవుతున్నాయని కండలేరు ఇంజినీరింగ్ వర్గాలు తెలిపాయి.

నేడు డీఎం కాలువకు నీరు విడుదల

దగదర్తి, న్యూస్‌టుడే: మండలంలోని దగదర్తి- ముంగమూరు(డీఎం) కాలువకు గురువారం జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు, రాజధాని నిర్మాణ కమిటీ సలహా మండలి సభ్యుడు మస్తాన్‌రావు, ఎంఎల్‌సీ రవిచంద్ర చేతుల మీదుగా సాగు నీరు విడుదల చేయనున్నట్లు ఎంపెన్నార్ డెల్టా ఆయకట్టు ఉపాధ్యక్షుడు సుబ్బానాయుడు బుధవారం తెలిపారు. గతంలో డీఎం కాలువ పూడికతీత పనులను అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేయించి బోగోలు, దగదర్తి, కావలి మండలాల పరిధిలోని 11 చెరువులకు సాగు నీరందించారని గుర్తు చేశారు. అయితే కాలువ పూడిపోయినా గత ప్రభుత్వాలు పూడికతీత తీయించలేదన్నారు. ప్రస్తుతం రైతుల అవస్థలను గుర్తించిన సీఎం పూడికతీతకు నిధులు మంజూరు చేశారన్నారు. అతి తక్కువ సమయంలో యుద్ధప్రాతిపదికన పూడిక తీయించి కాలువకు నీరు విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పురిటి శిశువు మృతి.. వెలకట్టిన వైద్యులు

బుచ్చిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : దగదర్తి మండలంలోని లింగాపాడుకు చెందిన దంపతులు తమ ఇంట్లోకి కొత్తశిశువు వస్తాడని ఆశగా ఎదురు చూశారు. నిండు గర్భిణిగా తన భార్యను కోటి ఆశలతో కలలుకంటూ కాన్పుకోసం బుచ్చిరెడ్డిపాలెంలోని ఓ ఆసుపత్రికి మంగళవారం తీసుకెళ్లాడు భర్త. వారి కలల పంటగా పండంటి మగబిడ్డకు ఆ తల్లి జన్మనిచ్చింది. వాళ్ల సంతోషం కొన్ని గంటల వ్యవధిలోనే ఆవిరైంది. ఆసుపత్రిలో వైద్యసేవల నిర్లక్ష్యం వారి కలలపై కన్నెర్ర చేసింది. శిశువు విగతజీవిగా మారాడు. శిశువు ఉమ్మ నీరు తాగినందున చనిపోయినట్లు వారికి చెప్పారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయాలని వెళ్తుండడంతో మధ్యవర్తుల సమాచారంతో పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కనివ్వక జాగ్రత్తపడ్డారు. శిశువు ప్రాణానికి పరిహారంగా సుమారు రూ.75 వేలు వెలకట్టడంతో చడీచప్పుడు లేకుండా ఉండిపోయారు. నవ మాసాలు మోసి కోటి ఆశలతో కుమారుడి ప్రేమగా చూసుకోవాలని వేచి చూసిన ఆ కన్నతల్లి తనకు తీరని అన్యాయం జరిగిందంటూ తనలోనే కుమిలిపోతున్నారు. ఈ విషయమై ఎస్సై నాగశివారెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా తాను అల్లూరులో పోలేరమ్మ జాతర విధుల్లో ఉన్నట్లు చెప్పారు. అర్ధరాత్రి స్టేషన్‌కు బాధితులు వచ్చిన సంగతి కానిస్టేబుల్ చెప్పాడన్నారు. ఫిర్యాదు తీసుకురండని చెప్పగా వెళ్లిన వారు మళ్లీ తిరిగి రాలేదన్నారు.

కాపుల బీసీ హామీని సంక్రాంతికి అమలు చేయాలి : ముద్రగడ

వెంకటగిరి, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం కాపులకు ఇచ్చిన హామీని సంక్రాంతి పండుగ కానుకగా చంద్రన్న బీసీ రిజర్వేషన్ పేరుతో సంక్రాంతి నుంచి అమలు చేయాలని కాపు ఉద్యమ నేత, మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం అన్నారు. ఆయన వెంకటగిరికి బుధవారం సాయంత్రం వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలకు చంద్రన్న కానుక ఇచ్చారన్నారు. అదేవిధంగా కాపు రిజర్వేషన్ కూడా సంక్రాంతి పండుగ నుంచి అమలు చేయాలన్నారు. కాపులకు తహశీల్దారు కార్యాలయంలో బీసీలుగా ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన రోజు నిజమైన పండుగ అన్నారు. గత పది సంవత్సరాలుగా చేస్తున్న ఉద్యమం వల్ల ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ గుర్తుకు వచ్చి అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ బిల్లు అమలు చేసేందుకు రాష్ట్రపతి వద్దకు పంపినట్లు చెప్పారన్నారు. వాస్తవానికి గవర్నర్ సంతకంతో రాష్ట్రంలో బిల్లు అమలు చేయవచ్చన్నారు. రెండో చాప్టర్‌లో వచ్చినప్పుడు రాష్ట్రపతి వద్దకు పంపాలన్నారు. కేంద్రప్రభుత్వంలో వచ్చే ఉద్యోగాలు, విద్య విషయంలో ఈ సదుపాయాలు అమలు చేసేందుకు ఇక్కడి నుంచి కేంద్ర బీసీ కమిషన్‌కు, పార్లమెంట్‌కు పంపిన తర్వాత రాష్ట్రపతి సంతకం అవసరమన్నారు. రాష్ట్ర పరిధిలో ఉన్న విద్య, ఉద్యోగాల విషయాల్లో మీరు ఇచ్చిన సదుపాయాలకు అనుగుణంగా అమలు చేయవచ్చని చెబుతున్నారని పరిశీలించి అమలు చేయాలని ఇటీవల సీఎంకు లేఖ రాశానన్నారు. గత మూడేళ్లుగా తమ జాతి పిల్లలు విద్యలో నష్టపోయారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి నష్టం జరగకుండా చూడాలన్నారు. గవర్నర్ సంతకం చేశారని తెలిసిందన్నారు. రెండో షెడ్యూల్ మార్చి 31లోగా పూర్తి చేయాలని కోరారు. ఈమేరకు కాపు పెద్దలతో డిసెంబరు 12న సమావేశం పెట్టి తీర్మానం చేశామన్నారు. 9వ షెడ్యూల్ మార్చి 31లోగా పూర్తి చేయాలన్నారు. సినీ నటుడు పవన్ కల్యాణ్‌తో తనకు అంత సంబంధాలు లేవన్నారు. వారి అన్న చిరంజీవితో కొంత పరిచయం ఉందన్నారు. వైకాపాతో ఎలాంటి సంబంధాలు లేవన్నారు. అవన్నీ ఊహగానాలే అన్నారు. ఈ సందర్భంగా వెంకటగిరి రాజ కుటుంబీకులు, మాజీ ఎమ్మెల్యే సాయికృష్ణ యాచేంద్రను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలోని ప్రముఖ న్యాయవాది బీరం రామదాసు, వైద్యులు కమలాకర్ సాయిని మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం పట్టణంలోని పలువురు కాపులతో ముచ్చటించారు. ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఆయన వెంట కాపు నేతలు ఆకుల రామకృష్ణ, ఏసుదాస్, ప్రకాష్, చంటిబాబు, గుండా రమణ, తుమ్మలపల్లి రమేష్, స్థానిక నేతలు పుర ఉపాధ్యక్షుడు బీరం రాజేశ్వరరావు, లాలాపేట సహకార సంఘం అధ్యక్షుడు వెంకటముని, తెదేపా పట్టణాధ్యక్షుడు ఆనంద్, నేతలు తదితరులు ఉన్నారు.



రాజ కుటుంబీకులు సాయికృష్ణ యాచేంద్రను కలిసిన ముద్రగడ పద్మనాభం



ప్రపంచ వాణిజ్య సంస్థ అంతర్జాతీయ వాణిజ్యాన్ని నియంత్రించడానికి ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. భాగస్వామ్య దేశాల మధ్య జరిగే వస్తువులు, సేవలు, మేధోసంపత్తి హక్కుల వాణిజ్యాన్ని నియంత్రించడం, వాణిజ్య సంబంధాలను సమర్థంగా నిర్వహించేందుకు అనువైన కార్యాచరణను రూపొందించడం, వివాదాలను పరిష్కరించడం దీని ప్రధాన బాధ్యతలు. తాజాగా జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) 11వ మంత్రుల స్థాయి సదస్సు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఏ పరిష్కారం చూపకుండానే ముగిసింది.

ప్రతిభ

ఆహారానికి ఏదీ భద్రత...?

డబ్ల్యూటీవో మంత్రుల స్థాయి సదస్సు - 2017

ప్రపంచ వాణిజ్య సంస్థ 11 వ మంత్రులు స్థాయి సదస్సు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో డిసెంబరు 10 నుంచి 13 వరకు నాలుగురోజుల పాటు జరిగింది. ఈ సదస్సులో 164 సభ్య దేశాలు పాల్గొన్నాయి. సేవా వాణిజ్యాన్ని సులభతరం చేయడం, ఈ-కామర్స్ సేవలు, మార్కెట్ సౌలభ్యం, దేశీయ నియంత్రణలు, ఆహారభద్రత, వాణిజ్యం - మహిళా సాధికారిత తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో ఆహారధాన్యాల నిల్వ, రాయితీల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశించినా ఎలాంటి పరిష్కారం చూపకుండానే చర్చలు ముగిశాయి. బహుళైచ్ఛిక వాణిజ్య విధానాల విషయంలోనూ ఎలాంటి పురోగతి లేదు. అయితే మత్స్య సంపదపై రాయితీల నిషేధం విషయంలో సభ్యదేశాలకు ఉన్న నిబద్ధతపై 2019 కల్లా పరిష్కారాన్ని చూపుతామనే భరోసా ఇచ్చేందుకు మంత్రుల స్థాయి సమావేశం ప్రయత్నించింది.

- భారత్, చైనా సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎలాంటి కఠినతర నిబంధనలు లేకుండా తమ తమ దేశాల్లో ఆహారభద్రతా కార్యక్రమాలను అమలు చేసేందుకు అమెరికా మోకాలడ్డింది. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ప్రధాన విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో ప్రపంచ వాణిజ్య సంస్థలోని భాగస్వామ్య దేశాలన్నీ మూకుమ్మడిగా ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. కాబట్టి ఏ ఒక్క దేశమైనా కావాలనుకుంటే ప్రక్రియను ముందుకు సాగనీయకుండా చేయొచ్చు.
- 2001 లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారాలను ప్రతిపాదించకుండానే 'కొత్త అజెండా'ను తెరమీదకు తెచ్చేందుకు యూరోపియన్ సమాఖ్య (ఈయూ) దేశాలు పావులు కదుపుతున్నాయి. ఆహారభద్రత సాధనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులపై 2001 లో దోహాలో జరిగిన చర్చలు ఎటూ తేలకుండా ముగిశాయి. నాటి నుంచి నేటి వరకు ఆహారభద్రత హక్కుల విషయమై ఇతమిద్ధంగా తేలిందేమీ లేదు. సమావేశం అనంతరం వెలువరించాల్సిన మంత్రుల ప్రకటన కూడా రద్దయ్యింది. దీంతో భారత్ సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర నిరాశకు గురయ్యాయి.
- సభ్య దేశాలు నిరాశకు గురవడం కొంత కటువైందైనప్పటికీ అవి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డబ్ల్యూటీఓ డైరెక్టర్ జనరల్ రాబెర్టో అజ్వేడో వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ సమావేశాలకు భారత్ తరపున కేంద్రమంత్రి సురేశ్ ప్రభు హాజరయ్యారు. ఒక సభ్య దేశం వైఖరి కారణంగా ఎలాంటి నిర్ణయాలు లేకుండానే సమావేశాలు ముగిశాయని భారత్ ప్రకటించింది.

భద్రతలేని ఆహార హక్కు

ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రులు స్థాయి సమావేశంలో అమెరికా వ్యతిరేకత చూపినా భారత్ మాత్రం ఆహార భద్రత హక్కు విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల పక్షాన గట్టిగానే వాదించింది. గత దశాబ్ద కాలంగా తమ దేశాల్లోని వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలను చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు ఇదే విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రం మోకాలడ్డుతున్నాయి.

- సంపన్న దేశాలకు అనుకూలంగా రూపొందించుకున్న డబ్ల్యూటీఓ నిబంధనలను సవరించాలని భారత్, చైనా ప్రతిఘటించినా అడుగు ముందుకు పడలేదు. ఆది నుంచి భారత్ ఈ దిశగా పట్టిన పట్టు విడవకుండా కృషి చేస్తోంది. సన్న, చిన్నకారు, అల్పాదాయవర్గ రైతుల నుంచి సరైన మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించి, తిరిగి దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే యంత్రాంగాన్ని మెరుగుపరిచి, పటిష్టవంతం చేసే దిశగా భారత్ సుదీర్ఘ కసరత్తు చేస్తోంది.
- డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారం రైతుల నుంచి సేకరించే వ్యవసాయ ఉత్పత్తులకు, ఆహార రాయితీల కింద ఇచ్చే మొత్తం సొమ్ము, ఆ దేశ మొత్తం ఆహార ఉత్పత్తుల విలువలో (1986-88 నాటి ధరల ప్రకారం) 10 శాతానికి మించకూడదు. ఒకవేళ అభివృద్ధి చెందుతున్న దేశాలు రైతులకు అంతకు మించి

జనరల్ స్టడీస్

చెల్లించినట్లయితే దాన్ని వాణిజ్య నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఇలాంటి పరిమితులు తాము అమలు చేస్తున్న 'ఆహారభద్రత' కార్యక్రమానికి విఘాతం కలిగిస్తాయంటూ భారత్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2013 లో బాలిలో జరిగిన సమావేశంలో కూడా దీనిపై చర్చించారు. అప్పట్లో ఈ విషయమై ఒక అంగీకారానికి వచ్చి 'శాంతి నిబంధన' ప్రతిపాదించారు. ఇది ఒకరకంగా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు రక్షణ కవచం లాంటిది. దీని ప్రకారం ఏ దేశమైనా ఈ 10 శాతానికి మించి చెల్లించరాదనే నిబంధనను ఉల్లంఘిస్తే దాన్ని డబ్ల్యూటీఓలో సవాలు/ ఫిర్యాదు చేయకూడదనేది ప్రధాన సారాంశం. ఈ శాంతి నిబంధన ఉన్నా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల సార్వభౌమ హక్కులను కాలరాసి, రైతులకు ఆహార రాయితీలు ఇవ్వకుండా, కనీస మద్దతు ధర చెల్లించకుండా సంపన్న రాజ్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కాబట్టే భారత్ ఈ బ్యూనస్ ఎయిర్స్ సమావేశంలో 'శాంతి నిబంధన' లోని అంశాలను మరింత మెరుగుపరచి, ఆహార భద్రత సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కునేలా దీన్ని తీర్చిదిద్దాలని డిమాండ్ చేసింది. తృతీయ ప్రపంచ దేశాలు సైతం ఈ విషయంలో భారత్‌లో గొంతు కలిపాయి.

- నిజానికి అమెరికా, యూరోపియన్ దేశాలు ఉమ్మడిగా తమ రైతులకు ఏటా 16 వేల కోట్ల డాలర్లకు పైగా భారీ రాయితీలు ఇస్తున్నాయి. స్థూలదేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం నుంచి సమకూరుతున్న వాటాలో అమెరికా తిరిగి సగభాగాన్ని రైతుల సబ్సిడీల కోసమే కేటాయిస్తోంది. అమెరికాతో పోలిస్తే భారత్ రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తున్నది అత్తెసరు మాత్రమే.

అమెరికా సేంద్రియ సాగు, పర్యావరణ పరిరక్షణ పేరు చెప్పుకుని వ్యవసాయ స్థూలదేశీయోత్పత్తి వాటాలో 40 శాతం నిధులను 'గ్రీన్ బాక్స్' పేరిట రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తోంది. అయినా ప్రపంచవాణిజ్య సంస్థ వీటిని మార్కెట్ విచ్ఛిన్నకర రాయితీలుగా పరిగణించకపోవడం దారుణం. అమెరికా లాంటి సంపన్న దేశాలు 'గ్రీన్ బాక్స్' పేరుతో డబ్ల్యూటీఓ నిబంధనలకు చిక్కకుండా తప్పించుకుంటున్నాయి.

- సగానికిపైగా జనాభాకు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న, మూడోవంతు జనం అర్ధాకలితో అలమటిస్తున్న భారత్ లాంటి దేశంలోని పరిస్థితులు అమెరికాకు పూర్తి భిన్నం. రైతులకు మద్దతు ధరలు చెల్లించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకాలపై రాయితీలు ఇవ్వక తప్పదు. ఈ తరహా చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్దేశించిన 'మార్కెట్ విచ్ఛిన్నకర' రాయితీల పరిధిలోకి వస్తాయని ఐరోపా, అమెరికా దేశాలు గొంతు చించుకుంటున్నాయి. ఈ రకమైన సంపన్న దేశాల దాష్టీకాన్ని భారత్ మొదటి నుంచీ అనేక వేదికలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వస్తోంది.
- 2013 లో బాలిలో, 2015 లో నైరోబీ సదస్సుల్లో వర్ధమాన దేశాలను కూడగట్టుకుని, న్యాయమైన తమ హక్కులు, బడుగు బలహీన వర్గాల ఆహార భద్రత కోసం, రైతులను ఆదుకోవడానికి భారత్ తన వాదనను గట్టిగానే వినిపించింది. ఆహార భద్రత హక్కుల కోసం కృషి చేస్తున్న అభివృద్ధి చెందుతున్న దేశాలపై 10 శాతం పరిమితి నిబంధనను ఎత్తేయాలని గతంలోనే 45 దేశాలను కూడగట్టుకుని డబ్ల్యూటీఓలో వాదించింది. కానీ అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు భారత్ వాదనను తోసిపుచ్చాయి. ఈసారి మాత్రం వర్ధమాన దేశాల గళం మరింత పదునెక్కింది. చైనాతో సహా 100 కు పైగా దేశాలు మద్దతు ఇచ్చాయి. ఎలాంటి నిర్ణయం లేకుండా సమావేశాలు ముగిసినా అమెరికా తీరుపై ధిక్కార స్వరం మరింత పెరగడం ఆ దేశ వైఖరిలో మార్పు తెస్తుందేమో చూడాలి.

ప్రపంచ వాణిజ్యం - మహిళా సాధికారత

ఆహారభద్రత విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేకపోయిన డబ్ల్యూటీఓ - 17 సమావేశం 'మహిళా సాధికారత' పట్ల మాత్రం చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రపంచంలో నాలుగింట మూడోవంతు దేశాలు సభ్యులుగా ఉన్న డబ్ల్యూటీఓ వర్తక, వాణిజ్యాల్లో మహిళల భాగస్వామ్యంపై ఎదురవుతున్న అవరోధాలను తొలగించడానికి సత్వర చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. లింగ సమానత, మహిళా సాధికారత కోసం విశేషంగా మద్దతు ఇస్తున్న భారత్ డబ్ల్యూటీఓలో మైనార్టీ వర్గంలో ఉన్నా, బాగా ప్రభావితం చేసేదిగా ఉండి కూడా ఈ విషయంపై సానుకూలంగా వ్యవహరించలేదు. లింగ భేదం వాణిజ్య సంబంధమైన విషయం కాదని, వాణిజ్య సంబంధిత అంశాలకు - మహిళా సాధికారకతకు లంకె పెట్టడం సమంజసం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

- అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్న లింగపరమైన విధానాల్లో ఉన్నత ప్రమాణాలుగా పేర్కొంటున్నవి అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులకు అడ్డుకట్ట వేయడమేకాక అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మహిళలకు ప్రోత్సాహం కల్పించడాన్ని పరోక్షంగా నియంత్రిస్తున్నాయి. అలాగే లింగసంబంధమైన అంశాలపై చర్యలు చేపట్టడానికి డబ్ల్యూటీఓ వేదికగా, ఒక సరైన వేదిక అవసరమని భారత్ అభిప్రాయపడింది. ఎందుకంటే ప్రపంచ వాణిజ్య సంస్థ అనేది కేవలం వాణిజ్య సంబంధ సంస్థ. వాణిజ్యేతర అంశాలైన కార్మికులు, పర్యావరణం- ప్రమాణాలు మొదలైనవి చర్చించడానికి డబ్ల్యూటీఓలో మరొక విభాగాన్ని ఏర్పాటు చేయడం సమంజసమని భారత్ అభిప్రాయం.
- ప్రపంచ వాణిజ్య సంస్థ చరిత్రలోనే తొలిసారిగా 119 సభ్య దేశాలు 'మహిళలు - వాణిజ్యం' అనే బ్యూనస్ ఎయిర్స్ డిక్లరేషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అంగీకరించాయి. మహిళల వాణిజ్య భాగస్వామ్యంలోని ప్రతిబంధకాలను తొలగించేందుకు, ఆర్థిక - వాణిజ్య రంగంలో మహిళా సాధికారతను వేగవంతం చేసేందుకు ఇది దోహదం చేస్తుంది. డిక్లరేషన్‌లో పొందుపర్చిన కార్యాచరణ మహిళలకు మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డబ్ల్యూటీఓ పేర్కొంది. లింగ సమానత ద్వారా సాధికారత సాధ్యమవుతుందని, తద్వారా ఐక్య రాజ్య సమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఇవి దోహదం చేస్తాయని పేర్కొంది.
- వాణిజ్యంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా మహిళలకు సమానావకాశాలను కల్పించడం సాధ్యమవుతుందని, తద్వారా ప్రపంచ స్థూల దేశీయోత్పత్తికి 2025 నాటికి 28 ట్రిలియన్ డాలర్లు జతకూడతాయని ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్చనా గోంజాలెజ్ అభిప్రాయపడ్డారు.
- ఈ డిక్లరేషన్ మహిళల అభ్యున్నతికి ప్రతిబంధకంగా నిలుస్తున్న డబ్ల్యూటీఓ నిబంధనలను గురించి వెల్లడించడంలో విఫలమైందని, దీనికి బదులు అసమానతలు, అణిచివేతలకు దోహదం చేస్తున్న డబ్ల్యూటీఓ విధానాలకు ముసుగువేసి చూపించినట్లు ఉందని 160 దేశాలకు చెందిన మహిళా హక్కుల సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించాయి. ప్రపంచంలోని అన్ని మహిళా హక్కుల సంఘాలు ఈ డిక్లరేషన్‌ను తిరస్కరించాయని, డబ్ల్యూటీఓ అనుసరిస్తున్న హానికారక విధానాల నుంచి దృష్టి మళ్లించడానికి చేపపిల్లలకు వేసిన ఎరగా దీన్ని ప్రకటించారని మహిళల న్యాయం, సంక్షేమ విభాగం, ఆసియా ఎకనామిక్ ఫోరం, గ్లోబల్ కో-ఆర్డినేటర్ కేట్‌లాపిన్ అభిప్రాయపడ్డారు.

ప్రపంచ వ్యవసాయ వాణిజ్య నిబంధనలను ప్రజాస్వామికంగా సంస్కరించాలన్నదే భారత్ ప్రధాన ఆశయం. ఆకలి, దారిద్ర్యం నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలనేది ఐక్య రాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకమైంది. ఆహారభద్రత కల్పనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను గౌరవించాల్సిన ఆవశ్యకత సుస్పష్టం.

- డబ్ల్యూటీఓ సభ్య దేశాలు, మద్దతుదారులు మాత్రం వాణిజ్య, ఆర్థిక లావాదేవీల్లో మహిళల వెనుకబాటుతనాన్ని సరిదిద్ది, వారిని ప్రోత్సహించేదిగా ఉందని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది దోహదం చేస్తుందని చెబుతున్నాయి. లింగ సమానత్వాన్ని దృష్టిలో ఉంచుకుని సభ్య దేశాలు విధానాలను రూపొందించి, మదింపు చేస్తాయని, దీని ప్రగతి నివేదిక 2019 లో విడుదల చేసే అవకాశం ఉందని ప్రపంచ వాణిజ్య సంస్థ పేర్కొనడం గమనార్హం. భారత్ మాత్రం ఈ చర్యను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది.

ఈ-కామర్స్

ఈ-కామర్స్ సేవలపై ప్రపంచవ్యాప్త నిబంధనలు ఉండకూడదని భారత్ వాదిస్తోంది. ఇలాంటి నిబంధనలకు తాము వ్యతిరేకం కాకపోయినా ఇవి తమకు ఇబ్బందికరంగా ఉంటాయని భారత్ అభిప్రాయం. ఈ-ట్రాన్స్‌మిషన్‌పై సభ్యదేశాలు కస్టమ్ డ్యూటీ విధించడాన్ని నిషేధించేందుకు ఉద్దేశించిన మారటోరియాన్ని విస్తరించడంపై అంగీకారం తెలిపేందుకు భారత్ ముందస్తు షరతులు విధించింది.

- 1998 లో జరిగిన రెండో మంత్రుల స్థాయీ సమావేశంలో 'గ్లోబల్ ఈ-కామర్స్ డిక్లరేషన్'లో ఈ మారటోరియాన్ని అమల్లోకి తెచ్చారు. దీని ప్రకారం సభ్య దేశాలు తమ ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించడాన్ని కొనసాగించవచ్చని నిర్ణయించారు. ఇది తాత్కాలికమే అయినా ప్రతి రెండేళ్లకోసారి జరిగే మంత్రుల స్థాయీ సమావేశంలో దీన్ని పొడిగించుకుంటూ వస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు మాత్రం ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించేందుకు 'శాశ్వత మారటోరియం' విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ చర్య అభివృద్ధి చెందుతున్న దేశాలు చూపుతున్న చొరవను ప్రభావితం చేసేదిగా ఉందని భారత్ అభిప్రాయపడింది. ఇలాంటి చర్యలు భారత్ సహా పలు దేశాల్లోని దేశీయ ఔషధ తయారీ పారిశ్రామిక రంగానికి హాని కలిగించవచ్చనేది అభివృద్ధి చెందుతున్న దేశాల వాదన. ప్రపంచ వాణిజ్య సంస్థకు చెందిన విభాగాల్లో రూపొందించిన వర్క్ ప్రోగ్రామ్ మార్గదర్శకాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని అనుసరించి ఈ-కామర్స్‌పై చర్చలు కొనసాగించడానికి ఇతర సభ్యదేశాల అంగీకారాన్ని, మద్దతును బట్టి మారటోరియంపై భారత్ తన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని పేర్కొంది.
- మొత్తానికి ఈ-కామర్స్‌పై ప్రతిబంధకంగా పరిణమిస్తున్న నిబంధనలను ఎత్తివేయాలని భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు అభిప్రాయపడుతున్నాయి. అలాగే తమ దేశ సాఫ్ట్‌వేర్, అకౌంటింగ్ నిపుణులు, నర్సులకు ఇతర దేశాల్లో అవకాశాలు కల్పించాలని భారత్ కోరుతోంది.



రచయిత:
డాక్టర్ జి.వి.ఎల్. విజయ్‌కుమార్

ఏపీ టెట్

చరిత్ర

ప్రతిభ

- సుమారు 100 కోట్ల సంవత్సరాల కిందట భూమి ఏర్పడింది.
- భూమిపై ఆవిర్భవించిన తొలి జీవ పదార్థం లార్వా.
- ప్లాజిల్లేటాను ప్రాథమిక జీవరాశిగా పేర్కొంటారు.
- ఏప్స్ అనే తోకలేని కోతి నుంచి మానవుడు ఆవిర్భవించాడు.
- మానవుడు నివసించిన తొలి ఖండం ఆఫ్రికా. ఆఫ్రికాలోని ఆదిమానవుడిని ఆస్ట్రలో పిథికస్ అంటారు.

భారత్‌లో ఆవిర్భవించిన తొలి సామ్రాజ్యం..?



రచయిత
బొత్స నాగరాజు
విషయ నిపుణులు

ఆహార సేకరణ నుంచి ఆహార ఉత్పత్తి వరకు ఆదిమానవుడు

- భారతదేశంలో నివసించిన ఆదిమానవుడిని రామా పిథికస్ అంటారు.
- ఐరోపాలో నివసించిన ఆదిమానవుడిని నియాండెర్తల్ నరుడు అంటారు.
- మొదటి మేధావి మానవుడిగా హోమో ఎరక్టస్‌ను పేర్కొంటారు.
- ఆధునిక మానవుడి శాస్త్రీయ నామం హోమో సెపియన్
- మానవుడి అభివృద్ధి మొత్తం 5 దశల్లో జరిగింది.
- ఆదిమానవుడి కాలాన్ని మూడు యుగాలుగా విభజించారు. అవి: 1. ప్రాచీన శిలాయుగం, 2. మధ్య శిలాయుగం, 3. నవీన శిలాయుగం
- ప్రాచీన, మధ్య శిలాయుగాల్లో మానవుడు వేటను ప్రధాన వృత్తిగా చేసుకుని సంచార జీవితాన్ని గడిపేవాడు. ఈ యుగాల్లో మానవుడు ఆహార సేకరణ/ ఆహార అన్వేషణ దశలో ఉండేవాడు.
- ప్రాచీన శిలాయుగంలో మానవుడు పెద్ద పెద్ద బండరాళ్లను పెచ్చులుగా కొట్టి ఆయుధాలుగా ఉపయోగించేవాడు. వాటినే ఛేదకాలు, దరకాలు, చేతి గొడ్డళ్లు అనేవారు.
- మానవుడు చేతి గొడ్డలిని వాడిన కాలం ప్రాచీన శిలా యుగం.
- మధ్య శిలాయుగంలో అతిచిన్న రాళ్లను ఆయుధాలుగా ఉపయోగించాడు. కాబట్టి ఈ యుగాన్ని సూక్ష్మ శిలా యుగం అంటారు.
- సూక్ష్మ శిలాయుగంలో మానవుడు నిప్పును కనుక్కున్నాడు. జంతువులను మచ్చిక చేసుకున్నాడు.
- నవీన శిలాయుగంలో మానవుడు వ్యవసాయాన్ని ప్రధాన వృత్తిగా మార్చుకుని, స్థిర నివాసాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. ఈ యుగంలో రాతి గొడ్డలి, రాతి కొడవలి, రాతి పారలను ఆయుధాలుగా ఉపయోగించాడు.
- మధ్యప్రదేశ్‌లోని నంద్రా గ్రామంలో రాతి పనిముట్లు లభించాయి.
- జమ్మూ కశ్మీర్‌లో రాతితో చెక్కిన పరికరాలు లభించాయి.
- ఝార్ఖండ్‌లో పురాతన రాతి పనిముట్లు లభించాయి.
- తమిళనాడులోని గుడియం గుహల నుంచి సూక్ష్మరాతి పరికరాలను వెలికితీశారు.
- మహారాష్ట్రలోని నెవాస ప్రాంతంలో నవీన శిలాయుగపు పనిముట్లు లభించాయి.
- ఆదిమానవుడు ఉపయోగించిన రాతి గొడ్డలి ఆంధ్రప్రదేశ్‌లోని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కామకూర్‌లో లభించింది.
- కర్నూలు జిల్లాలోని బెలూమ్ గుహలు, బేతంచెర్ల, బనగానపల్లి ప్రాంతాల్లో ఆదిమానవుడి ఆనవాళ్లను కనుక్కున్నారు.
- ఎముకలతో చేసిన పనిముట్లు కర్నూలు జిల్లాలోని ముచ్చట్ల చింతమానులో లభించాయి (ఇవి భారత ఉప ఖండంలో ఇంకెక్కడా దొరకలేదు).
- ఆదిమానవుడు గుహల్లో చిత్రాలను గీసేవాడు.
- వై.ఎస్.ఆర్. కడప జిల్లా, ముద్దనూరు మండలంలోని చింతకుంట గ్రామంలో ఆదిమానవుడి పది రాతి చిత్రకళా స్థావరాలు లభించాయి.
- చింతకుంట రాతి చిత్రకళా స్థావరాల్లో మొత్తం 200 చిత్రాలున్నాయి. వీటిలో 10 తెలుపు రంగులో ఉండగా మిగిలినవి ఎరుపు రంగులో ఉన్నాయి.
- ఎరుపు రంగు చిత్రాల్లో ఒకే గుహలోని మూపురం ఉన్న ఎద్దు చిత్రం ప్రసిద్ధి చెందింది. ఈ గుహను స్థానికంగా ఎద్దుల, ఆవుల గుండు అని పిలుస్తారు.

ఆంధ్రదేశంలో ఉన్న ఇతర రాతి చిత్ర కళా స్థావరాలు

- బొల్లారం, కాలువబుగ్గ, కేతవరం, ఆథోని - కర్నూలు జిల్లా.
- శ్రీకాళహస్తి, రేణిగుంట, వెంబ ఖండ్రిగ - చిత్తూరు
- నాయుడుపల్లె, సింగరాయకొండ - ప్రకాశం
- వెల్లుమడుగు, భోగదవి తెనగల్ - అనంతపురం
- చింతకుంట, దాపల్లి - కడప
- కావలి, నందిపాడు - నెల్లూరు
- వినుకొండ - గుంటూరు
- 12000 సంవత్సరాల నుంచి మానవులు వ్యవసాయం చేసి, పంటలు పండించడం ద్వారా ఆహారాన్ని పొందుతున్నారు.

- **భారతదేశంలో ఆదిమానవుల ప్రారంభ వ్యవసాయ ఆనవాళ్లు లభించిన ప్రాంతాలు**
  బెలూచిస్థాన్ - 9000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
  కశ్మీర్ - 5000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
  బిహార్ - 4000 సంవత్సరాల కిందటి ఆనవాళ్లు
- ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల్లో 5000 సంవత్సరాల కిందటి బూడిద దిబ్బలు బయటపడ్డాయి.
- అనంతపురం జిల్లాలోని పొళ్వాయిలో బూడిద దిబ్బలు/ మసి దిబ్బలు వెలుగు చూశాయి.
- ఆదిమానవులు అటవీ ప్రాంతంలో పోడు వ్యవసాయం చేసేవారు.
- మన రాష్ట్రంలో నేటికీ యానాదులు, చెంచులు సంచార జీవితాన్ని గడుపుతున్నారు.
- ఆదిమానవులు పురుషులు, స్త్రీలు, పిల్లలు అంతా కలిసి గుంపులు, గుంపులుగా వేటకు వెళ్లేవారు.
- వేట బాగా జరగాలని జంతువులు, వృక్షాలు, నదులు, పర్వతాలను పూజించేవారు.
- ఆదిమానవుడు తన ఆహార పదార్థాలను మట్టి పాత్రలు/ కుండల్లో దాచుకునేవాడు.
- చనిపోయిన వారికి రాక్షసగుళ్ల పేరుతో సమాధులు నిర్మించేవారు.

సామ్రాజ్యాలు, గణతంత్రాల ఆవిర్భావం

- 2700 సంవత్సరాల కిందట ప్రజలు గంగా, యమునా పరీవాహక ప్రాంతాల్లో స్థిరపడ్డారు.
- సంస్కృత భాషలో జన అంటే తెగ, పదం అంటే స్థిరపడిన ప్రాంతం.
- మహా జనపదాల కాలంలో దిల్లీ, ఆత్రంజిఖేర, కౌశాంబి, పట్నా, అయోధ్య, రాజగిర్ లాంటి నగరాలు అభివృద్ధి చెందాయి. (రెండో నగరీకరణ).
- గమనిక: సింధు నాగరికత కాలాన్ని తొలి నగరీకరణగా పేర్కొంటారు.
- 16 మహాజనపదాల్లో 14 జనపదాలు రాచరిక వ్యవస్థను, 2 జనపదాలు గణతంత్రాలను కలిగి ఉండేవి.
- వజ్జి, మల్ల నాటి రెండు గణతంత్రాలు.
- ఎన్నికైన రాజ్యాధినేత ఉన్న రాజ్యాలను గణతంత్రాలుగా పేర్కొంటారు.
- భారతదేశంలో ఆవిర్భవించిన తొలి సామ్రాజ్యం మగధ సామ్రాజ్యం.
- వజ్జి గణరాజ్యం మగధకు ఉత్తర దిక్కులో ఉండేది.
- మహిళలు, బానిసలు, సేవకులకు గణరాజ్య సభల్లో పాల్గొనే హక్కు లేదు.
- బుద్ధుడు, మహావీరుడు గణ రాజ్యాలకు చెందినవారే.
- **మగధ తొలి సామ్రాజ్యంగా ఆవిర్భవించడానికి దోహదపడిన అంశాలు:**
  - శక్తిమంతమైన రాజులు, వంశాల పాలన
  - ఇనుప గనులు విస్తారంగా ఉండటం
  - సారవంతమైన నదీ తీరప్రాంతాలు ఉండటం.
- మగధ రాజ్యం గంగానదికి రెండు వైపులా విస్తరించి ఉంది.
- మగధ దక్షిణ భాగంలో ఇనుప గనులు విస్తారంగా ఉన్నాయి.
- హర్యంక వంశానికి చెందిన బింబిసారుడు, అజాతశత్రువు మగధను బలమైన రాజ్యంగా తీర్చిదిద్దారు.
- మహాపద్మనందుడి కాలంలో మగధ వాయవ్యం నుంచి ఒడిశా వరకూ విస్తరించింది.
- మహాజనపదాల కాలంలో భూయజమానులను గృహపతి/ గాహపతి అనేవారు.
- వ్యవసాయ కూలీలను భర్తుకా అని, బానిసలను దాసులు అని పిలిచేవారు.
- యుద్ధంలో ఓడిపోయిన సైనికులను దాసులుగా మార్చేవారు.
- రాజులు సిరిసంపదలతో ఉండటానికి పన్నులు అధికంగా వసూలు చేయడంతోపాటు నిత్యం ఇతర రాజ్యాలపై దండయాత్రలు చేసేవారు.
- పట్టణాల్లో ఉండే వృత్తిపనివారు ఒకరోజు రాజు పొలంలో ఉచితంగా పని చేయడం ద్వారా వృత్తి పన్ను చెల్లించేవారు.
- రైతులు రాజుకు చెల్లించే భూమి శిస్తును 'భాగ' అనేవారు. ఇది పంటలో 1/6 వంతు.
- గోండుల గ్రామపెద్ద పట్లాను పోలి ఉండేవాడు.
- గ్రామంలో అధిక ధనవంతుడైన వ్యక్తిని గ్రామపెద్దగా నియమించేవారు.
- గ్రామపెద్ద పాలనా, న్యాయ, పోలీస్ విధులు నిర్వహించేవాడు.
- నాణేల ముద్రణ, ఉపయోగం మహాజనపదాల కాలంలోనే ప్రారంభమైంది.

మొదటి సామ్రాజ్యాలు

- మౌర్య వంశ, మౌర్య రాజ్య స్థాపకుడు చంద్రగుప్త మౌర్యుడు. గొప్పవాడు అశోకుడు.
- మౌర్యుల పాలనకు ఆధారాలు: అశోకుడి శాసనాలు, అర్థశాస్త్రం, ఇండికా.
- కౌటిల్యుడు సంస్కృత భాషలో రచించిన అర్థశాస్త్రం ఒక పాలనాశాస్త్రం.
- గ్రీకు రాయబారి మెగస్తనీస్ చంద్రగుప్త మౌర్యుడి ఆస్థానంలో ఇండికా గ్రంథాన్ని గ్రీకుభాషలో రాశాడు.
- మౌర్యుల కాలంలో రాజ్యం నేటి అఫ్గనిస్థాన్ నుంచి దక్షిణాన కర్ణాటక వరకు, తూర్పున బెంగాల్ వరకు విస్తరించింది.
- మౌర్యుల రాజధాని పాటలీపుత్రం.
- పాటలీపుత్రం, దాని చుట్టూ ఉన్న ప్రాంతం చక్రవర్తి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉండేది.
- అధికారుల పనితీరును వేగుల ద్వారా రాజులు తెలుసుకునేవారు. దూతల ద్వారా రాజు తన సందేశాలను అధికారులకు పంపేవాడు.
- తక్షశిల, ఉజ్జయిని, సువర్ణగిరి, తోశాలి లాంటి ప్రాదేశిక రాజధానులను రాజకుమారులు పరిపాలించేవారు. వారిని గవర్నర్లు/ కుమారామాత్యులుగా పిలిచేవారు.
- మౌర్యుల కాలంలో సువర్ణగిరి బంగారు గనులకు ఎంతో ప్రసిద్ధి చెందింది.
- తక్షశిలలో విదేశీ వస్తువులు విరివిగా దొరికేవి.
- భారతదేశంలో తొలి శాసనాలు వేయించింది అశోకుడు. అతడి శాసనాలు ఎక్కువగా ప్రాకృత భాషలో, బ్రాహ్మీలిపిలో ఉన్నాయి.
- 'నేను చక్రవర్తి అయిన 8 సంవత్సరాలకు కళింగయుద్ధం (క్రీ.పూ. 261) చేశాను' అని అశోకుడు తన 13 వ శిలాశాసనంలో (ధౌళి/ జౌగాడ శాసనం) పేర్కొన్నాడు.
- కళింగ యుద్ధంలో లక్షమందికి పైగా మరణించడంతో అశోకుడు హృదయ పరివర్తన చెంది, యుద్ధాన్ని త్యజించాడు.
- ఉపగుప్తుడి సలహాతో అశోకుడు బౌద్ధ మతాన్ని స్వీకరించాడు.
- ధమ్మ/ ధర్మ సిద్ధాంతాన్ని ప్రచారం చేయడానికి ధర్మ మహామాత్రులు అనే ఉద్యోగులను నియమించాడు.
- ధమ్మ ప్రాకృత పదం కాగా ధర్మ అనేది సంస్కృత పదం.
- సిరియా, ఈజిప్ట్, గ్రీస్, శ్రీలంక దేశాల్లో ధర్మాన్ని ప్రచారం చేయడానికి రాయబారులను పంపాడు.
- మనుషులకే కాకుండా జంతువులకు కూడా వైద్య సదుపాయాలు కల్పించిన తొలి భారతీయ చక్రవర్తిగా అశోకుడు పేరొందాడు.
- మౌర్యులకు సామంతులుగా ఉన్న శాతవాహనులు దక్కన్‌లో స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు.
- శాతవాహనుల రాజధాని ధాన్యకటకం (అమరావతి).
- గౌతమీపుత్ర శాతకర్ణి, వాశిష్ఠీ పుత్ర పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి లాంటి రాజులు గొప్పవారు.
- అమరావతి, భట్టిప్రోలు, వడ్డమానుకొండ లాంటి ప్రాంతాల్లో బౌద్ధ ఆలయాలు, స్తూపాలను నిర్మించారు.
- రోమ్, బెంగాల్‌తో సముద్ర వ్యాపారం చేశారు.
- రోమన్ నాణేలు, రోమ్ శైలి కుండలు వీరి రాజ్య భాగాల్లో లభించాయి.
- పులోమావి పాలనాకాలం నాటి మ్యాకదోని శాసనం కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లాలో దొరికింది.
- పులోమావి 8 వ పాలనా సంవత్సరంలో మాక్యదోని శాసనం వేశారు.
- పులోమావి మహాసేనాపతి స్కందనాగుని శాతవాహన ఆహారంలో కుమారదత్త అధిపతిగా ఉన్న వేపుర గ్రామంలో కాంత తెగ నాయకుడు సమ్మ ఒక చెరువును తవ్వించినట్లు మాక్యదోని శాసనం పేర్కొంటోంది.
- వేపుర గ్రామాధిపతి - కుమారదత్త. కాంత తెగ నాయకుడు - సమ్మ
- శాతవాహనులను ఓడించి క్షాంతామూలుడు ఇక్ష్వాక రాజ్యాన్ని స్థాపించాడు.
- ఇక్ష్వాకుల రాజధాని విజయపురి (కృష్ణానది తీరం, నాగార్జున కొండ ప్రాంతం)
- వీరు రాముడి వంశానికి చెందినవారుగా చెప్పుకున్నారు.
- క్షాంతామూలుడు, వీరపురుషదత్తుడు లాంటి రాజులు అశ్వమేధ, రాజసూయ యాగాలు చేశారు.
- నాగార్జున కొండవద్ద అతిపెద్ద ఆరామం, స్తూపం నిర్మించారు. (స్తూపం, చైత్యం, విహారం ఈ మూడూ ఉన్న ప్రాంతాన్ని ఆరామం అంటారు.)

భారత ఉపఖండంలో కొన్ని ముఖ్యమైన సామ్రాజ్యాలు

కుషాణులు

- కుషాణులు రెండువేల సంవత్సరాలకు పూర్వమే చైనా ప్రాంతం నుంచి వలస వచ్చి అఫ్గనిస్థాన్ కేంద్రంగా తమ సామ్రాజ్యాన్ని స్థాపించారు.
- కుషాణుల్లో గొప్పవాడు కనిష్కుడు.
- కనిష్కుడు క్రీ.శ. 78 లో సింహాసనాన్ని అధిష్ఠించి, శక యుగాన్ని ప్రారంభించాడు.
- శక యుగాన్నే శాలివాహన శకం లేదా శతాబ్దంగా పేర్కొంటున్నారు.
- భారతదేశం శక క్యాలెండర్‌ను అనుసరిస్తోంది. శక యుగం సాధారణ యుగానికి 78 సంవత్సరాల తర్వాత ఉంటుంది.
- భారత్‌లో కుషాణుల కాలంలో ఇరాన్, చైనా, రోమ్ దేశాలతో వ్యాపారం బాగా జరిగేది.

గుప్తులు

- గుప్తులు బిహార్‌లోని పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకుని సామ్రాజ్యాన్ని స్థాపించారు.
- గుప్త వంశ మూలపురుషుడు శ్రీగుప్తుడు. (క్రీ.శ. 320 లో శ్రీగుప్తుడు గుప్త సామ్రాజ్యాన్ని స్థాపించినట్లు చెబుతారు)
- గుప్త రాజ్య స్థాపకుడు మొదటి చంద్రగుప్తుడు.
- గుప్త రాజుల్లో గొప్పవాడు రెండో చంద్రగుప్తుడు. ఇతడి బిరుదు విక్రమార్కుడు.
- రెండో చంద్రగుప్తుడి కాలాన్ని స్వర్ణయుగంగా పేర్కొంటారు.
- రెండో చంద్రగుప్తుడి ఆస్థానంలో నవరత్నాలు అనే కవులు ఉండేవారు. నవరత్నాల్లో కాళిదాసు గొప్పకవి.
- **ముఖ్యమైన గుప్తరాజులు:** మొదటి చంద్రగుప్తుడు, సముద్రగుప్తుడు, రెండో చంద్రగుప్తుడు, కుమారగుప్తుడు, స్కంధగుప్తుడు.

రేపే అమీతుమీ

- పోటాపోటీగా సెమీస్
- స్ప్రైట్ 'ఈనాడు' ఛాంపియన్ క్రికెట్ కప్-2017
- 'ఈనాడు-ఈటీవీ' అందరికీ ఆదర్శం
- నారాయణ మెడికల్ గ్రూప్ ఏజీఎం సీహెచ్ భాస్కర్‌రెడ్డి


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నారాయణ మెడికల్ గ్రూప్ ఏజీఎం భాస్కర్‌రెడ్డి


ఎన్‌బీకేఆర్, చవాన్స్ కళాశాల జట్ల మధ్య పోరు

నెల్లూరు క్రీడావిభాగం, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికి తీసి ఆణిముత్యాలుగా తీర్చిదిద్దుతున్న 'ఈనాడు-ఈటీవీ' యాజమాన్యం కృషి ఎనలేనిదని నారాయణ మెడికల్ గ్రూప్ ఏజీఎం సీహెచ్ భాస్కర్ రెడ్డి కొనియాడారు. విద్యార్థులకు కేవలం చదువొక్కటే కాదని, క్రీడల్లోనూ రాణించాలని పిలుపునిచ్చారు. నారాయణ విద్యా సంస్థల సహకారంతో జరుగుతున్న స్ప్రైట్ 'ఈనాడు' ఛాంపియన్ క్రికెట్ కప్-2017 సెమీఫైనల్ పోటీల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. టాస్ వేసి క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఈనాడు' ఏటా పోటీలు నిర్వహించి మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తోందన్నారు. జిల్లా నుంచి జోనల్, రాష్ట్రస్థాయి వరకు పోటీలు నిర్వహించి క్రీడాకారులకు గుర్తింపు తెస్తోందన్నారు. క్రీడాకారులను దేశానికి అందించేలా కృషిచేస్తోందని 'ఈనాడు-ఈటీవీ' యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. క్రీడలతో శారీరక, మానసికోల్లాసాలు సొంతమవుతాయన్నారు. 'ఈనాడు-ఈటీవీ' నిర్వహిస్తున్న ఈ పోటీలను స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛంద సంస్థలు వారి ప్రాంతాల్లో నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులే ఒలింపిక్, ఏషియన్, తదితర పోటీల్లో రాణిస్తారని తెలిపారు.


అత్యధిక పరుగులు చేసిన చందన్

బంతి బంతికి ఉత్కంఠ..

స్ప్రైట్ 'ఈనాడు' ఛాంపియన్ క్రికెట్ కప్-2017 పోటీల్లో బుధవారం జరిగిన సెమీ ఫైనల్ పోటీల్లో పోటాపోటీగా జరిగాయి. జట్లు ఆమితూమిగా ఆడాయి. డూ ఆర్ డై అనే విధంగా జట్లు తలపడ్డాయి. బ్యాట్స్‌మెన్ నుంచి బౌలరు వరకు, ఫీల్డరు నుంచి కీపర్ వరకు ప్రతిఒక్కరూ కసితో ఆడుతున్నారు. బంతి బంతికి ఉత్కంఠ నెలకొంది. ఏ జట్టు ఫైనల్‌లో వెళ్తుందనేది అందరిలో ఆందోళన.. సెమీఫైనల్‌లో నెగ్గిన జట్టు ఫైనల్స్‌లోకి వెళ్తుంది. దాంతో పోటీలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. మొత్తం మూడు మ్యాచులు జరిగాయి. ఇందులో జూనియర్స్ విభాగంలో సెమీ ఫైనల్స్-2, సీనియర్స్ విభాగంలో రెండు సెమీ ఫైనల్స్ జరిగాయి. ఇందులో గెలుపొందిన జట్లు ఈ నెల 5న జరిగే ఫైనల్స్‌లో తలపడనున్నాయి. క్రీడాకారులు మ్యాచుల్లో ప్యాడ్లు, హెల్మెట్లు, గార్డులతో ఆడారు. భద్రత దృష్ట్యా నారాయణ వైద్య కళాశాల అంబులెన్సు అందుబాటులో ఉంచారు. అంపైర్లుగా చిట్టి బాబు, రాంగోపాల్ వ్యవహరించారు.

(తేది : 05-01-2018 శుక్రవారం) రేపటి మ్యాచ్‌లు

జూనియర్స్ విభాగం ఫైనల్స్

1. ఆదిశంకర పాలిటెక్నిక్ కాలేజ్, గూడూరు Vs కేపీసీ ప్రభుత్వ జూనియర్ కాలేజ్, నెల్లూరు — ఉ॥ 8.00

సీనియర్స్ విభాగం ఫైనల్స్

1. ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కాలేజ్, విద్యానగర్ Vs కృష్ణ చైతన్య డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, నెల్లూరు — ఉ॥ 8.00

రేపే ఫైనల్స్..

ఈ నెల 5న ఫైనల్స్ జరగనున్నాయి. సీనియర్స్ విభాగంలో విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల, నెల్లూరు కృష్ణచైతన్య డిగ్రీ అండ్ పీజీ కళాశాల జట్ల మధ్య జరగనుంది. జూనియర్స్ విభాగంలో స్టోన్‌హౌస్‌పేట కేపీసీ కళాశాల, గూడూరు ఆదిశంకర పాలిటెక్నిక్ కళాశాల జట్ల మధ్య మ్యాచులు జరగనున్నాయి.

ఫైనల్స్‌లో ఎన్‌బీకేఆర్ జట్టు



సీనియర్స్ విభాగం సెమీ ఫైనల్స్‌లో తొలి మ్యాచ్ విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల, జంగాల కండ్రిగలోని చవాన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ కళాశాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలుచుకున్న ఎన్‌బీకేఆర్ కళాశాల జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దాంతో బ్యాటింగ్‌కు దిగిన చవాన్స్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 67 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో దిగిన ఎన్‌బీకేఆర్ కళాశాల జట్టు 9.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది. దాంతో చవాన్స్ కళాశాల జట్టుపై ఎన్‌బీకేఆర్ కళాశాల జట్టు 5 వికెట్ల తేడాతో విజయం సాధించి ఫైనల్స్‌లో ప్రవేశించింది.

ఆరు పరుగుల తేడాతో ఆదిశంకర జయకేతనం



జూనియర్స్ విభాగం సెమీఫైనల్స్-2 మ్యాచ్‌లో గూడూరు ఆదిశంకర పాలిటెక్నిక్ కళాశాల, కొండాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్ల మధ్య జరిగింది. టాస్ గెలుచుకున్న కొండాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌లో దిగిన ఆదిశంకర పాలిటెక్నిక్ కళాశాల జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 72 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లో దిగిన కొండాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల జట్టు ఆదిలోనే హంసపాదు అన్నట్లు రెండు ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయింది. అనంతరం ఫాంలో ఉన్న బ్యాట్స్‌మెన్ శ్రీకాంత్ ప్రతిభ చూపారు. అయినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 66 పరుగులు చేసింది. దాంతో ఆదిశంకర పాలిటెక్నిక్ కళాశాల జట్టు 6 పరుగుల తేడాతో ఫైనల్స్‌కు చేరుకుంది.

కేసీడీసీ భారీ విజయం



సీనియర్స్ విభాగం రెండో సెమీస్‌లో నెల్లూరు కృష్ణచైతన్య డిగ్రీ అండ్ పీజీ కళాశాల, గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలుచుకున్న కేసీడీసీ కళాశాల జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. 10 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 126 భారీ స్కోర్ చేసింది. చందన్ బ్యాట్స్‌మెన్ కేవలం 27 బంతుల్లో 4 సిక్సర్లు, 7 ఫోర్లు చేసి 68 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో దిగిన గీతాంజలి కళాశాల జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి కేవలం 38 పరుగులు మాత్రమే చేసింది. దాంతో గంగవరం గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల జట్టు 88 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

10 నుంచి గొట్టుప్రోలులో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట మండలం గొట్టుప్రోలు గ్రామంలో ఈనెల 10, 11, 12వ తేదీల్లో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు బుధవారం తెలిపారు. మాజీ మంత్రి పరసారత్నం తల్లిదండ్రులు పరసా పొండయ్య, రోశమ్మ జ్ఞాపకార్థం ఈ పోటీలు జరుపుతుమన్నారు. 54వ వార్షికోత్సవ కబడ్డీ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లోని విజేతలకు రూ.20116, రూ.15116, రూ.7116 నగదు బహుమతులు ఇస్తామన్నారు. మహిళలకు ఈనెల 12న ముగ్గుల పోటీలు నిర్వహిస్తామన్నారు. వివరాలకు 94947 98084, 94940 92271, 89788 90700 నంబర్లను సంప్రదించవచ్చన్నారు.

ఫ్లెమింగో ఫెస్టివల్ కమిటీ ఛైర్మన్‌గా పరసా



సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేట వేదికగా నేలపట్టు, అటకానితిప్ప, భీమునివారిపాళెంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహణ కమిటీ ఛైర్మన్‌గా మాజీ మంత్రి, నియోజకవర్గ తెదేపా బాధ్యుడు డాక్టర్ పరసా రత్నంను ప్రభుత్వం నియమించింది. ఆయనతోపాటు రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ సన్నారెడ్డి రవీంద్రారెడ్డి, పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్, చెంగాళమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డిని సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.


షాట్ కొడుతున్న అర్వన్ పంతగి(కర్ణాటక)

కొనసాగిన టెన్నిస్ పోటీలు

కావలి, కావలి పట్టణం, న్యూస్‌టుడే: కావలి పట్టణం విట్స్ కళాశాలలో జాతీయ టెన్నిస్ పోటీలు మూడో రోజు బుధవారం కొనసాగాయి. బాల బాలికల సింగిల్స్‌లో డబుల్స్ పోటీలు నిర్వహించారు. మొత్తం 24 మ్యాచ్‌లు నిర్వహించగా వీటిలో 16 సింగిల్స్, 8 డబుల్స్ జరిగాయి. బాల బాలికల సింగిల్స్ విభాగంలో సాయి దియబాలాజీ(తమిళనాడు)పై సంజశ్రీబండారి(తెలంగాణ), అభయబెమోడీ(తెలంగాణ)పై కిరణ్‌రాణి(తమిళనాడు), రిదికా కర్లమూడి(తమిళనాడు)పై సృజనరయివాలా(తెలంగాణ), అదితిఅరై(తెలంగాణ)పై లక్ష్మి సాహితిరెడ్డి(ఏపీ), అదిలివెంటక కృష్ణణ్(తమిళనాడు)పై జనానిత(ఏపీ), కుందనశ్రీ పై పావని(తెలంగాణ), సాయిరాజేష్(మహారాష్ట్ర)పై ఎస్ వషిన్(తెలంగాణ), పి. హితేష్(తమిళనాడు)పై శశిధర్(తెలంగాణ), అర్జున్ రత్నం(తమిళనాడు)పై భూపతి(తమిళనాడు), అర్జున్ ప్రేమ్‌కుమార్(కర్ణాటక)పై ఆదిత్య (తమిళనాడు), మహ్మద్ ఫయాజ్(మహారాష్ట్ర)పై అనిరుద్‌కుమార్(తమిళనాడు), హిరాక్‌ఓరే(గుజరాత్)పై ఎస్.రాహుల్‌గాంధీ(మధ్యప్రదేశ్), జె. లూర్దురాగ్(తమిళనాడు)పై మోహిత్‌బండారు(గుజరాత్), రూపేష్‌కుమార్ (కర్ణాటక)పై అమన్(హర్యానా), హితీష్ (తమిళనాడు)పై శశిధర్(తెలంగాణ) విజయం సాధించారు. డబుల్స్ బాల బాలికల విభాగంలో పోటాపోటీగా సాగిన మ్యాచ్‌లో 9 జోడీలు విజయం సాధించాయి. వీరికి క్వార్టర్స్ ఫైనల్స్ గురువారం నిర్వహించనున్నారు. పోటీలను చీఫ్‌రెఫరి సోమనాధ్, టోర్నమెంటు ఛైర్మన్ విద్యాధర్‌రెడ్డి, విశ్వోదయ రెక్టార్ వినయ్‌కుమార్‌రెడ్డి, టోర్నమెంటు డైరెక్టర్ లిఖిత్‌రెడ్డి, కార్యనిర్వాహకులు అనుమలశెట్టి రామకృష్ణ, విజయ్‌శంకర్‌రెడ్డి పర్యవేక్షించారు. టెక్నికల్ కమిటీ పీడీలు ఆర్.మాల్యాద్రి, పి.ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు

దోపిడీ నుంచి విముక్తి కల్పించాలి

జంగాలకండ్రిక(సంగం), న్యూస్‌టుడే : దోపిడీ నుంచి తమను రక్షించి విముక్తి కల్పించాలని సంగం మండలం జంగాలకండ్రిక గ్రామంలోని మత్స్యకారులు బుధవారం మండల తహశీల్దారు షఫీమాలిక్‌కు విన్నవించారు. జన్మభూమి గ్రామసభలో వీరందరూ వచ్చి కనిగిరి రిజర్వాయర్, దువ్వూరు చెరువుల్లో చేపలు పట్టుకునేందుకు సహకారసంఘంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు మంజూరు చేయించాలంటూ వినతిపత్రం అందించారు.



క్రీడాదుస్తులు ధరించిన విద్యార్థులు

సాధనతో సత్ఫలితం

జాతీయ స్థాయికి ఎంపికైన కస్తూర్బా పాఠశాల విద్యార్థిని



సాధన చేస్తున్న ప్రతిమ

నిరంతర సాధనే విజయానికి మార్గం.. అదే నిజమని నమ్మిన ఆ బాలిక సాధనతో సత్ఫలితాలు సాధ్యమని నిరూపించింది.. ఆటలపై బాలికలు ఆసక్తి చూపేదే తక్కువ.. అందునా పోటీలకు నిరంతరం సాధన చేయడం.. పాల్గొనడం మరింత కష్టం.. వీటన్నిటిని అధిగమించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది మర్రిపాడు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని ప్రతిమ.. తోటివారికి స్ఫూర్తిగా నిలిచింది.

న్యూస్‌టుడే, మర్రిపాడు

మండల కేంద్రం మర్రిపాడు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని వై. ప్రతిమ హైజంప్‌లో జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈ బాలిక 8వ తరగతి చదువుతోంది. ఆత్మకూరు డివిజన్ స్థాయిలోను, నెల్లూరులో జిల్లాస్థాయి పోటీలలో రాణించింది. 2017 నవంబరు 22న విశాఖపట్నంలో జరిగిన పోటీలలో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపికైంది. అనంతసాగరం మండలం కమ్మువారిపల్లి ఈ బాలిక స్వగ్రామం. ఆటలంటే ఎంతో మక్కువ. ఉదయమే నిద్ర లేచి పీఈటీ పద్మ వద్ద శిక్షణ పొందుతుంది. ఎలాగైనా జాతీయ స్థాయికి ఎంపిక కావడమే ధ్యేయమని ఉపాధ్యాయులకు చెప్పేది. లక్ష్యం సాధించాలనే పట్టుదలతో నిరంతరం సాధన చేసేది. ఆటలతో పాటు చదువులోని ప్రతిమ దిట్ట అని ఉపాధ్యాయులు తెలిపారు. ఉదయం, సాయంత్రం, సెలవు దినాల్లోను ఆటల సాధన మాత్రం ఎట్టి పరిస్థితుల్లోను మరువదు. తమ పాఠశాల నుంచి ఈ బాలిక జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు అంజలీదేవి, పీఈటీ పద్మ, తోటి ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు. పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చిందని కొనియాడారు. అందరు విద్యార్థులు ప్రతిమను ఆదర్శంగా తీసుకొని ఆటలలో, చదువులో రాణించాలని అన్నారు.



పేదింటి బిడ్డ

ప్రతిమది నిరుపేద కుటుంబం. తల్లిదండ్రులు సన్న, చిన్నకారు వ్యవసాయదారులు. పెద్ద పాఠశాలల్లో చదివించలేని స్థోమత వారిది. కొంతైనా చదువుకోవాలనే పట్టుదలతో మర్రిపాడు కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేరింది. చదువుకుంటూ హైజంప్‌లో సాధన చేశానని, ఉపాధ్యాయుల ప్రోత్సాహం, వారు నేర్పిన క్రమశిక్షణ వల్ల జాతీయ స్థాయికి ఎంపికయ్యానని తెలిపింది.

విద్యార్థులకు క్రీడాదుస్తుల బహూకరణ

దువ్వూరు(సంగం), న్యూస్‌టుడే : సంగం మండలం దువ్వూరు గ్రామంలోని జి.ప. ఉన్నత పాఠశాలలో బుధవారం క్రీడాకారులకు క్రీడాదుస్తులను బహూకరించారు. ఈ గ్రామానికి చెందిన జడపల్లి శ్రీనివాసులు తన సొంత ఖర్చులతో విద్యార్థులకు వీటిని అందించారు. ఈ విద్యార్థులు ఇటీవల జరిగిన గ్రిగ్ పోటీల్లో కబడ్డీలో విజయం సాధించారు. అందుకు బహుమతిగా క్రీడాదుస్తులు అందించి మరిన్ని విజయాలను సాధించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు లక్ష్మీదేవి, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దుర్భాషలాడారని ఫిర్యాదు

సీతారామపురం, న్యూస్‌టుడే : సీతారామపురం రాజుగారివీధికి చెందిన ఒకరు ఇంటి వద్దకు వచ్చి తనను దుర్భాషలాడారని అదేకాలనీకి చెందిన ఓ మహిళ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తరచూ ఇంటి వద్దకు వచ్చి దుర్భాషలాడుతున్నారని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివరాకేష్ తెలిపారు.

గురుకుల విద్యార్థులకు ప్రశంసలు

గండిపాళెం(ఉదయగిరి), న్యూస్‌టుడే : వింజమూరులో జరిగిన గ్రిగ్ పోటీల్లో గండిపాళెం గురుకుల పాఠశాల విద్యార్థులు పలు విభాగాల్లో ప్రతిభచాటి విజేతలుగా నిలవడంతో బుధవారం స్థానిక పాఠశాలలో ప్రిన్సిపల్ డీసీ వెంగయ్య అభినందన సభను నిర్వహించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కంట్రిబ్యూటరీ పింఛను విధానం రద్దు చేస్తాం : గౌతమ్‌రెడ్డి



సావిత్రిబాయి చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

సంగం, న్యూస్‌టుడే : వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే ఉద్యోగులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కంట్రిబ్యూటరీ పింఛను విధానం రద్దు చేస్తామని ఆత్మకూరు శాసనసభ్యులు గౌతమ్‌రెడ్డి తెలిపారు. సంగంలో బుధవారం జరిగిన సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి వెలిగించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగ వర్గాలు సుఖసంతోషాలతో లేకపోతే ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదన్నారు. మండల పరిషత్తు అధ్యక్షురాలు డి. కామాక్షమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వైకాపా మండల సమన్వయకర్త కె. రఘునాథ రెడ్డి, ఎంఈవో హనుమయ్య తదితరులు హాజరయ్యారు. ఎ. విజయలక్ష్మి, సి. హెచ్. అనసూయమ్మ, ఎం. ధనమ్మ, శాంతకుమారి, ఎం. ప్రవీణ, షేక్ సాజిదా బేగం, శేషమ్మ అనే మహిళా ఉపాధ్యాయులను ఈ కార్యక్రమం సందర్భంగా సత్కరించారు. వారిని శాసనసభ్యులు గౌతమ్‌రెడ్డి అభినందించారు.

మహిళా ఉపాధ్యాయులకు సత్కారం

అన్నారెడ్డిపాళెం(సంగం) : సంగం మండలం అన్నారెడ్డిపాళెంలోని జి.ప. ఉన్నత పాఠశాలలో బుధవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానోపాధ్యాయులు జి. మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసిన తరువాత ఆమె గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. సంగంలోని ప్రాథమిక పాఠశాల(నార్త్)లో ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి జరిగింది. భవిత కేంద్రం ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ శిక్షణ పొందుతున్న శిక్షకులు తదితరులు హాజరయ్యారు.

అనుమసముద్రంపేట : మహిళల విద్యాభివృద్ధికి సావిత్రి బాయి పూలే ఎనలేని కృషి చేశారని ఎ. ఎస్. పేట జి.ప ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒ. వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న 13 మంది మహిళా ఉపాధ్యాయులను పాఠశాల సిబ్బంది హెచ్ఎం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎ.ఎస్.పేటలో మహిళా ఉపాధ్యాయులకు సత్కారం

మూడు ప్రమాదాల్లో పదిమందికి గాయాలు



సంగం-కలిగిరి రహదారిలో బోల్తాపడిన సిమెంటు లారీ



విలవిలలాడుతున్న బాధితుడు

పడమటిపాళెం(సంగం), న్యూస్‌టుడే : సంగం మండలంలో బుధవారం వేకువ జాము నుంచి సాయంత్రం వరకు జరిగిన మూడు వేర్వేరు ప్రమాదాల్లో పది మంది గాయపడ్డారు. సంగం-కలిగిరి రహదారిలో వేకువ జామున గుంటూరు జిల్లా దాచేపల్లి నుంచి సంగానికి 600 సిమెంటు బస్తాలతో వస్తున్న లారీ సంగం సమీపంలో డ్రైవరు లక్ష్మణ్ నిద్రమత్తు కారణంగా అదుపు తప్పింది. బోల్తాపడింది. ఫలితంగా డ్రైవరుతో పాటు క్లీనర్ శ్రీనివాసులకి గాయాలు తగిలాయి. వీరిని 108 వాహనంలో చికిత్సకు తరలించారు. దీని తరువాత నెల్లూరు-ముంబయి జాతీయ రహదారిపై వెళుతున్న ద్విచక్రవాహనం ముందు వెళుతున్న ట్రాక్టరు ట్రక్కును ఢీకొట్టింది. ద్విచక్రవాహనదారుడు తలకు శిరస్త్రాణం ధరించడంతో ప్రాణాలు దక్కించుకున్నారు. తీవ్రగాయాలు తగిలిన ఈయన్ను 108 వాహనం ద్వారా చికిత్సకు తరలించారు. ఈయన్ను కలిగిరికి చెందిన వెంకటేశ్వర్లుగా గుర్తించారు.

ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి : కలిగిరి మండలం కృష్ణారెడ్డిపాళెంకి చెందిన మాజీ సర్పంచి రమణయ్య మరికొందరు ఆటోలో నెల్లూరు-ముంబయి జాతీయ రహదారిపై వెళుతున్న సమయంలో పడమటిపాళెం గ్రామ పరిధిలో జాతీయ రహదారిపైకి ఆకస్మికంగా వచ్చిన ద్విచక్రవాహనాన్ని తప్పించే క్రమంలో ఆటో బోల్తా పడింది. జాతీయ రహదారి పక్కనే ఉన్న సాగునీటి కాలువలో పడటంతో ఈ ఆటోలో ఉన్న ఏడుగురికి తీవ్రగాయాలు తగిలాయి. ఈ ప్రమాదం జరిగిన కొద్దిసేపటికే జన్మభూమి కార్యక్రమం నుంచి వస్తున్న మండల వైద్యాధికారి కామాక్షయ్య బృందం వీరికి ప్రాథమిక చికిత్స చేసి 108 వాహనం ద్వారా చికిత్సకు తరలించారు.



ప్రమాదస్థలంలో బాధితులు..

కారు ఢీకొని..



గాయపడిన తిరుపతి

మర్రిపాడు, న్యూస్‌టుడే : మండల కేంద్రం మర్రిపాడుకు మూడు కిలోమీటర్ల దూరంలో నెల్లూరు-ముంబయి రహదారిపై బుధవారం మోపెడ్‌ను కారు ఢీకొన్న ఘటనలో మర్రిపాడుకు చెందిన గంగినేని తిరుపతికి తీవ్రగాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల వివరాల మేరకు తిరుపతి పొలం వెళుతుండగా కారు నెల్లూరు వైపు వెళుతోంది. రహదారి దిగుతుండగా ఢీకొని తీవ్రగాయాలయ్యాయి. అదే కారులో గాయపడిన వ్యక్తిని తీసుకువచ్చి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. గాయాల పాలైన వ్యక్తిని ఆసుపత్రికి తీసుకుపోకుండా పోలీస్‌స్టేషన్‌కు తీసుకురావడం ఏమిటని బంధువులు, గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతిని చికిత్స నిమిత్తం ఆత్మకూరు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆత్మకూరు

ప్రత్యేక తరగతులు ప్రారంభం

అన్నారెడ్డిపాళెం(సంగం), న్యూస్‌టుడే : సంగం మండలంలో బుధవారం నుంచి పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ప్రారంభమయ్యాయి. సాయంత్రం పాఠశాల పనివేళలు పూర్తయిన తరువాత విద్యార్థులకు పునశ్చరణ తరగతులు ప్రారంభించారు. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో సాయంత్రం ప్రత్యేకంగా విద్యార్థులకు పునశ్చరణ జరిగింది.

కిశోర బాలికలకు అవగాహన

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే : ఎ.ఎస్. పేట కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం కిశోర వికాసం, సమగ్ర బాల వికాసం అనే కార్యక్రమాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఇందులో ఆత్మకూరుకు చెందిన టీటీసీ విద్యార్థినులు, ఎ.ఎస్. పేట అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు హాజరయ్యారు.

సంక్షేమ పథకాలు పేదలకు అందించాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం



పొదుపు మహిళలకు వడ్డీ రాయితీ పత్రాలను అందిస్తున్న ఆనం

రాజవోలు, దూబగుంట(అనుమసముద్రంపేట), న్యూస్‌టుడే : రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం అని మాజీమంత్రి, ఆత్మకూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఎ.ఎస్. పేట మండలం రాజవోలు, దూబగుంట గ్రామాలలో జన్మభూమి మాఊరు గ్రామసభలు జరిగాయి. సర్పంచులు లక్ష్మీదేవి, వెంగమ్మల అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో డివిజన్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. పాల్గొన్న మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం తెదేపా నిరంతరం కృషి చేస్తోందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోను అమలు జరగని సంక్షేమ పథకాలను తెదేపా ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాష్ట్రం రూ.20 వేల కోట్ల అప్పుల్లో ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిపక్షాలు ఏమీ చేయడం లేదని అసత్యాలు ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఇస్తున్న పింఛను రూ. 200 నుంచి వెయ్యికి పెంచడం అందరికి తెలుసునన్నారు. పదిశాతం వడ్డీతో రైతులకు రుణమాఫీ చేస్తున్న ప్రభుత్వం తెదేపా అన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. మహిళలకు పొదుపు వడ్డీ రాయితీ వారి ఖాతాలకు జమ చేస్తున్నట్లు చెప్పారు. రాజవోలు సర్పంచి లక్ష్మీదేవి, దూబగుంటలో తెదేపా నాయకుడు మాలకొండారెడ్డి తమ గ్రామాలకు సిమెంటు రోడ్లు మంజూరు చేయాలని, ఉత్తర కాలువ ద్వారా చెరువుకు నీరందించాలని, ఉద్యాన రైతులను ఆదుకోవాలని ఆనంకు విన్నవించారు. రాజవోలు విద్యార్థులు స్కూలు భవనం పెచ్చులూడుతోందని నూతన భవనం మంజూరు చేయాలని ఆయన్ని కోరారు. అనంతరం రైతులకు రుణమాఫీపత్రాలను, పొదుపు వడ్డీ రాయితీ పత్రాలను పంపిణీ చేశారు. ఈ గ్రామసభల్లో తెదేపా మండల అధ్యక్షులు మాల్యాద్రినాయుడు, ప్రధాన కార్యదర్శి సుధాకరరెడ్డి, సీనియర్ నాయకులు వివేకానందరెడ్డి, కోటిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు జనార్దనరెడ్డి, షబ్బీర్, రాజవోలు సొసైటీ అధ్యక్షులు నరసింహారెడ్డి, నరసయ్య, మాలకొండారెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆర్డీవో బాపిరెడ్డి, ఎంపీడీవో రమణయ్య, తహశీల్దారు నాగరాజు, ఐసీడీఎస్ సీడీపీవో ఉషారాణి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

చేజర్ల, న్యూస్‌టుడే : ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరు సద్వినియోగం చేసుకొని కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు సల్మాషిరీన్ అన్నారు. చేజర్ల మండలం కోటితీర్థంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి మావూరు కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ఆత్మగౌరవం, విద్యాభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ పత్రాలు అందజేశారు. శాఖల వారీగా సమీక్షలు నిర్వహించారు. కోటితీర్థం, ఎన్వీ కండ్రిగ, పాత పాడు గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాణిక్యం, తహశీల్దారు ఎస్ఎం హమీద్, డీటీ రామకృష్ణ, మండల తెదేపా అధ్యక్షుడు నవకృష్ణ చౌదరి, ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, సర్పంచులు విజయమ్మ, కేవీ సత్యనారాయణ, శ్రీలక్ష్మి, మండల అధికారులు పాల్గొన్నారు. చేజర్ల మండలం ఎన్వీకండ్రిగ గ్రామ సభలో మూడు అర్జీలే అధికారులకు అందాయి. అందులో రెండు వ్యక్తిగతమైవి కాగా, మరొకటి అంగన్‌వాడీ కేంద్రం భవనం మరమ్మతులకు సంబంధించినది.



కోటితీర్థంలో రైతులకు రుణమాఫీ పత్రాలు అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు సల్మా షిరీన్

ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందాలి : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న గౌతమ్‌రెడ్డి

చెర్లోవంగల్లు(సంగం), న్యూస్‌టుడే : ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందాలని, ఒకే సమస్య పరిష్కారానికి పలు జన్మభూమి కార్యక్రమాలకు ప్రజలు హాజరుకాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి గౌతమ్‌రెడ్డి అన్నారు. సంగం మండలం చెర్లోవంగల్లు గ్రామంలో బుధవారం జరిగిన జన్మభూమి గ్రామసభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. చెర్లోవంగల్లు గ్రామంలో ఎం.పి. రాజమోహన్‌రెడ్డి నిధులతో ఆర్వో ప్లాంటు త్వరలో ఏర్పాటు చేయిస్తామన్నారు. దీనికి ముందుగా ఆయన శాఖల సమీక్షను పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామసర్పంచి వేణు, ఎంపీపీ డి.కామాక్షమ్మ, ఎంపీటీసీ సభ్యులు సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో రఫీఖాన్, ప్రత్యేకాధికారి అనూరాధ, వైద్యాధికారి కామాక్షయ్య, పశువైద్యాధికారి జయకుమార్, సహాయ గణాంకాధికారి రామ్మోహన్, మహిళాశిశు సంక్షేమశాఖాధికారి, పంచాయతీ కార్యదర్శి శైలజ, వీఆర్వో తదితరులు హాజరయ్యారు.

జన్మభూమిలో ఆటల పోటీలు

మర్రిపాడు : మర్రిపాడు మండలం నాగినేనిగుంట, బ్రాహ్మణపల్లి, బూదవాడలలో జన్మభూమి-మావూరు గ్రామసభలను బుధవారం నిర్వహించారు. బ్రాహ్మణపల్లిలో కార్యక్రమాలు అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు సర్పంచి అమర్‌నాథ్‌రెడ్డి తన సొంత నిధులతో బహుమతులను అందజేశారు. ప్రజలు పలు సమస్యలను గ్రామసభలో అధికారుల దృష్టికి తెచ్చారు. రెవెన్యూ, పక్కాగృహాలకు, మరుగుదొడ్లకు బిల్లులు రాలేదని గ్రామస్థులు తెలిపారు. పింఛన్లు, రేషన్ కార్డులకు అర్జీలను అధికారులకు సమర్పించారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేకాధికారి సుబ్రహ్మణ్యంరెడ్డి, తహశీల్దారు పద్మావతి, ఎంపీడీవో చంద్రశేఖర్, సర్పంచులు నాగేశ్వరరావు, వసంత, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ప్రజల ఆరోగ్యభద్రతే ప్రభుత్వ ధ్యేయం



సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్న రావులకొల్లు సర్పంచి

రావులకొల్లు(ఆత్మకూరు గ్రామీణం), న్యూస్‌టుడే : ప్రజల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ధ్యేయం అని ప్రత్యేక అధికారి ఎస్.రవిశంకర్ తెలిపారు. 5వ విడత జన్మభూమి కార్యక్రమం ఆత్మకూరు గ్రామీణం పరిధిలో రావులకొల్లు, కనుపూరుపల్లిలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రెండో రోజు ఆరోగ్యభద్రతపై అధికారులు సమీక్షించారు. రావులకొల్లులో గ్రామసర్పంచి రామిరెడ్డి మోహన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మాట్లాడారు. ముందుగా అధికారులు గ్రామంలో ఆత్మగౌరవం విలువను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో ప్రజలకు అధికారులు చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా పత్రాలు పంపిణీ చేశారు. మహిళలకు సంక్రాంతి రంగువల్లుల పోటీలు నిర్వహించారు. ఐసీడీఎస్ అధికారులు పోషకాహారాల్ని తెలియజేసే పదార్థాలను స్టాళ్ల ద్వారా ప్రదర్శించారు. వైద్యఆరోగ్యశాఖ అధికారులూ ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఆత్మగౌరవంపై ప్రత్యేక బృందాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాయి. కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ ఏవో ప్రసాదరావు, హౌసింగ్ ఏఈ శాంతకుమార్, నీటిపారుదలశాఖ ఏఈ యు.రమేష్, ఉద్యాన శాఖ అధికారి లక్ష్మి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కనుపూరుపల్లి(ఆత్మకూరు గ్రామీణం) : కనుపూరుపల్లిలో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం గ్రామ సర్పంచి బొడ్డు రమణమ్మ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామంలో అధికారులు ఆత్మగౌరవ దీక్షపై ర్యాలీ నిర్వహించారు. చంద్రన్న సంక్రాతి కానుకలు, రైతు రుణ మాఫీ పత్రాలు అందించారు. గ్రామంలో నూతనంగా మంజూరైన 7 రేషన్‌కార్డులను, 12 పింఛన్ల ధ్రువపత్రాలను అధికారులు అందించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ప్రత్యేక అధికారి ఎస్.రవిశంకర్, ఇన్‌ఛార్జ్ తహశీల్దారు సుబ్బయ్య, ఏఎస్‌వో శ్రీనివాసులు, వీఆర్‌వో కేశవమూర్తి, కార్యదర్శి పల్లవోలు భాస్కర్, తెదేపా నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రిగ్స్ విజేతలకు అభినందన



గ్రిగ్స్ పోటీల విజేతలతో ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే : ఆత్మకూరులో జరిగిన గ్రిగ్స్ పోటీల్లో ఎ.ఎస్. పేట మండలం గుడిపాడు జి.ప ఉన్నత పాఠశాల విద్యార్థి కె.సి ప్రసాద్ జావలిన్ త్రో పోటీల్లో 200, 800 మీటర్ల విభాగంలో మూడవ స్థానంలోను నిలిచాడు. బాల్ బ్యాడ్మింటన్‌లో టీం మొత్తం రన్నర్స్‌గా విజయం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు రమణయ్య ఆధ్వర్యంలో ప్రసాద్‌ను అభినందించారు.

ప్రారంభమైన సంకల్పం



పర్యవేక్షిస్తున్న ప్రధానోపాధ్యాయులు తోట శ్రీనివాసులు

ఆత్మకూరు గ్రామీణం, న్యూస్‌టుడే : పదో తరగతి విద్యార్థులకు సంకల్పం కార్యక్రమాన్ని మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో బుధవారం ప్రారంభించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు తోట శ్రీనివాసులు ప్రారంభించారు. ఉదయం 8.30 గంటలకు తెలుగు సబ్జెక్టుతో ప్రత్యేక పునఃశ్చరణ తరగతులు మొదలుపెట్టారు. తోట శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పదో తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 23వ తేదీ వరకు మొత్తం 35 రోజులు సంకల్పం కార్యక్రమం ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమం పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించాలని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8.30 గంటల నుంచి 9.30 వరకు, సాయంత్రం 7, 8 పీరియడ్‌లలో ప్రత్యేక పునఃశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాసిలి(ఆత్మకూరు గ్రామీణం), న్యూస్‌టుడే : వాసిలి ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక సంకల్పం కార్యక్రమం ప్రారంభించారు. బుధవారం ఉదయం 8.30 గంటలకు ప్రధానోపాధ్యాయులు ఎన్.భాస్కరయ్య పునఃశ్చరణ తరగతులు నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయుడు ఎస్.రమేష్, డి.రమేష్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

గూడూరు

సాగునీరు అందించాలని వినతులు

పల్లంపర్తి(చిట్టమూరు), న్యూస్‌టుడే: కండలేరు జలాలను వదిలి పంటలను కాపాడాలని, రైతులను ఆదుకోవాలని చిట్టమూరు మండలంలో బుధవారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో వినతులు అధికంగా వచ్చాయి. పిట్టివానిపల్లి, పల్లంపర్తి, అరవపాళెం గ్రామ పంచాయతీల్లో సర్పంచులు పరంధామయ్య, భాస్కర్, సుబ్రహ్మణ్యంరెడ్డి



గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీపీ మంజుల

ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించారు. నీరందక పంటలు ఎండిపోతున్నాయని, కాపాడాలని పల్లంపర్తి, పిట్టివానిపల్లి సర్పంచులు అధికారులను కోరారు. అరవపాళెం గ్రామస్థులు తమకు సంక్షేమ పథకాలు అందడం లేదని అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఎంపీపీ మంజులమ్మ చేతుల మీదుగా సంక్రాంతి కానుకలు అందజేశారు. ఎంపీటీసీలు శిల్పా, సుభాషిణి, చెంగయ్య, ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ చంద్రశేఖర్, ఈఓఆర్డీ వీరబ్రహ్మం పాల్గొన్నారు.

సాయికోటారెడ్డి సేవలు అభినందనీయం

చెందోడు(కోట), న్యూస్‌టుడే: కోట మండలం చెందోడు మాజీ సర్పంచి దివంగత సాయికోటారెడ్డి సేవలు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. చెందోడులో బుధవారం సాయికోటారెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్, తెదేపా నాయకుడు మనోజ్‌కుమార్‌రెడ్డి, మాధవకృష్ణారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

14 నుంచి సంక్రాంతి పోటీలు

చేడిమాల(చిల్లకూరు), న్యూస్‌టుడే: మండలంలోని చేడిమాల గ్రామంలో రాజనేని రామనాయుడు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుంచి మూడు రోజులపాటు సంక్రాంతి పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటనలో తెలిపారు. 14న మహిళలకు రంగవల్లుల పోటీలు, 16, 17 తేదీల్లో యువకులకు వాలీబాల్, కబడ్డీ, యువతులకు బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు బహుమతులను అందజేస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు పాల్గొనాలని కోరారు.

బాలల సంరక్షణ ముఖ్యం

గూడూరు(గ్రామీణం, న్యూస్‌టుడే : కౌమార బాలిక ఆరోగ్యం కోసం ప్రభుత్వం అనేక విధాలుగా శ్రద్ధ తీసు



బస్సు వద్ద ఐసీపీఎస్ అధికారి సునీల్

కుంటుందని సమగ్ర బాలల సంరక్షణ పథకం (ఐసీపీఎస్) జిల్లా అధికారి సునీల్ తెలిపారు. గూడూరు పట్టణం డీఆర్‌డబ్ల్యు కళాశాలలో బుధవారం కిశోరి వికాస వాహనాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొనక దేవసేన, కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ బాలల సంరక్షణ, కౌమార బాలికల హక్కులు, సంరక్షణ, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఐసీపీఎస్‌ను ఏర్పాటు చేసిందని చెప్పారు. బాలికల్లో చైతన్యం కోసమే వసతి గృహాల్లో అవగాన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు సీఆర్‌రెడ్డి, విద్యార్థినులు ఉన్నారు.

విద్యార్థులకు నవోదయ ప్రవేశ పరీక్ష మెటీరియల్ పంపిణీ

విద్యానగర్(కోట), న్యూస్‌టుడే: కోట మండలం విద్యానగర్‌లోని బాలభారతి పాఠశాలలో బుధవారం కామన్‌మేన్ ప్రొటెక్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యాన నవోదయ ప్రవేశ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మెటీరియల్‌ను అందజేశారు. విద్యార్థులు అంకితభావంతో చదివి సీట్లు పొందాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చందు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసమూర్తి, ఫెడరేషన్ ప్రతినిధులు సుమన్, దిలీప్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

గూడూరు(గ్రామీణం, న్యూస్‌టుడే: గూడూరు పట్టణం జానకిరాంపేటలోని బీసీ బాలికల వసతి గృహంలో సావిత్రీబాయిపూలే జయంతిని బుధవారం నిర్వహించారు. సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య నేతృత్వంలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ప్రభాకర్, వల్లీప్రసాదు, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

వాకాడు : సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం వాకాడులో యూటీఎఫ్, బీటీఏ, ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎఎల్‌సి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సభలో వైకాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నేదురుమల్లి పద్మనాభరెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో బాబు, ప్రధానోపాధ్యాయుడు పి.ప్రవీణ్‌కుమార్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి నవకోటేశ్వరరావు, జిల్లా మహిళా కార్యదర్శి హైమావతి, జిల్లా కార్యదర్శులు విజయకుమారి, వేణుగోపాల్, జాలాది కిశోర్, సూమాయిష్, మండల నాయకులు మస్తానయ్య, ధనశేఖర్, మహిళా సహాధ్యక్షురాలు సంపూర్ణమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● అంబేద్కర్ భవనంలో బీటీఏ, ఏపీటీఎఫ్ సంఘాలు సంయుక్తంగా కార్యక్రమాన్ని చేపట్టాయి. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయినులను సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లావణ్య, ఎంఈవో బాబు బీటీఏ రాష్ట్ర కార్యదర్శి ఐ.వి.రమణయ్య, రాష్ట్ర కోశాధికారి మాల్యాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్, మండల నాయకులు ఎం.వెంకటసుబ్బయ్య, బాబు, కోట సుబ్రమణ్యం, ఎస్.కోటయ్య, పి.రమణయ్య, లక్ష్మీ, గీత, ఏపీటీఎఫ్ నాయకులు పట్టాభిరామ్, చెంచురామయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్టమూరు : చిట్టమూరు విద్యావనరుల కేంద్రంలో బుధవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎంఈవో వెంకటకృష్ణయ్య, ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ చంద్రశేఖర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.

కోట, విద్యానగర్(కోట) : కోట మండలంలో సావిత్రిబాయిపూలే జయంతిని బుధవారం నిర్వహించారు. కోటలో అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్, దళిత సంఘాల నాయకులు సావిత్రిబాయి చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఏ జిల్లా అధ్యక్షుడు అర్జున్‌బాలకృష్ణ, కోట మండల అధ్యక్షుడు స్వరూప్, ఉపాధ్యక్షుడు వినయ్‌కుమార్, కార్యదర్శి శ్రీనాథ్, వికాస్, హరిబాబు, జగన్ కల్యాణ్, మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు వల్లయ్య, జిల్లా బీయస్పీ కన్వీనర్ మాధవ్, దళిత విద్యార్థి సంఘ నాయకులు అశోక్ కాంబ్లే, దాసరి సుందరం, మీజూరు మల్లికార్జునరావు పాల్గొన్నారు. విద్యానగర్: స్థానిక ఎన్‌బీకేఆర్ సైన్సు అండ్ ఆర్ట్స్ కళాశాలలో బుధవారం సావిత్రిబాయి జయంతి నిర్వహించారు. ఆమె చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్‌రావు, కోఆర్డినేటర్ రాజా పాల్గొన్నారు.



గూడూరు గ్రామీణం : జ్యోతిరావుపూలే దంపతుల విగ్రహాల వద్ద బీసీ నాయకుల నివాళి





వాకాడు: ఉపాధ్యాయిని సత్కరిస్తున్న బీటీఏ, యూటీఎఫ్ సంఘాల నాయకులు



కోట : సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విద్యార్థి నాయకులు, దళిత సంఘాల నాయకులు

ద్విచక్ర వాహనం బోల్తా : ఒకరి మృతి



చిన్నయ్య మృతదేహాన్ని తరలిస్తున్న దృశ్యం

గోవిందపల్లి(కోట), న్యూస్‌టుడే: కోట మండలం గోవిందపల్లి సమీపంలో బుధవారం ద్విచక్ర వాహనం బోల్తా పడి గోవిందపల్లిపాళెనికి చెందిన చిన్నయ్య(45) అనే వ్యక్తి మృతి చెందారు. స్థానికుల వివరాల మేరకు.. చిన్నయ్య ద్విచక్ర వాహనంపై కొత్తపట్నం నుంచి వస్తూ గోవిందపల్లిపాళెం వద్ద అదుపుతప్పి కిందపడి అక్కడికక్కడే మృతిచెందారు. ఎస్సై నారాయణరెడ్డి మటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని శవపరీక్ష నిమితం బాలిరెడ్డిపాళెంకు తరలించారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారం



మంత్రి గంటా శ్రీనివాసరావు నుంచి పురస్కారం అందుకుంటున్న స్వతంత్రకుమారి

చిల్లకూరు, న్యూస్‌టుడే: విద్యాశాఖలో విశిష్ట సేవలందించినందుకుగాను చిల్లకూరు పంచాయతీ పరిధిలోని కృష్ణాపురం గిరిజనకాలనీ పాఠశాలలో పని చేస్తున్న స్వతంత్రకుమారి సావిత్రిబాయి పూలే మహిళా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డుకు ఎంపికయ్యారు. విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బుధవారం నిర్వహించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర మానవ వనరులశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆమె పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆమెకు అభినందనలు తెలిపారు.

గ్రామసభలు సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే

కొత్తపట్నం(కోట), న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. కోట మండలం కొత్తపట్నంలో



కొత్తపట్నంలో చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

ప్రాసన చేశారు. గర్భిణులకు సామూహిక సీమంతం నిర్వహించారు. ప్రజల నుంచి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. కొత్త రేషను కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి పెంచలమ్మ, జిల్లా పరిషత్ సభ్యుడు ప్రసాద్‌గౌడ్, మాజీ మండలాధ్యక్షుడు బాలకృష్ణయ్యయాదవ్, జిల్లా తెదేపా ప్రచార కార్యదర్శి తూపిలి రాధాకృష్ణారెడ్డి, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు సర్వోత్తమరెడ్డి, తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు చెంగళ్రావు, రైతు విభాగం అధ్యక్షుడు రఘునాథరెడ్డి, తెదేపా సీనియర్ నాయకుడు సుధాకర్‌శెట్టి, తహసీల్దారు రాజ్యలక్ష్మి, శిశుసంక్షేమాధికారిణి హేనాసుజాన్ పాల్గొన్నారు.

తెరపై ఈనాడు



కోట

అరుణ : 2 కంట్రీస్
రామ్‌రాజ్ : స్పైడర్
ఆర్ఆర్‌టి : ఎంసీఏ

గూడూరు

నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని కలిసిన శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి

వాకాడు, న్యూస్‌టుడే : వాకాడులో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని వైకాపా నాయకుడు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి బుధవారం వాకాడులోని నేదురుమల్లి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఈనెల 7వ తేదీన వాకాడులో జరగబోవు వైద్య శిబిరానికి హాజరుకావాలని శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి ఆయనను ఆహ్వానించారు. వైకాపాలో ఉంటున్న శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి రామ్‌కుమార్‌రెడ్డిని కలవడంతో రాజకీయ ప్రాధాన్యం సంతరించుకొందని ఇరుపార్టీల నాయకుల, కార్యకర్తలు చర్చించుకొన్నారు. వీరి వెంట అటు భాజపా నాయకులు, వైకాపా నాయకులు ఉన్నారు.



వరగలి అడ్డరోడ్డు ప్రాంతంలో సైకిళ్లపై ర్యాలీగా వస్తున్న దళం సభ్యులు

సేవా మిత్రలు ప్రజలకు ఆప్తులు

న్యూస్‌టుడే, కోట

సమస్యలు పరిష్కారం దిశగా కృషి

ప్రభుత్వ పథకాల అమలులో చొరవ

నియోజకవర్గంలో 2,750 మంది నియామకం

ప్రభుత్వం దారిద్ర్యరేఖకు దిగువనున్న పేదలకు పలు సంక్షేమ పథకాలు అందిస్తోంది. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేనేత కార్మికులకు పించన్లు పంపిణీ చేస్తోంది. రేషను కార్డులు మంజూరు చేసి సబ్సీడీపై నిత్యావసర సరకులు, పలురకాల రుణాలు, పక్కా గృహాలు, ఇతర పథకాలు అందిస్తోంది. చంద్రన్న బీమా ద్వారా చేయూత, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు, ఎన్టీఆర్ జలసిరి, రాయితీ రుణాలు, ఇతర ప్రభుత్వ పథకాలు అందిస్తోంది. ప్రతి కుటుంబం ప్రభుత్వం అందించే ఏదో ఒక పథకం ద్వారా లబ్ధిపొందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఈక్రమంలోనే కొందరు అర్హులైన లబ్ధిదారులు పథకాలు అందక ఇబ్బందులు పడేవారున్నారు. అందుకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులను సాధికార కార మిత్రలుగా ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నారు.

ఒక్కొక్కరూ 35 కుటుంబాల సర్వే

ప్రతి సాధికార మిత్ర 35 కుటుంబాలను సర్వే చేసి ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం చేసే విధంగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తారు. ఇక పథకాలు అమలులో స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులైన సాధికారమిత్రలే కీలకం కానున్నారు. మానవసేవే మాధవసేవ అనే భావనతో సాధికారమిత్ర స్వచ్ఛంద సేవ కార్యకర్తగానే విధులు నిర్వహించనున్నారు. బాధ్యత తీసుకున్న 35 కుటుంబాలు ప్రభుత్వ పథకాలు పొంది అభివృద్ధి చెందుతున్నప్పుడు సాధికారమిత్ర సంతృప్తి చెందే అవకాశముంది. సాధికారమిత్ర అనేది ఒక అధికారం కాదు. బాధ్యత మాత్రమే. ప్రజలు ప్రశ్నించినప్పుడు ఓపికగా సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. ఇలాంటి లక్షణాలు మహిళల్లో మెండుగా ఉంటాయనే పారదర్శకతతో ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులను ఎంపిక చేసి శిక్షణ తరగతులు నిర్వహిస్తోంది.

రూ.70 కోట్లతో ఉపాధి

గూడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 4.50 లక్షలు జనాభా ఉంది. లక్ష కుటుంబాలున్నాయి. ఈ క్రమంలోనే 5 వేల పొదుపు సంఘాలు, 55 వేల మంది సభ్యులున్నారు. అందులో 20 వేల మంది సభ్యులకు ఈ ఏడాది రూ. 70 కోట్ల వరకు రుణాలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించారు. ప్రస్తుతం కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, గూడూరు మండలాల్లో ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ప్రణాళికబద్ధంగా సర్వే చేసి సమస్యలు పరిష్కరించేందుకు 2,750 మంది సాధికార మిత్రలను పొదుపు సంఘాల నుంచి ఎంపిక చేసి దశలు వారీగా వారి బాధ్యతపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. తద్వారా ప్రభుత్వ ఫలాలను పూర్తిగా అర్హులు పొందేందుకు అవకాశం కల్పిస్తున్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి

– మధుసూదన్, ప్రాంతీయ సమన్వయకర్త, ఐకేపీ

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులందరికి అందాలన్నదే లక్ష్యం. అందుకు స్వయంసహాయ సంఘాల సభ్యులను సాధికార మిత్రలుగా ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నాం. ప్రతి సాధికారమిత్రకు 35 కుటుంబాల బాధ్యత అప్పగించి పథకాలు తీరు తెన్నులను పరిశీలించి సమస్యలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కారం చేస్తాం. వీరందరు సేవాభావంతో పని చేయవలసి ఉంది. నిజాయతీ, పారదర్శకత, జవాబుదారితనం, వినయశీలతో సాధికారమిత్రలు పని చేసి సంతృప్తి చెందాలి.



కోటలో శిక్షణ పొందుతున్న సాధికారమిత్రలు

సేవాభావంతోనే బాధ్యతలు

– ఇందిర, సాధికారమిత్ర, చిల్లకూరు



ఎంచుకున్న 35 కుటుంబాలు పొందిన పథకాలు మరో పర్యాయం గుర్తు చేసి అందుకున్న పథకాలు ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో వివరిస్తా. ముఖ్యమైన సమస్యలు ఉంటే ఓపికగా విని పరిష్కారానికి అధికారులు దృష్టికి తీసుకు వెళ్తా. తద్వారా 35 కుటుంబాలకు మేలు జరుగుతోంది.

నిజాయతీతో కూడిన బాధ్యత

– నాగమణి, సాధికారమిత్ర, చిల్లకూరు



35 కుటుంబాల్లో సాధికారత తీసుకు రావడం నిజాయతీతో కూడిన బాధ్యత. నేను బాధ్యత వహించిన 35 కుటుంబాలకు ఎల్లప్పుడు నిజమైన సమాచారం ఇస్తా. ప్రభుత్వం దృష్టికి నిజమైన సమస్యనే తీసుకువెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తా.

చిల్లకూరు చేరుకున్న సైకిల్ యాత్ర

చిల్లకూరు, న్యూస్‌టుడే: ఏపీ ప్రత్యేక రక్షణ దళం ఆధ్వర్యాన చేపట్టిన సైకిల్ యాత్ర బుధవారం చిల్లకూరు చేరుకొంది. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు ప్రదర్శన చేపట్టనున్నట్లు డీఎస్పీ బీవైఎం రెడ్డినాయక్ పేర్కొన్నారు. వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ, శారీరక దారుఢ్యం, పర్యావరణ పరిరక్షణ, తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్గించేందుకు ఈ యాత్ర చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

కోట, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 36 బీసీ గురుకుల పాఠశాలల్లో పదో తరగతిలో వంద శాతం ఫలితాలను సాధించేందుకు గురువులు నిరంతరం కృషి చేయాలని బీసీ గురుకుల పాఠశాలల అకడమిక్ గైడెన్స్ అధికారి కిరణ్‌శ్రీ పేర్కొన్నారు. కోటలోని బీసీ గురుకుల పాఠశాలను ఆయన బుధవారం తనిఖీ చేశారు. దస్త్రాలను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు గుణాత్మక విద్యను బోధించాలన్నారు. పలు అవార్డులు అందుకున్న కిరణ్‌శ్రీని ప్రిన్సిపల్ ఎస్ఎం.బాషా, వైస్ ప్రిన్సిపల్ నోవా బాబు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.



కిరణ్‌శ్రీని సన్మానిస్తున్న కోట గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు

పురస్కార గ్రహీతలకు సన్మానం

కోట, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే పురస్కారం పొందిన నలుగురు ఉపాధ్యాయినులను కోటలోని ఎమ్మార్సీ భవనంలో బుధవారం తహసీల్దారు రాజ్యలక్ష్మి, మండల విద్యాధికారి సునీల్ కుమార్, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. వెళాంగాణి(కొక్కుపాడు), మైథిలి కుమారి(సీఎస్ పురం), సురేఖ(ఎన్‌బీటి కాలనీ), లక్ష్మి(ఊనుగుంటపాళెం)ల్లో పని చేసే ఉపాధ్యాయినులు సావిత్రిబాయి పురస్కారాలను అందుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకయ్య, మధుసూదన్, ఉపాధ్యాయులు పాల్గొని సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.



పురస్కారం పొందిన ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న తహసీల్దారు రాజ్యలక్ష్మి, విద్యాధికారి సునీల్‌కుమార్

చీటింగ్ కేసు నిందితులు కస్టడీకి

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : తెదేపా నేత రొయ్యల రైతు రాయపనేని రమణయ్యానాయుడుకు పద్మశ్రీ అవార్డు, సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్‌ల పదవులు ఇప్పిస్తామంటూ నమ్మబలికి రూ. 4 కోట్లు తీసుకొని మోసం చేసి కేసులో రిమాండ్‌లో ఉన్న నిందితులను గూడూరు కోర్టు పోలీస్‌ల కస్టడికీ బుధవారం ఇచ్చారు. గుంటూరు చెందిన కాకర్ల శేషారావు (సీసీఎస్ సీఐ), గడ్డం ప్రసన్నలక్ష్మి, పాల్వాయి మౌనిక, పాల్వాయి హరికృష్ణలను డిసెంబరు 23వ తేదీన అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. అప్పటి నుంచి నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఈక్రమంలో 4 మంది నిందితులను పోలీస్‌కస్టడికీ ఇస్తూ గూడూరు కోర్టులో న్యాయమూర్తి ఉత్తర్వులను ఇచ్చారు.

చర్చిలో అక్రమాలపై చర్యలకు డిమాండ్

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : గూడూరు పట్టణంలోని పురాతమైన పరిశుద్ధ పౌలు చర్చి (ఎస్ఎఎల్‌సీ)లో ఓటర్ల జాబితాలో క్రిష్టియన్లు కాని వ్యక్తుల జాబితాతో నూతన కమిటీ వేయడం దారుణమని, ప్రస్తుతం పాలకవర్గం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం మంచిదికాదని ఎస్ఎఎల్‌సీ చర్చి ప్రతినిధి మట్టం దేవప్రసాదు తెలిపారు. గూడూరు పట్టణం విశ్రాంత ఉద్యోగుల భవనంలో బుధవారం ఆయన గూడూరు పట్టణంలోని ప్రముఖ క్రిష్టియన్లతో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఎస్ఏఎల్‌సీ చర్చిలో ఏళ్లతరబడి కుటుంబికులు సభ్యులుగా ఉన్నారని ఈక్రమంలో బత్తిన విజయకుమార్ సంబంధికులు చర్చి ప్రాంతంలోని ఎస్ఎంజీ పాఠశాలల ప్రాంతాన్ని అమ్మకం పెట్టడంతో దాన్ని వ్యతిరేకించడంతో అప్పటి నుంచి ఏ సమావేశాలకు రాన్వికుండా అడ్డుకోడం జరుగుతుందన్నారు. ఈక్రమంలోనే డిసెంబరు నెల 29వ తేదీ చర్చి ప్రాంతంలోనే కొందరు హత్యాయత్నం చేయడంతో తీవ్రంగా గాయపడినట్లు అప్పటి నుంచి గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. బత్తిన సంబంధికులు చంపుతామని బెదిరిస్తున్నట్లు వాపోయారు. ఎస్ఎఎల్‌సీ చర్చిలో ఏవరైనా ప్రశ్నిస్తే అక్కడ సభ్యత్వం లేకుండా చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్ఎఎల్‌సీ చర్చిలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణంలోని క్రిష్టియన్‌లు కె. దేవానంద్, అనీల్‌కుమార్, నేహేమియా, విద్యాధర్, ఆనందరావు, భాస్కర్, ఫార్మన్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎఎల్‌సీ చర్చి ప్రతినిధి మట్టం దేవప్రసాదు

విద్యార్థులకు అవగాహన సదస్సు

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : ప్రతి విద్యార్థి ప్రతి అంశంలో నైపుణ్యం కల్గిఉంటే కొలువులు సాధించవచ్చునని నారాయణ ఇంజినీరింగ్ కళాశాల మేనేజింగ్ సెక్రటరీ వినయ్‌కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు సెవంత్ సెన్స్ బెంగళూరుకు చెందిన సంస్థ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ పరవేశ్వరరావు, డైరెక్టర్ ప్రసాదు, కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి ఖాదర్‌బాషా, అధ్యాపకులు ఉన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నారాయణ కళాశాల ప్రతినిధి

కోవూరు

రేపు యువజన సమావేశం

బుచ్చిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: నెల్లూరులోని టౌన్‌హాలులో ఈనెల 5న వైకాపా జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు రూప్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో యువత సమావేశం జరుగుతుందని మండల యువజన విభాగం అధ్యక్షుడు ఎర్రగడ్డల రవికుమార్‌యాదవ్ బుధవారం తెలిపారు. ఉదయం 10గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి మండలంలోని యువత పాల్గొనాలని కోరారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

రామతీర్థం(విడవలూరు), న్యూస్‌టుడే: మండలంలోని రామతీర్థం పంచాయతీ కార్యాలయంలో గురువారం జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే పాల్గొంటారని మండల తెదేపా అధ్యక్షుడు వంశీకృష్ణారెడ్డి, సర్పంచి చిమటా వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

బరిలో దిగితే పతకాల పంటే!

గ్రిగ్స్ పోటీల్లో సత్తాచాటిన కోవూరు బాలికలు

కోవూరు, న్యూస్‌టుడే: కోవూరు బాలికలు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. ముఖ్యంగా కబడ్డీలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ఇక్కడి క్రీడాకారులు పాల్గొనడం విశేషం. కబడ్డీతోపాటు ఇతర ఆటల్లోనూ ప్రతిభ చాటుతూ పతకాలు, బహుమతులు కైవసం చేసుకుంటున్నారు. ఇటీవల నియోజకవర్గ స్థాయిలో జరిగిన గ్రిగ్స్ మెమోరియల్ పోటీలో కబడ్డీ, హాకీ లలో విజేతలుగా నిలిచారు. సాఫ్ట్‌బాల్, ఖోఖోలో ద్వితీయ స్థానంలో నిలిచి అందరి మన్ననలు అందుకున్నారు కోవూరు జడ్పీ బాలికోన్నత పాఠశాల క్రీడాకారిణులు.

సాధించిన విజయాలు

గ్రిగ్స్ మెమోరియల్ పోటీల్లో హాకీ సీనియర్స్, కబడ్డీ జూనియర్సు పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. హాకీ సీనియర్స్, సాఫ్ట్ సీనియర్స్ పోటీలలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచారు. పోటీలలో ఆయా జట్ల కెప్టెన్లు శివప్రియ, సువర్ణ, హర్షిత, స్వాతి సారథ్యంలో క్రీడాకారిణులు అత్యున్నత ప్రతిభ కనపరచి కప్పులను సొంతం చేసుకున్నారు.

☛ పాఠశాలలో పదోతరగతి చదువుతున్న హర్షిత 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకాన్ని సాధించారు. విజేత జట్లు నెల్లూరులో జరిగే సెంట్రల్ గ్రిగ్స్ పోటీల్లో పాల్గొననున్నారు.

☛ అండర్- 17 విభాగంలో బుచ్చిరెడ్డిపాలెంలో జరిగిన స్కూలు గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో పదో తరగతి విద్యార్థిని జయంతి పాల్గొని ప్రతిభ కనబర్చారు.

☛ ఇదే విభాగంలో అనంతపురం జిల్లా గుంతకల్లులో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ అసోసియేషన్ మీట్‌లో 9వ తరగతి విద్యార్థిని రూప పాల్గొని అందరి మన్ననలు పొందారు.

☛ అండర్ 14 విభాగం చిత్తూరు జిల్లా బీఎన్‌కండ్రిగలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ పోటీల్లో 9వతరగతి విద్యార్థిని హర్షిత ఖోఖోలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. ఇదే విభాగంలో చిత్తూరు జిల్లా చంద్రగిరిలో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో 8వతరగతి విద్యార్థిని స్వాతి ప్రతిభ చూపి ఉత్తమ క్రీడాకారిణిగా నిలిచారు.

☛ అండర్ 17 విభాగంలో జిల్లాలోని కనుపర్తిపాడులో జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో శివప్రియ, కెఎల్. శ్రీజ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. ఆ పోటీలో మంచి ప్రతిభను చాటి అందరి మన్ననలు అందుకున్నారు.

☛ అండర్ -14 విభాగంలో పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి హాకీ పోటీలో సాయికీర్తి, స్రవంతి, హారిక, సుస్మిత పాల్గొన్నారు. పాఠశాల వ్యాయామ అధ్యాపకురాలు దేవిక శిక్షణలో ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి సహకారంతో అనేక పోటీల్లో క్రీడాకారిణులు పాల్గొని తమ సత్తా చాటుతున్నారు.



గ్రిగ్స్ పోటీల్లో విజేతగా నిలిచిన హాకీ జట్టు

సెంట్రల్ గ్రిగ్స్ పోటీల్లో గెలుపే లక్ష్యం

- శివప్రియ, హాకీ జట్టు కెప్టెన్



హాకీలో మెరుగైన శిక్షణ తీసుకుని రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీలో పాల్గొని మంచి క్రీడాకారిణిగా గుర్తింపు పొందాలన్నదే లక్ష్యం. జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించి ఏషియాడ్, ఒలింపిక్స్ పోటీలలో పాల్గొనాలనేది ధ్యేయం. సెంట్రల్ గ్రిగ్స్ పోటీలలో విజేత కావాలన్నదే ధ్యేయంగా శిక్షణ పొందుతున్నాం.

అథ్లెటిక్స్‌లో రాణించాలన్నదే ధ్యేయం

- హర్షిత, ఖోఖో జట్టు కెప్టెన్



గ్రిగ్స్ పోటీల్లో వంద మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం తృటిలో తప్పిపోయింది. మెరుగైన శిక్షణ తీసుకుని పరుగు పందెంలో విజేతగా నిలుస్తాం. అథ్లెటిక్స్‌లో అన్ని రకాల పరుగు పందెల్లో రాణించి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలన్నది లక్ష్యం.

ప్రధానోపాధ్యాయుడు, పీఈటీల సహకారంతోనే

- సువర్ణ, కబడ్డీ జూనియర్స్ జట్టు కెప్టెన్



నియోజకవర్గ స్థాయిలో కబడ్డీలో విజేతలుగా నిలిచాం. అదేస్థాయి ప్రతిభ కనపరచి సెంట్రల్ గ్రిగ్స్ పోటీలో గెలవాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం. ఇందుకు ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయురాలు సహకారం మరువలేనిది.



విజేతగా నిలిచిన కబడ్డీ జూనియర్ జట్టు

గెలుపు దిశగా వెళుతున్నాం

- స్వాతి, సాఫ్ట్‌బాల్ జట్టు కెప్టెన్



గ్రిగ్స్ పోటీలో రన్నరప్‌గా నిలిచాం. విజేతగా నిలిచి ఉంటే సెంట్రల్ గ్రిగ్స్ పోటీలో పాల్గొనేందుకు అవకాశం వచ్చే ఉండేది. ఓటమిని ఆస్వాదిస్తూ గెలుపే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం. మరింత శిక్షణ తీసుకుని భవిష్యత్తులో పోటీల్లో పాల్గొని విజయం సాధిస్తాం.

కొడవలూరు విద్యార్థుల విజయం

కొడవలూరు, న్యూస్‌టుడే: ఇందుకూరుపేట మండలంలోని పల్లిపాడు జడ్పీహెచ్‌ఎస్‌లో ఇటీవల నిర్వహించిన 96వ గ్రిగ్స్ ఆటల పోటీల్లో కొడవలూరు విద్యార్థులు ప్రతిభ చూపారని పీడీ ఎంవీ శేషయ్య తెలిపారు. బుధవారం విజేతలను ఎంఈఓ వసంతకుమారి ప్రత్యేకంగా అభినందించారు. బాలుర జూనియర్ విభాగంలో 100, 200, 400, లాంగ్‌జంప్‌లో పి. వెంకటేశ్వర్లు ప్రథమస్థానం సాధించటమే కాకుండా ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నట్లు పీడీ తెలిపారు. వాలీబాల్‌లోనూ క్రీడాకారులు ప్రథమ స్థానం సాధించారన్నారు. రెజిలింగ్‌లో వెంకటేష్(జూనియర్) మొదటిస్థానం, స్పోర్ట్స్, గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్నారు. సీనియర్ విభాగంలో



విజేతలతో హెచ్‌ఎం ఇందిరాదేవి, పీడీ శేషయ్య

400 మీటర్ల పరుగుపందెంలో ద్వితీయస్థానం, సోమశేఖర్ హైజంప్‌లో మొదటి స్థానం, వాలీబాల్, హాకీ క్రీడల్లో ద్వితీయస్థానాన్ని, రెజిలింగ్ సీనియర్స్ విభాగంలో మొదటిస్థానం తమ పాఠశాల విద్యార్థులు సాధించారన్నారు. ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులను ఇతర విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ప్రధానోపాధ్యాయిని ఇందిరాదేవి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

క్రీడలతో ఉన్నత శిఖరాలు



విజేతలతో ఉపాధ్యాయ బృందం

ఆదెమ్మసత్రం(ఇందుకూరుపేట), న్యూస్‌టుడే: క్రీడల ద్వారా ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ప్రధానోపాధ్యాయురాలు జ్యోతికుమారి తెలిపారు. ఇందుకూరుపేట మండలంలోని ఆదెమ్మసత్రం జడ్పీ హెచ్‌ఎస్‌లో 96వ గ్రిగ్‌పోటీల విజేతలకు అభినందన కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ తమ విద్యార్థులు గ్రిగ్‌పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారన్నారు. అథ్లెటిక్స్‌లో బి. ధరణి నాలుగు పతకాలు సాధించిందన్నారు. హైజంప్‌లో సుప్రజ, రెండు పతకాలు, బాస్కెట్‌బాల్, హాకీ, ఖోఖో, బ్యాడ్మింటన్, హ్యాండ్‌బాల్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, హాకీల్లో పతకాలు సాధించారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ రాజ పాల్గొన్నారు.



ఎస్-2 : స్క్రీన్-1 హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2 -** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-1** 2 కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్ -** 2 కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి -** ప్రాజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-1** - 2 కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3 -** టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్- 4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం (12.05, 3.20, 6.45, 10.05)

కోవూరు

మైథిలి- ఒక్కక్షణం

శ్రీనివాస- ఎంసీఏ

బుచ్చిరెడ్డిపాలెం

రాజ్‌కిషోర్.. ఎంసీఏ

జమీలామహల్.. ఒక్కక్షణం

నాజ్.. 2కంట్రీస్

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చండి



విద్యార్థినికి బెల్టు, టై, గుర్తింపు కార్డు అందిస్తున్న ఎంఈవో శైలజ, పక్కన హెచ్‌ఎం గౌస్‌బాషా

పార్లపల్లి(విడవలూరు), న్యూస్‌టుడే: ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బోధిస్తున్నారని ఎంఈఓ జి. శైలజ అన్నారు. బుధవారం ఆమె పార్లపల్లి గిరిజన కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, బెల్టులు, టైలు, గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఆంగ్ల మాధ్యమంలో బోధన సాగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని కోరారు. విద్యార్థులకు తన సొంత ఖర్చులతో పుస్తకాలు, బెల్టులు, టైలు అందించిన ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె. గౌస్‌బాషాను ఎంఈఓ అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ శిరీషా, ఉపాధ్యాయురాలు సదాకుమారి, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి



మైపాడు(ఇందుకూరుపేట), న్యూస్‌టుడే: పర్యావరణాన్ని కాపాడుకోవాలని, పెట్రోల్‌ను ఆదా చేయాలని అవగాహన కల్పిస్తూ చెన్నైకి చెందిన రాజా సైకిల్ యాత్రతో బుధవారం ఇందుకూరుపేట మండలంలోని మైపాడుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ వినియోగం వల్ల కాలుష్యం పెరుగుతుందని, వీలైనంత వరకూ సైకిల్‌ను వినియోగించాలని ఆయన స్థానికులకు అవగాహన కల్పించారు.

సైకిల్‌పై వస్తున్న రాజ

కోవూరు

కత్తితో బెదిరించిన వ్యక్తి అరెస్టు

రామన్నపాలెం(కొడవలూరు), న్యూస్‌టుడే: రెండు రోజుల్లోగా ఊరు వదిలి వెళ్లిపోవాలని రమణయ్య అనే వ్యక్తి తనను కత్తితో బెదిరించాడని కొడవలూరు మండలంలోని రామన్నపాలెం గ్రామానికి చెందిన కోదండ రామస్వామి ఆలయ అర్చకులు రామాచార్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రమణయ్యను బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్సై అంజిరెడ్డి తెలిపారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

కోవూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని కోనేటికయ్యలు ప్రాంతానికి చెందిన ప్రశాంత్, హసీనా అనే ప్రేమజంట బుధవారం నెల్లూరులోని నవాబల దుర్గాదేవి ఆలయంలో పెళ్లి చేసుకుని కోవూరు పోలీసుస్టేషన్‌కు వచ్చారు. మేజర్లయిన తాము ఒకరినొకరు ఇష్టపడి పెళ్లి చేసుకున్నామని, పెద్దల నుంచి వ్యతిరేకత ఉందని తెలిపారు. తమపై ఏదైనా దౌర్జన్యం చేసే అవకాశం ఉందని, రక్షణ కల్పించాలని పోలీసులను ఆశ్రయించారు. ఎస్సై వెంకట్రావు ఇరువురి తల్లిదండ్రులను పిలిచి నచ్చజెప్పి ఇంటికి పంపారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం



రైతుకు రుణ ఉపశమన పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే, మత్స్యశాఖ కమిషనర్, డీఆర్డీఏ పీడీ

ఊటుకూరు(విడవలూరు), న్యూస్‌టుడే: ప్రజారోగ్యమే ధ్యేయంగా తెదేపా ప్రభుత్వం పని చేస్తుందని కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఊటుకూరు పంచాయతీ కార్యాలయంలో బుధవారం జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, కార్యక్రమానికి పరిశీలకులుగా వచ్చిన మత్స్యశాఖ కమిషనర్ రాంశంకర్‌నాయక్ మాట్లాడారు. త్వరలో మత్స్యకారులకు బోట్లు, పక్కాగృహాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. అంతకు ముందు అందరూ ఆత్మగౌరవ దీక్ష ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గర్భిణులకు పసుపు కుంకుమ సారె ఇచ్చారు. చిన్నారులకు అమృత హస్తం ప్యాకెట్లు, కొత్త రేషన్‌కార్డులు, రైతు రుణమాఫీ ఉపశమన పత్రాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా బాండ్లను అందజేశారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ లావణ్యవేణి, తహసీల్దార్ బాలమురళీ, ఎంపీడీవో నాగరాజు, ఏఎంసీ ఛైర్మన్ రామిరెడ్డి విజయభానురెడ్డి, తెదేపా మండలాధ్యక్షుడు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, సర్పంచి పొట్లూరు చెంచమ్మ, చిమటా వెంకటేశ్వర్లు, చెముకుల చైతన్య, ఎంపీపీ అలివేలమ్మ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

లేగుంటపాడులో రూ.1.75 కోట్ల అభివృద్ధి పనులు

లేగుంటపాడు(కోవూరు(గ్రామీణం)) : జిల్లాస్థాయిలో నిధులు ఎక్కువగా మంజూరు చేయించి లేగుంటపాడు గ్రామాన్ని అభివృద్ధి చేశామని కోవూరు ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కోవూరు మండలంలోని లేగుంటపాడు గ్రామంలో బుధవారం జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. అనంతరం రైతులకు రుణమాఫీ బాండ్లు అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఛైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, ప్రత్యేకాధికారి మధుసూదన్, తహసీల్దారు శీలం రామలింగేశ్వరరావు, ఎంపీడీవో జాలిరెడ్డి, ఎంపీపీ దేవరం శ్రీకర్‌రెడ్డి, ఎంఈవో జగన్నాథశర్మ, కోవూరు పొదుపులక్ష్మి మహిళా బ్యాంక్ సీఈవో గునపాటి ప్రసాద్‌రెడ్డి, సీడీపీవో నాగమల్లేశ్వరి, ఏపీఎం అక్కిశెట్టి సుజాత, సర్పంచి సుజాతమ్మ పాల్గొన్నారు.

● వేగూరు గ్రామంలో చికిరి మునుస్వామి అనే రేషన్ డీలర్ మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు.

మినగల్లు(బుచ్చిరెడ్డిపాలెం): మినగల్లు గ్రామంలో బుధవారం జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి పాల్గొని మాట్లాడారు. వివిధ శాఖల అధికారులు శాఖాపరమైన అభివృద్ధిని వివరించారు. సమస్యలు పరిష్కరించాలని పలువురు వినతులు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, తహసీల్దారు రవీంద్రబాబు, సర్పంచి కీర్తన, మండల పార్టీ అధ్యక్షులు బత్తల హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి దుగ్గిశెట్టి హరినాద్ జొన్నవాడ ఆలయ కమిటీ ఛైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యంనాయుడు పాల్గొన్నారు.

సామాజిక వికాసం కోసం పని చేయాలి

జగదేవిపేట(ఇందుకూరుపేట) : సామాజిక మహిళా వికాసం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జేసీ2 వెంకటసుబ్బారెడ్డి కోరారు. బుధవారం ఇందుకూరుపేట మండలం జగదేవిపేటలో జన్మభూమి-మాఊరులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దారు మధుసూదన్‌రావు, సర్పంచి కూకటి కమలమ్మ, వైద్యులు నిరంజన్, నాయకులు కూకటి వెంకటేశ్వర్‌రెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పున్నూరులో జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఎంపీడీఓ వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగింది.

నేడు కలెక్టర్ పల్లిపాడుకు రాక

పల్లిపాడు(ఇందుకూరుపేట) : పల్లిపాడు గ్రామంలో గురువారం జరిగే జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో కలెక్టర్ ముత్యాలరాజు, ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి హాజరు కానున్నారని ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు. అధికారులు తప్పక హాజరు కావాలని సూచించారు.



ఇందుకూరుపేట : మాట్లాడుతున్న జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి

బొడ్డువారిపాలెం, రామన్నపాలెం, పెయ్యలపాలెం(కొడవలూరు) : కొడవలూరు మండలంలోని రామన్నపాలెం గ్రామంలో బుధవారం జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ఎంపీడీవో వసుంధర అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచి డేగా మంజుల అధ్యక్షత వహించారు. గ్రామ పెద్దలు దయాకర్‌రెడ్డి, ఉపసర్పంచి కాకి సుమన్ పాల్గొన్నారు.

● బొడ్డువారిపాలెం గ్రామంలో ఉప తహసీల్దారు ఇంతియాజ్ లబ్ధిదారులకు రేషన్‌కార్డులను అందించారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు మల్లికార్జున పాల్గొన్నారు.

● పెయ్యలపాలెం గ్రామంలో సర్పంచి పెనాక శారద అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. తహసీల్దారు షేక్ బషీర్ లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు.



కొడవలూరు : రామన్నపాలెంలో రేషన్‌కార్డు అందిస్తున్న ఎంపీడీవో వసుంధర

విలియమ్స్‌పేట(బుచ్చిరెడ్డిపాలెం) : బుచ్చిరెడ్డిపాలెం మండలం నాగమాంబాపురం పంచాయతీ విలియమ్స్‌పేట గ్రామంలో బుధవారం చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. వీటిని జొన్నవాడ ఆలయ కమిటీ ఛైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యంనాయుడు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు పి. లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.

వ్యభిచార గృహం నిర్వాహకుడిపై చర్యలు తీసుకోండి

ఎస్పీకి ఫిర్యాదు చేసిన బుచ్చిరెడ్డిపాలెంవాసులు

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: మీడియాలో పనిచేస్తున్నాని చెప్పి వ్యభిచార గృహం నిర్వహిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుచ్చికి చెందిన పెనుబల్లి గ్రామస్థులు బుధవారం జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణను కలిసి ఫిర్యాదు చేశారు. కొడవలూరు కొత్త వంగల్లుకు చెందిన ఓ వ్యక్తి ఓ ఛానల్‌లో పనిచేస్తున్నాంటూ తమ గ్రామంలో స్థలాన్ని ఆక్రమించి ఇల్లు నిర్మించుకున్నాడని ఎస్పీకి వివరించారు. అప్పటి నుంచి ఆ ఇంట్లో ఇతర ప్రాంతాల నుంచి మహిళలు వస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రశ్నించిన తమపై దౌర్జన్యానికి పాల్పడ్డారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక తహశీల్దారుకు ఫిర్యాదు చేయగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారని, స్థానిక పోలీసులను కలిసినా పట్టించుకోలేదని వాపోయారు. దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని వారు ఎస్పీ వద్ద వేడుకున్నారు. దీనిపై స్పందించిన జిల్లా ఎస్పీ బుచ్చిరెడ్డిపాలెం ఇన్‌చార్జి సీఐ వెంకటేశ్వర్‌రెడ్డికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామస్థులు రమాదేవి, జయమ్మ, హేమలత, రాములమ్మ, లక్ష్మీ, మస్తానయ్య, శేషయ్య, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంకల్పం ప్రారంభం



పరీక్షలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఇనమడుగు, పాటూరు(కోవూరు(గ్రామీణం), న్యూస్‌టుడే: కోవూరు మండలంలోని జడ్పీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులకోసం సంకల్పం కార్యక్రమం బుధవారం నుంచి ప్రారంభమైంది. సుమారు 645 మంది విద్యార్థులు కోవూరు మండలంలో పదోతరగతి పరీక్షలు రాయనున్నారు. వీరందరి కోసం జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులకు రెమిడియల్ క్లాసులు, పరీక్షలు జరగనున్నాయి. ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకొని బోధన చేస్తున్నారు. 10కి 10 గ్రేడు సాధించేందుకు విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నారు.

ఊటుకూరులో కబడ్డీ పోటీలు



కబడ్డీలో తలపడుతున్న క్రీడాకారులు

ఊటుకూరు(విడవలూరు), న్యూస్‌టుడే: మండలంలోని ఊటుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఎంఈఓ ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ యువత కోసం ప్రభుత్వం పోటీలు నిర్వహిస్తుందని, విద్యార్థులతోపాటు స్థానిక యువత పాల్గొనవచ్చన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం బుజ్జయ్య, పీఈటీ రమేష్ పాల్గొన్నారు.

సావిత్రిబాయి సేవలు ఆదర్శనీయం



ఇందుకూరుపేట: సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయినులు

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే సేవలు ఎనలేనివని ప్రధానోపాధ్యాయురాలు మాధవీలక్ష్మి తెలిపారు. ఇందుకూరుపేట బాలికోన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయినుల దినోత్సవం నిర్వహించారు.

బుచ్చిరెడ్డిపాలెం: స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహంలో బుధవారం బీటీపీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆ శాఖ అధ్యక్షులు డి.పి.నరసింహులు మాట్లాడారు. కార్యక్రమంలో శాఖ ప్రధాన కార్యదర్శి పి.వి.కె ప్రసాద్, నాయకులు వజ్రమ్మ, హస్నబాను పాల్గొన్నారు.

సన్మానించిన ఉపాధ్యాయులు

రెడ్డిపాలెం(కొడవలూరు) : మండలంలోని రెడ్డిపాలెం జడ్పీ హెచ్ఎస్‌లో సావిత్రిబాయి జయంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేవీ శేషయ్య సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలో 25 సంవత్సరాలు పని చేసి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయిని అనపల్లి సులోచనమ్మను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పిల్లలకు దుస్తులు, పలకలు, విద్యాసామగ్రి అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, మేము సైతం అధ్యక్షుడు బి.వినిల్‌రెడ్డి, ఛైర్మన్ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.



బుచ్చిరెడ్డిపాలెం: ఎస్సీ బాలికల వసతి గృహంలో..



కొడవలూరు : విశ్రాంత ఉపాధ్యాయిని సులోచనమ్మకు సన్మానం

నెల్లూరు

భీమ్‌కోరేగావ్ సంఘటనపై నిరసన ర్యాలీ

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: భీమ్‌కోరేగావ్ విజయోత్సవ ర్యాలీపై చేసిన దాడికి నిరసనగా బుధవారం రాత్రి నగంరలో నిరసన కార్యక్రం చేపట్టారు. .ఈ కార్యక్రమం అంబేడ్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్, బహుజన టీచర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దళితులపై దాడిచేసిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. వీఆర్‌సీ సెంటర్ నుంచి గాంధీబొమ్మ వరకు సాగిన ఈ నిరసన ర్యాలీలో బీటీఏ సంఘ నేత వేణుగోపాల్,అర్జున బాలకృష్ణ, రాజు, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

తప్పిన ప్రమాదం

కావలి పట్టణం, న్యూస్‌టుడే: కావలి పట్టణం దక్షిణజనతాపేట మొదటివీధి మలుపులో కారు అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. దీంతో ఇంటి ముందు ప్రహరీ పూర్తిగా ధ్వంసమై కారులోపలికి చొచ్చుకెళ్లింది. ఈసమయంలో ఎవరూ అక్కడలేకపోవడంతో పెద్దప్రమాదం తప్పిందని స్థానికలు చెప్పారు. కారు నడుపుతున్న వ్యక్తి నేరుగా రెండోపట్టణ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి తెలియచేశారు. ఇంటి యజమానులకు గోడకట్టిస్తానని కారు నడుపుతున్న వ్యక్తి చెప్పి రాజీకుదుర్చుకున్నారు.

మట్టి ప్రతిమలు.. అదరహో

చిన్నతనంలోనే కళా నైపుణ్యం ● పర్యావరణ హితంగా ఆట బొమ్మల తయారీ ● విద్యార్థుల ఆసక్తి



చిన్నారులు తయారు చేసిన మట్టి ప్రతిమలు

పర్యావరణ హితంగా ఆ చిన్నారులు మట్టి బొమ్మలను తయారు చేస్తున్నారు.. ప్లాస్టిక్, ప్లాస్టర్ ఆఫ్ పారీస్, తదితర ఆట వస్తువులతో పర్యావరణానికి ఎంతో హానికరం. దీన్ని గ్రహించిన ఆ చిన్నారులు.. వాటి స్థానంలో ప్రకృతి నుంచి లభించే బంకమన్నుతో ప్రతిమలను తీర్చిదిద్దుతున్నారు. వాటిని ఉపాధ్యాయులు తమ స్టాఫ్ రూంలో భద్రపరుస్తున్నారు.. ఇవి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

న్యూస్‌టుడే, నెల్లూరు(వైద్యం)

నెల్లూరు గ్రామీణ మండలం అల్లీపురం జడ్పీ ఉన్నత పాఠశాల చిన్నారులు తమ కంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అందరికీ భిన్నంగా ఉండాలనే ఆలోచనతో ముందడుగు వేస్తున్నారు. తమలోని ఆలోచనతో చక్కని కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇందుకు ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతగానో సహకరిస్తోంది. వారి సూచనలతో పర్యావరణ హిత బొమ్మల తయారీకి ప్రాధాన్యమిస్తున్నారు. చిన్నారుల ఆసక్తిని గమనించిన ఉపాధ్యాయులు.. మరికొంత ప్రోత్సాహాన్ని ఇస్తున్నారు. చదువు, క్రీడలతో పాటు ప్రత్యేక కళతో ఆకట్టుకునేందుకు కృషి చేస్తున్నారు. చిట్టి బుర్రలోని భావాలకు తగిన విధంగా ఆలోచనలు చేస్తున్నారు. సాధారణంగా మార్కెట్లో ప్లాస్టిక్ బొమ్మలకు అధికంగా గిరాకీ ఉంటోంది. పలు రకాల రసాయనాలు కలిగిన రంగులతో ప్లాస్టిక్ బొమ్మలను తయారు చేస్తారు. వీటిని చిన్న పిల్లలు చేతులతో పట్టుకోవడం, ఆ తర్వాత వాటిని నోట్లో పెట్టుకోవడంతో ఆ రసాయనాలు శరీరంలోకి ప్రవేశించి అనారోగ్యానికి దారితీస్తాయి. ఇదే విషయాన్ని ఉపాధ్యాయులు సైతం పలు సందర్భాల్లో చెబుతుండటాన్ని ఆ విద్యార్థులు గుర్తించారు. ఎలాగైనా మట్టి బొమ్మలను తయారు చేయాలనే ఆలోచనకు శ్రీకారం చుట్టారు. దీన్ని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు ముందుకు వచ్చి చిన్నారులకు ప్రోత్సాహం అందించారు. చిట్టి చేతులతో అందమైన ఆకృతులను తయారు చేస్తూ.. ఔరా అనిపిస్తున్నారు. ఇలా వినాయకుడి బొమ్మలు, చిన్నారులు ఆడుకొనేలా.. బండ్లు, తదితర బొమ్మలను అలవోకగా రూపొందిస్తున్నారు. ఆయా బొమ్మలు మరింత అందంగా ఉండేలా.. ప్రత్యేక ఆకర్షణను కల్పిస్తున్నారు. వాటిని చూస్తేనే చాలు.. ఎంత బాగున్నాయో అనకమానరు. ఇలా తమ మేధస్సుకు పాఠశాల చిన్నారులు పదును పెడుతున్నారు. పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న ప్రవళిక, సుమప్రియ, వర్షిత చిన్నారులు మట్టి బొమ్మలను తయారు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. పలు రకాల బొమ్మలను తయారు చేస్తామని చెబుతున్నారు.



ఎంతో సంతోషం

– ప్రవళిక, సుమ ప్రియ, వర్షిత, ఏడో తరగతి విద్యార్థినులు

పర్యావరణ హితంగా బొమ్మలను తయారు చేయాలనే ఆలోచన వచ్చింది. ఇందుకు ఉపాధ్యాయులు సహకరించారు. బంక మన్నుతో దేవుని ప్రతిమలు, బండ్లు, తదితర బొమ్మలను తయారు చేస్తున్నాం. ఉత్సవాల్లోనూ మట్టితో తయారు చేసిన బొమ్మలను ఉపయోగించాలి. అలా చేస్తే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు. ఇలా మట్టితో బొమ్మలను తయారు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి పలు రకాల బొమ్మలను తయారు చేస్తాం. వీటిని పాఠశాల్లోనే జాగ్రత్తగా ఉంచుతున్నాం.

క్యాన్సర్ సెంటర్‌ను నెల్లూరుకే కేటాయించాలి

సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలకు కేటాయించిన క్యాన్సర్ సెంటర్‌ను నెల్లూరులోనే నెలకొల్పాలని వక్తలు డిమాండ్ చేశారు. వాస్తవ పరిశీలన కమిటీ ఆధ్వర్యంలో టౌన్‌హాల్ ప్రాంగణంలోని జూనియర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి స్మారక భవనంలో బుధవారం రాత్రి రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, వాస్తవ పరిశీలన కమిటీ సమన్వయకర్త డాక్టర్ వై.సుధీర్‌రెడ్డి, సీపీఎం నగర నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, సీపీఐ నగర నాయకులు మునీర్, రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ ఏవీ సుబ్రహ్మణ్యం, ఏఐఎఫ్‌టీయు(న్యూ) రాష్ట్ర కార్యదర్శి జె.కిషోర్‌బాబు, రెడ్ క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రి కన్వీనర్ తుంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. జిల్లా ప్రజలకు క్యాన్సర్ ఆసుపత్రి అవసరం ఎంతైనా ఉందన్నారు. సాధనకు జిల్లాకు చెందిన ప్రజలు ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. పాల్గొన్న ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, వక్తలు క్యాన్సర్ సెంటర్ సాధన కమిటీని ఎన్నుకున్నారు. సాధన కమిటీ కన్వీనర్‌గా డాక్టర్ దత్తాత్రేయను నియమించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజయ్‌కుమార్, డాక్టర్ రాజేశ్వరరావు, డాక్టర్ ఎన్‌వీ రమణయ్య, ప్రజా సైన్సు వేదిక నాయకులు శ్రీధరబాబు, విశ్రాంత అధికారి చలంచర్ల భాస్కరరెడ్డి, డాక్టర్ శ్రీనునాయక్, డాక్టర్ రాజేష్, ప్రగతి శీల ప్రజావేదిక నాయకులు చంద్రన్, బాలభవన్ డైరెక్టర్ సుభద్రాదేవి, ఏపీటీఎఫ్ నాయకులు నాగరత్నం, డీవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు, డాక్టర్లు పాల్గొన్నారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

'బోయ వాల్మీకులను ఎస్టీలో కలపవద్దు'

నెల్లూరు (సంక్షేమం) న్యూస్‌టుడే: బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో కలపకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర కోర్‌కమిటీ ఛైర్మన్ డాక్టర్ నిమ్మల దశరథరామయ్య పేర్కొన్నారు. దిల్లీలో బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ నందకుమార్ సాయికి వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా దశరథరామయ్య మాట్లాడుతూ బోయ వాల్మీకులను ఎ.పి. అసెంబ్లీ ఎస్టీ జాబితాలో చేర్చాలని చేసిన తీర్మానాన్ని పరిగణనలోకి తీసుకోవద్దన్నారు. దీనిపై ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రామచంద్రయ్య, కె.సి. పెంచలయ్య, చేవూరు సుబ్బారావు, లక్ష్మీనారాయణ, చిరంజీవి, మురళీ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా గ్రిగ్ పోటీలు

పోటాపోటీకి తలపడిన నగర పాఠశాలలు



సీనియర్స్ బాలికల విభాగంలో త్రో బాల్‌లో తలపడుతున్న సెయింట్ జాన్స్, వేద సంస్కృత పాఠశాల విద్యార్థినులు

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రిగ్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. నెల్లూరు నగర పోటీలు జరుగుతున్నాయి. ఇటీవల గ్రామీణ పోటీలు జరిగాయి. స్థానిక ఏసీ క్రీడా మైదానంలో జరుగుతున్న ఈ పోటీల్లో పాఠశాలల జట్లు పోటాపోటీగా తలపడుతున్నాయి. సాఫ్ట్‌బాల్, ఖోఖో, త్రో బాల్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, త్రిపుల్ జంప్, లాంగ్ జంప్, టెన్నికాయిట్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్, తదితర పోటీలు జరిగాయి. జూనియర్, సీనియర్ విభాగాల్లో బాలుర, బాలికల మధ్య పోటీ జరిగింది. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని పాఠశాలలు పోటీల్లో పాల్గొన్నాయి. ఆయా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

మౌజన్‌ను చంపిన వారిని కఠినంగా శిక్షించాలి



ప్రదర్శన నిర్వహిస్తున్న ఆవాజ్ నగర కమిటీ నాయకులు

ఫత్తేఖాన్ పేట, న్యూస్ టుడే: రాజమహేంద్రవరంలో హత్యకు గురైన ఫరూక్ మౌజన్ కుటుంబానికి రూ.15 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కే రియాజ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆవాజ్ నగర కమిటీ ఆధ్వర్యంలో కోటమిట్ట షాదీమంజిల్ నుంచి గాంధీబొమ్మ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌజన్ ఫారుక్ హత్య ఒక వ్యక్తి పని కాదని ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ లేకుండా మణి అనే వ్యక్తిని ప్రవేశపెట్టి ఇతనే నేరస్తుడు అని చెప్పడం దారుణమన్నారు. వీలైనంత త్వరగా నేరస్తులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మౌజన్ హత్యకు నిరసనగా చేపట్టిన కార్యక్రమానికి నగర శాసనసభ్యులు పి.అనిల్‌కుమార్‌యాదవ్ మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఆసిఫ్‌పాషా, జమాతే ఇస్లాం హింద్ రాష్ట్ర నాయకులు సుబహాన్, సీపీఎం నగర కార్యదర్శి మూలం రమేష్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కే బాషా, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కే కరిముల్లా, ఎస్‌కే రషీద్, నాయకులు గౌస్‌బాషా, రవూఫ్, దస్తగిర్, ఇస్మాయిల్, పి.చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూరల్ కమిటీ ఆధ్వర్యంలో.. మౌజన్ దారుణ హత్యను నిరశిస్తూ ఆవాజ్ రూరల్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీనగర్ సీపీఎం కార్యాలయం నుంచి డైకస్‌రోడ్డు సెంటరు వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్‌ఎం బాషా మాట్లాడుతూ మసీదులో మౌజన్‌ను హత్య చేయడం ముస్లింల పవిత్ర ఖురాన్‌ను తగులబెట్టడం అత్యంత దారుణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రూరల్ కమిటీ కార్యదర్శి ఎస్‌కే జిలానీ, నాయకులు అమీర్‌జాన్, ఎస్‌డీ రఫిఅహ్మద్, మీరా, నజీర్, రియాజ్, బత్తల కృష్ణయ్య, కొండా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు



ఎస్-2 : స్క్రీన్-I హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2** - మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3** - జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-I** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్** - టు కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి** - ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-I** - టు కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2** - జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3** - టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్- 4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం (12.05, 3.20, 6.45, 10.05)

ఉపాధ్యాయినులకు సన్మానం

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే : సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని నగరంలోని వెంగళరావునగర్‌లోని నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలలో విధులు నిర్వర్తిస్తూ కొన్నేళ్ల నుంచి విద్యార్థుల భవిష్యత్తును తీర్చుదిద్దుతున్న ఇద్దరు ఉపాధ్యాయినులు సంకల సౌజన్యం, పింజల మంజులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోలా కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు పెంచల ప్రసాద్, దేవానంద్, సుప్రజ, పర్వీన్, కృష్ణవేణమ్మ, తేజశ్విని తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

నెల్లూరు



స్థానిక విజయమహల్ గేట్ సమీపంలో సగం రోడ్డును ఆక్రమించిన పూడిక వ్యర్థాలు

రోడ్డు ఇట్లా.. ప్రయాణం ఎట్లా?

చిన్నపాటి సమస్యలను పరిష్కరిస్తే ఎన్నో ప్రయోజనాలు



ప్రమాదకరంగా పంటకాలువ

న్యూస్‌టుడే, వ్యవసాయం

నెల్లూరు నగరం విజయమహాల్ గేట్ వద్ద బోసుబొమ్మకు వెళ్లే ప్రధాన రోడ్డు కుంచించుకు పోవడంతో వందలాది వాహనాల రాకపోకలకు నిత్యం అవరోధం ఏర్పడుతోంది. ఇక్కడున్న ఇరుకు రోడ్డుపై కాలువ పూడిక తొలగించారే గానీ వ్యర్థాలను తొలగించలేదు. దాంతో అవి రోడ్డు సగభాగాన్ని ఆక్రమించాయి. దాంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఎస్-2, రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాల, ఇందిరాభవన్, విజయమహాల్ అండర్ బ్రిడ్జి, జీఎన్‌టీ రోడ్డు, తదితర ప్రాంతాల నుంచి వాహన చోదకులు ఈ వీధి మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. వీరందరూ రోడ్డుపై ఉన్న ఈ పూడిక మట్టితో నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ఈ ఇరుకు వీధిలో రాకపోకలు సాగించడంలో బోల్తా పడి గాయాలపాలవుతున్నారు.

పొంచి ఉన్న ముప్పు

నెల్లూరు నగరం బృందావనంలోని రైల్వేట్రాక్ సమీపంలోని పంట కాలువలో సరిగా పూడిక తీయ్యక పోవడంతో మురుగునీరు పారుదల లేక దుర్వాసన వ్యాపిస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఈ కాలువలో దోమల నివారణ మందులు పిచికారీ చేయాలని వారు కోరుతున్నారు. ఈ కాలువకు ఇరువైపులా కట్టడాలు నిర్మించాలని, లేకుంటే చిన్న పిల్లలు ఆడుకుంటూ దీనిలో పడిపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇక్కడకు వస్తే భయం భయం

నెల్లూరు నగరంలోని ఇందిరాభవన్ సమీపంలోని రోడ్డు వద్ద విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉంది. ఈ విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె లేకపోవడంతో స్థానిక దుకాణాల వారు ఆక్రమించారు. ఫలితంగా విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ ఏర్పడి ఘోర ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు, వాహన చోదకులు భయపడుతున్నారు. దీనిచుట్టూ కొందరు వివిధ వస్తువులు పెడుతున్నారు. విద్యుత్తు ప్రమాదం జరగకుండా తగు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కూరగాయల వ్యర్థాలతో ఆరోగ్యం హరీ

నెల్లూరు మద్రాస్ బస్టాండ్ వద్దనున్న ఏసీ కూరగాయాల మార్కెట్ వెనుక భాగంలో కూరగాయల చెత్త తొలగించకపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోందని అక్కడి వ్యాపారులు, వినియోగదారులు వాపోతున్నారు. రోజువారి చెత్త పేరుకుపోతూ ఈ పరిస్థితి నెలకొంటోందని, ఏరోజుకారోజు చెత్త శుభ్రం చేస్తే ఈ సమస్య ఉండదని, తద్వారా తమ ఆరోగ్యం బాగుంటుందని పేర్కొంటున్నారు. నగరపాలక సంస్థ, విద్యుత్తు శాఖాధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



కూరగాల మార్కెట్ వెనుక వ్యర్థాలు

పేదల సంక్షేమానికి తెదేపా కృషి

47, 4, 16 డివిజన్లలో జన్మభూమి-మాఊరు





47వ డివిజన్‌లో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న తెదేపా నాయకులు.. 4వ డివిజన్‌లో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న ముంగమూరు

నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం నెల్లూరు నగరంలోని 47, 4, 16 డివిజన్లలో జన్మభూమి సదస్సులు నిర్వహించారు. ముందుగా స్థానిక 47వ డివిజన్ గుప్తా పార్కు వద్ద తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, కార్పొరేటర్ ధర్మవరపు సుజాతారావు ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర ఇన్‌ఛార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నగర మేయరు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు తాళ్లపాక అనురాధ పాల్గొన్నారు. అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అందజేశారు. గర్భిణులకు సీమంతం చేశారు. 16వ డివిజన్ కార్పొరేటర్ బాలకోటేశ్వరరావు ఆధ్వర్యంలో బాలాజీనగర్ బాజితోటలో నిర్వహించిన కార్యక్రమంలో ముంగమూరు ముఖ్యఅతిథిగా పాల్గొని రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్నబీమా కార్డులు అందజేశారు. అనంతరం బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. మధ్యాహ్నం 3 గంటలకు 4వ డివిజన్ కిసాన్‌నగర్‌లో కార్పొరేటర్ మామిడాల మధు ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు. ఆ డివిజన్‌లోని అర్హులకు రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న బీమా కార్డులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ముంగమూరు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పనిచేస్తోందని, అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందజేస్తోందని తెలిపారు. నగర మేయరు, అనురాధ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై వివరించారు.

జన్మభూమికి ప్రవాసాంధ్రుల సహకారం అవసరం : నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ విదేశాల్లో ఉంటున్న నెల్లూరీయులు జన్మభూమి రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. నుడా పరిధిలోని కావలి నుంచి తడ వరకు జాతీయ రహదారిపై ప్రమాదాలు జరక్కుండా ఉండేందుకు ముఖ్య కూడళ్లల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐ శ్రీనివాసులురెడ్డి స్పందిస్తూ తాను రూ.10 లక్షలు అందజేస్తానని ప్రకటించారు. దాంతో ఆయన్ను కోటంరెడ్డి అభినందించారు. ముందుగా నగరంలోని వెంకటేశ్వపురం నుంచి బుజబుజనెల్లూరు వరకు ఉన్న అన్ని కూడళ్లల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని నుడా ఛైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు బి. మనోహర్‌రెడ్డి, కార్పొరేటర్లు సత్య నాగేశ్వరరావు, ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, నాయకులు పడవల కృష్ణమూర్తి, ఖాదర్‌బాషా, కువ్వారపు బాలాజీ, చెంగయ్య ఆచారి తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచార గృహం నిర్వాహకుడిపై చర్యలు తీసుకోండి

ఎస్పీకి ఫిర్యాదు చేసిన బుచ్చిరెడ్డిపాళెంవాసులు

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: మీడియాలో పనిచేస్తున్నాని చెప్పి వ్యభిచార గృహం నిర్వహిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుచ్చికి చెందిన పెనుబల్లి గ్రామస్థులు బుధవారం జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణను కలిసి ఫిర్యాదు చేశారు. కొడవలూరు కొత్త వంగల్లుకు చెందిన ఓ వ్యక్తి ఓ ఛానల్‌లో పనిచేస్తున్నాంటూ తమ గ్రామంలో స్థలాన్ని ఆక్రమించి ఇల్లు నిర్మించుకున్నాడని ఎస్పీకి వివరించారు. అప్పటి నుంచి ఆ ఇంట్లో ఇతర ప్రాంతాల నుంచి మహిళలు వస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రశ్నించిన తమపై దౌర్జన్యానికి పాల్పడ్డారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక తహశీల్దారుకు ఫిర్యాదు చేయగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారని, స్థానిక పోలీసులను కలిసినా పట్టించుకోలేదని వాపోయారు. దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని వారు ఎస్పీ వద్ద వేడుకున్నారు. దీనిపై స్పందించిన జిల్లా ఎస్పీ బుచ్చిరెడ్డిపాళెం ఇన్‌ఛార్జి సీఐ వెంకటేశ్వరరెడ్డికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామస్థులు రమాదేవి, జయమ్మ, హేమలత, రాములమ్మ, లక్ష్మి, మస్తానయ్య, శేషయ్య, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు నెల్లూరు విద్యార్థులు

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో జరిగే 17వ భారత క్రికెట్ జాతీయ సీనియర్ ఛాపియన్ పోటీలకు నెల్లూరు నారాయణ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులను బుధవారం ఆ కళాశాల మేనేజింగ్ కార్యదర్శి వై.వినయ్ కుమార్, అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కోల్‌కత్తాలోని కళ్యాణి క్రికెట్ క్రీడా మైదానంలో జరిగే పోటీలకు ఆంధ్ర టీమ్‌లో నారాయణ విద్యార్థులు నసీమ్ అహ్మద్, వెంకటేష్, సతీష్ రెడ్డి, అఖిల్ రెడ్డిలు ఆడనున్నారని తెలిపారు. విద్యార్థులకు చదువులతోపాటు క్రీడల్లో ప్రావీణ్యం పొందేలా ప్రత్యేక శిక్షణ ఈ కళాశాలలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రసాద్, ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ జాతీయ క్రికెట్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస ఆండాళ్ గోష్ఠి





సామూహిక పాసుర పారాయణంలో పాల్గొన్న మహిళలు.. గోదాదేవి సన్నిధిలో సంకీర్తనలను ఆలపిస్తున్న సంకీర్తనాచార్యులు గుండాల గురవయ్య

సాంస్కృతికం, న్యూస్‌టుడే: పప్పులవీధిలోని ప్రసన్న ఆంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం రాత్రి జరిగిన ధనుర్మాస ఆండాళ్ గోష్ఠిలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని గోదాదేవి పాసురాలను పారాయణం చేశారు. ఆధ్యాత్మిక సంకీర్తనాచార్యులు గుండాల గురవయ్య ఆధ్వర్యంలో మహిళలు ఈ వేడుకల్లో పాల్గొన్ని గోదాదేవి అమ్మవారిని పూజించారు. సంగీత ప్రధానంగా సాగిన ఈ కార్యక్రమంలో మహిళలు తిరుప్పావై పాసురాలను తెలుగు కీర్తనలుగా సామూహికంగా ఆలపించారు. 12 భజన మండళ్ల మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవస్థానం పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలోజై శ్రీరామ హనుమాన్ భక్తబృందం, శ్రీ ప్రసన్నాంజనేయ దేవస్థాన కోలాట భజనమండలి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

విద్యుత్తు కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన

నెల్లూరు(విద్యుత్తు) న్యూస్‌టుడే: జనవరి 27 లోపు విద్యుత్తు కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లు పరిష్కారం చేయాలని బుధవారం విద్యుత్తు భవన్ ముందు కార్మికులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లింపు, సంస్థలో విలీనం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సమ్మెనోటీసు నగర డీఈకి అందచేశారు. అంతకుముందు భోజన సమయంలో సమస్యల పరిష్కరించడంలో విద్యుత్తు సంస్థ నిర్లక్ష్యం వహిస్తుందని సమ్మె నోటీసు జారీ చేసినా చర్చించేందుకు రావడంలేదని ఉద్యోగులు స్పష్టం చేశారు.



విద్యుత్తు భవన్ వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

ఘనంగా భగవాన్ రమణమహర్షి జయంతి వేడుకలు

సాంస్కృతికం, న్యూస్‌టుడే: భగవాన్ శ్రీ రమణమహర్షి జయంతి వేడుకలు మహర్షి రమణ రీసెర్చి సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం విజయమహల్ గేట్ సమీపంలోని చింతా శ్రీరామమూర్తి కల్యాణమండపంలోని గీతామందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదపారాయణం చేసి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలను శాస్త్రోక్తంగా జరిపించారు. అనంతరం భక్తి సంకీర్తనల కచేరీ జరిగింది. భగవాన్ శ్రీ రమణమహర్షిని కీర్తిస్తూ స్వర్గీయ చిల్లర వెంకట రమణయ్య రచించిన భక్తిగీతాలను ఆమంచర్ల హైమావతి, శ్రీకంఠం నాగలక్ష్మి, పాలేటి హేమలక్ష్మిలతో పాటు కుమారి వైష్ణవి గానంచేసి ఆకట్టుకున్నారు. వీనులవిందుగా సాగిన కచేరికి పద్మాచక్రవర్తి వీణ, ఎం.శివకుమార్ మృదంగంపై వాద్య సహకారం అందించారు. మధ్యాహ్నం పేదలకు నారాయణ సేవా కార్యక్రమంలో భాగంగా వస్త్ర బహూకరణ, అన్నదానం చేశారు.



పూజలు చేస్తున్న అర్చక స్వామి

సావిత్రి బాయి పూలే సేవలు ఆదర్శం



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ వెంకటరావ్

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: విద్యార్థులు సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆర్ఎస్ఆర్ స్కూల్ అడ్వాన్స్‌డ్ ఫౌండేషన్ ప్రిన్సిపల్ వెంకటరావ్ పేర్కొన్నారు. బుధవారం ఆ కళాశాలలో ఆమె జయంతిని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు, వరకట్న వేదింపులపై పోరాడిన వ్యక్తి సావిత్రి బాయిపూలే అని తెలిపారు. ఆమె జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి పూలేకి ఘన నివాళి

నెల్లూరు(జడ్పీ,న్యూస్‌టుడే): సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీకి చెందిన నగర కమిటీ, జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఉడతా వెంకట్రావ్ సారధ్యంలో పలువురు నేతలు బుధవారం పార్టీ కార్యాలయం వద్ద నివాళులు అర్పించారు. అక్కడ నుంచి బాలాజీనగర్ కూడలి సమీపాన ఉన్న పూలే విగ్రహం వద్దకు చేరుకున్నారు. ఈసందర్భంగా నగర అధ్యక్షులతో పాటు పీసీసీ అధికార ప్రతినిధి రఘురామ్ ముదిరాజ్ మాట్లాడారు. ఈకార్యక్రమంలో బాలసుధాకర్,చింతాలమధు బాబు, తిరువీధి నారాయణ,హరినాధ్ తదితరులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

● **జిల్లాకమిటీ ఆధ్వర్యంలో..** కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ పేరుతో రాష్ట్ర బీసీ సెల్ కన్వీనర్ శివాచార్య ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమహనీయురాలు అందించిన సేవలను కొనియాడారు. నేతలు చింతాల మధుబాబు , మంజుల, ముమితాషా, స్వర్ణలత, మహేష్ తదితరులు పాల్గొన్నారు

నెల్లూరు (సంక్షేమం) : దేశంలోనే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అని, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార శాఖ డైరెక్టర్ మల్లి నిర్మల పేర్కొన్నారు. నెల్లూరు మహిళా ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలే వేసి బుధవారం నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అతి చిన్నవయస్సులో ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టారన్నారు. మహిళల విద్య కోసం ఎంతో కృషి చేశారని, ఆమెను ప్రతి మహిళా ఆదర్శంగా తీసుకుని చదవాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రాంగణం మేనేజరు బి.విజయకుమారి, బి.భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేశారు.

నెల్లూరు (సంక్షేమం) : దేశంలో విద్యా వికాసం కోసం కృషి చేసిన వారిలో సావిత్రిబాయి పూలే ప్రథములని సీమాంధ్ర బీసీ సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య పేర్కొన్నారు. నెల్లూరులోని కరెంటాఫీసు వద్ద గల ఆ సంఘం కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే దంపతులు జీవిత కాలమంతా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికే వెచ్చించారన్నారు. అనాథ పిల్లలను దరిచేర్చుకుని వారిని విద్యార్థులుగా తీర్చిదిద్దారన్నారు. పూలే దంపతుల మార్గాన్ని నేటి యువత నడవాలన్నారు. ఈకార్యక్రమంలో మల్లికార్జున్‌రావు, కె.వెంకేటశ్వర్లు, దయాకర్ యాదవ్ పాల్గొన్నారు.

సీఎంఆర్, చందనలో బంపర్ డ్రా



డ్రాను తీస్తున్న నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, శ్రీధర్‌కృష్ణారెడ్డి, చాట్ల నరసింహారావు, శ్రీనివాసరావు తదితరులు

వ్యవసాయం, న్యూస్‌టుడే: నగరంలోని సీఎంఆర్ షోరూంలో బుధవారం నిర్వహించిన చందన, సీఎంఆర్ ఆమేజింగ్‌సేల్ న్యూఈయర్ బంపర్‌డ్రాను నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తీసి నరుకూరుకు చెందిన ఎన్.కమలేష్‌ను మలేషియా ట్రిప్ విజేతగా ప్రకటిచారు. వీక్లీడ్రాను మాజీ ఎమ్మెల్యే ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి తీసి సీహెచ్ రిషహగ్రేస్ (శాంతినగర్)ను హీరోమోటర్‌బైక్ విజేతగా ప్రకటించారు. డైలీ డ్రా 8 గృహోపకరణాలడ్రాను హెడీసీ ఛైర్మన్ చాట్ల నరసింహారావు తీసి విజేతలను ప్రకటించారు. క్రిస్మస్ బంపర్‌డ్రా కారు విజేత కాకాణి ఏంజల్‌కు విచ్చేసి ఆయా అతిథులు కారును అందజేశారు. అలాగే డైలీ డ్రా విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్, చందన అధినేత ఎం.శ్రీనివాసరావు, రాజీ అడ్వైటైజర్స్ నిర్వాహకులు మోపూరు పెంచలయ్య, మేనేజర్ వాసు, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

20న జిల్లాలో ప్రజా సంకల్ప యాత్ర ప్రవేశం



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ రూప్‌కుమార్ యాదవ్

నెల్లూరు(ఇరిగేషన్) న్యూస్‌టుడే: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పాదయాత్ర చిత్తూరు నుంచి నెల్లూరు జిల్లాలోకి ఈనెల 20తేదీన ప్రవేశిస్తుందని వైకాపా యువజన విభాగం నాయకుడు , కార్పొరేటర్ రూప్‌కుమార్ వెల్లడించారు. బుధవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరల సమావేశంలో ఆయన మాట్లాడారు. కడప జిల్లా నుంచి మొదలైన పాదయాత్ర కర్నూలు, అనతంపురం, చిత్తూరు జిల్లా నుంచి నెల్లూరు జిల్లాలో 20 తేదీ లేదా ఒకటి రెండ్రోజుల్లో మొదలవుతుందని తెలిపారు. దీనికి ముందుగా యువజన విభాగం ఆధ్వర్యంలో జగన్ అన్న కోసం ప్రత్యేక కార్యక్రమం నెల్లూరు టౌన్ హాలులో నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వరప్రసాద్, ఎమ్మెల్యేలు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, సంజీవయ్య, అనిల్‌కుమార్‌యాదవ్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, గౌతమ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పలువురు ఇతర జిల్లాల వైకాపా నాయకులు, ఎమ్మెల్యే సజ్జల రామకృష్ణారెడ్డి, రోజా పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో మేఘనాధ్ పాల్గొన్నారు.

మందాను అరెస్టు చేయడం దారుణం : ఎమ్మార్పీఎస్



కలెక్టరేట్ ఎదుట ఉపవాస దీక్షలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ లక్ష్య సాధనకు గాంధేయ మార్గంలో శాంతియుతంగా ఉపవాస దీక్షలు చేస్తున్నామని, తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందా కృష్ణమాదిగను అరెస్టు చేయడం దారుణమని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు మందా పెంచలయ్య పేర్కొన్నారు. ఆ సంఘ నాయకులు చేపడుతున్న ఉపవాసదీక్ష బుధవారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఏర్పడేందుకు మాదిగలు ఎంతో దోహదపడ్డారని, ఎన్నికలకు ముందు ఎస్సీ వర్గీకరణ చేస్తామని కేసీఆర్, చంద్రబాబునాయుడు హామీ ఇచ్చి చివరకు తమను విస్మరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు సుధాకర్, గంగవరపు రామకృష్ణ, సురేంద్ర, సౌందర్యరాజన్, చంద్రశేఖర్, చిరంజీవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పురిటి శిశువు మృతి.. వెలకట్టిన వైద్యులు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే : దగదర్తి మండలంలోని లింగాపాడుకు చెందిన దంపతులు తమ ఇంట్లోకి కొత్తశిశువు వస్తాడని ఆశగా ఎదురు చూశారు. నిండు గర్భిణిగా తన భార్యను కోటి ఆశలతో కలలుకంటూ కాన్పుకోసం బుచ్చిరెడ్డిపాలెంలోని ఓ ఆసుపత్రికి మంగళవారం తీసుకెళ్లాడు భర్త. వారి కలల పంటగా పండంటి మగబిడ్డకు ఆ తల్లి జన్మనిచ్చింది. వాళ్ల సంతోషం కొన్ని గంటల వ్యవధిలోనే ఆవిరైంది. ఆసుపత్రిలో వైద్యసేవల నిర్లక్ష్యం వారి కలలపై కన్నెర్ర చేసింది. శిశువు విగతజీవిగా మారాడు. శిశువు ఉమ్మనీరు తాగినందున చనిపోయినట్లు వారికి చెప్పారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయాలని వెళ్తుండడంతో మధ్యవర్తుల సమాచారంతో పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కనివ్వక జాగ్రత్తపడ్డారు. శిశువు ప్రాణానికి పరిహారంగా సుమారు రూ.75 వేలు వెలకట్టడంతో చడీచప్పుడు లేకుండా ఉండిపోయారు. నవ మాసాలు మోసి కోటి ఆశలతో కుమారుడి ప్రేమగా చూసుకోవాలని వేచి చూసిన ఆ కన్నతల్లి తనకు తీరని అన్యాయం జరిగిందంటూ తనలోనే కుమిలిపోతున్నారు. ఈ విషయమై ఎస్ఐ నాగశివారెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా తాను అల్లూరులో పోలేరమ్మ జాతర విధుల్లో ఉన్నట్లు చెప్పారు. అర్ధరాత్రి స్టేషన్‌కు బాధితులు వచ్చిన సంగతి కానిస్టేబుల్ చెప్పాడన్నారు. ఫిర్యాదు తీసుకురండని చెప్పగా వెళ్లిన వారు మళ్లీ తిరిగి రాలేదన్నారు.

కండలేరు నీటిమట్టం

కండలేరు డ్యాం(రాపూరు), న్యూస్‌టుడే : రాపూరు మండలం కండలేరు జలాశయంలో రోజు రోజుకీ నీటిమట్టం తగ్గుముఖం పడుతోంది. బుధవారానికి 69.620 మీటర్లకు పడిపోయింది. దీంతో జలాశయంలో 16.770 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు కండలేరు ఇంజినీర్లు తెలిపారు. కండలేరు నుంచి సాయిగంగ కాలువకు రెండు వేల క్యూసెక్కులు ప్రవహిస్తున్నాయి. మొదటి బ్రాంచి కాలువకు 50 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎడమ కాలువ ఎత్తిపోతల పథకం ద్వారా 120 క్యూసెక్కులు, లోలెవెల్ స్లూయిస్ ద్వారా మరో 170 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. అలాగే కండలేరు పికప్ ఏరు ద్వారా(పిన్నేరువాగు)150 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. కండలేరు జలాశయం నుంచి మొత్తం 2,490 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. ఈ నీళ్లు చెన్నై, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట, సత్యవేడు, శ్రీకాళహస్తి, పొదలకూరు, చేజర్ల, మనుబోలు, వెంకటాచలం, నెల్లూరు గ్రామీణం మండలాలకు సాగునీటి అవసరాల నిమిత్తం విడుదలవుతున్నాయని కండలేరు ఇంజినీరింగ్ వర్గాలు తెలిపాయి.

సుందరకాండ మానవాళికి వరం



భాస్కర కోట కృష్ణమూర్తి

సాంస్కృతికం, న్యూస్‌టుడే: విషాన్ని అమృతంగా మార్చి.. వికారాన్ని మనోహరంగా తీర్చే అమల జీవన సౌందర్యకాండంగా విరాజిల్లే శ్రీమద్రామాయణంలోని సుందరకాండం మానవాళికి లభించిన అమృత బాండమని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ఆధ్యాత్మిక భాస్కర కోట కృష్ణమూర్తి పేర్కొన్నారు. బాలాజీనగర్ సమీపంలోని పద్మావతి నగర్‌లోని సాయిదర్బార్ అద్దాల సాయిబాబా మందిరంలో బుధవారం రాత్రి ఆయన శ్రీమద్రామాయణ సుందరకాండ ప్రవచనాన్ని అందించారు. రాముని ఘనవైభవం, సీతమ్మ శీల ప్రాభవం, ఆంజనేయుని అసమాన పరాక్రమాన్ని వెల్లడించేది సుందరకాండ అన్నారు. ప్రాణత్యాగానికైనా వెనుకాడక హనుమంతుడు సుందరకాండంలో ప్రభుభక్తి చాటుకున్నారన్నారు. సందర్భోచితంగా ఆయన త్యాగరాజ కృతులు, రామదాస కీర్తనలు, కబీర్ గీతాలాపనల నడుమ ప్రవచనాన్ని అందించి ఆకట్టుకున్నారు. అనంతరం మందిర ఛైర్మన్ మధుసూదనసాయి ఉపన్యాసకులను ఘనంగా సత్కరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్ని ప్రవచనాన్ని శ్రవణం చేశారు.

నిరుపేదలకు వైద్యసేవలెక్కడ..

ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



రోగులను తీసుకొచ్చి.. ఆసుపత్రి ఉన్నతాధికారులకు చూపుతున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే : నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలు అందకపోవడంపై ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆసుపత్రి అధికారులను ప్రశ్నించారు. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఆయన బుధవారం పరిశీలించారు. అక్కడున్న కొంతమంది నిరుపేదలైన రోగులతో మాట్లాడారు. నిరుపేదలైన వీరికి ఎందుకు వైద్యసేవలు అందించడం లేదని మండిపడ్డారు. కోట్లమందిలో ఒకరికి వచ్చే ప్రోగేరియా వ్యాధి గ్రస్తుడిని ఆయన ఆసుపత్రికి తీసుకొచ్చారు. సీఎం సహాయనిధి నుంచి ఆ వ్యక్తికి వైద్యం అందించాలని హెచ్‌డీసీ ఛైర్మన్ చాట్ల నరసింహారావును కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ రాధాకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతికం : ● ఉదయం 7.30 గంటల నుంచి భిక్షాటన పూర్వక త్యాగరాజ స్మరణోత్సవాల నిర్వహణకు నవాబుపేట మహాలక్ష్మి మందిరం నుంచి పత్తివారిస్కూల్ వైపు త్యాగరాజ కీర్తనల గానంతో సంగీత విద్వాంసులు, ఔత్సాహిక గాయకుల భిక్షాటన

● సాయంత్రం 5 గంటలకు ఆచారివీధిలోని పాత జడ్పీ కార్యాలయంలో పక్షుల పండుగ కవిసమ్మేళనం

● సాయంత్రం 6 గంటల నుంచి జన్మభూమి మా ఊరు కార్యక్రమాలలో భాగంగా పాత జిల్లా పరిషత్ కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు

● సాయంత్రం 6 గంటలకు రంగనాయకులపేటలోని శ్రీ రంగనాథస్వామి దేవస్థానంలో వైకుంఠ ద్వారంలో స్వామివారి దర్శనం

● సాయంత్రం 6 గంటలకు మూలాపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో ధనుర్మాస వేడుకలలో గోదాదేవికి ఊజల్‌సేవ, దీపోత్సవం, తిరుప్పావై పాశుర ప్రవచనం.

- న్యూస్‌టుడే, సాంస్కృతికం

నెల్లూరు గ్రామీణం

భీమ్‌కోరేగావ్ సంఘటనపై నిరసన ర్యాలీ

నెల్లూరు(విద్య),న్యూస్‌టుడే: భీమ్‌కోరేగావ్ విజయోత్సవ ర్యాలీపై చేసిన దాడికి నిరసనగా బుధవారం రాత్రి నగంరలో నిరసన కార్యక్రం చేపట్టారు. . ఈ కార్యక్రమం అంబేడ్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్, బహుజన టీచర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దళితులపై దాడిచేసిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.

తప్పిన ప్రమాదం

కావలి పట్టణం, న్యూస్‌టుడే: కావలి పట్టణం దక్షిణజనతాపేట మొదటివీధి మలుపులో కారు అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. దీంతో ఇంటి ముందు ప్రహరీ పూర్తిగా ధ్వంసమై కారులోపలికి చొచ్చుకెళ్లింది. ఈసమయంలో ఎవరూ అక్కడలేకపోవడంతో పెద్దప్రమాదం తప్పిందని స్థానికలు చెప్పారు. కారు నడుపుతున్న వ్యక్తి నేరుగా రెండోపట్టణ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి తెలియచేశారు.

మట్టి ప్రతిమలు.. అదరహో

చిన్నతనంలోనే కళా నైపుణ్యం ● పర్యావరణ హితంగా ఆట బొమ్మల తయారీ ● విద్యార్థుల ఆసక్తి



చిన్నారులు తయారు చేసిన మట్టి ప్రతిమలు

పర్యావరణ హితంగా ఆ చిన్నారులు మట్టి బొమ్మలను తయారు చేస్తున్నారు.. ప్లాస్టిక్, ప్లాస్టర్ ఆఫ్ పారీస్, తదితర ఆట వస్తువులతో పర్యావరణానికి ఎంతో హానికరం. దీన్ని గ్రహించిన ఆ చిన్నారులు.. వాటి స్థానంలో ప్రకృతి నుంచి లభించే బంకమన్నుతో ప్రతిమలను తీర్చిదిద్దుతున్నారు. వాటిని ఉపాధ్యాయులు తమ స్టాఫ్ రూంలో భద్రపరుస్తున్నారు.. ఇవి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.

న్యూస్‌టుడే, నెల్లూరు(వైద్యం)

నెల్లూరు గ్రామీణ మండలం అల్లీపురం జడ్పీ ఉన్నత పాఠశాల చిన్నారులు తమ కంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అందరికీ భిన్నంగా ఉండాలనే ఆలోచనతో ముందడుగు వేస్తున్నారు. తమలోని ఆలోచనతో చక్కని కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇందుకు ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతగానో సహకరిస్తోంది. వారి సూచనలతో పర్యావరణ హిత బొమ్మల తయారీకి ప్రాధాన్యమిస్తున్నారు. చిన్నారుల ఆసక్తిని గమనించిన ఉపాధ్యాయులు.. మరికొంత ప్రోత్సాహాన్ని ఇస్తున్నారు. చదువు, క్రీడలతో పాటు ప్రత్యేక కళతో ఆకట్టుకునేందుకు కృషి చేస్తున్నారు. చిట్టి బుర్రలోని భావాలకు తగిన విధంగా ఆలోచనలు చేస్తున్నారు. సాధారణంగా మార్కెట్లో ప్లాస్టిక్ బొమ్మలకు అధికంగా గిరాకీ ఉంటోంది. పలు రకాల రసాయనాలు కలిగిన రంగులతో ప్లాస్టిక్ బొమ్మలను తయారు చేస్తారు. వీటిని చిన్న పిల్లలు చేతులతో పట్టుకోవడం, ఆ తర్వాత వాటిని నోట్లో పెట్టుకోవడంతో ఆ రసాయనాలు శరీరంలోకి ప్రవేశించి అనారోగ్యానికి దారితీస్తాయి. ఇదే విషయాన్ని ఉపాధ్యాయులు సైతం పలు సందర్భాల్లో చెబుతుండటాన్ని ఆ విద్యార్థులు గుర్తించారు. ఎలాగైనా మట్టి బొమ్మలను తయారు చేయాలనే ఆలోచనకు శ్రీకారం చుట్టారు. దీన్ని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన వారు ముందుకు వచ్చి చిన్నారులకు ప్రోత్సాహం అందించారు. చిట్టి చేతులతో అందమైన ఆకృతులను తయారు చేస్తూ.. ఔరా అనిపిస్తున్నారు. ఇలా వినాయకుడి బొమ్మలు, చిన్నారులు ఆడుకొనేలా.. బండ్లు, తదితర బొమ్మలను అలవోకగా రూపొందిస్తున్నారు. ఆయా బొమ్మలు మరింత అందంగా ఉండేలా.. ప్రత్యేక ఆకర్షణను కల్పిస్తున్నారు. వాటిని చూస్తేనే చాలు.. ఎంత బాగున్నాయో అనక మానరు. ఇలా తమ మేధస్సుకు పాఠశాల చిన్నారులు పదును పెడుతున్నారు. పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న ప్రవళిక, సుమప్రియ, వర్షిత చిన్నారులు మట్టి బొమ్మలను తయారు చేయడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. పలు రకాల బొమ్మలను తయారు చేస్తామని చెబుతున్నారు.



ఎంతో సంతోషం

– ప్రవళిక, సుమ ప్రియ, వర్షిత, ఏడో తరగతి విద్యార్థినులు

పర్యావరణ హితంగా బొమ్మలను తయారు చేయాలనే ఆలోచన వచ్చింది. ఇందుకు ఉపాధ్యాయులు సహకరించారు. బంక మన్నుతో దేవుని ప్రతిమలు, బండ్లు, తదితర బొమ్మలను తయారు చేస్తున్నాం. ఉత్సవాల్లోనూ మట్టితో తయారు చేసిన బొమ్మలను ఉపయోగించాలి. అలా చేస్తే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు. ఇలా మట్టితో బొమ్మలను తయారు చేయడం చాలా సంతోషంగా ఉంది. ఇలాంటి పలు రకాల బొమ్మలను తయారు చేస్తాం. వీటిని పాఠశాల్లోనే జాగ్రత్తగా ఉంచుతున్నాం.

క్యాన్సర్ సెంటర్‌ను నెల్లూరుకే కేటాయించాలి

సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలకు కేటాయించిన క్యాన్సర్ సెంటర్‌ను నెల్లూరులోనే నెలకొల్పాలని వక్తలు డిమాండ్ చేశారు. వాస్తవ పరిశీలన కమిటీ ఆధ్వర్యంలో టౌన్‌హాల్ ప్రాంగణంలోని జూనియర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి స్మారక భవనంలో బుధవారం రాత్రి రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, వాస్తవ పరిశీలన కమిటీ సమన్వయకర్త డాక్టర్ వై.సుధీర్‌రెడ్డి, సీపీఎం నగర నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, సీపీఐ నగర నాయకులు మునీర్, రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ ఏవీ సుబ్రహ్మణ్యం, ఏఐఎఫ్‌టీయు(న్యూ) రాష్ట్ర కార్యదర్శి జె.కిషోర్‌బాబు, రెడ్ క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రి కన్వీనర్ తుంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. జిల్లా ప్రజలకు క్యాన్సర్ ఆసుపత్రి అవసరం ఎంతైనా ఉందన్నారు. సాధనకు జిల్లాకు చెందిన ప్రజలు ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. పాల్గొన్న ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, వక్తలు క్యాన్సర్ సెంటర్ సాధన కమిటీని ఎన్నుకున్నారు. సాధన కమిటీ కన్వీనర్‌గా డాక్టర్ దత్తాత్రేయను నియమించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజయ్‌కుమార్, డాక్టర్ రాజేశ్వర రావు, డాక్టర్ ఎన్‌వీ రమణయ్య, ప్రజా సైన్సు వేదిక నాయకులు శ్రీధరబాబు, విశ్రాంత అధికారి చలంచర్ల భాస్కరరెడ్డి, డాక్టర్ శ్రీనునాయక్, డాక్టర్ రాజేష్, ప్రగతి శీల ప్రజావేదిక నాయకులు చంద్రన్, బాలభవన్ డైరెక్టర్ సుభద్రాదేవి, ఏపీటీఎఫ్ నాయకులు నాగరత్నం, డీవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు, డాక్టర్లు పాల్గొన్నారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

'బోయ వాల్మీకులను ఎస్టీలో కలపవద్దు'

నెల్లూరు (సంక్షేమం) న్యూస్‌టుడే: బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో కలపకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర కోర్‌కమిటీ ఛైర్మన్ డాక్టర్ నిమ్మల దశరథరామయ్య పేర్కొన్నారు. దిల్లీలో బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ నందకుమార్ సాయికి వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా దశరథరామయ్య మాట్లాడుతూ బోయ వాల్మీకులను ఎ.పి. అసెంబ్లీ ఎస్టీ జాబితాలో చేర్చాలని చేసిన తీర్మానాన్ని పరిగణనలోకి తీసుకోవద్దన్నారు. దీనిపై ఎస్టీ కమిషన్ ఛైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రామచంద్రయ్య, కె.సి. పెంచలయ్య, చేవూరు సుబ్బారావు, లక్ష్మీనారాయణ, చిరంజీవి, మురళీ తదితరులు పాల్గొన్నారు.



సీనియర్స్ బాలికల విభాగంలో త్రో బాల్‌లో తలపడుతున్న సెయింట్ జాన్స్, వేద సంస్కృత పాఠశాల విద్యార్థినులు

హోరాహోరీగా గ్రిగ్ పోటీలు

పోటాపోటీకి తలపడిన నగర పాఠశాలలు

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రిగ్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. నెల్లూరు నగర పోటీలు జరుగుతున్నాయి. ఇటీవల గ్రామీణ పోటీలు జరిగాయి. స్థానిక ఏసీ క్రీడా మైదానంలో జరుగుతున్న ఈ పోటీల్లో పాఠశాలల జట్లు పోటాపోటీగా తలపడుతున్నాయి. సాఫ్ట్‌బాల్, ఖోఖో, త్రో బాల్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, త్రిపుల్ జంప్, లాంగ్ జంప్, టెన్నికాయిట్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్, తదితర పోటీలు జరిగాయి. జూనియర్, సీనియర్ విభాగాల్లో బాలుర, బాలికల మధ్య పోటీ జరిగింది. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని పాఠశాలలు పోటీల్లో పాల్గొన్నాయి. ఆయా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

మౌజన్‌ను చంపిన వారిని కఠినంగా శిక్షించాలి

ఫత్తేఖాన్ పేట, న్యూస్ టుడే: రాజమహేంద్రవరంలో హత్యకు గురైన ఫరూక్ మౌజన్ కుటుంబానికి రూ.15 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే రియాజ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆవాజ్ నగర కమిటీ ఆధ్వర్యంలో కోటమిట్ట షాదీమంజిల్ నుంచి గాంధీబొమ్మ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌజన్ ఫారుక్ హత్య ఒక వ్యక్తి పని కాదని ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ లేకుండా మణి అనే వ్యక్తిని ప్రవేశపెట్టి ఇతనే నేరస్తుడు అని చెప్పడం దారుణమన్నారు. వీలైనంత త్వరగా నేరస్తులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మౌజన్ హత్యకు నిరసనగా చేపట్టిన కార్యక్రమానికి నగర శాసనసభ్యులు పి.అనిల్‌కుమార్‌యాదవ్ మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఆసిఫ్‌పాషా, జమాతే ఇస్లాం హింద్ రాష్ట్ర నాయకులు సుబహాన్, సీపీఎం నగర కార్యదర్శి మూలం రమేష్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్కే బాషా, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే కరిముల్లా, ఎస్కే రషీద్, నాయకులు గౌస్‌బాషా, రవూఫ్, దస్తగిర్, ఇస్మాయిల్, పి.చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూరల్ కమిటీ ఆధ్వర్యంలో.. మౌజన్ దారుణ హత్యను నిరశిస్తూ ఆవాజ్ రూరల్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీనగర్ సీపీఎం కార్యాలయం నుంచి డైకస్‌రోడ్డు సెంటరు వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కమిటీ కార్యదర్శి ఎస్ఎం బాషా మాట్లాడుతూ మసీదులో మౌజన్‌ను హత్య చేయడం ముస్లింల పవిత్ర ఖురాన్‌ను తగులబెట్టడం అత్యంత దారుణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ రూరల్ కమిటీ కార్యదర్శి ఎస్కే జిలానీ, నాయకులు అమీర్‌జాన్, ఎస్‌డీ రఫిఅహ్మద్, మీరా, నజీర్, రియాజ్, బత్తల కృష్ణయ్య, కొండా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శన నిర్వహిస్తున్న ఆవాజ్ నగర కమిటీ నాయకులు



ఎస్-2 : స్క్రీన్-I హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2** - మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3** - జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-I** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్** - టు కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి** - ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-I** - టు కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2** - జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3** - టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్- 4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం (12.05, 3.20, 6.45, 10.05)

ఉపాధ్యాయినులకు సన్మానం

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే : సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని నగరంలోని వెంగళరావునగర్‌లోని నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలలో విధులు నిర్వర్తిస్తూ కొన్నేళ్ల నుంచి విద్యార్థుల భవిష్యత్తును తీర్చుదిద్దుతున్న ఇద్దరు ఉపాధ్యాయినులు సంకల సౌజన్యం, పింజల మంజులను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోలా కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు పెంచల ప్రసాద్, దేవానంద్, సుప్రజ, పర్వీన్, కృష్ణవేణమ్మ, తేజశ్విని తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

నెల్లూరు గ్రామీణం

నేడు జన్మభూమి -మాఊరు

నెల్లూరు గ్రామీణం, న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలం పాతవెల్లంటి, కొత్తవెల్లంటి గ్రామాల్లో గురువారం జన్మభూమి- మాఊరు కార్యక్రమాలు జరుగుతాయని విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తెలిపారు. అదేవిధంగా 18,19,39 డివిజన్లలోనూ జరుగుతాయని పేర్కొన్నారు. ప్రజలు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చన్నారు.

చిట్టి చేతుల్లో రమణీయ చిత్రాలు

చిట్టి చేతుల్లో రమణీయ చిత్రాలు ప్రాణం పోసుకుంటున్నాయి.. చదువులతోపాటు ఎన్నో అద్భుతమైన బొమ్మలు రూపుదిద్దుతున్నారు.. చిత్రలేఖనం పట్ల ఆసక్తి.. ఉపాధ్యాయిని ప్రోత్సాహంతో విద్యార్థులు చిత్రలేఖనంలో రాణిస్తున్నారు. చిన్ననాటి నుంచే బొమ్మలు గీయడం అలవాటుగా మార్చుకుంటున్నారు. అమ్మ నుంచి ప్రకృతి సోయగాల వరకూ.. ప్రతి అంశంపై అవగాహనతో చిత్రాలను గీస్తూ అబ్బురపరుస్తున్నారు.

అల్లీపురం(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే

నెల్లూరు గ్రామీణ మండలం అల్లీపురంలోని శ్రీ సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు చిత్రలేఖనంలో మంచి ప్రతిభ కనబరుస్తున్నారు. పాఠశాలలోని డ్రాయింగ్ టీచర్ ప్రవీణ ప్రోత్సాహంతో విద్యార్థులు బొమ్మలు గీయడంలో తర్ఫీదు పొందుతున్నారు. పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఇషిత, ఏడో తరగతి చదువుతున్న చందు, వెంకటేశ్వర్లులు తమ తరగతుల్లో విద్యార్థుల్లో కెల్లా.. మెరుగ్గా బొమ్మలు గీయడంలో ప్రతిభ కనబరుస్తున్నారు. తల్లిదండ్రుల వద్ద తాము గీసిన చిత్రాలను చూపించి అభినందనలు అందుకుంటున్నారు. వివిధ అంశాలపై ఉపాధ్యాయిని తరచూ పాఠశాలలో చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తూ.. వారిలో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు కృషి చేస్తున్నారు. ప్రత్యేకంగా బొమ్మలు గీయడంలో మెలకువలను నేర్పుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకతకు పదును పెడుతున్నారు. ఇలా.. విద్యార్థుల్లో దాగున్న ప్రతిభను మెరుగుపర్చేందుకు తమ వంతుగా ఆ ఉపాధ్యాయిని కృషి చేస్తున్నారు. పక్షులు, ప్రకృతి, అమ్మ లాలన, తరగతి పుస్తకాల్లోని బొమ్మలు తదితర చిత్రాలను అలవోకగా గీసేస్తూ. ఉపాధ్యాయుల మన్ననలు అందుకుంటున్నారు.





ఇషిత గీసిన చిత్రాలు

ఆసక్తికి ప్రోత్సాహం

– ఇషిత, చందు, వెంకటేశ్వర్లు, విద్యార్థులు

బొమ్మలు గీయడమంటే చిన్నతనం నుంచి ఎంతో ఇష్టం. మా పాఠశాలలో డ్రాయింగ్ టీచర్ ఉండడం ఎంతో సంతోషం. మాలోని ఆసక్తిని గమనించి డ్రాయింగ్ టీచర్ ప్రవీణ బాగా ప్రోత్సహిస్తున్నారు. డ్రాయింగ్‌లో మెలకువలను నేర్పుతున్నారు. ఇంకా బాగా నేర్చుకొని.. మంచి చిత్రాలు గీస్తాం. ఎక్కడైనా పోటీలు జరిగితే మేముసైతం పాల్గొంటాం. పాఠశాలకు మంచి పేరును తీసుకొస్తాం.





వెంకటేశ్వర్లు చిత్రించిన వినాయకుని బొమ్మ



చందు గీసిన అమ్మ బొమ్మ



సంక్రాంతి కానుకల పంపిణీ

సౌత్‌మోపూరు(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలం సౌత్‌మోపూరులో బుధవారం సంక్రాంతి కానుకల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక జన్మభూమి కమిటీ సభ్యులు అన్నం సుబ్బారావు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమాన్ని ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి కానుకలను ప్రభుత్వం పేదల కోసం పంపిణీ చేస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ పండగలను జరుపుకోవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ బృహత్తర పథకాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అన్నం సుధాకర్, ఖాజావలి, దేవకుమార్, సురేంద్ర, గోపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

8 నుంచి ఆటల పోటీలు

సౌత్‌మోపూరు(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలం సౌత్‌మోపూరులో ఈనెల 8 నుంచి 16వ తేదీ వరకూ సంక్రాంతి ఆటల పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సతీష్, సునీల్ తెలిపారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే వారు టీమ్ రుసుములను 7వ తేదీలోపు చెల్లించాలని కోరారు. క్రికెట్‌లో పాల్గొనే జట్లు రూ.500లు ఎంట్రీ రుసుమును చెల్లించాలన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి

పాత వెల్లంటి(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలం పాతవెల్లంటి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె గొప్పదనాన్ని ఉపాధ్యాయులు.. విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయరామనాయుడు, అరుణ, శారద, భారతి, శివకుమారి, పద్మజ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళులు..

నెల్లూరు (వైద్యం) : నెల్లూరు గ్రామీణ నియోజకవర్గంలోని కొండాయపాళెం ప్రాథమిక పాఠశాలలో బుధవారం సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరాల సుబ్రహ్మణ్యం, ఎస్‌ఎంసీ వైస్ ఛైర్మన్ పరిమళ, ఉపాధ్యాయులు హరీష్, మాధవి, స్వాతి, శిరీష తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఉపాధ్యాయినులకు సన్మానం

అల్లీపురం (నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ మండలం అల్లీపురంలోని శ్రీసోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం భారతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయినులను ఎసన్మానించి.. జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణ, ఉపాధ్యాయినులు విజయలక్ష్మి వరలక్ష్మి, రమాదేవి, అంకమ్మ, సుభాషిణీలు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువగా వైద్యసేవలు

నెల్లూరు(వైద్యం),న్యూస్‌టుడే : నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ పరిధి మాగుంటలేవుట్ గోమతినగర్‌లో ఉన్న సాయిసులోచన ఎన్‌క్లేవ్‌లో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సింహపురి ఆసుపత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో రోగులకు ఉచితగా బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వినుత పాల్గొని రోగులను పరీక్షించారు. అనంతరం మందులను అందజేశారు. కార్పొరేట్ వైద్యసేవలను ప్రజలకు చేరువ చేసేందుకు క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏడాదికోసారి వ్యక్తిగత పరీక్షలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికుడు మధు, క్యాంపు నిర్వాహకులు మధు, శీను, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ డ్రైను నిర్మాణంలో రాజీ పడొద్దు



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నూనె

నెల్లూరు (నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరునగరం 21వ డివిజన్ వనంతోపు సెంటరులో దాదాపు కోటిరూపాయలతో జరుగుతున్న డ్రైనేజీ కాలువ పనులను బుధవారం తెదేపా జిల్లా అధికార ప్రతినిధి, స్థానిక కార్పొరేటర్ నూనె మల్లికార్జునయాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యతలో రాజీ పడేది లేదన్నారు. పనుల్లో ఎటువంటి లోపాలు లేకుండా నాణ్యతగా చేయించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఏఈ భావ్యను సూచించారు. ఈ కార్యక్రమంలో నరసింహకొండ ట్రస్టు బోర్డు సభ్యులు మధు, నవీన్, ప్రవీణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లకందుకూరు, సజ్జాపురంలో జన్మభూమి- మాఊరు

అభివృద్ధే తెదేపా ధ్యేయం: ఆదాల

గొల్లకందుకూరు, సజ్జాపురం(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే : గ్రామాల అభివృద్ధి తెదేపా ప్రభుత్వంతోనే సాధ్యమని గ్రామీణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరు గ్రామీణ మండలం గొల్లకందుకూరు, సజ్జాపురం గ్రామాల్లో బుధవారం జన్మభూమి- మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాల మాట్లాడుతూ. . పేద ప్రజల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని తెలిపారు. గొల్లకందుకూరులో రూ.కోట్లాదిలతో అభివృద్ధి పనులు చేసినట్లు గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో తెదేపా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు తమ పొలాలకు సాగునీటిని విద్యుత్తు మోటార్ల ద్వారా చేరవేసుకొనేందుకు ఇబ్బంది ఉంటోందని.. ఆదాల దృష్టికి తీసుకొచ్చారు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఉన్నానని, ఇంటి వద్దకు వచ్చి సమస్యలను వివరంగా తెలియజేస్తే.. సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ ఛైర్మన్ రంగారెడ్డి, హరిబాబుయాదవ్, రాష్ట్ర మహిళా నాయకురాలు తాళ్లపాక అనురాధ, సర్పంచి పొనకా ప్రతిమ, నాయకులు పొనకా శివకుమార్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు పొనకా హరి ప్రసాద్‌రెడ్డి, మురళీ, శీనయ్య, సుధాకర్‌రెడ్డి, తెదేపా సీనియర్ నాయకులు స్వర్ణ వెంకయ్య, ఏసునాయుడు, పాశం శ్రీనివాసులు, బండి రమేష్, ఒట్టూరు సుధాకర్‌యాదవ్, ఏవో చెంచురెడ్డి, ఐసీడీఎస్ సిబ్బంది, సౌత్‌మోపూరు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రేషన్‌కార్డులు అందజేస్తున్న రంగారెడ్డి

తెదేపాతో సంక్షేమ ఫలాలు

బీవీనగర్(నెల్లూరు గ్రామీణం) : నెల్లూరు గ్రామీణ నియోజకవర్గంలోని బీవీనగర్‌లో బుధవారం జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ప్రజలకు సంక్షేమ పథకాల అమలు తెదేపా ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డులు, పింఛన్లను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు తాళ్లపాక అనురాధ, నూనె మల్లికార్జున యాదవ్, హరిబాబుయాదవ్, స్వర్ణ వెంకయ్య పాల్గొన్నారు.

చీటింగ్ కేసు నిందితులు కస్టడీకి

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : తెదేపా నేత రొయ్యల రైతు రాయపనేని రమణయ్యనాయుడుకు పద్మశ్రీ అవార్డు, సెంట్రల్ వేర్ హౌస్ కార్పొరేషన్‌ల పదవులు ఇప్పిస్తామంటూ నమ్మబలికి రూ.4 కోట్లు తీసుకొని మోసం చేసి కేసులో రిమాండ్‌లో ఉన్న నిందితులను గూడూరు కోర్టు పోలీస్‌ల కస్టడీకీ బుధవారం ఇచ్చారు. గుంటూరు చెందిన కాకర్ల శేషారావు (సీసీఎస్ సీఐ), గడ్డం ప్రసన్నలక్ష్మి, పాల్వాయి మౌనిక, పాల్వాయి హరికృష్ణలను డిసెంబరు 23వ తేదీన అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. అప్పటి నుంచి నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఈక్రమంలో 4 మంది నిందితులను పోలీస్‌కస్టడికీ ఇస్తూ గూడూరు కోర్టులో న్యాయమూర్తి ఉత్తర్వులను ఇచ్చారు.

సర్వేపల్లి

వ్యక్తి ఆత్మహత్య

ఎగువమిట్ట(వెంకటాచలం), న్యూస్‌టుడే: పిల్లలు పుట్టలేదని మస్తాపంతో వెంకటాచలం మండలంలోని ఎగువమిట్ట గ్రామానికి చెందిన పూనమల్లి శ్రీహరి (45) మంగళవారం అర్ధరాత్రి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. శ్రీహరి మంగళవారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకోగా అర్ధరాత్రి సమయంలో నిద్ర లేచిన ఆయన భార్య అనూష విషయం గుర్తించి కేకలు వేసింది. దీంతో చుట్టుపక్కల వారు వచ్చి కిందకు దింపి చూడగా అప్పటికే ఆయన మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని మరణాంతర పరీక్షల నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విలీనం కోసం విద్యుత్తు ఒప్పంద కార్మికుల డిమాండ్



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కార్మికులు

మనుబోలు, న్యూస్‌టుడే : ఏపీ ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంలో పని చేస్తున్న విద్యుత్తు ఒప్పంద కార్మికులను విద్యుత్తు సంస్థలో విలీనం చేయాలని యూఈసీడబ్ల్యూ యూనియన్ గూడూరు డివిజన్ కార్యదర్శి కె.వెంకటేష్ డిమాండ్ చేశారు. మండలంలోని కాగితాలపూరు అడ్డరోడ్డు సమీపంలోని 400కేవీ ఏపీ ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్టు యూనియన్ ఆధ్వర్యంలో ఒప్పంద కార్మికుల ఆత్మీయ సదస్సు కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు ఒప్పంద కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 4న నెల్లూరులోని టౌన్‌హాల్‌లో జరిగే ఆత్మీయ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, కార్మికులకు ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్‌కో నాయకులు ఎం. సుకుమార్, జీ. శ్రీనివాసులు, ప్రభు, ఎస్‌కే సర్దార్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర దినోత్సవం ఆచరణ



మాట్లాడుతున్న సమన్వయకర్త మునీంద్రనాయుడు

కళ్యాణపురం (పొదలకూరు), న్యూస్‌టుడే: నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం పొదలకూరు మండలం బిరదవోలు పంచాయతీ పరిధిలోని కళ్యాణపురం గ్రామంలో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టరు మునీంద్రనాయుడు మాట్లాడుతూ ఐపీఎం-2-14 రకం పెసర రకం లక్షణాల గురించి వివరించారు. రైతులు మట్టి పరీక్షల కోసం నమూనాలు ఎలా సేకరించుకోవాలో తెలిపారు. పెసరసాగులో రైతుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టరు తులసిలక్ష్మి, ప్రదీప్, కృష్ణప్రియ, పొదలకూరు వ్యవసాయ అధికారిణి గీతాకుమారి, రైతులు పాల్గొన్నారు.



ఎస్-2 : స్క్రీన్-I హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2** - మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3** - జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-I** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్** - టు కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి** - ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-I** - టు కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2** - జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3** - టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్-4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం (12.05, 3.20, 6.45, 10.05)

పొదలకూరు

జమున : ఎంసీఏ

ముత్తుకూరు

నవరంగ్ : ఎంసీఏ

నేడు వ్యవసాయశాఖ మంత్రి రాక

ముత్తుకూరు, న్యూస్‌టుడే: వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండలంలోని తాళ్లపూడి, మామిడిపూడి జన్మభూమి కార్యక్రమానికి గురువారం రానున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని కోరారు.

ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



వెంకటాచలం: పూలేకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

సర్వేపల్లి(వెంకటాచలం), న్యూస్‌టుడే: దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల హక్కుల కోసం పోరాడిన నారీమణి, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలేను బాలికలు ఆదర్శంగా తీసుకోవాలని సర్వేపల్లి కురువాడ సత్యనారాయణ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జ్ఞానరత్నం అన్నారు. వెంకటాచలం మండలంలోని సర్వేపల్లి ఉన్నత పాఠశాలలో బుధవారం సాయిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్ఞానరత్నం మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలనలో సాంఘిక దురాచారాలు, బాల్యవివాహాలు, సతీసహగమనం సావిత్రిబాయిని కదిలించాయన్నారు. వాటిని రూపుమాపటానికి ఆమె తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి నడుంకట్టారన్నారు. దురాచారాల రూపుమాపాలంటే మహిళలకు విద్యఒక్కటే మార్గమని గ్రహించి ప్రత్యేక పాఠశాల నెలకొల్పి అనేక మందిని విద్యావంతులను చేసి మహిళల్లో చైతన్యం తెచ్చారన్నారు. మహిళా ఉపాధ్యాయులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

తాటిపర్తి(పొదలకూరు): సావిత్రీబాయి పూలె జయంతి సందర్భంగా బుధవారం పొదలకూరు మండలం తాటిపర్తి వైకెకె జడ్పీ ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవిప్రసాద్ మాట్లాడుతూ సావిత్రిబాయి బాలికా చదువును ప్రోత్సహించేందుకు ఎన్నో ఉద్యమాలు చేశారని, ఆమె కృషి ఫలితమే నేడు మహిళలు చదువుకొని సమాజంలో గుర్తింపు పొంది అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నారని అన్నారు. సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముత్తుకూరు: దేశంలోనే తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే మహిళలకు ఆదర్శమని సర్వశిక్ష అభియాన్ విద్యా పర్యవేక్షణ అధికారి అబ్దుల్ హమీద్ పేర్కొన్నారు. బుధవారం సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకుని ముత్తుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థినులు ఆమె చరిత్ర తెలుసుకోవాలన్నారు. నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై కఠిన చట్టాలను ప్రయోగించాలన్నారు. నిర్లక్ష్యం కారణంగా అక్రమాలు పెచ్చుమీరుతున్నాయన్నారు. అనంతరం ఉపాధ్యాయినులను ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో మధుసూదన, ప్రధానోపాధ్యాయుడు చెంచురామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





పొదలకూరు: పూలెకు నివాళులర్పించిన ఉపాధ్యాయినులు.. ముత్తుకూరు: ఉపాధ్యాయినులలను సన్మానించిన అధికారులు

ఎన్‌డీఆర్ చేయూత స్ఫూర్తిదాయకం



మాట్లాడుతున్న జేసీ ఇంతియాజ్

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: పుట్టిన గ్రామాన్ని మరచిపోకుండా స్థానిక పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్న ఎన్‌డీఆర్ సంస్థ చేయూత స్ఫూర్తిదాయకమని జాయంట్ కలెక్టర్ ఇంతియాజ్ పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎన్‌డీఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ నాయుడు కేశవరెడ్డి, నాయుడు నాగేశ్వరమ్మ వేదిక ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో జేసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. స్థానికులైన పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించడంతో పాటు విద్యార్థులకు చేయూత ఇవ్వాల్సిన అవసరముందన్నారు. ఇలాంటి సదుపాయాలు సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. ఎన్‌డీఆర్ ఛైర్మన్ కేశవరెడ్డి మాట్లాడుతూ తమ సంస్థల ఆధ్వర్యంలో తోటపల్లిగూడూరుతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆంగ్లమాధ్యమం అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు పుల్లయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నీలకంఠం, ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, నాయుడు వెంకటనరసారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఊటుకూరు తీరంలో మినీజెట్టీల ప్రతిపాదన



మత్స్యకళాశాల అధ్యాపకులతో చర్చిస్తున్న కమిషనర్

ముత్తుకూరు, న్యూస్‌టుడే: కోవూరు నియోజకవర్గంలోని ఊటుకూరు తీరంలో మినీజెట్టీల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు మత్స్యశాఖ కమిషనర్ రామ్‌శంకర్‌నాయక్ పేర్కొన్నారు. బుధవారం మత్స్య సమీకృత వ్యవస్థను అభివృద్ధి చేసేందుకు కళాశాల అధ్యాపకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీజెట్టీల నిర్మాణానికి సంబంధించి బెంగళూరులోని సైఫన్ ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. జువ్వలదిన్నెలో రూ.242 కోట్లతో నిర్మించే హార్బరుకు వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక పూర్తయిందన్నారు. 70 శాతం ఆక్వా చిన్నతరహా రైతులు ఉన్నా నాణ్యతతో కూడిన ఉత్పత్తులు పెంచడంలో వెనుకబడిపోయారని తెలిపారు. ప్రతి కుటుంబానికి రూ.10 వేల ఆదాయం వచ్చేలా స్వయం సహాయక, మత్స్యమిత్ర గ్రూపుల్లోని మహిళలకు ఎలాంటి అవకాశాలున్నాయో అధ్యయనం చేశామన్నారు. పరిశుభ్రమైన మత్స్య సంపద మార్కెట్ చేయగల సత్తా వారికి ఉన్నట్లు గుర్తించామన్నారు. కార్యక్రమంలో శ్రీవెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ టీవీ.రమణ, ఆప్కాబ్ ఛైర్మన్ పాలుశెట్టి, మత్స్య కళాశాల అసోసియేట్‌డీన్ డాక్టర్ పి.హరిబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణపై చైతన్యం

వెంకటాచలం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య సంరక్షణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రత్యేక రక్షణ దళం(ఎస్‌పీఎఫ్) విభాగం డీఎస్పీ రెడ్డినాయక్ అన్నారు. ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు తలపెట్టిన సైకిల్‌ర్యాలీ బుధవారం వెంకటాచలం చేరింది. వీరికి వెంకటాచలం వద్ద ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, పోలీసులు, క్యూబా ఇంజినీరింగ్ కళాశాల వద్ద ప్రిన్సిపల్ షాజిద్, అధ్యాపకులు, విద్యార్థులు స్వాగతం పలికారు. ఈ బృందానికి నేతృత్వం వహించిన రెడ్డినాయక్ మాట్లాడుతూ ఎస్పీఎఫ్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ ఆదేశాల మేరకు గతనెల 27న శ్రీకాకుళంలో ప్రారంభమైన సైకిల్ యాత్ర ఈనెల 7న అనంతపురంలో ముగుస్తుందన్నారు. వ్యక్తిగత ఆరోగ్య, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించటమే ర్యాలీ ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి ఒక్కరు సైకిల్ తొక్కాలని సూచించారు.



ర్యాలీకి స్వాగతం పలుకుతున్న క్యూబా ప్రిన్సిపల్ షాజిద్

సర్వేపల్లి

12 నుంచి క్రికెట్ పోటీలు

దొరువులపాలెం(ముత్తుకూరు), న్యూస్‌టుడే: ఈనెల 12 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తామని దొరువులపాలెంలోని భగవాన్ వెంకయ్యస్వామి టోర్నమెంట్ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈపూరు వెంకన్నపాలెం చర్చి మైదానంలో జరిగే పోటీలకు 10 లోపు ప్రవేశరుసుముతో జట్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 99598 39379, 95157 55806 నంబర్లను సంప్రదించాలన్నారు.

పథకాలు లబ్ధిదారులకు చేరేలా చర్యలు


తాటిపర్తిపాళెం: రేషన్‌కార్డులు అందజేస్తున్న అధికారులు

తాటిపర్తిపాళెం(వెంకటాచలం), న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సర్వేపల్లి నియోజకవర్గ జన్మభూమి కార్యక్రమ నోడల్ అధికారి నయిముల్లా కోరారు. వెంకటాచలం మండలంలోని తాటిపర్తిపాళెం, ఎగువమిట్ట గ్రామాల్లో బుధవారం జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సభలు నిర్వహిస్తున్న తీరు, జనం హాజరును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో ప్రజలకు చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మండల పంచాయతీ విస్తరణాధికారి రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ జన్మభూమి కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ డేగా శ్రీదేవి, ఎంఈవో కొండయ్య, వీఆర్వో సాధిక్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాధారణ, పశువైద్య శిబిరాలు నిర్వహించారు. మండలంలోని కందలపాడు, ఎగువమిట్ట గ్రామాలో గ్రామసభలు నిర్వహించగా ఐటిడీఏ ప్రాజెక్టు అధికారిణి కమలకుమారి, తహసిల్దార్ సోమ్లానాయక్, ఎంపీడీవో మధుసూదన్‌రావు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

బిరదవోలు(పొదలకూరు): పేదల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నాగేంద్రబాబు అన్నారు. బుధవారం పొదలకూరు మండలం బిరదవోలు గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రతి పథకం అర్హులకు అందేలా చర్యలు తీసుకొంటామన్నారు. వ్యవసాయశాఖ, ఉద్యానశాఖ, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల్లో జరుగుతున్న పనితీరును వివరించారు. ఎంఈవో బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ మండలానికి నేషనల్ మెరిట్‌మీన్స్ ఉపకార వేతనాల కింద ఎనిమిది మంది ఎంపికయితే అందులో ఆరుగురు విద్యార్థులు బిరదవోలు పాఠశాలకు చెందిన వారని తెలిపారు. గిరిజన కాలనీలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, బోర్లు, కుళాయిలు పనిచేయడం లేదని కాలనీవాసులు ఆందోళన చేశారు. పశువైద్యులు జన్మభూమి గ్రామసభలకు రావడంలేదని రైతులు ఆరోపించారు. పశువులకు జబ్బుచేస్తే ఎక్కడ చూపించుకోవాలని ప్రశ్నించారు. కార్యక్రమంలో సర్పంచు శ్రీనివాసులురెడ్డి, రాపూరు మార్కెటింగ్ ఉపాధ్యక్షుడు అక్కెం బుజ్జిరెడ్డి, బీసీ సెల్ నాయకులు రావుల భాస్కర్‌గౌడ్, వ్యవసాయాధికారి ప్రేమలత, వెలుగు ప్రాజెక్టు ఏపీఎం రాధ, ట్రాన్స్‌కో పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ సహాయ ఇంజినీర్లు శివారెడ్డి, చంద్రశేఖర్, నాగరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.


పొదలకూరు: రుణపత్రాలు అందజేస్తున్న ఈవోపీఆర్డీ నారాయణరెడ్డి


మనుబోలు: సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్న అధికారులు

చంద్రన్న బీమాను సద్వినియోగం చేసుకోవాలని ఈవోపీఆర్డీ నారాయణరెడ్డి అన్నారు. పార్లపల్లి గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గర్భిణీలకు సీమంతాలు, పసిపిల్లలకు అన్నప్రాసన, విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిణి రాధారాణి, అధికారులు మస్తాన్‌రావు, సర్పంచి బొడ్డు లక్ష్మమ్మ పాల్గొన్నారు.

మనుబోలు : జన్మభూమి గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు లీలారాణి, ఎంపీడీవో శ్రీనివాసులరెడ్డి లబ్ధిదారులకు సూచించారు. మండలంలోని వడ్లపూడి, కొమ్మలపూడి గ్రామాల్లో బుధవారం 5వ విడత జన్మభూమి-మా ఊరు గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు నిర్వహించారు. వడ్లపూడిలో అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటారు. లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


టీపీగూడూరు: లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందిస్తున్న సురేంద్ర

పాపిరెడ్డిపాళెం(తోటపల్లిగూడూరు): పేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెదేపా మండల కన్వీనర్ బొమ్మి సురేంద్ర అన్నారు. తోటపల్లిగూడూరు మండలం పాపిరెడ్డిపాళెం గ్రామంలో బుధవారం జన్మభూమి -మాఊరు కార్యక్రమం జరిగింది. అధికారులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఆత్మగౌరవంపై అవగాహన కల్పించారు. లబ్ధిదారులకు రేషనకార్డులు అందజేశారు. పొదుపు సంఘాలకు రుణాల మంజూరు ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సరేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమలత, సాగునీటి సంఘం అధ్యక్షులు వెంకటక్రిష్ణారెడ్డి, తెదేపా నాయకులు హరి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొణతం రఘుబాబు, సర్పంచి మధు, ఎంపీటీసీ వెంకటక్రిష్ణయ్య, ఉప తహశీల్దారు వెంకటేశ్వర్లు, వైద్యాధికారి డాక్టర్ అమరేంద్రనాథ్‌రెడ్డి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

వరకవిపూడి(తోటపల్లిగూడూరు): ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి సాల్మన్ రాజు అన్నారు. తోటపల్లిగూడూరు మండలం వరకవిపూడి గ్రామంలో బుధవారం జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి మరుగుదొడ్ల నిర్మాణం, వినియోగంపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దారు పుల్లయ్య, గృహనిర్మాణశాఖ ఏఈ వెంకటేశ్వర్లు, సర్వేయరు శ్రీనివాసులరెడ్డి, వీఆర్వో అవినాష్, తెదేపా నాయకులు నెల్లిపూడి సుధాకర్‌రెడ్డి, భార్గవమ్మ, అధికారులు పాల్గొన్నారు.


టీపీగూడూరు: మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సాల్మన్‌రాజు

ఈపూరు(ముత్తుకూరు): అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎంపీడీవో వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం దువ్వూరువారిపాలెం, ఈపూరు పంచాయతీల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఈపూరులో తహసీల్దార్ చెన్నయ్య రైతులకు రుణ ఉపశమన పత్రాలు పంపిణీ చేశారు. రెండు సభల్లో పింఛన్ల కోసం 12, రేషనుకార్డులు 5, గృహనిర్మాణానికి ఏడు వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచులు దువ్వూరు మంజుల, ఉడతా సీతారావమ్మ, ఈవోపీఆర్డీ చెంచుకృష్ణయ్య, వ్యవసాయాధికారి హరికరుణాకర్‌రెడ్డి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


ముత్తుకూరు: లబ్ధిదారుకు రుణఉపశమన పత్రం అందిస్తున్న తహసీల్దార్

ఆటోలకు పోలీసు నెంబర్లు తప్పనిసరి

పొదలకూరు, న్యూస్‌టుడే: ఆటోలకు తప్పనిసరిగా పోలీసు నెంబర్లు వేయించుకోవాలని పొదలకూరు పోలీసు వలయాధికారి శివరామకృష్ణారెడ్డి సూచించారు. బుధవారం రాత్రి పొదలకూరు బస్టాండు, ప్రధాన రహదారులపై తిరుగుతున్న వాహనాలను పరిశీలించారు. ఇప్పటివరకు పొదలకూరు, చేజర్ల, కలువాయి, కండలేరు పోలీసుస్టేషన్ల పరిధిలో తిరుగుతున్న 80 ఆటోలకు పోలీసు నెంబర్లు వేయించుకొన్నారని తెలిపారు. మిగతావారు కూడా తప్పనిసరిగా నెంబర్లు నమోదు చేయించాలని ఆదేశించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న దుకాణాలు, చిల్లర వ్యాపారులతో మాట్లాడి రోడ్డుమీద, బస్టాండులోకి రాకుండా సర్దుబాటు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

జన్మభూమితో మభ్యపెడుతున్నారు : కాకాణి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాకాణి

తోటపల్లి(తోటపల్లిగూడూరు), న్యూస్‌టుడే : జన్మభూమి పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఒక్క కొత్త పింఛను కూడా ఇవ్వకుండా ప్రజలను మభ్యపెడుతోందని సర్వేపల్లి శాసనసభ్యుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. తోటపల్లిగూడూరు మండలం తోటపల్లి పంచాయతీలో బుధవారం రాత్రి పల్లెనిద్ర-రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను దగా చేసిందన్నారు. 2004కు ముందు చంద్రబాబు పాలనలో ఉన్న పరిస్థితులే మళ్లీ ఉన్నాయన్నారు. పాదయాత్ర ద్వారా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల సమస్యలను తెలుసుకుని అమలు చేయదగ్గ హామీలు మాత్రమే ఇస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చిన ఏకైక నాయకుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని తెలిపారు. ప్రత్యేక గ్రీవెన్స్ పేరుతో సమస్యలను పరిష్కారిస్తామని చెప్పి ప్రజలను స్థానిక పాలకులు మోసం చేశారని విమర్శించారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్‌రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి ఇసనాక రమేష్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్యగౌడ్, జడ్పీటీసీ సభ్యుడు చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యుడు ఈదూరు రామాచార్యులు, సర్పంచి కాల్తిరెడ్డి సుబ్రహ్మణ్యం, వైకాపా నాయకులు తలమంచి సురేంద్రబాబు, వీరరాఘవులు, రవిచంద్ర, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య రక్షణపై ర్యాలీ


ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య, శిశుసంక్షేమశాఖ అధికారులు

చిన్నచెరుకూరు(తోటపల్లిగూడూరు), న్యూస్‌టుడే: వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపడుకోవాలని కోడూరు ఆరోగ్య కేంద్రం ఎంపీహెచ్‌వో పద్మావతి పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు మండలం చిన్నచెరుకూరు గ్రామంలో స్వాస్థ్య విద్యావాహిని కార్యక్రమంలో భాగంగా బుధవారం అధికారులు, స్థానికులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆత్మగౌరవం కార్యక్రమం నిర్వహించి మరుగుదొడ్లు వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులకు, మహిళలకు చేతుల శుభ్రతపై అవగాహన కల్పించారు. ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో కోడూరు ఆరోగ్యకేంద్రం పర్యవేక్షకురాలు క్రిష్టమ్మ, పంచాయతీ కార్యదర్శి రేణుక, ఏఎన్‌ఎంలు విజయ, రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశ వాలంటీర్లు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట

మద్యం దుకాణం తొలగింపునకు వినతి

చేనిగుంట(తడ), న్యూస్‌టుడే: గ్రామంలో నిర్వహిస్తున్న మద్యం గొలుసు దుకాణం వల్ల ఇబ్బందులు పడుతున్నామని మండలంలోని చేనిగుంట ఎస్సీకాలనీ మహిళలు ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డికి విన్నవించారు. చేనిగుంటలో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీకి మహిళలు తమ గోడు వెళ్లబోసుకున్నారు. బెల్టు దుకాణాలు తొలగిస్తే తప్ప తమ బతుకులు బాగుపడవని వాపోయారు.

జోరుగా పక్షుల పండగ పనులు





జూనియర్ కళాశాల మైదానంలో పనులు చేస్తున్న కూలీలు.. సందర్శకుల కోసం నిర్మిస్తున్న మరుగుదొడ్లు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేట వేదికగా నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్‌కు సంబంధించిన పనులు చురుగ్గా జరుగుతున్నాయి. ఇప్పటికే పండగ నిర్వహించే ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని చదును చేసి, గ్రావెల్ వేసి రోలింగ్ చేశారు. గోడలకు రంగులు వేశారు. బుధవారం నుంచి పండగకు సంబంధించి వేదిక ఏర్పాటు, చలువ పందిళ్లు, స్టాల్స్ నిర్వహణకు షామియానాలు, తదితర పనులు చేస్తున్నారు. పండగ నిర్వహణ పనులు చేసే గుత్తేదారు సామగ్రిని అంతటిని వాహనాల ద్వారా తీసుకొచ్చి జూనియర్ కళాశాల మైదానానికి తీసుకొస్తారు. పండగకు మూడు రోజులు మాత్రమే గడువు ఉండటంతో రాత్రింబవళ్లు పనులు చేస్తున్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ రేవు ముత్యాల రాజు, పర్యటక శాఖ పీడీ జయప్రకాష్, తదితరులు పండగ ఏర్పాట్లపై పలుమార్లు అధికారులతో సమీక్షలు నిర్వహించారు. దాంతోపాటు నెల్లూరు, తిరుపతిల్లో పండగకు సంబంధించి 2కే రన్‌ను గురువారం నిర్వహించనున్నారు. పండగ ఏర్పాట్లలో భాగంగా ఫ్లెమింగో ఫెస్టివల్ సీడీని తమిళ, తెలుగు భాషాల్లో విడుదల చేశారు. ఈ మేరకు ప్రచారం కూడా జరుగుతోంది. క్రీడాపోటీలు నిర్వహించేందుకు మైదానాన్ని సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించిన ఎంట్రీలను స్వీకరిస్తున్నారు. సూళ్లూరుపేటలో 2కే రన్‌ను శుక్రవారం నిర్వహించనున్నారు. పండగకు వచ్చే సందర్శకులను దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని పలు ప్రాంతాల్లో సామూహిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. తాగునీటి సదుపాయం కల్పిస్తున్నారు. ఇదిలా ఉంటే ర.భ.శాఖ వారు పట్టణంలోని ప్రధాన రహదారిలో గుంతలను పూడ్చే పనిలో నిమగ్నమయ్యారు. నాయుడుపేట ఆర్డీవో వీకే శీనానాయక్ పలుమార్లు పండగ నిర్వహించే మైదానానికి వచ్చి పరిశీలించి, పలు సూచనలు, సలహాలిస్తున్నారు. పురపాలక సంఘం అధికారులు ప్రధాన రహదారి పొడవునా వీధిదీపాలు వేయిస్తూ అవి వెలిగేలా చర్యలు తీసుకుంటున్నారు.

- ఇదే తరహాలో నేలపట్టు, అటకానితిప్ప, భీమునివారిపాళెం ఓడరేవుల్లోనూ పనులు చేస్తున్నారు. రేవుకు వాహనాలు సులువుగా వెళ్లేందుకు వీలుగా రహదారులను నిర్మిస్తున్నారు. నేలపట్టు, అటకానితిప్పల్లో సందర్శకులకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడ పిల్లలను ఆకట్టుకునేలా వివిధ రకాల ప్రదర్శనలు, సామగ్రి, ఫిలింషోలు, తదితర వాటిని వినియోగంలోకి తీసుకొస్తున్నారు.

జన్మభూమిలో విద్యార్థులకు ఆటలపోటీలు



ఖో ఖో ఆడుతున్న విద్యార్థులు



ప్రతిజ్ఞ చేస్తున్న నేతలు, అధికారులు

కడపత్ర(సూళ్లూరుపేట), న్యూస్‌టుడే : మండలంలోని కడపత్ర పంచాయతీలో బుధవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు అయినా నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్ రాగన్నపట్టెడ విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. అధికారులు నేతల చేత జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ చిలకా స్వాతి, మండల తెదేపా అధ్యక్షుడు కొక్కు శంకరయ్య, పద్మనాభయ్య, తిరుపాలు, తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిని సద్వినియోగం చేసుకోండి



ఓజిలి: మాట్లాడుతున్న ఎంపీడీవో నారాయణ

భట్లకనుపూరు(ఓజిలి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నారాయణ అన్నారు. ఓజిలి మండలం భట్లకనుపూరులో బుధవారం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను, వాటిని సద్వినియోగం చేసుకునే విధానం గురించి వివరించారు. సగుటూరులో ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ బాలాజీరావు నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమం సర్పంచి లేక తూతూమంత్రంగా జరిగింది. సర్పంచికి ముందస్తు సమాచారం లేదని ఆయన కార్యక్రమానికి హాజరు కాలేదు. కర్రబల్లవోలు, భట్లకనుపూరు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో గ్రామస్థులకు తెదేపా నాయకులు సంక్రాంతికి చంద్రన్న కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సత్యవతి, వ్యవసాయాధికారి రమేష్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.







సూళ్లూరుపేట: సావిత్రి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నేతలు, ఓజిలి: పూలె చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, సూళ్లూరుపేట: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, ఎంఈవో

ఘనంగా సావిత్రిపులే జయంతి



పెళ్లకూరు: ఉపాధ్యాయినులను సత్కరించిన ఉపాధ్యాయులు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేటలో బుధవారం సావిత్రిబాయి పులే జయంతిని బీసీ సంఘం నేతల ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె చేసిన సేవలను కొనియాడారు. అనంతరం కేకు కోసి అందరికీ పంచిపెట్టారు. జ్యోతిబా పులే జాతీయ అవార్డును దిల్లీలో అందుకున్న వల్లీ ప్రసాద్‌ను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో చెంగాళమ్మ ఆలయ పాలక మండలి సభ్యుడు చిట్టేటి పెరుమాళ్, బీసీ సంఘ నేతలు బొమ్మన ఏకాంబరం, బాలయ్య, బట్టా సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, కంచిరాజు, తదితరులు పాల్గొన్నారు.

చిల్లమానుచేను(ఓజిలి) : సావిత్రిబాయిపూలెని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని, చదువుతో ఏదైనా సాధించవచ్చనే విషయాన్ని ఆమె చాటిచెప్పారని ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఓజిలి మండలం చిల్లమానుచేను ఉన్నత పాఠశాలలో జైభారత్ అధ్యక్షతన ఆమె జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భర్త జ్యోతిరావ్‌పూలె స్ఫూర్తితో ఉన్నత చదువులు చదివి దేశ తొలి ఉపాధ్యాయురాలిగా నిలిచిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. అప్పట్లోనే పాఠశాలను స్థాపించి ఎందరో మహిళలు చదువులో రాణించేలా కృషి చేశారని వివరించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జైభారత్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: సూళ్లూరుపేట మండలం, పట్టణంలోని పలు పాఠశాలల్లో బుధవారం సావిత్రిబాయి పులే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఎంఈవో కటారి ఉదయ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో గణిత ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న తన్నీరు శశి రాష్ట్రస్థాయి ఉత్తమ మహిళా ఉపాధ్యాయినిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమె బుధవారం విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా సావిత్రిబాయి పులే అవార్డును అందుకున్నారు. ఈమె 25 ఏళ్లుగా ఉపాధ్యాయినిగా ఉత్తమ సేవలందించినందుకు అవార్డులను అందజేశారు.



పెళ్లకూరు: సావిత్రిబాయి చిత్రపటానికి ఉపాధ్యాయుల నివాళులు

తడ: భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని తడలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయినులను మండల విద్యా శాఖ అధికారి పూర్ణచంద్రరావు సన్మానించారు. కార్యక్రమంలో తడకండ్రిగ సర్పంచి బి.గుణసుందరి, ఎంపీపీ సెల్విరమేష్, పలువురు పాల్గొన్నారు.

పెళ్లకూరు: పెళ్లకూరు మండలం చెంబేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే మహిళల చదువులకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చారని, మహిళల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందరన్నారు. తాళ్వాయపాడులోని మహిళా ఉపాధ్యాయినులను ఘనంగా సత్కరించారు.

నాయుడుపేటపట్టణం: మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయినిగా పేదల చదువు కోసం పాటుపడిన సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడవాలని మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జువ్వలపాటి మస్తాన్ అన్నారు. నాయుడుపేట నగర పంచాయతీ బీడీ కాలనీలోని చేయూత బాల కార్మికుల సంరక్షణ కేంద్రంలో బుధవారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం యువకులు బాలాజీ, ప్రతాప్ పాల్గొన్నారు.



సూళ్లూరుపేట

శ్రీలక్ష్మి : ఎంసీఏ

ఎన్‌వీఆర్ : హలో

నాయుడుపేట

మురారి : ఒక్క క్షణం

శ్రీవెంకటేశ్వర : ఎంసీఏ

సీఎస్‌తేజా: టూ కంట్రీస్

జన్మభూమిలో వైద్య పరీక్షలు



ఓజిలి: రోగులకు పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

భట్లకనుపూరు(ఓజిలి): జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా బుధవారం భట్లకనుపూరులో వైద్య శిబిరం నిర్వహించారు. పెదపరియ వైద్యురాలు అరుణ ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించి ప్రజలకు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించారు. గ్రామాల వైపు కన్నెత్తి చూడని వైద్య సిబ్బంది జన్మభూమి పుణ్యమా అని ఇలా గ్రామాలకు వచ్చి వైద్య సేవలు అందించడం హర్షణీయమని గ్రామస్థులు చెప్పారు.

మోటారు చోరీ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట నగర పంచాయతీ లోతువానిగుంట వద్ద రోడ్డు పక్కనున్న వాటర్ ప్లాంట్ మోటారును మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. స్థానిక తెదేపా ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఉదయ్‌కుమార్‌కు చెందిన ప్లాంట్ బయట వేసిఉన్న పాయింటు పైపులను పైకి లాగి మోటారు చోరీ చేశారు. ప్లాంటు యజమాని ఫిర్యాదు చేయడంతో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



సూళ్లూరుపేట: గర్భిణులకు సీమంతాలు నిర్వహిస్తున్న వేనాటి, తదితరులు

సూళ్లూరుపేట



సూళ్లూరుపేట: గర్భిణులకు చీరలు అందిస్తున్న వాకాటి, ఆర్డీఓ, నూలేటి

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సూళ్లూరుపేట మండలంలోని కేసీఎన్‌గుంట, మంగానెల్లూరులో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా మంత్రులు నారాయణ, సోమిరెడ్డి సహకారంతో సూళ్లూరుపేట పురపాలక సంఘాన్ని, గ్రామీణ మండలాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించి, ఒక్కొక్కరికి రూ.500 అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, నీటి సంఘం అధ్యక్షుడు గురకల శంకరయ్య, సర్పంచులు దేవి, రమణయ్య, మండల ఉపాధ్యక్షుడు శ్రీహరికోట చెంగయ్య, గాడి నారాయణరెడ్డి, పసల చిన్నయ్య, తెదేపా మండల అధ్యక్షుడు కొక్కు శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట : జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి పేర్కొన్నారు. సూళ్లూరుపేట పురపాలక సంఘంలోని రాజీవ్‌నగర్‌లో బుధవారం జరిగిన జన్మభూమిలో ఆయన మాట్లాడారు. ఎస్టీ, ఎస్సీ, బీసీ, తదితర కులాల అభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, రూ.కోట్ల నిధులు కేటాయించిన ఘనత తెదేపా ప్రభుత్వానిదన్నారు. ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి, మాజీ మంత్రి పరసా రత్నం, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, చెంగాళమ్మ ఆలయ ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వరరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ తిరుమూరు సుధాకర్‌రెడ్డి, వార్డు సభ్యుడు పొన్నా కాటయ్య, కమిషనర్ రాజగోపాల్‌రావు, చెంగాళమ్మ పాలక మండలి సభ్యుడు ఆకుతోట రమేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ విజయలక్ష్మి మొక్కలు నాటారు. గర్భిణులకు సీమంతం చేశారు.

కూచవాడ, భీమవరం(నాయుడుపేటపట్టణం): సీఎం చంద్రబాబునాయుడు దూరదృష్టితో పని చేస్తున్నారని తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు రఘునాథరెడ్డి అన్నారు. నాయుడుపేట మండలం కూచవాడ, భీమవరం గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమిలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధికి సీఎం కృషిచేస్తున్నారన్నారు. జడ్పీటీసీ సభ్యులు పేరంశెట్టి శ్రీరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ పొదుపు మహిళకు ప్రభుత్వం రాయితీ సొమ్మును అందిస్తోందన్నారు. పొదుపు మహిళలకు వడ్డీరాయితీ నగదు పత్రాలను అందించారు. కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దారు మైత్రేయ, తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి, ఎంపీపీ కన్నెమ్మ, ఎంపీడీవో శివయ్య, సర్పంచులు రమణయ్య, సునీత, ఎంపీటీసీ సభ్యుడు ఏసుదాసు, ఎంఈవో శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.

నాయుడుపేటపట్టణం : సీఎం చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిరంతరం పని చేస్తున్నారని ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి అన్నారు. నాయుడుపేట నగర పంచాయతీ రాజగోపాలపురం పాఠశాల ఆవరణలో బుధవారం 3, 4, 5వ వార్డుల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. మొదట నగర పంచాయతీ ప్రథమ పౌరురాలు మైలారి శోభారాణి జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పిస్తోందన్నారు. నాయుడుపేటలో మెకానికల్ కాలనీ ఏర్పాటుకు ఆర్డీవో శీనానాయక్ చర్యలు తీసుకుంటారన్నారు. మాజీ ఎంపీ, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ సీఎం ప్రజల వద్దకు పాలన తెచ్చి అన్ని వర్గాల వారికి మేలు చేస్తున్నారన్నారు. ఏఎంసీ ఛైర్మన్ ఎస్.విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ మూడు వార్డుల పరిధిలో ఇప్పటివరకూ రూ.1.50 కోట్లతో పనులు చేశామన్నారు. వైస్‌ఛైర్మన్ అత్తికాయల సుబ్రమణ్యం, కౌన్సిలర్లు మునిగోపి, లీలావతి వార్డు అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. ఎన్డీసీసీబీ డైరెక్టరు కలికి మాధవరెడ్డి మాట్లాడుతూ పనిచేసే వారిని ఆదరించాలన్నారు. ఛైర్‌పర్సన్ మైలారి శోభారాణి మాట్లాడుతూ చంద్రన్న బీమా నుంచి పొదుపు మహిళలకు రుణాలు, రైతు రుణమాఫీ వరకూ అన్నీ తెదేపా ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. మాజీ మంత్రి, నియోజకవర్గం ఇన్‌ఛార్జి పరసారత్నం, జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు గూడూరు రఘునాథరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు పి.శ్రీరామ్‌ప్రసాద్, ఇన్‌ఛార్జి కమిషనర్ ఉమామహేశ్వరరావు, కౌన్సిలర్లు చిట్టేటి రేవతి, తెదేపా నాయకులు గంగాప్రసాద్, ఏఎంసీ డైరెక్టరు సత్యంరాజు, సీడీపీవో ప్రమీలారాణి, సూపర్‌వైజర్ ఉమామహేశ్వరి మాట్లాడారు. వడ్డీ రాయితీ నగదు రూ.5 లక్షలు, ఉపకార వేతనాల నగదు పత్రాలను పొదుపు మహిళలకు అందించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మునిరాజ, నరసింహులునాయుడు, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు రాజేష్, లక్ష్మీనారాయణ, హరగోపాల్, మెప్మా సమన్వయకర్త జయరాం, గృహనిర్మాణ శాఖ ఏఈ శ్రీనివాస శౌరి, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు గంగ జలాలు తెచ్చాం

సింగనాలత్తూరు, తల్లంపాడు(దొరవారిసత్రం): రైతులను ఆదుకునేందుకు తెలుగు గంగ జలాలను విడుదల చేయించామని ఎమ్మెల్సీ, జన్మభూమి ఇన్‌ఛార్జి వాకాటి నారాయణరెడ్డి అన్నారు. దొరవారిసత్రం మండలం సింగనాలత్తూరు, కొత్తపల్లి, నెల్లూరుపల్లి, తల్లంపాడు గ్రామాల్లో బుధవారం జన్మభూమి సభల్లో ఆయన మాట్లాడారు. అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరసారత్నం, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, చెంగాళమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు ముప్పాళ్ల వెంకటేశ్వర్లు రెడ్డి, ఆర్డీవో శీనానాయక్ పాల్గొన్నారు. మండలంలోని తల్లంపాడు, నెల్లూరుపల్లి గ్రామాల్లో జరిగిన జన్మభూమి గ్రామసభల్లో మండల తెదేపా అధ్యక్షుడు వేనాటి సతీష్‌రెడ్డి మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం పని చేస్తున్నారన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ముప్పాళ్ల విజేత మాట్లాడుతూ పేదల కోసం ముఖ్యమంత్రి పథకాలు ప్రవేశపెట్టారన్నారు. చంద్రన్న బీమా ద్వారా ఎంతోమందికి లబ్ధి కలుగుతోందన్నారు. పొదుపు మహిళలకు వడ్డీ రాయితీ ఇస్తున్నారన్నారు. తర్వాత కొత్త రేషన్‌కార్డులు, రుణమాఫీ, చంద్రన్న బీమా, పొదుపు మహిళలకు వడ్డీ రాయితీ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సురేంద్ర, వెంకటేశ్వర్లు, షబ్బీర్, వెంకటాచలంరెడ్డి, మునిస్వామినాయుడు, డి.సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసులునాయుడు, ఆనందనాయుడు, ప్రసాద్‌నాయుడు, రవీంద్రనాయుడు, ఎంపీటీసీ కిషోర్, సీహెచ్ రవీంద్రనాయుడు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



తల్లంపాడు: రైతురుణమాఫీ పత్రాలు అందజేస్తున్న విజేత, సతీష్‌రెడ్డి

పెళ్ళకూరు : మండలంలోని కానూరు, పెన్నేపల్లి గ్రామాల్లో బుధవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. స్థానికులు పలు సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. కానూరులో రోసనూరు వరకు రహదారి అభివృద్ధి చేయాలని, పెన్నేపల్లిలో ఎస్సీలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో సహకార సంఘం మాజీ అధ్యక్షుడు కొండూరు మనోహర్‌రాజు పాల్గొని చంద్రన్న సరకులు పంపిణీ చేశారు. తహసీల్దారు నాగరాజలక్ష్మి, ఎంపీడీవో నాగప్రసాద్, ఏఎమ్‌సీ డైరెక్టర్ పోలయ్య, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి గంగాబత్తిన రామకృష్ణయ్య, మాజీ సర్పంచి కోవూరు ఏడుకొండలు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



పెళ్లకూరు: సరకులు అందిస్తున్న తెదేపా నాయకులు

హామీలను నెరవేర్చిన ఘనత చంద్రబాబుదే

చేనిగుంట(తడ): ఎన్నికల హామీలను నెరవేర్చిన ఘనత సీఎం చంద్రబాబుదేనని ఎమ్మెల్సీ, జన్మభూమి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వాకాటి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆయన స్వగ్రామమైన చేనిగుంటలో బుధవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కరిపేటి కాల్వ ద్వారా పులికాట్‌లో వృథాగా కలుస్తున్న సాగునీటిని ఎత్తిపోతలు, సోలార్ సిస్టం ద్వారా చెరువులకు మళ్లించేందుకు జలవనరులశాఖ అధికారులు అంచనాలు సిద్ధం చేస్తే సీఎం దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. ఇసుక తరలించే విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గృహ నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఇసుకను అడ్డుకోకుండా చూడాలన్నారు. తడ మున్సిపాలిటీలో చేనిగుంటను చేర్చి మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తామన్నారు. చేనిగుంటలో స్థానికేతరుల ఆధీనంలో ఉన్న భూముల పట్టాలను రద్దు చేసి స్థానికులకు పంచాలన్నారు. మాజీ మంత్రి, నియోజకవర్గ బాధ్యుడు పరసారత్నం మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన సీసీ రహదారులు వేయిస్తామన్నారు. మాజీ ఎంపీ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ రుణమాఫీ ద్వారా సీఎం రైతులను ఆదుకున్నారన్నారు. తెదేపా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వేనాటి పరంధామరెడ్డి మాట్లాడుతూ కాదలూరు సమ్మర్ స్టోరేజీ ట్యాంకుకు తెలుగుగంగ ద్వారా నీటిని మళ్లించేందుకు అవసరమైన నిధుల మంజూరుకు వాకాటి, పరసా సహకరించాలన్నారు. రామాపురంలో ఇసుక అందక 70 పక్కా ఇళ్లు నిర్మాణానికి నోచుకోవడం లేదని, సీసీ రహదారులు ఆగిపోయాయన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి శ్రీకాంత్‌నాథ్‌రెడ్డి, ఆర్డీవో శీనానాయక్, ఎంపీపీ సెల్విరమేష్, జడ్పీటీసీ బొమ్మన శ్రీధర్, సూళ్లూరుపేట, నాయుడుపేట ఏఎంసీ ఛైర్మన్లు తిరుమూరు సుధాకర్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఛైర్మన్ ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి, నాయుడుపేట నాయకులు రఘునాథరెడ్డి, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, జిల్లా మత్స్యకార నాయకులు బొమ్మన పళని, ఏఎంసీ డైరెక్టర్ రవి, వైస్ ఎంపీపీ కె.రామకృష్ణ, ఎంపీటీసీలు మల్లికార్జున్, ఏఆర్ మనోహర్, తడ మండల తెదేపా నాయకులు వేనాటి రాజారెడ్డి, వేనాటి జనార్దన్‌రెడ్డి, కామిరెడ్డి మురళిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



నాయుడుపేటపట్టణం: మహిళకు రేషన్ కార్డు అందిస్తున్న రఘునాథరెడ్డి, తదితరులు



నాయుడుపేటపట్టణం: రాజగోపాలపురంలో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ శోభారాణి



చేనిగుంట: మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి

కార్డుల లావాదేవీలకు ప్రోత్సాహం

2 వేల వరకు ఎండీఆర్ మినహాయింపు ● భీమ్ యాప్ లావాదేవీలకు ఇదే తీరు

● పెళ్లకూరు మండలం చెంబేడుకు చెందిన రైతు రామచంద్రయ్య ఓ దుకాణంలో మూడు బస్తాల యూరియా కొనుగోలు చేశారు. వీటి ధర మొత్తం రూ. 870 కాగా రైతు నుంచి అదనంగా మరో రూ. 10 మేర దుకాణదారుడు వసూలు చేశారు. ఇలా వసూలు చేసే సొమ్ము బ్యాంకులకు చెల్లించాల్సి వస్తోందని దుకాణదారుడు రైతుకు వివరించారు.

● నెల్లూరు నగరానికి చెందిన రమణ ఇక్కడ ఓ షాపింగ్ మాల్‌లో రూ. 1900లకు తమ ఇద్దరు పిల్లలకు దుస్తులు తీసుకున్నారు. దీనికి అదనంగా చెల్లించాలని అక్కడ సిబ్బంది అతడికి తెలియజేయడంతో కాదనకుండా మరో రూ.10 చెల్లించాల్సి వచ్చింది. ఇలా ఇతడిపై ఓ లావాదేవీకి అదనంగా చెల్లించాల్సి వచ్చింది.

● నాయుడుపేట పట్టణానికి చెందిన వరుణ్ సమీపంలోని పెట్రోల్ బంకులో రూ. 200లకు కార్డు ద్వారా పెట్రోల్ కొట్టించాలని కోరారు. కార్డుల లావాదేవీలకు అదనంగా చెల్లించాలని చెప్పడంతో అతడు మిన్నకుండిపోయారు. ఇలా పెట్రోల్ బంకుల్లో ఎండీఆర్ పేరిట అదనంగా వసూలు చేసే పరిస్థితికి చెల్లుపడింది.

న్యూస్‌టుడే, పెళ్లకూరు

డిజిటల్ చెల్లింపులు ప్రోత్సహించేందుకు డెబిట్ కార్డు లావాదేవీలపై విధించే మర్చంట్ డిస్కౌంట్ రేటును (ఎండీఆర్) మినహాయింపునిస్తూ రిజర్వు బ్యాంకు నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే సర్వీస్ ఛార్జీలు రద్దు చేసిన బ్యాంకులు తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. ఇది సామాన్యులకు మేలు చేసే అంశంగా ఉంది. అలాగే భీమ్ మొబైల్ యాప్‌ల ద్వారా చేసే లావాదేవీలు రూ.2 వేలు వరకు ఎలాంటి ఎండీఆర్ వసూలు చేయరాదని బ్యాంకులకు స్పష్టం చేసింది. ఈ నిర్ణయం ఈ ఏడాది 1 నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ముఖ్యంగా యువత కార్డుల బాట పట్టారు. ప్రతి లావాదేవీకి కార్డులు వినియోగిస్తున్న పరిస్థితి ఉంది.


32 లక్షల ఖాతాలు

జిల్లాలో 422 బ్యాంకులు 299 బ్యాంకు మిత్రలున్నారు. వీరి ద్వారా 32 లక్షల బ్యాంకు ఖాతాలున్నాయి. వీటిల్లో 95 శాతం మందికి బ్యాంకు కార్డులున్నాయి. ఎక్కువగా ఉన్నవి డెబిట్ కార్డులే కాగా లావాదేవీలు గత ఏడాదిగా కార్డు ద్వారా చేస్తున్న వారి సంఖ్య పెరిగింది. మధ్యలో ఎండీఆర్, సర్వీసు ఛార్జీల పేరిట దుకాణాల్లో అదనంగా చెల్లించాల్సి పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం నగదు రహితం వైపు గ్రామీణ బ్యాంకుల తోపాటు సహకార బ్యాంకులు కార్డుల బాట పట్టాయి. ఇలా ఖాతాదారులను నగదు రహితం వైపు అడుగులేయిస్తోంది. ఇలా పట్టణం నుంచి పల్లె వరకు కార్డు లావాదేవీలను పెంచుతోంది. ప్రభుత్వ పథకాల్లో నగదు చెల్లింపులకు కార్డుల ద్వారా చెల్లించాల్సి వస్తోంది. ఉదాహరణకు ఆర్టీపీ ద్వారా చేసే సేవలు అన్ని ఆన్‌లైన్‌లో అనుసంధానం చేశారు. ఇక్కడ నగదు రహితంగా మార్చేశారు.

యువత లక్ష్యంగా సేవలు ముందుకు

● బ్యాంకు లావాదేవీల్లో కార్డుల ద్వారా సేవలు విస్తృతంగా పెరిగాయి. నోట్ల రద్దు తర్వాత కార్డుల లావాదేవీలు సంఖ్య భారీగా పెరిగింది. మర్చంట్ డిస్కౌంట్ రేటును ప్రతి కార్డు లావాదేవీలపై రూ. 0.25 శాతం నుంచి 1 శాతం వరకు ఉండేది. ఎండీఆర్ డెబిట్, క్రెడిట్ కార్డు సేవలకు దుకాణదారుల నుంచి బ్యాంకులు వసూలు చేసే ఛార్జీలు. ప్రస్తుతం ఇది 2 వేలు వరకు 0.75 శాతంగా ఆపైన ఒక్క శాతంగా వసూలు చేస్తున్నారు. ఇక నుంచి రూ. 2 వేలు వరకు లావాదేవీల వరకు ఎలాంటి ఎండీఆర్ వసూలు చేయరాదని బ్యాంకులను ఆదేశించింది. అంటే దుకాణదారులు వాడే పాయింట్ ఆఫ్‌సేల్ (పీవోఎస్) సేవలకు ఎలాంటి రుసుములు చెల్లించాల్సిన పనిలేదు.

● బ్యాంకు ఖాతాదారుడు ప్రస్తుతం పెట్రోల్, రైల్వే టికెట్లు, బీమా చెల్లింపులు చేస్తున్నారు. ఇవే కాకుండా మీసేవల్లో కార్డు లావాదేవీలు పెరిగాయి. ఆస్తి పన్నులు ఆన్‌లైన్ ద్వారా కార్డులతో చెల్లింపులు చేసే అవకాశముంది. ఇలా ప్రతి లావాదేవీలు కార్డులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. చిల్లర దుకాణాల్లో ఎక్కువగా వీటిని వాడుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో కార్డుదారుల నుంచి ఎంతో కొంత అదనంగా వసూలు చేసే వారు ఇక ఇలాంటి ఫీజులు చెల్లించాల్సిన పనిలేదు.







కార్డు లావాదేవీలు పెరిగే అవకాశం.. ఇలా భీమ్ యాప్ ద్వారా సేవలు సులభం

మినహాయింపును కేంద్రం భరిస్తోంది

రద్దు చేసిన మర్చంట్ డిస్కౌంట్ రేటును కేంద్ర ప్రభుత్వం భరించనుంది. ఇందుకు బ్యాంకులకు ఆ నగదు సర్దుబాటు చేస్తోంది. లావాదేవీలు ఆధారం ఎంత చెల్లించాలో చెల్లిస్తోంది. ఇలా కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో రిజర్వు బ్యాంకు ఎండీఆర్ ఉపసంహరిస్తూ నిర్ణయం తీసుకుంది. దుకాణాల్లో వాడే పీవోఎస్, మైక్రో ఏటీఎంలకు దుకాణ యాజమానులు ఇక నుంచి నెలవారీ ఫీజులు ఎక్కువ మొత్తంలో చెల్లించే అవసరంలేదు. దుకాణాల్లో ఎక్కువగా పీవోఎస్ యంత్రాలున్నాయి. వీటిని వాడుతున్న వారి సంఖ్య పెరుగుతుంది. ఓ దుకాణంలో రూ. 500 వరకు సరకులు తీసుకుంటే అదనంగా మరో 5 రూపాయలు ఎండీఆర్ పేరిట వసూలు చేసే వారు.

ఐదు ఇసుక ట్రాక్టర్లు, ఒక లారీ పట్టివేత

రెండు చోట్ల 20 ట్రాక్టర్ల ఇసుక డంప్ స్వాధీనం

కారూరు(తడ), న్యూస్‌టుడే: నెల్లూరు నుంచి ఇసుకను తమిళనాడుకు అక్రమంగా తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లతోపాటు ఒక ఖాళీ లారీని తడ ఎస్సై వెంకటేశ్వరరావు బృందం బుధవారం తెల్లవారుజామున సీజ్ చేశారు. దాంతోపాటు రెండు చోట్ల నిల్వ చేసిన దాదాపు 20 ట్రాక్టర్ల ఇసుక డంప్‌ను సీజ్‌చేసి రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఐదు ట్రాక్టర్‌లను భీములవారిపాళెం చెక్‌పోస్టు సమీపంలో పోలీసులు పట్టుకుని తడ పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఐదుగురు ట్రాక్టర్‌డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. డ్రైవర్లు అందించిన సమాచారం మేరకు కారూరు పొలాల్లో, తమిళనాడు పరిధిలోని ఆరంబాకం వద్ద రహస్య ప్రదేశాల్లో నిల్వచేసిన దాదాపు 20 ట్రాక్టర్ల ఇసుకను సీజ్ చేశారు. కారూరు వద్ద ఇసుకను లోడు చేసుకునేందుకు వచ్చిన ఖాళీ లారీని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. కారూరు వద్ద స్వాధీనం చేసుకున్న ఇసుకను తడ రెవెన్యూ అధికారులకు, తమిళనాడు పరిధిలో గుర్తించిన ఇసుకను అక్కడి అధికారులకు అప్పగించామన్నారు.



ఆరంబాకం వద్ద పోలీసులు గుర్తించిన ఇసుక డంప్

తాగునీటి వృథా పట్టించుకోరూ?

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట నగర పంచాయతీ మునిరత్నంనగర్‌లో రోడ్డు పక్కన కొళాయి నుంచి నీరు వృథాగా పోతోంది. ఇక్కడ ఏర్పాటు చేసిన కొళాయి ఊడిపోవడంతో నీరు వృథా అవుతోంది. ఇదే కాలనీలో రెండు నెలల కిందట నీటి కొరతతో ట్యాంకర్లతో నీరు సరఫరా చేశారు. ప్రస్తుతం నీరు సమృద్ధిగా ఉండటంతో దుబారా చేస్తున్నారు. నీటి వాడకంపై దృష్టి సారించడంలేదు. అధికారులు వెంటనే నీటి వృథా జరగకుండా చర్యలు తీసుకోవాలి.



మునిరత్నంనగర్‌లో వృథాగా పోతున్న నీరు

ఎమ్మార్పీఎస్ కార్యకర్తల నిరసన



నిరసన తెలుపుతున్న నాయకులు, కార్యకర్తలు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట అంబేడ్కర్ విగ్రహం వద్ద బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. జాతీయ కార్యదర్శి గోవిందు వాసు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేపట్టేందుకు శాంతియుతంగా ఉపవాస దీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందా కృష్ణమాదిగను అరెస్టు చేయడం అన్యాయమన్నారు. ఎస్సీ వర్గీకరణకు పార్లమెంటుకు అఖిలపక్షాన్ని పంపే వరకూ ఉద్యమం ఆగదన్నారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్. శ్రీనివాసులు, చంద్రబాబు, కె. రాజేష్, రవి, గోపి, సాయి, గణేష్, హర్ష, శేఖర్, విక్కి పాల్గొన్నారు.

పురిటి శిశువు మృతి.. వెలకట్టిన వైద్యులు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే : దగదర్తి మండలంలోని లింగాపాడుకు చెందిన దంపతులు తమ ఇంట్లోకి కొత్తశిశువు వస్తాడని ఆశగా ఎదురు చూశారు. నిండు గర్భిణిగా తన భార్యను కోటి ఆశలతో కలలుకంటూ కాన్పుకోసం బుచ్చిరెడ్డిపాలెంలోని ఓ ఆసుపత్రికి మంగళవారం తీసుకెళ్లాడు భర్త. వారి కలల పంటగా పండంటి మగబిడ్డకు ఆ తల్లి జన్మనిచ్చింది. వాళ్ల సంతోషం కొన్ని గంటల వ్యవధిలోనే ఆవిరైంది. ఆసుపత్రిలో వైద్యసేవల నిర్లక్ష్యం వారి కలలపై కన్నెర్ర చేసింది. శిశువు విగతజీవిగా మారాడు. శిశువు ఉమ్మ నీరు తాగినందున చనిపోయినట్లు వారికి చెప్పారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయాలని వెళ్తుండడంతో మధ్యవర్తుల సమాచారంతో పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కనివ్వక జాగ్రత్తపడ్డారు. శిశువు ప్రాణానికి పరిహారంగా సుమారు రూ.75 వేలు వెలకట్టడంతో చడీచప్పుడు లేకుండా ఉండిపోయారు. నవ మాసాలు మోసి కోటి ఆశలతో కుమారుడి ప్రేమగా చూసుకోవాలని వేచి చూసిన ఆ కన్నతల్లి తనకు తీరని అన్యాయం జరిగిందంటూ తనలోనే కుమిలిపోతున్నారు. ఈ విషయమై ఎస్సై నాగశివారెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా తాను అల్లూరులో పోలేరమ్మ జాతర విధుల్లో ఉన్నట్లు చెప్పారు. అర్ధరాత్రి స్టేషన్‌కు బాధితులు వచ్చిన సంగతి కానిస్టేబుల్ చెప్పాడన్నారు. ఫిర్యాదు తీసుకురండని చెప్పగా వెళ్లిన వారు మళ్లీ తిరిగి రాలేదన్నారు.

విద్యుత్తు ఒప్పంద కార్మికుల ఆందోళన

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థలో కాంట్రాక్టు కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కార్మిక సంఘం నాయకులు డిమాండు చేశారు. నాయుడుపేట విద్యుత్తు డీఈ కార్యాలయం ఎదుట బుధవారం నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి సబ్‌డివిజన్ల పరిధిలోని కాంట్రాక్టు కార్మికులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు పద్మనాభయ్య మాట్లాడుతూ విద్యుత్తు సంస్థల్లో పనిచేసే 23 వేల మంది కాంట్రాక్టు కార్మికుల డిమాండ్ల పరిష్కారానికి గురువారం చలో నెల్లూరు కార్యక్రమం జరుగుతుందని, అందరూ పాల్గొని వజయవంతం చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. అనుభవం, వయస్సును పరిగణనలోకి తీసుకుని క్రమబద్ధీకరించాలన్నారు. ఈనెల 27 నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామన్నారు. అనంతరం జేఏవోకు వినతపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు కె. తులసి, ఎ. సుబ్రమణ్యం, షేక్. సుబాన్, మునిబాబు, రాజేష్, సురేష్, కార్మికులు పాల్గొన్నారు.



డీఈ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కార్మికులు

ఆర్టీసీ డీఎంగా బాధ్యతల స్వీకరణ

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌గా టీకే స్వామి బుధవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న కేఎస్‌పీ కుమార్ ఉదయగిరికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో చిత్తూరు జిల్లా పలమనేరులో పనిచేస్తున్న టీకే స్వామిని నియమించారు. ఈ సందర్భంగా ఆయనను ఎన్ఎంయూ నేతలు శేఖర్, పోలయ్య, వేణుగోపాల్, తదితరులు అభినందించారు.



మేనేజర్ స్వామిని అభినందిస్తున్న ఎన్ఎంయూ నేతలు

క్రీడాకారులకు అభినందనలు



క్రీడాకారులతో ఉపాధ్యాయులు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : శ్రీహరికోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నాయుడుపేటలో జరిగిన 96వ గ్రిగ్స్ పోటీల్లో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను బుధవారం ప్రధానోపాధ్యాయిని ప్రశాంతి, పీఈటీ భాస్కర్, ఉపాధ్యాయులు అభినందించి, మరిన్ని పోటీల్లో ప్రతిభ కనబరచాలని కోరారు.

వెంకటగిరి

పది విద్యార్థులకు నమూనా పేపర్ల పంపిణీ

వెంకటగిరి, న్యూస్‌టుడే : పదో తరగతి విద్యార్థులకు జీఎన్‌ఆర్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యూటీఎఫ్ నమూనా పేపర్లను అందజేశారు. పట్టణంలోని ఆర్వీఎం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బుధవారం పాఠశాల కరస్పాండెంట్ సాయికృష్ణ చేతుల మీదుగా వీటిని అందజేశారు. జీఎన్‌ఆర్ సర్వీస్ ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ రవీంద్రబాబు, యూటీఎఫ్ నేతలు పాల్గొన్నారు.

రూ. 750 కోట్లతో తాగునీటికి ప్రతిపాదనలు : ఎమ్మెల్యే


చంద్రన్న బీమా పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

వెంకటగిరి, న్యూస్‌టుడే : వెంకటగిరి నియోజకవర్గంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ. 750 కోట్లతో ప్రతిపాదనలు పంపామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పేర్కొన్నారు. మండలంలోని కలవలపూడి, కె.ఉప్పరపల్లి గ్రామంలో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి, రాపూరు, సైదాపురం, కలువాయి మండలాల పరిధిలో తాగునీటి సమస్య తీర్చేందుకు పెద్ద ప్రణాళికను సిద్ధం చేసి సీఎంకు అందజేశామన్నారు. అది పరిశీలనలో ఉందన్నారు. ఇంటింటికి తెదేపా కార్యక్రమంలో సమస్యలు తెలుసుకుని వాటిని జన్మభూమిలో పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఆర్థిక లోటు ఉన్నా సీఎం కష్టాలను ఎదుర్కొని నిలబడి అనుభవంతో అభివృద్ధి చేస్తున్నారన్నారు. వచ్చే నెల నుంచి నిరుపేదలు పెళ్లి చేసుకుంటే వారికి ప్రభుత్వం తరపున నగదు అందజేస్తారన్నారు. కలవలపూడి పంచాయతీ పరిధిలోని చెరువులను దాదాపు రూ. కోటితో అభివృద్ధి చేశామన్నారు. అదేవిధంగా రూ. 69 లక్షలతో జీకేపల్లి నుంచి కలవలపూడికి రోడ్డు నిర్మాణం చేపడతామన్నారు. ఈ సందర్భంగా రూ. 7 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, రూ. 4.50 లక్షలతో నిర్మించిన శుద్ధజల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జీకేపల్లి నుంచి కుమ్మరిపేటకు రోడ్డు నిర్మాణంలో భాగంగా పొలాలు నష్టపోయిన వారికి నేటికి పరిహారం అందలేదన్నారు. జీకేపల్లి ఎస్సీకాలనీ పరిధిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. కె.ఉప్పరపల్లి గ్రామ సమీపంలో ఎస్టీలు ఉన్న నివాసాలకు దారి లేకుండా స్థానికులు ఆక్రమించుకుని దారి వసతి లేక ఇబ్బందులు పడుతున్నామని, స్థలాలు అక్రమించుకోవడంతో గృహాలు మంజూరైనా నిర్మించుకునే వసతి లేకుండా పోయిందని మహిళలు వాపోయారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత స్థలం నుంచి ఇళ్లకు వెళ్లేందుకు దారి వసతి కల్పించాలని తహశీల్దారుకు సూచించారు. ప్రత్యేకాధికారి శ్రీమన్నారాయణ, ప్రత్యేకాధికారి రామచంద్రారెడ్డి, ఎంపీపీ మునెమ్మ, జడ్పీటీసీ సభ్యుడు గుర్నాథం, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మోహన్, వ్యవసాయశాఖ అధికారులు ఉషారాణి, శిరీష, ఎంఈవో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నాగమణి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 4,5,6 వార్డుల పరిధిలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. పుర అధ్యక్షురాలు దొంతు శారద, ఉపాధ్యక్షుడు బీరం రాజేశ్వరరావు, తెదేపా పట్టణాధ్యక్షుడు ఆనంద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు బహుమతులు

వెంకటగిరిలో ఇటీవల జరిగిన గ్రిగ్స్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఎమ్మెల్యే రామకృష్ణ బహుమతులు అందజేశారు. జాతీయ స్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలో ప్రతిభ చాటిన పావనిని ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో గ్రామసభలు


గ్రామసభలో పథకాలపై వివరిస్తున్న అధికారులు

డక్కిలి(బాలాయపల్లి), న్యూస్‌టుడే : డక్కిలి మండలంలోని దేవులపల్లి, పలుగోడు, లింగసముద్రం గ్రామాల్లో బుధవారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యులు ఏలేశ్వరం రామచంద్రయ్యనాయుడు, నేతలు మల్లిరెడ్డి, నారాయణరెడ్డి, నాగభూషణం నాయుడు, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

నేటి సభలు

బాలాయపల్లి-డక్కిలి, న్యూస్‌టుడే : బాలాయపల్లి మండలం నిడిగల్లు, జయంపు, గొట్టికాడు గ్రామాల్లో గురువారం జన్మభూమి కార్యక్రమం ఉంటుందని అధికారులు తెలిపారు. డక్కిలి మండలం ఆముదూరు, మాధవాయపాళెం, దగ్గవోలులో ఈ సభలు నిర్వహించనున్నారు.

అలిమిలి, మన్నూరు, పల్లిపాడు(బాలాయపల్లి), న్యూస్‌టుడే : మండలంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి సభల్లో విరివిగా వినతులు అందాయి. మండలంలోని అలిమిలి, మన్నూరు, పల్లిపాడు గ్రామాల్లో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, తహశీల్దారు కె.శ్రీనివాసులు, ఉపతహశీల్దారు అఫ్జల్‌ఖాన్ నేతృత్వాన నిర్వహించిన ఈ సభలను ప్రత్యేక అధికారి రమేష్‌కుమార్ పర్యవేక్షించారు. మన్నూరులో పింఛన్ల మంజూరు విషయమై వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి. నేతలు రామచంద్రయ్య నాయుడు, కల్యాణిరెడ్డి, జడపల్లి కోటి, రఘురెడ్డి, విజయకుమార్‌నాయుడు పాల్గొన్నారు.

సమస్యలపై వినతులు

కోమటిగుంట, పోతేగుంట(సైదాపురం), న్యూస్‌టుడే : జన్మభూమి-మావూరు గ్రామసభల్లో ప్రజలు సమస్యలపై వినతులు వెల్లువెత్తాయి. మండలంలోని కోమటిగుంట, పోతేగుంట, కలిచేడు, గ్రామాల్లో బుధవారం జన్మభూమి-మావూరు గ్రామసభల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలు తమ సమస్యలపై అధికారులకు వినతిపత్రాల్ని అందించారు. ముఖ్యంగా పింఛన్లు, పక్కాగృహాలు, రేషన్‌కార్డుల్ని అందించాలంటూ వినతిపత్రాల్ని సమర్పించారు. ఎంపీడీవో స్వరూపరాణి, తహశీల్దారు మునిలక్ష్మి, మండల తెదేపా అధ్యక్షులు కృష్ణంరాజు, మాజీ అధ్యక్షులు సుబ్రమణ్యంరాజు, పెంచలకోన పాలకవర్గ సభ్యులు హరనాధరెడ్డి, అధికారుల బృందం పాల్గొన్నారు.

కంభాలపల్లి, చెర్లోపల్లి(రాపూరు), న్యూస్‌టుడే : రాపూరు మండలం కంభాలపల్లి, చెర్లోపల్లిలో బుధవారం జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు బృందం కంభాలపల్లి, ఇన్‌ఛార్జి తహశీల్దార్ అనురాధ బృందం చెర్లోపల్లిలో ఈ సభలు నిర్వహించారు. రాపూరు ఏఎంసీ ఛైర్మన్ కండే రమణయ్య, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ నువ్వుల శివరామకృష్ణ ఈ సభలకు హాజరయ్యారు. పేదల అభ్యున్నతికి తమ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. రానున్న రెండేళ్ల కాలంలో అర్హులందరికీ పక్కాఇళ్లు, రేషన్‌కార్డులు ఇచ్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రత్యేకించి పేదలకు మెరుగైన వైద్య సేవలందేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వాసుపత్రులను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ సభల ద్వారా పలువురికి రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకను పంపిణీ చేశారు. అలాగే వైద్యశిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కంభాలపల్లి, చెర్లోపల్లి సర్పంచులు బక్కా చంద్రయ్య బండి పోలమ్మ, మండల ప్రత్యేక అధికారి గోపీచంద్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేశమనేనిపల్లి, చవటపల్లిలో జన్మభూమి

కలువాయి, న్యూస్‌టుడే : మండలంలోని కేశమనేనిపల్లి, చవటపల్లి గ్రామాలలో బుధవారం ఎంపీడీవో సుగుణమ్మ, తహశీల్దార్ రవీంద్రనాథ్‌ల ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు జరిగాయి. వివిధ శాఖల అధికారులు తమ తమ వివరాలను అందజేశారు. ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షుడు మాకిరెడ్డి కృష్ణారెడ్డి, సర్పంచులు చంద్రయ్య, రమణయ్య, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాజీనామా చేసి రావాలి : జడ్పీ ఛైర్మన్

వెంకటగిరి, న్యూస్‌టుడే : ఎమ్మెల్యే రామకృష్ణ రాజీనామా చేసి వస్తే ఇప్పటికైనా తాను ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమేనని జడ్పీ ఛైర్మన్ రాఘవేంద్రరెడ్డి అన్నారు. తెలుగుగంగ అతిథిగృహంలో విలేకరులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజీనామా చేసి వస్తే తాజాగా నిర్వహించే ఎన్నికల్లో తానే అభ్యర్థిగా పోటీ చేస్తానని, మరో ఏడాది ఎమ్మెల్యేగా ఉండి తరువాత ఎన్నికల్లో పోటీ చేసినా తానే వైకాపా తరపున అభ్యర్థిగా నిలబడతానన్నారు. వెంకటగిరిలో అభివృద్ధి సాధించానని ప్రగల్భాలు పలకడం సరికాదన్నారు. అభివృద్ధి చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 110 మున్సిపాలిటీలో వెంకటగిరి 85వ స్థానంలోకి ఎలా చేరిందన్నారు. వెంకటగిరిలో రూ. కోట్లతో నిర్మించిన సమ్మర్‌స్టోరేజీ ట్యాంక్ నుంచి ప్రజలకు పరిశుభ్రమైన నీరు అందడం లేదన్నారు. ఎస్.ఎస్ కాలువ పనులు పూర్తికాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కృష్ణపట్నం-ఓబుళాపురం రైల్వే పనుల్లో కోట్ల రూపాయలు డిమాండ్ చేసినట్లు సంబంధిత అధికారులు బహిరంగంగానే చెప్పారన్నారు. ప్రతి పనికి పర్సంటేజీ తీసుకుంటూ అభివృద్ధి గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో వెంకటగిరి నియోజకవర్గంలో వైకాపా జెండాను ఎగురవేస్తానన్నారు. జడ్పీ ఉపఛైర్మన్ శిరీష, జడ్పీటీసీ సభ్యులు అనిల్, రాములమ్మ, శకుంతల, ఢిల్లీబాబు, చిట్టేటి హరికృష్ణ, వెంకటేశ్వరరావు, గిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక


జాతీయ పోటీలకు ఎంపికైన సుస్మిత

రాపూరు, న్యూస్‌టుడే : రాపూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదివే సుస్మిత అనే బాలిక రాష్ట్రస్థాయిలో జరిగిన లగోరి పోటీల్లో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. దీంతో ఈ నెల 5, 6, 7 తేదీల్లో కర్నాటక రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననుంది. అలాగే ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థులు వెంకటగిరి నియోజకవర్గ స్థాయిలో జరిగిన గ్రిగ్స్ పోటీల్లోనూ సత్తా చాటారు. వాలీబాల్, సాఫ్ట్‌బాల్, షటిల్‌బ్యాడ్మింటన్‌లోనూ ప్రథమ స్థానం సాధించి పతకాలను కైవసం చేసుకున్నారు. అంతేకాదు రాపూరు ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకే ఓవరాల్ ఛాంపియన్‌షిప్ దక్కడం విశేషం. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక ఇతర ఉపాధ్యాయులు అభినందించారు. వెంకటగిరిలో జరిగిన గ్రిగ్స్ పోటీల్లో రాపూరు గుడ్‌షెప్పర్డ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ఇందులో సుమయ అనే విద్యార్థికి ఓవరాల్ ఛాంపియన్‌షిప్ దక్కగా షాట్‌పుట్, 100 మీటర్ల పరుగుపందెంలో జహీర్‌ఖాన్‌కి ద్వితీయ స్థానం దక్కింది. సీనియర్ విభాగం ట్రిపుల్ జంప్‌లో రాకేష్, ఎస్‌డీ రమీజ్ అహ్మద్ లాంగ్‌జంప్‌లో బహుమతులు అందుకున్నారు. సీనియర్ బాలుర విభాగంలో ఖోఖో, కబడ్డీ పోటీల్లో పాఠశాలకు ఛాంపియన్ షిప్ దక్కింది. విజేతలను ప్రిన్సిపల్ రాజారత్నం, పాఠశాల ఉపాధ్యాయులు కలిసి అభినందించారు.


పతకాలు సాధించిన రాపూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు

సమగ్ర నివేదిక ఇవ్వండి


పరిశ్రమ ప్రతినిధులతో మాట్లాడుతున్న భాజపా నేత

రావిగుంటపల్లి(రాపూరు), న్యూస్‌టుడే : రాపూరు మండలం రావిగుంటపల్లి, వీరాయపాళెం మధ్యలో ఏర్పాటు చేయనున్న కోస్టల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పరిశ్రమ ఏర్పాటుపై సమగ్ర నివేదిక ఇవ్వాలని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆంజనేయరెడ్డి అన్నారు. లేదంటే 10 వేలమందితో ఆందోళన చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఆయన స్థానికులతో కలిసి బుధవారం పరిశ్రమ పనుల వద్ద నిరసన వ్యక్తం చేశారు. పరిశ్రమ ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని పరిశ్రమ ప్రతినిధులు తమ వాదన వినిపించారు. పరిశ్రమ ద్వారా ఎలాంటి ఉత్పత్తులు తయారుచేస్తారో నివేదిక ఇవ్వాలని ఆంజనేయరెడ్డి కోరారు. ప్రజలకు ఇబ్బంది కలిగించని విధంగా పరిశ్రమ ఏర్పాటు చేస్తే తమకెలాంటి అభ్యంతరం ఉండదని ఆయన తెలిపారు. వెంకటగిరి సీఐ శ్రీనివాసరావు నేతృత్వంలో రాపూరు, డక్కిలి ఎస్‌ఐలు లక్ష్మణరావు, మరిడినాయుడు వారి సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని రెండు వర్గాలకు సర్ది చెప్పారు. పరిశ్రమ యజమానులు లేరు కనుక నిరసన కార్యక్రమాల్ని ఆపేయాలని సీఐ అన్నారు. దీంతో సమస్య సద్దుమణిగింది. తొలుత రావిగుంటపల్లిలో ఆంజనేయరెడ్డి జనసేన కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. అనంతరం పరిశ్రమ ఏర్పాటు చేస్తున్న స్థలం వద్దకెళ్లి వివరాలు సేకరించారు. రావిగుంటపల్లి వద్ద పరిశ్రమ ఏర్పాటు చేస్తే కాలుష్యం పెరిగి ప్రజలు ప్రాణాంతక వ్యాధుల పాలయ్యే ప్రమాదముందని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మిడతల రమేష్, రాపూరు మండల అధ్యక్షుడు గాలి అంకబాబు కలిసి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే రావిగుంటపల్లి, వీరాయపాళెం చుట్టూ ఉన్న కంకరమిల్లులతో ఇక్కడి ప్రజలు తరచూ అనారోగ్యం పాలవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ పరిశ్రమ కూడా ఏర్పాటైతే కాలుష్యం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. కాలుష్యం దృష్ట్యా ఈ పరిశ్రమను గ్రామాలకు దూరంగా తరలించాలని కోరుతూ సీఎం పేషీలో ఫిర్యాదు చేస్తామన్నారు.



వెంకటగిరి
త్రిభువని : ఎంసీఏ
జ్యోతిమహల్ : 2 కంట్రీస్

రాపూరు
శ్రీనివాస : ఎంసీఏ
వెంకటేశ్వర : హలో

వెంకటగిరి

ఉచిత వైద్యశిబిరం

పులిగిలపాడు(రాపూరు), న్యూస్‌టుడే : రాపూరు మండలం పులిగిలపాడు కరుణామయి ఆసుపత్రిలో 2వ రోజైన బుధవారం ఉచిత వైద్య శిబిరం కొనసాగింది. వ్యాధిగ్రస్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యసూత్రాలు, ఆహారపు అలవాట్లను రోగులకు వివరించారు. రక్తదాన శిబిరం నిర్వహించారు.

పట్టణంలో పద్మవ్యూహం!

- ☛ పాతబస్టాండ్‌లో స్తంభిస్తున్న ట్రాఫిక్
- ☛ ఎదురెదురు వాహనాలతో అవస్థలు
- ☛ వ్యాపారులు గగ్గోలు

న్యూస్‌టుడే, వెంకటగిరి

వెంకటగిరి పట్టణంలో తిరుపతి, శ్రీకాళహస్తి, నాయుడుపేట మార్గాల నుంచి వచ్చే బస్సులు రాపూరు, నెల్లూరు, గూడూరు, విజయవాడ, శ్రీశైలం, చెన్నై వెళ్లే బస్సులన్నీ ఈ మార్గం గుండా వచ్చి పాతబస్టాండ్‌లో ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్లేవి. తాజాగా పోలీసుల సూచనలతో బస్సులన్నీ తూర్పువీధిలోకి వచ్చి ఇక్కడ ప్రయాణికులను ఎక్కించుకుని వెళుతున్నాయి. దీంతో ప్రధాన మార్గంలోకి బస్సులు రాకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. కొత్త వంతెన మీదుగా బస్సులన్నీ తూర్పువీధిలో నుంచి పాత బస్టాండ్‌కు చేరుకుని అక్కడ ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. తూర్పువీధిలో బస్సుల రాకపోకలు సాగడంతో స్థానికంగా రద్దీ పెరిగింది. తిరుపతి, శ్రీకాళహస్తి, నాయుడుపేట నుంచి వచ్చిన బస్సులన్నీ తూర్పువీధి మీదుగా పాతబస్టాండ్‌కు చేరుకుంటున్నాయి. ఇక్కడ బస్సులను వెనక్కు తిప్పి తిరిగి ఆయా మార్గాలగుండా వెళ్లేందుకు డ్రైవర్లు, కండక్టర్లు నానా అగచాట్లు పడుతున్నారు. ఇక్కడ రోడ్డుపైనే ఆటోలు ఉండడంతో బస్సులు మలుపు తిరిగేందుకు పడే అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఇటీవల బస్సు వెనక్కు వచ్చే క్రమంలో రెండు ఆటోలను ఢీకొంది. తమిళనాడుకు చెందినవారి కారును ఓ బస్సు ఢీకొనడంతో అది దెబ్బతింది. దీంతో కారు యజమాని రూ. 20 వేలు డిమాండు చేశారు. అతనికి నచ్చజెప్పి పంపారు. నిత్యం ఇదే పరిస్థితి నెలకొంటుంది. నెల్లూరు, రాపూరు నుంచి వచ్చే బస్సులు, తిరుపతి నుంచి వచ్చే బస్సులు పాతబస్టాండ్ ప్రాంతంలో ఎదురెదురుగా రావడంతో చాలా సమస్య ఏర్పడుతుంది. పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా పోలీసులు చర్యలు చేపట్టారు. అదేవిధంగా ఆటోలపైనా చర్యలు చేపడితే సమస్య ఈ స్థాయిలో ఉండదని ఆర్టీసీ అధికారులు పేర్కొంటున్నారు.



తూర్పువీధిలో ఎదురెదురుగా బస్సులు రావడంతో అవస్థలు

వెంకటగిరి పట్టణంలోకి ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. పాత వంతెన పై నుంచి కాశీపేట, రాజావీధి, ఉత్తరపు వీధి మీదుగా పాత బస్టాండ్‌కు ఆర్టీసీ బస్సులు వచ్చేవి. 15 రోజుల కిందట స్థానిక పోలీసులు ఆర్టీసీ బస్సులను ప్రధాన మార్గాల మీదుగా వెళ్లకుండా అడ్డుకోవడంతో సమస్య మొదలైంది.



తూర్పువీధిలో నడిరోడ్డుపై నిలిపిన ఆటోలు

ప్రయాణికుల అవస్థలు

వెంకటగిరి చీరలకు ప్రసిద్ధి. నిత్యం దూర ప్రాంతాల నుంచి అనేక మంది మహిళలు చీరలు కొనుగోలు చేసేందుకు వస్తుంటారు. బస్సులన్నీ పట్టణంలోకి రాకుండా పాలకేంద్రం మీదుగా తూర్పువీధిలోకి రావడంతో వారు నానా అవస్థలు పడుతున్నారు. చీరలు కొనుగోలు చేసిన వారు పాతబస్టాండ్‌కు రావాలంటే ఆటోవాలాకు అదనంగా మరో 30 సమర్పించుకోవాల్సి వస్తుంది. దీంతో పాటు వెంకటగిరి నుంచి పలువురు రోగులు, డయాలసిస్ రోగులు నిత్యం తిరుపతికి వెళ్లి వైద్యసేవలు పొంది వస్తుంటారు. ఇప్పుడు బస్సులన్నీ పట్టణంలోకి రాకపోవడంతో ఉపాధ్యాయనగర్, రాణిపేట, మల్లమ్మగుడి వీధి, కాశీపేటకు చెందిన పలువురు రోగులు, ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. పాతబస్టాండ్‌లో దిగి అక్కడి నుంచి ఆటోలో తమ గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.



పాతబస్టాండ్ వద్ద మలుపు తిరిగే క్రమంలో అవస్థలు

ఇలా చేస్తే..

పట్టణంలోని వచ్చే ఆర్టీసీ బస్సులు నిలిపేందుకు నిర్దేశిత ప్రాంతాలను ఏర్పాటు చేయాలి. పెరుగుతున్న ట్రాఫిక్‌కు అనుగుణంగా పోలీసులు చర్యలు చేపట్టాలి. కాశీపేటకు వచ్చే ముందు బస్సును నిలపాలి. రాజావీధిలోని ఆర్వీఎం ఉన్నత పాఠశాల ఎదురుగా, రాజాల నివాసం దాటిన తరువాత బస్సును నిలపాలి. ఇక్కడే ప్రయాణికులు వేచి ఉండి బస్సులు ఎక్కేలా చర్యలు తీసుకోవచ్చు.

- బస్సులు నిలిపే ప్రాంతంలో బోర్డులు ఏర్పాటు చేయాలి. ముందస్తుగా ప్రచారం చేపడితే ప్రజలు సులువుగా తెలుసుకునే వీలు ఉంది. పోలేరమ్మ ఆర్చి వద్ద బస్సులు నిలపడం వల్ల ట్రాఫిక్ నిలిచిపోతుంది. ఇక్కడ బస్సులు నిలపకుండా చర్యలు చేపట్టాలి. డ్రైవర్లకు తగు సూచనలు చేయాలి.
- ఉత్తరపు వీధిలో రోడ్డుకు రెండువైపులా తోపుడు బండ్లపై పండ్ల వ్యాపారం చేసుకుంటారు. వీరు నిర్దేశిత ప్రాంతంలో ఉండి విక్రయాలు చేసుకునేలా చూడాలి. రోడ్డుపై అడ్డదిడ్డంగా బండ్లు పెట్టకుండా తగు చర్యలు తీసుకోవాలి. ఇక్కడ వ్యాపారులు ముందుకు రావడం వల్ల ట్రాఫిక్ నిలిచిపోతుంది. వారిని వారి హద్దులో ఉండేలా చూస్తే ట్రాఫిక్ సమస్య తీరుతుంది.
- బజారువీధి, పాతకోట నుంచి వచ్చేవారి కోసం ఆటో డ్రైవర్లు రోడ్డుకడ్డంగా తమ ఆటోలను నిలిపేస్తున్నారు. దీనివల్ల తరచూ ట్రాఫిక్ స్తంభిస్తుంది. వీరు ఇక్కడ ఆటోలు నిలపకుండా చర్యలు తీసుకోవాలి. మరోవైపు పట్టణ పరిధిలో చాలా వరకు లైసెన్సులు లేకుండా ఆటోలు ఇష్టానుసారంగా నడపడమే కాకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదు. వీరిపై పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

పాతబస్టాండ్‌లో ఇబ్బందిగా ఉంది :



భారతి, ఆర్టీసీ కండక్టర్

గతంలో వలె బస్సులను రాజావీధి మీదుగా అనుమతించాలి. పాత బస్టాండ్ ప్రాంతంలో బస్సులను వెనక్కు తిప్పాలంటే నానా ఆగచాట్లు పడాల్సి వస్తుంది. నడిరోడ్డుపై ఆటోలు నిలిపేయడంతో బస్సులు ముందుకు కదల్లేని పరిస్థితి. అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలి.

నిత్యం ముగ్గురు పనిచేయాలి :



ప్రసాద్, ఆర్టీసీ డ్రైవర్

పాతబస్టాండ్ ప్రాంతంలో బస్సులకు ఇబ్బంది లేకుండా చూసేందుకు నిత్యం ముగ్గురు డ్రైవర్లు విధులు నిర్వహించాల్సి వస్తోంది. బస్సులు వెనక్కు వెళ్లాలంటే నరక యాతనగా ఉంది. రోడ్డుపైనే ఆటోలు నిలిపేస్తున్నారు. గతంలో వలే బస్సులను పట్టణంలోకి అనుమతించాలి. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలి.

నరసనాయుడుపల్లిలో ఘర్షణ

డక్కిలి(బాలాయపల్లి), న్యూస్‌టుడే : డక్కిలి మండలం నరసనాయుడుపల్లిలో బుధవారం చోటు చేసుకున్న వివాదంలో ఓ వర్గంలోని ఇద్దరికి రక్తగాయాలయ్యాయి. ప్రత్యర్థివర్గంలోనూ మరో ఇద్దరు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై మరిడినాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నరసనాయుడుపల్లిలో అనధికార వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లను తొలగించాలని కోరుతూ సమీపంలోని వెంపటవారిపల్లికి చెందిన వ్యక్తి ఉన్నతాధికారులకు చేసిన ఫిర్యాదు మేరకు స్థానిక డిస్కం అధికారులు వ్యవసాయ పొలాలకు చేరుకుని వాటిని తొలగించారు. ఈ అంశం వివాదాస్పదమై గొడవలకు పాల్పడ్డారు. ఈ ఘటనలో వెంపటివారిపల్లికి చెందిన సుభాష్ చంద్రబోస్, పి.శ్రీనివాసులుకు రక్తగాయాలవడంతో ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందించారు. గాయపడిన వీరు తమను చాట్ల వెంకటసుబ్బయ్య మరో 9 మంది కలిసి దాడి చేసి గాయపరిచినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రత్యర్థి వర్గీయులైన లక్ష్మమ్మ, రత్నమ్మ కూడా గాయపరిచినట్లు మరో ఫిర్యాదులో వివరించారు.

కమ్మపల్లిలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

వెంబులూరు(డక్కిలి-బాలాయపల్లి), న్యూస్‌టుడే : వెంబులూరు పంచాయతీ కమ్మపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం మహిళా దినోత్సవ సభను నిర్వహించారు. సావిత్రిబాయి పూలేజయంతిని పురస్కరించుకుని నిర్వహించిన తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

విద్యార్థులకు చేయూత

నిడిగల్లు(బాలాయపల్లి), న్యూస్‌టుడే : నిడిగల్లు ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు నమూనా ప్రశ్నపత్రాల పుస్తకాలను ఈ పాఠశాలలో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయురాలు కచ్చి సుబ్బులక్ష్మమ్మ దాతృత్వంతో అందించారు. యూటీఎఫ్ రూపొందించిన ఈ పుస్తకం ధర రూ. 20. సామాన్య శాస్త్రం ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వర్తించి గత ఏడాది పదవీ విరమణ చేసిన ఆమె విద్యార్థులకు చేయూతగా వీటిని బుధవారం పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు మోహన్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆటలపోటీలు

సైదాపురం, న్యూస్‌టుడే : మండలంలోని కోమటిగుంట పాఠశాలలో బుధవారం విద్యార్థులకు ఆటలపోటీల్ని నిర్వహించారు. విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాల్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంచలయ్య తెలిపారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు దాతల సహకారంతో బహుమతుల్ని అందించారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్ కవిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కాలేజిమిట్టలో సేవా శిబిరం

వెంకటగిరి, న్యూస్‌టుడే : వెంకటగిరి పట్టణం కాలేజిమిట్టలో బుధవారం జాతీయ సేవా పథకంలో భాగంగా ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అధికారి జానకిరాం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవరుచుకోవాలన్నారు. అధ్యాపకులు శేషు, పాఠశాల ప్రధానోపాధ్యాయిని శైలజ, ఉపాధ్యాయిని రమాదేవి పాల్గొన్నారు. పట్టణంలోని బడిమల పార్వతి మహిళా జూనియర్ కళాశాలలో కూడా ప్రత్యేక శిబిరం నిర్వహించారు. విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు మహిళా అధ్యాపకులకు సన్మానం చేశారు. కళాశాల ప్రధానాచార్యులు గౌస్ పాల్గొన్నారు.

ఘనంగా సన్మానం

రాపూరు, న్యూస్‌టుడే : రాపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం జ్యోతిరావ్ పూలే సతీమణి సావిత్రిబాయ్ పూలే జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బాలికల ఉన్నత పాఠశాలలో విజయకుమారి, విజయమ్మ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూప, మంజులవాణి, కదమ్మలను ఘనంగా సత్కరించారు.

రాపూరులో స్వచ్ఛభారత్

రాపూరు, న్యూస్‌టుడే : రాపూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకొని కళాశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల్లోని ముళ్లమొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రపరిచారు. విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై ఎన్ఎస్ఎస్ అధికారి సుధాకర్ అవగాహన కల్పించారు.



కళాశాల పరిసరాల్ని శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

మంద కృష్ణ మాదిగ అరెస్టు దారుణం

వెంకటగిరి, న్యూస్‌టుడే : గాంధీ మార్గంలో శాంతియుతంగా మంద కృష్ణ మాదిగ ఉపవాస దీక్ష చేస్తుంటే అక్రమంగా అరెస్టు చేయడం దారుణమైన చర్య అన్ని ఎమ్మార్పీఎస్ నేత వెంకటేష్ అన్నారు. బుధవారం క్రాస్‌రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపేలా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చొరవ తీసుకోవాలన్నారు.

చంద్రన్న సరకుల పంపిణీ

సీతారామపురం, న్యూస్‌టుడే : సీతారామపురం పంచాయతీ నారాయణ ప్పపేట చౌకదుకాణం వద్ద చంద్రన్న సంక్రాంతి సరకులను సీతారామపురం-2 ఎంపీటీసీ సభ్యురాలు సింగాల చిన్నాగమ్మ చేతులమీదుగా బుధవారం పంపిణీ చేశారు. చౌకదుకాణ డీలర్ బాలసుబ్బయ్య, తెదేపా నాయకులు సింగాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి

దుర్భాషలాడారని ఫిర్యాదు

సీతారామపురం, న్యూస్‌టుడే : సీతారామపురం రాజుగారివీధికి చెందిన ఒకరు ఇంటి వద్దకు వచ్చి తనను దుర్భాషలాడారని ఆదేకాలనీకి చెందిన ఓ మహిళ బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తరచూ ఇంటి వద్దకు వచ్చి దుర్భాషలాడుతున్నారని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివరాకేష్ తెలిపారు.

సమస్యలపై అధికారులు, నాయకుల నిలదీత

నందిపాడు(దుత్తలూరు), న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న జన్మభూమి- మా ఊరు కార్యక్రమం మండలంలోని నందిపాడులో బుధవారం రసాభాసాగా మారింది. ప్రజల సమస్యలు పరిష్కరించేలేని ఈ



ప్రత్యేక వేషధారణల్లో విద్యార్థులు

గ్రామసభలు ఎందుకంటూ నాయకులు, కార్యక్రమానికి హాజరైన అధికారులను గ్రామస్థులు నిలదీశారు. నందిపాడు ప్రాథమిక పాఠశాలలో బుధవారం సర్పంచి మండ్ల శ్రీనివాసులు అధ్యక్షతన జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కొద్దిసేపు సజావుగా సాగిన గ్రామసభ తరువాత గందరగోళంగా మారింది. అధికారులు వివిధ సంక్షేమ పథకాల గురించి వివరిస్తుండగానే గ్రామస్థులు అడ్డు తగిలారు. గత నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమంలో ఇచ్చిన సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపారో తెలపాలని గ్రామస్థులు పట్టుపట్టారు. అర్హులైన వారికి పింఛన్లు, రేషన్‌కార్డులు, మరుగుదొడ్ల బిల్లులు, పక్కాగృహాలు ఎందుకు మంజూరు చేయటంలేదని నిలదీశారు. గత మూడేళ్లుగా కార్యాలయాల చుట్టూ, గ్రామసభల చుట్టూ ప్రదక్షిణలు చేసినా సమస్యలు పరిష్కారం కావటంలేదని దుయ్యపట్టారు. సుమారు గంటసేపు గ్రామస్థులు అధికారులను చుట్టుముట్టి తమ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి మాట్లాడుతూ తెదేపా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా న్యాయం జరుగుతుందని, త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. అనంతరం గ్రామసభలో చిన్నారులు వేసిన వేషధారణలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం గ్రామస్థులకు చంద్రన్న సంక్రాంతి సరకులు, రేషన్‌కార్డులు, పింఛను పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రోజ్ మాండ్, ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్రబాబు, మండల కన్వీనర్ ఉండేల గురవారెడ్డి, ఎంపీడీవో నరసింహారావు, వ్యవసాయాధికారి చెన్నారెడ్డి, ఎంఈవో అల్లాబక్షు, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ అందటంలేదని ఎమ్మెల్యేకి ఫిర్యాదు

ఉదయగిరి, న్యూస్‌టుడే : మూడు నెలలుగా తమకు



ఉదయగిరి : ఎమ్మెల్యేకి రేషన్ అందలేదని ఫిర్యాదుచేస్తున్న గ్రామస్థులు

రేషన్ చౌకదుకాణం ద్వారా రేషన్ అందటంలేదని మండలంలోని జి.చెరువుపల్లిలో బుధవారం జరిగిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో స్థానికులు ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో 22వ చౌకదుకాణం పరిధిలో సుమారు 150 మందికిపైగా కార్డుదారులుండగా మూడు నెలలుగా రేషన్ అందక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఎమ్మెల్యే వెంటనే అక్కడే ఉన్న తహశీల్దారు వెంకటసునీల్‌తో మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. ఫోన్‌లో జిల్లా అధికారులతో మాట్లాడారు. అనంతరం కొందరు డీలరు ప్రవర్తనతీరు సరిగాలేదంటూ ఎస్సీల పట్ల చులకనగా మాట్లాడుతున్నారని ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు.

గోపనపాలెం(జలదంకి) : గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు మండల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో సుబ్రమణ్యం పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని గోపనపాలెం గ్రామంలో సర్పంచి చెరుకూరు రామయ్య అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండల పరిధిలోని పలుశాఖల అధికారుల నుంచి గ్రామాల అభివృద్ధిపై నివేదికలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నోడల్ అధికారి వి.రాముడు, మండల ప్రత్యేకాధికారి డి.సుదీర్‌బాబు, ఎంపీడీవో రవీంద్ర, మండల అధికారులు ఎంపీటీసీ సభ్యులు పి.మాల్యాద్రి, జన్మభూమి కమిటీ సభ్యులు ఎం.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యా.. సాగునీరివ్వండి

ఎల్ఆర్ అగ్రహారం(జలదంకి) : సాగు చేసిన పంట పొలాలకు సాగునీరు ఇచ్చి పంటలను కాపాడాలంటు మండల తహసీల్దారు రాంప్రసాద్ ముందు గ్రామ రైతులు ఆందోళన వ్యక్తంచేశారు. బుధవారం మండల పరిధిలోని ఎల్ఆర్ అగ్రహారంలో సర్పంచి లెక్కల సుజాత అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ముందుగా అధికారులు గ్రామస్థులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రాష్ట్రాభివృద్ధిపై గ్రామస్థులకు వివరించారు. పలువురు రైతులు తాము అధికారులు పాలకుల మాటలు విని పంటలు సాగు చేశామని ప్రస్తుతం సాగు చేసిన పంటలు సాగు నీరు లేక ఎండిపోతున్నాయని వెంటనే సాగునీరు ఇచ్చి ఆదుకోవాలని సంబంధిత అధికారులను కార్యక్రమానికి పిలిపించి మాకు సాగునీరు సరఫరా చేయాలంటూ ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దారు వినతులు స్వీకరించి నూతనంగా మంజూరైన రేషన్‌కార్డులు, జాబ్‌కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కోటేశ్వరరావు, మండల తెదేపా అధ్యక్షులు పి.భాస్కర్‌రెడ్డి, ఏపీవో చెంచయ్య, తెదేపా నాయకులు రాయిపాటి మోహన్‌రావు, కె.రామారావు పాల్గొన్నారు.

పోలవరం పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలం : ఎమ్మెల్యే

టి.చెన్నంపల్లె, జడదేవి (వరికుంటపాడు) : నిర్మాణంలో ఉన్న పోలవరం ప్రాజక్టు పూర్తి అయితే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని ఉదయగిరి శాసన సభ్యులు బొల్లినేని వెంకటరామారావు పేర్కొన్నారు. వరికుంటపాడు మండలం తూర్పుచెన్నంపల్లెలో ఎంపీడీవో తోట గోపినాథ్, తహసీల్దారు గొల్లపల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జన్మభూమి - మాఊరు గ్రామసభలు బుధవారం జరిగాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం రూ. 16 వేల కోట్ల లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికి సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి పథకాలను చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే సాధ్యమైందన్నారు. కనియంపాడుకు తారురోడ్లు సౌకర్యం కల్పించేందుకు రూ. 7.5 కోట్లు, గండిపాలెం జడదేవి రోడ్లకు రూ. 2 కోట్లు మంజూరు అయిందన్నారు. ఫ్లోరైడ్ గ్రామాల్లో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు జిల్లాకు 115 మంజూరు కాగా, వాటిలో ఉదయగిరి నియోజకవర్గానికి 75 ఆర్వో ప్లాంట్లు మంజూరు అయ్యాయన్నారు. డిసెంబరు నాటికి పెద్దిరెడ్డిపల్లె ప్రాజక్టు పూర్తి అవుతుందని అప్పుడు నియోజకవర్గంలోని మూడు మండలాలు తాగు, సాగునీటి సమస్యలు లేకపోవడంతోపాటు సస్యశ్యామలం అవుతాయన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. రైతులకు రుణమాఫీ బాండ్లు, చంద్రన్న సంక్రాంతి సరకులు, దీపం పథకం క్రింద గ్యాస్‌పొయ్యిలు ఆయన పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, తెదేపా మండల కన్వీనర్ యర్రా చినబ్రహ్మయ్య, మాజీ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ చంద్రా మధుసూదన్‌రావు, సర్పంచులు గడుపూడి సౌభాగ్యమ్మ, ఈర్ల సరస్వతి, ఏఎంసీ డైరెక్టర్లు లోకసాని రవికుమార్, ముజ్జే లక్ష్మీనారాయణ, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కాకి ప్రసాదు, తెలుగు యువత అధ్యక్షుడు పోలబోయిన శ్రీకాంత్‌యాదవ్, పీఏసీఎస్ అధ్యక్షుడు పావులూరి రవీంద్రబాబు, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు బొల్లినేని వెంకటరామారావు, సీనియర్ నాయకులు చంద్రా వెంకయ్య, చంద్రా ఉమామహేశ్వరరావు, కాకొల్లు వెంకటరత్నం, మండల ప్రత్యేక అధికారి సత్యవాణి, ఎంఈవో షేక్ షావుద్దీన్ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



రుణమాఫీ బాండ్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొల్లినేని((

తూర్పుఎర్రబల్లి, వెలిగండ్ల(కొండాపురం), న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న రేషన్, పింఛన్లు అందిస్తున్నామని మండల ప్రత్యేకాధికారి కె.వి రమణరావు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తూర్పుఎర్రబల్లి, వెలిగండ్ల పంచాయతీల్లో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగాయి. తూర్పుఎర్రబల్లిలలో ఎంపీడీవో జి. పిచ్చిబాబు బృందం, వెలిగండ్లలో తహసీల్దారు డి. ప్రమీల బృందాలు గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలో తూర్పుఎర్రబల్లిలో ర్యాలీ నిర్వహించారు. వెలిగండ్ల గ్రామంలో సర్పంచి అరవ వరమ్మ గ్రామసభకు గైర్హాజరవడంతో సర్వత్రా విమర్శలు తలెత్తాయి. ఎంపీడీవో పిచ్చిబాబు, ఎంఈవో కె. రవికుమార్, జడ్పీటీసీ దామా మహేశ్వరరావు, ఎంపీపీ కంచుపాటి నాగేశ్వరమ్మ, సర్పంచి పంటా లక్ష్మీదేవి, ఎంపీటీసీ రసూల్, ఎండీసీసీ డైరెక్టర్ యారవ కృష్ణయ్య, తెదేపా నాయకులు దగడ మాలకొండారెడ్డి, పోలినేని చంద్రబాబు, పోలినేని రమేష్, అరిగల వెంకటేశ్వర్లు, గుంటుపల్లి సుధాకర్, మేడం నరసింహారెడ్డి పాల్గొన్నారు.

చిన్నాగంపల్లి(సీతారామపురం) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి ఇస్మాయిల్‌బాషా సూచించారు. మండలంలోని చిన్నాగంపల్లిలో



సీతారామపురం : మాట్లాడుతున్న ఇస్మాయిల్‌బాషా

సర్పంచి మాలకొండయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పేదప్రజలకోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. ఎంపీడీవో కిరణ్‌కుమార్, తహసీల్దారు కోటేశ్వరరావు, ఏవో వెంకటసుబ్బయ్య, ఎంఈవో మస్తాన్‌వలీ, ఏపీఏవో వైనారూతు, ఈవోపీఆర్డీ రంగారెడ్డి పలు శాఖల అధికారులు, ఎంపీటీపీ సభ్యుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

వింజమూరు : ప్రజల సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఆర్. పద్మ అన్నారు. మండలంలోని జనార్ధనపురం, కాటేపల్లిలలో బుధవారం 5వ విడత జన్మభూమి కార్యక్రమాన్ని గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో వ్యవసాయాధికారి ఐ. సుబ్రహ్మణ్యం ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఎంఈఓ మాలకొండరావు జన్మభూమి ప్రతిజ్ఞ చదివి అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులచే ప్రతిజ్ఞ చేయించారు. పశువైద్యులు కె. కోటేశ్వరరావు పశు వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ ఎం. మహాలక్ష్మీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఎన్. మస్తానయ్య, సర్పంచ్ వి. వెంకటలక్ష్మమ్మ, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో ఆర్. పద్మ

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం

కలిగిరి : గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని కలిగిరి ఎంపీపీ ఎం.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని రావులకొల్లు, లక్ష్మీపురం, వీర్నకొల్లు గ్రామాల్లో బుధవారం సర్పంచుల ఆధ్వర్యాన జరిగిన ఐదోవిడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించారు. అధికారులు శాఖల వారీగా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండల ప్రత్యేకాధికారి సాయిరాం నాయుడు, సర్పంచులు నాగమణి, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు తదితరులతో పాటు ఎంపీటీసీ సభ్యులు, తెదేపా కన్వీనర్ బి. నరసింహులునాయుడు, నాయకులు ఎస్.కలిగిరయ్య, కట్టా వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, అక్కపనాయుడు, వెంగపనాయుడు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

రావులకొల్లు ప్రజలకు హామీ

మండలంలోని రావులకొల్లులో బుధవారం జరగాల్సిన జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించేందుకు స్థానిక ప్రజలు సిద్ధం అయ్యారు. వన్‌బీ, అడంగల్‌లలోని తప్పులను తాము కార్యాలయాల చుట్టూ తిరిగి సవరణలు చేసుకున్నప్పటికీ తిరిగి యథావిధిగా ఆన్‌లైన్‌లో వివరాలు మారిపోతున్నాయన్నారు. మ్యుటేషన్లకోసం సిబ్బంది సొమ్ము వసూలు చేస్తున్నారన్నారు. రెవెన్యూ తీరుకు నిరసనగా తాము జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు రావులకొల్లు ప్రజలు అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ విషయం వెంటనే ఎమ్మెల్యే బొల్లినేని రామారావు దృష్టికి తెదేపా మండల కన్వీనర్ బాసిం నరసింహులునాయుడు తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి పరిష్కారానికి హామీ ఇచ్చారు. దీంతో రావులకొల్లులో జన్మభూమి సభ జరిపేందుకు స్థానికులు అంగీకరించారు.

జి.చెరువుపల్లి, కొండాయపాళెం(ఉదయగిరి) : తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నరేళ్లలో నియోజకవర్గంలో రూ. 1500 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు అన్నారు. మండలంలోని జి.చెరువుపల్లి, కొండాయపాళెం పంచాయతీ గంగిరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం జన్మభూమి- మాఊరు గ్రామసభలను నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచులు కె.శ్రీనివాసులు, జి.ఓబుల్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి నారాయణ, ఏఎంసీ ఛైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, తహశీల్దారు వెంకటసునీల్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఫణిపవన్‌కుమార్, తెదేపా మండల కన్వీనరు డి.వెంకటస్వామి, ఏఎంసీ డైరెక్టరు శ్రీనివాసరాజు, ఐకేపీ ఏపీఎం కాంతారావు, తెదేపా నాయకులు బయ్యన్న, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



ఉదయగిరి
సికిందర్ : ఎంసీఏ
వింజమూరు
లక్ష్మీప్రియ - హలో
సూర్య : ఒక్క క్షణం
దేవతమహల్ : ఎంసీఏ

ఉదయగిరి

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

సీతారామపురం, న్యూస్‌టుడే : స్టేషన్‌లో రికార్డులన్నింటిని ఎప్పటికప్పుడు తాజాపరచుకుని, సక్రమంగా నిర్వహించాలని కావలి డీఎస్పీ కె.రఘు సూచించారు. సీతారామపురం పోలీసుస్టేషన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేసి దస్త్రాలు పరిశీలించారు. కేసులు పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలన్నారు. ట్రాఫిక్‌సమస్య లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్సై శివరాకేష్ తదితరులు ఉన్నారు.

తొలకరి చినుకులకు రైతన్నల్లో ఆశలు చిగురించాయి.. ఈ ఏడాదైన వరుణుడు కరుణిస్తాడని మండలంలో పొగాకు రైతన్న పంటల సాగుచేపట్టారు. కానీ ఎన్నోఆశలతో సాగుకు దిగిన రైతన్నకు మూడునాళ్లకే ఆవిరయ్యాయి..చినుకుపడక, పంటలు అనుకున్న మేరకు ఏపుగా పెరగకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారు..కష్టాలతోనే పొగాకు సాగు చేపడుతున్నారు. పండించిన పంటలకు సాధారణంగా పెట్టే పెట్టుబడి ఒక ఎత్తయితే.. అదనంగా పెడుతున్న ఖర్చులు మరొఎత్తయ్యాయి.. మండలంలో పొగాకు రైతు పడుతున్న అవస్థలపై 'న్యూస్‌టుడే' కథనం.


పొగాకు సాగుకు ఇంజిన్లతో నీటిని అందిస్తున్న దృశ్యం

వర్షపునీరు కరవాయే..

బోరునీరే దిక్కాయే

మండుతున్న డీజిల్ ధరలు..

ఆవిరవుతున్న రైతన్నల ఆశలు

కష్టాల నడుమ పొగాకు సాగు

న్యూస్‌టుడే, కొండాపురం

కొండాపురం మండలంలో అగ్రహారం, పార్లపల్లి, మర్రిగుంట, సత్యవోలు, కొమ్మి, పొట్టిపల్లి, తూర్పుపాలెం, రేణమాల, సాయిపేట తదితర గ్రామాల్లో సుమారు 1200 హెక్టార్లలో ఈ ఏడాది పొగాకు పంటను సాగుచేశారు. గత మూడు సంవత్సరాలుగా వర్షాభావాలతో రైతులు పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఎదురవుతూ వచ్చింది. ఈ యేడాది పడిన తొలకరి వర్షాలకు పంటలకు ఎలాంటి డోకా ఉండదని రైతులు పొగాకు సాగుకు సన్నద్ధమై సాగు ప్రారంభించారు. పొగాకు ఏపుగా పేరిగే సమయంలో వర్షాలు పడకపోవడంతో వర్షపునీటికి బదులు బోర్లనీరే దిక్కయింది. ఈ క్రమంలో సాధారణంగా పొగాకు సాగుకు ఎకరాకి సుమారు రూ. 70 నుంచి 80 వేల వరకు పెట్టుబడులు అవుతున్నాయి. కానీ వర్షాలు పడకపోవడంతో అదనంగా ఇంజిన్లు, పట్టల ఖర్చులు రైతులకు అదనపు భారం అవుతున్నాయి. నీటికోసం వాగుల వెంట వెదుకులాడుతున్నారు. కొందరు పొలాల్లోనే చేతిబోర్లు ఏర్పాటు చేసుకుని ఇంజిన్లతో నీటిని పంటలకు అందించుకుంటున్న వైనం కనిపిస్తుంది.


వాగుల్లో నీటిని ట్యాంకరుకు ఇంజిన్‌ను తీసుకుంటున్న దృశ్యం

అదనపు భారంతో రైతన్న కుదేలు

మండలంలో సుమారు 600 బ్యారెన్లు వరకు ఉన్నాయి. ప్రతి ఏటా 3,000 హెక్టార్ల పొగాకు సాగు చేసేవారు. కానీ ఈ ఏడాది 1,200 హెక్టార్లు మాత్రమే రైతులు పొగాకు సాగు చేశారు. ఈ పంటకూడా చేతికొచ్చే పరిస్థితి లేదు. వర్షాలు సక్రమంగా పడకపోవడంతో సాధారణ పెట్టుబడులు ఒక ఎత్తయితే ఒక ఎకరాకి అదనంగా రైతులు ఖర్చు చేస్తుంది మరో ఎత్తు. ట్రాక్టరు ట్యాంకర్ల ద్వారా నీటిని తీసుకునేందుకు రోజుకు ఒక ట్యాంకరుకు బాడుగ రూ. 500, కూలీలు నీటిని నింపేందుకు, పొలంలో విడిచేందుకు రూ. 500 తీసుకుంటున్నారు. ఈ క్రమంలో 20, 30 ఎకరాల్లో సాగుచేసిన రైతులు సాధారణ పెట్టుబడులతో పాటు ఈ అదనపు భారం తలకు పెనుభారమవుతున్నాయి. పంటల ఎదుగుదల సమయంలో ఒక్క చినుకుపడివుంటే ఈ ఖర్చులు తగ్గివుండేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


నారుమడులు ఎండిపోతున్న దృశ్యం

పంటలు ధర తగ్గకుండా చూడాలి

మద్దసాని మాలకొండయ్య, రైతు, అగ్రహారం



నేను 18 ఎకరాల్లో పంటల సాగు చేశా. ఎకరాకు రూ. 60 వేలకు పైగా పెట్టుబడి పెట్టా. ఈ యేడాది లాభం రాకపోగా నష్టాన్ని చవిచూసే అవకాశం ఉంది. అదనపు ఖర్చులే అధికమవుతున్నాయి. పెట్టుబడులకు, వచ్చే దిగుబడికి సరిపోయేట్లుంది. పంట ధర తగ్గకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే కోలుకోగలం.

రైతులకు రాయితీలో ఆయిల్ ఇంజిన్లు

ఎం. సుధారాణి, వ్యవసాయాధికారిణి

పంటల ఎదుగుదల సమయంలో వర్షాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతుంది. వాస్తవమే. రైతులకు రాయితీలో రెయిన్‌గన్‌లు, పైపులు రాయితీలో ఉన్నాయి. అవసరమైన వారికి ఆయిల్ ఇంజిన్లు రూ. 50 శాతం రాయితీలో ఇస్తున్నాం. ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలి.

నష్టపోయే పరిస్థితి ఉంది

గోగుల వెంకటేశ్వరులు, రైతు



నాకున్న పొలంతో పాటు అదనంగా పంటను తీసుకుని 25 ఎకరాల్లో పొగాకు సాగు చేశాను. ఈ ఏడాది సాధారణ పెట్టుబడుల కంటే అదనపు ఖర్చులు అధికమవుతున్నాయి. పంట దిగుబడి అంత ఆశాజనకంగా కనిపించడం లేదు. దిగుబడి సమయానికి ధరలు తగ్గకుండా సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకోవాలి. లేకుంటే రైతులు తీవ్రస్థాయిలో నష్టాన్ని చవిచూస్తారు.

నగదు అందక ఉపాధికూలీల అవస్థలు

జలదంకి, న్యూస్‌టుడే : గ్రామంలో జరిగిన ఉపాధిహామీ పనుల్లో కూలీగా పనిచేసి వచ్చిన నగదు తమ ఖాతాలో పడక ఖాతాలేని బ్యాంకులో జమ అయి ఉపాధి కూలీలు అవస్థలు పడుతున్న సంఘటన మండల పరిధిలోని గోపనపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. బాధితులు కామేపల్లి మనోహర్ మనోతేజ తదితరులు తెలిపిన వివరాల మేరకు ఇటీవల గ్రామంలో జరిగిన ఉపాధిహామీ పనుల్లో కూలీలుగా పనిచేశామన్నారు. తమకు వచ్చిన వేతనాలు తమ బ్యాంకు ఖాతాలో జమ చేయక తమకు ఖాతాలు లేని జిల్లాలో బ్రాంచి లేని బ్యాంకుల్లో జమ అయిందంటు చరవాణికి సందేశాలు వస్తున్నాయని గ్రామానికి చెందిన 30 మందికి పైగా కూలీలు తెలిపారు. పలు బ్యాంకుల్లో విచారించగా తమ నగదు జిల్లాలోనే లేని ఆంధ్ర ప్రగతి గ్రామీణ వికాస్ బ్యాంకులో, ఖాతా లేని కావలి పట్టణంలో ఉన్న పంజాబ్ నేషనల్ బ్యాంకులో జమ అవుతున్నాయని బాధితులు వాపోతున్నారు.


బాధితుడు కామేపల్లి మనోహర్

కృష్ణపట్నం పోర్టులో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు

సీతారామపురం, న్యూస్‌టుడే : కృష్ణపట్నం పోర్టులో నిరుద్యోగయువతకు ఉద్యోగావకాశాలు ఉన్నట్లు ఎంపీడీవో కిరణ్‌కుమార్ తెలిపారు. పదోతరగతి పాసైన లేక ఫెయిలైన 18నుంచి 30 ఏళ్లలోపు వారికి సెక్యూరిటీగార్డు, డ్రైవింగ్, వెల్డింగ్ రంగాల్లో 90రోజులపాటు శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగం కల్పించబడుతుందని తెలిపారు. ఆసక్తిగలవారు తెల్లరేషన్‌కార్డు, ఆధార్ మరియు ఓటరుకార్డు, చదువు ధ్రువపత్రాలు, కులధ్రువీకరణపత్రం, బ్యాంకుఖాతా, ఆరు పాస్‌పోర్టుసైజు ఫోటోలతో ముత్తుకూరు మండలం గోపాలపురం గ్రామంలోని క్రిష్ణపట్నం సెక్యూరిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

వాక్సర్ అసోసియేషన్ సమావేశం

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఉదయగిరిలో వాకర్స్ అసోసియేషన్ సమావేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వాకర్స్ అసోసియేషన్ జిల్లా గవర్నర్ నేతాజీ సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వాకింగ్ వల్ల కలిగే ప్రయోజనాలు, ఆరోగ్యరీత్యా వాకింగ్ ప్రాముఖ్యతను వివరించారు. స్థానిక ఏబీఎం ఆవరణలో వాకింగ్‌కు అనుకూలంగా మైదానాన్ని తయారుచేయటాన్ని స్థానిక వాకర్స్‌ను ఆయన అభినందించారు. ఉదయగిరి టౌన్ వాక్సర్ అసోసియేషన్ అధ్యక్షులుగా జాఫర్‌అహమ్మద్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ సమీవుల్లాను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, విశాంత్ర ఉద్యోగులు దస్తగిరిఅహ్మద్, రామిరెడ్డి, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఐదో విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం పరిసరాల పరిశుభ్రత, వైద్యం ఆరోగ్యంపట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుకుమార్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రత అన్నారు. అంటువ్యాధులపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అంటువ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండి సకాలంలో వైద్యం చేయించుకోవాలన్నారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ

వింజమూరు, న్యూస్‌టుడే : వింజమూరులోని కొత్తూరు చౌకధరల దుకాణంలో బుధవారం చంద్రన్న సంక్రాంతి సరకులు సొసైటీ అధ్యక్షుడు గొంగటి రఘునాథ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు కూడా పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఈ సరకుల సంచిని ప్రభుత్వ పంపిణీ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు యన్నం రామచం

చంద్రన్న బీమా ధ్రువపత్రం అందజేత

సీతారామపురం, న్యూస్‌టుడే : సీతారామపురం అరుంధతీవాడలో అనారోగ్యంతో మృతి చెందిన పిడతల సుధాకర్ కుటుంబసభ్యులకు చంద్రన్నబీమా రూ.1.95లక్షల ధ్రువపత్రాన్ని వెలుగు ఏపీఎం వైనా రూతు, సంఘమిత్ర అధ్యక్షురాలు శారద, బీమామిత్ర అంకమ్మల చేతుల మీదుగా తల్లి మరియమ్మకు బుధవారం అందజేశారు. అంతకుముందు సుధాకర్ ఇంటివద్ద అధికారులు సంతాపసభ నిర్వహించారు. రెండు, మూడురోజుల్లో నగదు బ్యాంకుఖాతాలో జమ అవుతాయని సూచించారు. ద్రారెడ్డి, గణపం సుదర్శనరెడ్డి, రాజారెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు ప్రశంసలు

గండిపాలెం(ఉదయగిరి), న్యూస్‌టుడే : వింజమూరులో జరిగిన గ్రిగ్ పోటీల్లో గండిపాళెం గురుకుల పాఠశాల విద్యార్థులు పలు విభాగాల్లో ప్రతిభచాటి విజేతలుగా నిలవడంతో బుధవారం స్థానిక పాఠశాలలో ప్రిన్సిపల్ డీసీ వెంగయ్య అభినందన సభను నిర్వహించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

విరువూరు (వరికుంటపాడు), న్యూస్‌టుడే : గండిపాలెం ఉన్నత పాఠశాలలో బుధవారం ఉపతపాలా కార్యాలయం పరిధిలో జరిగిన క్విజ్ పోటీల్లో వరికుంటపాడు మండలం విరువూరు ఉన్నతల పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచి రూ. 1500 నగదు బహుమతిని కైవసం చేసుకొన్నారు. విజేతగా నిలిచిన జి.హర్షవర్ధన్ టీమ్ సభ్యులను స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉప తపాలా కార్యాలయం పరిధిలోని 8 ఉన్నత పాఠశాల విద్యార్థులు పోటీలో పాల్గొనగా తమ పాఠశాల విద్యార్థులు ద్వితీయస్థానంలో నిలవడం ఎంతో శుభపరిణామమన్నారు.

ఎంఈవోను కలసిన యూటీఎఫ్ నాయకులు

వరికుంటపాడు, న్యూస్‌టుడే : వరికుంటపాడు విద్యా వనరుల కేంద్రంలో బుధవారం ఎంఈవో షేక్ షావుద్దీన్‌ను మండల యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.హజరత్తు, ఎస్‌కే.కరిముల్లా కలిసి నూతన సంవత్సర యూటీఎఫ్ డైరీ, క్యాలండర్‌ను అందచేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ గౌరవాధ్యక్షులు జి.వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు ఎం.సుబ్బారావు, ఎస్.హరిశ్చంద్రప్రసాదు, కె.వెంకట కాంతారావు, పి.మాలకొండయ్య, డి.వెంకటేశ్వర్లు, కె.మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.


ఎంఈవోకు డైరీని అందచేసిన యూటీఎఫ్ నాయకులు